ISSN : 0971-8729

# యోజన

ప్రత్యేక సంచిక

సంపుటి : 43 సంచిక : 3 అభివృద్ధి మాసపత్రిక జనవరి 2015 ₹20

## పారిశుధ్యం, అభివృద్ధి మరియు సామాజిక మార్పు

**పారిశుధ్యం, భారత్‌లో సామాజిక మార్పు**

విజయన్ కె. పిళ్లై & రూపల్ పరేఖ్

**సంపూర్ణ పారిశుధ్య సాధనలో అవరోధాలు**

గ్రెగరీ పీర్స్

**భారతదేశంలో పట్టణ పారిశుధ్యం : పక్కదారిపట్టిన పురోగతి**

త్రిష అగర్‌వాలా

ప్రత్యేక వ్యాసం

**భారతదేశంలో ఆదాయ అసమానతలు**

తులసి జయకుమార్

విశేష వ్యాసం

**సాంకేతిక విజ్ఞానం మరియు పౌర విధానాల ప్రభావశీలత : హరిత విప్లవం**

టి.ఎన్. శ్రీనివాసన్ & పవన్ కాట్కర్




యోజన
పాఠకులకు, చందాదారులకు, శ్రేయోభిలాషులకు
నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
2015

ISSN : 0971-8729

సంపుటి : 43 సంచిక : 3

జనవరి 2015

# యోజన

చీఫ్ ఎడిటర్ : రాజేష్ కె.ఝా
సీనియర్ ఎడిటర్ : విజయకుమార్ వేదగిరి
ఎడిటర్ : షఫి మహమ్మద్
జాయింట్ డైరెక్టర్ (ప్రొడక్షన్): వి.కె. మీనా
కవర్ డిజైన్ : గజానన్ పి. థోపే

e-mail : yojana_telugu@yahoo.co.in

*ఆనోభద్రాః క్రతవోయన్తు విశ్వతః (ఉత్తమ భావాలు అన్నివైపుల నుండి రావాలి)*

## ఈ సంచికలో...


1. పారిశుధ్యం... భారత్‌లో సామాజిక మార్పు 5
ప్రొఫెసర్ విజయన్ కె.పిళ్లై, రూపల్ పరేఖ్
2. సంపూర్ణ పారిశుధ్య సాధనలో అవరోధాలు 8
గ్రెగరీ పీర్స్
3. భారతదేశంలో పట్టణ పారిశుధ్యం:పక్కదారి పట్టిన పురోగతి 9
త్రిష అగర్వాలా
4. స్వచ్ఛభారత్ అభియాన్ – నూతన ఒరవడి 13
పూర్ణిమ చికర్మాని,
5. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిర్ణయాలు – భారత్, చైనా తులనాత్మక పరిశీలన 18
నేహా సైనీ, డా. మోనికా సింఘానియా
6. భారతదేశంలో ఆదాయ అసమానతలు 20
ఎస్.ఆర్.కేశవ
7. బయో టాయిలెట్లు – స్వదేశీ పరిజ్ఞానంతో పారిశుధ్య నిర్వహణ 24
డా. హుజైఫా ఖోరాకివాలా
8. సాంకేతిక విజ్ఞానం పౌర విధానాల ప్రభావశీలత : హరిత విప్లవం 25
టి.ఎన్.శ్రీనివాసన్, పవన్ కాట్కర్
9. దర్పణం – యోజన సంపాదకవర్గం 34
10. విజ్ఞాన విపంచి – ప్రాతూరి పోతయ్యశర్మ 36
11. మీకు తెలుసా? 39
12. 'స్వచ్ఛ్ భారత్ అభియాన్': దేశ ప్రగతికి సోపానం 40
కె.ఎన్. పాఠక్
13. జస్టిస్ కృష్ణ అయ్యర్ మరణంభారత న్యాయ వ్యవస్థకు తీరని లోటు 43
వెంగళ నారాయణ రావువెంగళ నారాయణ రావు
14. చేనేత – వికాస, పతనావస్థలు – ఒక పరిశీలన 44
డా. కాటాబత్తుల ప్రభాకర్
15. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు – ఓ అధ్యయనం 48
ప్రమీలా నజారెత్, శ్రీష్ఠి ఆనంద్
16. బకింగ్ హాం కాలువకు మహర్దశ 52
పుట్టా సోమన్న చౌదరి
17. యక్షగానం – సాంకేతికత 54
డా. వేముల త్రినాథరావు
18. తెలంగాణరాష్ట్ర రాజముద్ర – అధికారచిహ్నాలు – ప్రాముఖ్యతలు 56
కూరపాటి మోహన్
19. యువతకు స్ఫూర్తి వివేకానందుడు 60
రాములు చిన్నబాయి
20. అదృశ్యమవుతున్న అడవులు – ఉత్పన్నమవుతున్న సమస్యలు 61
డా॥ కె. ఐలయ్య, సైదులు పోలం
21. స్థానిక పాలన "ఈ–పంచాయత్" 63
కొర్ర ఈశ్వర్‌లాల్
22. జాతీయ విధానానికి అతీతంగా బాహ్య ప్రపంచంతో భారత ఆర్థిక సంబంధాలు 67
త్రిదేవ్‌సింగ్ మైనీ


**ప్రణాళికలు, అభివృద్ధి కార్యక్రమాల గురించిన సమాచారాన్ని అందజేసేందుకు తెలుగు, హిందీ, ఇంగ్లీషు, అస్సామి, బెంగాలి, తమిళం, ఉర్దూ, మరాఠీ, గుజరాతీ, మళయాళం, పంజాబీ, కన్నడ, ఒడియా భాషలలో వెలువడుతున్న మాసపత్రిక.**

**యోజన (తెలుగు) చందా వివరాలు**

**1 సంవత్సరానికి - రూ. 100/- 2 సంవత్సరాలకు - రూ. 180/- 3 సంవత్సరాలకు - రూ. 250/-**

**మరిన్ని వివరాలకోసం : 040-23310162**


**చందాను మనియార్డరు/డి.డి. ద్వారా పంపవలసిన చిరునామా :** ఎడిటర్, యోజన (తెలుగు),10–2–1, ఎఫ్‌డిసి కాంప్లెక్స్, మహావీర్ హాస్పిటల్ ఎదురుగా, ఏ.సి. గార్డ్స్, హైదరాబాద్ – 500 028 ఫోన్ : 23315288, 23314823

యోజనలో ప్రచురించిన వ్యాసాలలో వ్యక్తపరచిన భావాలు ఆయా రచయితలవే. వారు పనిచేస్తున్న సంస్థలు, ప్రభుత్వ అభిప్రాయాలను అవి ప్రతిబింబించవు.
యోజనలో ప్రచురించే ప్రకటనలలోని అంశాలు ఆయా సంస్థలు వారి ప్రతినిధులకు చెందినవి. ప్రకటన పాఠం/సారాంశం మూలంగా ఎదురయ్యే ఎటువంటి పర్యవసానాలకు యోజన బాధ్యత వహించదు

# ఎవరు చేయాలి?

అసలు విషయంలోకి వెళ్ళే ముందు మనం చరిత్రలో జరిగిన ఒక విషయాన్ని స్మరించుకుందాం. అది 1898 సంవత్సరంలో జరిగిన ఘటన. గాంధీజీ న్యాయవాదిగా దక్షిణ ఆఫ్రికాలో ప్రాక్టీస్ చేస్తున్న రోజులవి! ఆనాటికి మానవులు విసర్జించిన మలాన్ని ఒక కుండలో తీసుకువెళ్లి బయట దూరంగా పారవేసే విధానం ఆచరణలో ఉండేది. మామూలుగా ఈ పనిని కస్తూర్బానే చేస్తూండేది. అయితే ఆవిడకు ఇతరుల మలాన్ని, అందునా నిమ్నజాతుల వారి మలాన్ని తీసుకువెళ్లడం ఇష్టం ఉండేది కాదు. ఆమె మాత్రమే కాదు, గాంధీజీ కూడా అలా చేయడం ఆమెకు ఇష్టంలేదు. అయితే గాంధీజీ మాత్రం ఆమె ఈ పనిని చిరునవ్వుతో చేయాలని ఆశించేవారు. తన ఆత్మ కథలో ఇలా రాసుకున్నారు, ఆరోజు ఏమయ్యిందో ఏమో, నన్ను నేను మరిచిపోయాను. హృదయంలో దయగుణం ఇగిరిపోయింది. ఒక స్త్రీ అని కూడా చూడకుండా ఆమెను జబ్బ పట్టుకుని గేటుదాకా ఈడ్చుకుపోయాను బయటకు నెట్టాలని!" ఎంతో సిగ్గుతో ఆ విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. పారిశుధ్యానికీ, సమాజంలోని కులాల వర్గీకరణకు ఉన్న సంబంధాన్ని గాంధీజీ ఎలా అర్థం చేసుకున్నారో ఈ ప్రస్తావన మనకు తెలియచేస్తుంది. పారిశుధ్యం మీద ఆయనకు ఉన్న శ్రద్ధ కేవలం ఒక వ్యక్తిగత పరిశుభ్రతమీదనే కాదు, మునిసిపాలిటీలు తమ విధిని నిర్వహించడం మీదనే కాదు, సమస్యను సమగ్రంగా అర్థం చేసుకోడానికి సంబంధించింది. సమస్య సమాజానికీ, వ్యక్తికీ, ప్రభుత్వానికీ సంబంధించి బహుముఖమైనది. అక్కడ దక్షిణ ఆఫ్రికాలో మాత్రం ఇది ఆంగ్లేయుల అధికార వాంఛకూ వారి అధికార దాహానికీ సంబంధించింది అయింది. అక్కడి నల్ల వారికీ, అక్కడ స్థిరపడిన భారతీయులకూ వారి పోరాటానికీ, ఈ సమస్యకు అవినాభావ సంబంధం ఏర్పడింది. అక్కడినుండి మొదలైన ఆయన ఈ పోరాటం 1947-48 నాటికి ఢిల్లీ లోని పారిశుధ్య కార్మికుల కాలనీ వరకు కొనసాగింది. ఈ సమస్యకు సంబంధించి సామాజిక వివక్షతను రూపుమాపే వరకూ కేవలం పారిశుధ్యాన్ని గూర్చి మాట్లాడినంత మాత్రాన లక్ష్యం నెరవేరదనీ, దాని వల్ల ఉపయోగం లేదనీ ఆయనకు అర్థం అయింది. నిజానికి పారిశుధ్యమంటే గాంధీజీకి ఒక విప్లవాత్మకమైన పరిణామం.

ఇప్పుడు మరొక్కసారి ప్రభుత్వం ఈ పారిశుధ్య ప్రాధాన్యతను ఒక ప్రధాన కార్యక్రమంగా చేపట్టటంతో విషయం మళ్ళీ జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. ప్రభుత్వ ప్రాధాన్యాలలో పారిశుధ్యం ఎప్పుడూ ఉంటున్నప్పటికీ, ఈ సారి మాత్రం ప్రభుత్వ యంత్రాంగము, ప్రసార మాధ్యమాలు దీనికి అధిక ప్రాధ్యాన్యాన్ని ఇచ్చాయి. రానున్న కొద్ది సంవత్సరాలలో ప్రభుత్వం ఈ అంశంపై భారీగా నిధులు కేటాయించి, మరుగు దొడ్ల నిర్మాణము, పట్టణ వ్యర్థాలను సరిగా పారవేయడం, ప్రజలకు తగిన అవగాహన కల్పించడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు రంగం మొదలైన వారి సహకారంతో భారీగా చేపట్టనున్నారు.




ఏమైనప్పటికీ, ఏ వ్యక్తులు ఈ పారిశుధ్య కార్యక్రమాన్ని అట్టడుగు స్థాయిలో నిర్వహిస్తున్నారో, వారి సంక్షేమంపై అధిక శ్రద్ధ వహిస్తారు. సమాజంలో ఈ పారిశుధ్య కార్మికులు అట్టడుగు స్థాయిలో అత్యంత బలహీనంగా ఉన్నారు కనుక, వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఒక అంచనా ప్రకారం, చెత్త ఏరడమే (rag picking) ప్రధాన వృత్తిగా అనేక మంది ప్రజలు జీవిస్తున్నారు. వారిలో ప్రధానంగా 14 సంవత్సరాలకన్నా తక్కువ వయసు ఉన్నవారే అధికం. వారికి ఎటువంటి సామాజిక భద్రతా లేదు. మనదేశంలో పారిశుధ్య కార్మికులు 90 శాతం పైగా వృత్తిపరమైన అనారోగ్యాలవల్ల 60 సంవత్సరాలు కూడా రాకుండానే మరణిస్తున్నారనేది అత్యంత బాధాకరమైన నిజం. పారిశుధ్యంతో పాటు, పారిశుధ్య కార్మికులకు సమాజంలో ఎదురౌతున్న వివక్షతను కూడా ప్రధాన సమస్యగా మనం పరిగణించి దాని నిర్మూలనకు కృషి చేయాలి. దీనికోసం ఎంతో రాజకీయ సహకారం, వనరుల కేటాయింపు, పాలనా పరమైన సౌకర్యాలు అవసరం. ఈ బృహత్తర కార్యక్రమంలో మనం గాంధీజీని కూడా ప్రస్తావించి తగిన చర్యలు చేపట్టటం ఎంతో సందర్భోచితం. ఈ పథక ప్రచారంలో మనం ఉపయోగిస్తున్న గాంధీగారి కళ్ళద్దాలు మనకు ఎంతో స్ఫూర్తి దాయకం. ఒక్క కార్మికుడు కూడా డ్రైనేజ్ గుంతలలో మరణించకపోతే, ఏ ఒక్క బాల కార్మికుడు కూడా ఈ వృత్తి లో మగ్గిపోకపోతే, ఆయన కళ్ళజోడును మనం సరిగా గౌరవించి నట్లు. సమాజంలోని అన్ని వర్గాలవారు కూడా ఈ లక్ష్యసాధనలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేస్తే గాంధీ చిరునవ్వు మనకు కన్పిస్తుంది. బాపు, ఈ లక్ష్య సాధనఎక్కువ సమయం తీసుకోకుండా విజయవంతం కావాలని మమ్ములను ఆశీర్వదించు! ■

# పారిశుధ్యం... భారత్‌లో సామాజిక మార్పు

**సంక్షిప్తంగా...**

విశ్వవ్యాప్తంగా మరుగుదొడ్డి సదుపాయం లేని 260 కోట్ల మంది ప్రజల్లో ఒక్క భారతదేశంలోనే 65 కోట్ల మంది ఉన్నారు. ఈ అసాధారణ పారిశుధ్య సమస్యను పరిష్కరించడం కోసం కేంద్ర ప్రభుత్వం "మహాత్మాగాంధీ పరిశుభ్ర భారతదేశం" కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ బృహత్కార్యం విజయవంతం కావడం, ప్రత్యేకించి దీనికో స్థిరత్వం సిద్ధించడమన్నది పారిశుధ్య లేమి పరిస్థితికి కారణమైన సామాజిక నిర్మాణ శక్తుల మధ్య సమన్వయం మీద ఆధారపడిఉందనవచ్చు. దేశంలో పారిశుధ్యంతో సామాజిక నిర్మాణానికిగల సంబంధాన్ని అన్వేషించడమే ఈ అధ్యయనం ఉద్దేశం. ఈ మేరకు విభిన్నాంశాల సమాహారమైన పారిశుధ్య నమూనాను ప్రతిపాదిస్తూ, జాతీయ కుటుంబ ఆరోగ్య అధ్యయనం-3 ప్రకారం దీని అనుభవాత్మక చెల్లుబాటును మేం అంచనా వేస్తున్నాం. పారిశుధ్య పరిస్థితులను మెరుగుపరచడంలో ఆధునికీకరణ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నది మనకు తెలుసు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటే ఇంతకన్నా ముఖ్యంగా కావాల్సింది బలమైన రాజకీయ సంకల్పం. ఇది ఉన్నప్పుడు మాత్రమే ప్రజారోగ్యంపై అవగాహనను, ఆధునిక సౌకర్యాలను ప్రజల ముంగిటకు చేర్చడం సాధ్యం.

ప్రపంచ జనాభా 2050 నాటికి సుమారు 960 కోట్లకు చేరుతుందని అంచనా. ఇందులో 66 శాతం అప్పటికి పట్టణాల్లో నివసిస్తుంటారు. అంటే, పట్టణాల్లో జనాభా 12 శాతం చొప్పున పెరుగుతుందని భావిస్తే 2050కల్లా అదనంగా 240 కోట్ల మంది చేరుతారని అంచనా. ఇటీవలి దశాబ్దాల్లో సంతాన సాఫల్యత శాతం తగ్గుతున్నా భారీ జనాభా పరిమాణమే దాని పెరుగుదలలో వేగానికి కారణమవుతుంది కాబట్టి భారత్ వంటి వర్ధమాన దేశాల్లో జనాభా వృద్ధి చాలా ఎక్కువ. మరోవైపు అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే పట్టణ జనాభా నిష్పత్తి వర్ధమాన దేశాల్లో తక్కువే. అయినా ప్రపంచ పట్టణ జనాభాలో 53 శాతం ఆసియా ఖండంలోని వర్ధమాన దేశాల్లోనే ఉంది. దారుణమైన పారిశుధ్య లేమి ఫలితంగా ప్రజారోగ్యం క్షీణించడాన్ని అదుపులేని జనాభా పెరుగుదల, పట్టణీకరణ వంటి అవాంఛనీయ పరిణామాలకు దారితీస్తున్న ఓ కారణంగా భావించవచ్చు.

అనేక వర్ధమాన దేశాల్లో మౌలిక పారిశుధ్య సమస్యల పరిష్కారానికి ఉద్దేశించిన ప్రజారోగ్య కార్యక్రమాలు, విధానాలు విఫలమవుతున్నాయి. ప్రపంచ జనాభాలో మౌలిక పారిశుధ్య సదుపాయం అందుబాటులో ఉన్నవారి వాటా పెరుగుదల 1990-2008 మధ్య 54 శాతం నుంచి 61 శాతానికి మాత్రమే పరిమితం కావడమే ఇందుకు నిదర్శనం. అంతేకాదు... ఇప్పటికీ విశ్వవ్యాప్తంగా రమారమి 260 కోట్లమందికి కనీస పారిశుధ్య సదుపాయం లేదు. సమస్య ఇంత తీవ్రంగా ఉంది కాబట్టే వర్ధమాన దేశాల్లో మరుగుదొడ్డి సౌకర్యం లేనివారి సంఖ్యను సగానికి తగ్గించాలంటూ "శతాబ్ది అభివృద్ధి లక్ష్యం" పేరిట 2000 సంవత్సరంలో ఓ కార్యక్రమానికి అంకురార్పణ చేశారు. పారిశుధ్య సదుపాయ లేమి అనేక ఆర్థిక, సామాజిక సమస్యలతో ముడిపడి ఉంది. "నీరు-పారిశుధ్య కార్యక్రమ నివేదిక"ప్రకారం పారిశుధ్య సదుపాయాల లేమి ఫలితంగా 2006లో భారత దేశీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ)లో 6.4 శాతానికి సమానమైన 538 కోట్ల డాలర్ల (రూ. 3.41లక్షల కోట్ల) నష్టం వాటిల్లింది (వాటర్ అండ్ శానిటేషన్ ప్రోగ్రాం, 2011). ఇందులో దాదాపు 72 శాతం నష్టం ప్రజారోగ్య సంబంధ కారణాలవల్లేనని ఆ నివేదికలో తేల్చారు. అయితే, పారిశుధ్య సదుపాయ లేమివల్ల సామాజిక దుష్పరిణామాలేమిటన్న దానిపై తగినంతగా పరిశోధన జరగలేదు. ఇప్పటిదాకా సాగినవాటిలో అధికశాతం అసమగ్రంగాను, అరకొరగాను నివేదించినవే.

**ప్రొఫెసర్ విజయన్ కె.పిళ్లై,** సామాజికశాస్త్ర ఆచార్యుడు, యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, e-mail : pillaiuta.edu

**రూపల్ పరేఖ్,** పరిశోధన విద్యార్థి, యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, e-mail : rupal.parekh@mavs.uta.edu

మన దేశంలో దాదాపు 65 కోట్ల మందికి మరుగుదొడ్డి సౌకర్యం లేదు. ఈ అతిపెద్ద సమస్య పరిష్కారానికి చేపట్టిన కృషి ద్విముఖ కార్యక్రమంగా కనిపిస్తోంది. ఇందులో ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం ఉండటంవల్ల ఈ అభిప్రాయం కలుగుతోంది. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రధానంగా సామూహిక ప్రజావగాహన ప్రచారంమీదనే దృష్టి సారించాయి. ఈ ప్రచార కార్యక్రమ ప్రధాన లక్ష్యం 2017నాటికి బహిరంగ మల విసర్జనను నిర్మూలించడం. ఈ దురభ్యాసాన్ని పూర్తిగా నియంత్రించిన గ్రామాలకు ప్రోత్సాహకాలివ్వడం, సహ ప్రజానీకంద్వారా ఒత్తిడి తేవడం వంటి చర్యలను ఈ కార్యక్రమం కింద చేపడుతూ వచ్చారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు 'మహాత్మాగాంధీ పరిశుభ్ర భారత దేశం' కార్యక్రమంద్వారా దాదాపు వెయ్యి పట్టణాల్లో మానవ మలం తొలగింపులో మానవ వినియోగానికి స్వస్తి చెప్పాలని కృతనిశ్చయంతో ఉంది. అయితే, ఇది విజయవంతం కావడం, ప్రత్యేకించి దీనికో స్థిరత్వం సిద్ధించడం అన్నది పారిశుధ్య లేమి పరిస్థితులకు కారణమైన సామాజిక నిర్మాణ శక్తుల మధ్య సమన్వయం మీద ఆధారపడి ఉందనవచ్చు. దేశంలోని నివాసాల్లో పారిశుధ్య స్థాయిలో సంబంధిత అంశాలపై పరిశోధనే ఈ అధ్యయనం ఉద్దేశం. ఇందుకోసం భారత మూడో జాతీయ కుటుంబ సర్వేలోని సమాచారాన్ని ఈ అధ్యయనంలో వినియోగించుకున్నాం (ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్, 2006).

**కాలమానం, విశ్లేషణ, ఫలితాలు**

పారిశుధ్య పరిస్థితులన్నవి సైద్ధాంతిక స్థాయిలో ఆధునికీకరణ, పేదరికస్థాయి, మతానుబద్ధత, విద్యాస్థాయిలపై ఆధారపడిన విధిగా భావిస్తున్నాం. పారిశుధ్య స్థాయిని లెక్కించడంలో మూడు వర్గీకరణలు సూచించే కనీస స్థాయిపై ఈ అధ్యయనంలో దృష్టి సారించాం: 1.మరుగుదొడ్డి సౌకర్యం లభ్యత 2. మరుగుదొడ్డి లేకపోవడం 3. గొయ్యి లేదా ఫ్లష్ మరుగుదొడ్డి. మా అధ్యయనంలో మూడు వర్గీకరణల కింద ఈ అంశాలపై ప్రతిస్పందించిన వారిని నమూనాగా ఎంచుకున్నవారిలో 51 శాతానికి అత్యాధునిక ఫ్లష్ మరుగుదొడ్లు ఉంటే 40 శాతానికి అసలు మరుగుదొడ్డి సదుపాయమే లేదు. ఫ్లష్ సదుపాయానికి సంబంధించి 29 రాష్ట్రాల్లో ప్రతిస్పందనల శాతం ప్రకారం కేరళ,ఢిల్లీ, సిక్కిం, మిజోరం రాష్ట్రాలు తొలి నాలుగు స్థానాల్లో ఉన్నాయి. అట్టడుగున ఉన్న నాలుగింటిలో రాజస్థాన్, ఝార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఒడిషా రాష్ట్రాలున్నాయి.

సూచిత సైద్ధాంతిక పారిశుధ్య నిర్ణాయకాలను 9 చలనాంశాల ఆధారంగా లెక్కించాం. వాటిలో మొదటి ఐదు: 1.కొళాయి నీటి లభ్యత 2.విద్యుత్తు 3.టీవీ కలిగి ఉండటం 4.వృత్తి (ఆధునికసంప్రదాయేతర) 5.హెచ్ఐవి గురించి పరిజ్ఞానం లేదా ఆ స్థాయి ఆధునిక విజ్ఞానం. ఆధునిక సదుపాయాలైన విద్యుత్తు, కొళాయి నీరు, టీవీలవంటివి వాడగలగటాన్ని ఈ సూచికలు తెలియజేస్తాయి. వృత్తి (ఆధునికమైనా కాకపోయినా) చలనాంశంద్వారా ఆధునిక శాస్త్రీయ సంస్థలు, ఉద్యోగాలనుబట్టి ఆధునికత సంతరించుకున్న స్థాయి వెల్లడవుతుంది. హెచ్ఐవి వంటివాటి గురించి విజ్ఞాన స్థాయి చలనాంశాన్ని బట్టి వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్యంపై అవగాహనతో ఆధునిక ఆరోగ్య భావనలను ఆకళింపు చేసుకోవడాన్ని వివరిస్తుంది. మతానుబద్ధత (హిందువైనా, కాకపోయినా) అన్నది ఒక ప్రత్యామ్నాయ లేదా ప్రతిరూప చలనాంశం మాత్రమే. పేదరికం నామమాత్రపు కొలబద్ధ కాగా, దీన్ని ఎన్ఎఫ్‌హెచ్ఎస్‌లో పేర్కొన్న సంపద స్థాయి కొలబద్ధ ఆధారంగా పునః వర్గీకరించి లెక్కించాం. మధ్యస్థాయి, దానికన్నా ఎగువనగల చలనాంశాలకు సున్నా (0), మిగిలినవాటికి 1గా విలువ ఇచ్చాం. విద్యను ప్రతిరూప చలనాంశంగా తీసుకుని ప్రాథమిక విద్యకన్నా ఎక్కువ స్థాయికి 1, అంతకన్నా తక్కువైతే 0 విలువ ఇచ్చాం. ఇలా వివిధ వర్గీకృత నిర్ణాయకాలకు సంబంధించి అధ్యయనానికి ఎంచుకున్నవారి ప్రతిస్పందనల శాతాన్ని మూడు పరస్పరాధారిత వర్గీకరణ చలనాంశాలు సౌకర్య లేమి, గొయ్యి లేదా ఫ్లష్‌లతో మిగిలిన 9 స్వతంత్ర చలనాంశాలను సరిపోల్చాం. చలనాంశాల ఫలితాలు బహుళ వర్గీకరణకు కిందకు వస్తాయి కాబట్టి బహుపద నిర్గమన గణక విధానాన్ని అనుసరించి పారిశుధ్యస్థాయిపై చలనాంశాల స్వతంత్ర ప్రభావాన్ని అంచనా కట్టాం. నిర్గమన గణక ఫలితాలను ఐదో పట్టికలో గమనించవచ్చు. ఇక ప్రాథమిక వర్గం "మరుగుదొడ్డి లేకపోవడం". రెండో పరిచ్ఛేదంలో గొయ్యి మరుగుదొడ్డి, అసలు లేకపోవడం మధ్య ఎంపికను చూపుతుంది. వీటికి సంబంధించిన శాతాలను పరిశీలించడం ద్వారా ఫ్లష్ మరుగుదొడ్డి (గొయ్యి లేదా లావెట్రీ) కలిగి ఉండటాన్ని ఒక్కొక్క స్వతంత్ర చలనాంశం ఎలా ప్రభావితం చేసిందీ అవగతమవుతుంది. ఇంట్లో విద్యుత్ సదుపాయం లేనివారికన్నా కరెంటు సరఫరా ఉన్నవారు మూడు రెట్లు ఎక్కువగా ఫ్లష్ మరుగుదొడ్డి ఉండాలని కోరుకున్నారు. విద్యుత్ సౌకర్యం కలిగి ఉండటమన్నది గొయ్యి మరుగుదొడ్డి విషయంలోనూ మొగ్గును పెంచుతుంది. అయితే, గొయ్యి మరుగుదొడ్డితో పోలిస్తే ఫ్లష్ టాయిలెట్ వైపు మొగ్గు ఎక్కువగా కనిపిస్తుంది. ప్రాథమిక విద్యకన్నా ఎక్కువ చదువు, ఇంట్లో కొళాయి నీటి సదుపాయం, టెలివిజన్, ఆధునిక రంగం లేదా చేతివృత్తుల్లో ఉండటంతో పోలిస్తే ఇతర రకాల ఉపాధి, హెచ్ఐవీ వ్యాప్తికి సంబంధించిన అవగాహన వంటివి ఫ్లష్ మరుగుదొడ్డి కలిగి ఉండటంవైపు మొగ్గును సూచిస్తున్నాయి. హిందువై ఉండటం ఇతర పేద వర్గాలకు చెంది ఉండటమనే రెండు చలనాంశాలు ఫ్లష్ మరుగుదొడ్డి కలిగి ఉండటమనేదానిపై మొగ్గను తగ్గిస్తున్నాయి. గొయ్యి మరుగుదొడ్డి అసలు లేకపోవడం మధ్య మొగ్గుకు సంబంధించి ఎంపిక చేసుకున్న స్వతంత్ర చలనాంశాల సమూహ దిశ, ఫ్లష్ మరుగుదొడ్డి కలిగి ఉండాలన్న దిశ తరహాలోనే ఉంది. అయితే, ఇళ్లలో గొయ్యి మరుగుదొడ్డికన్నా ఫ్లష్ మరుగుదొడ్డి కలిగి ఉండటంవైపే స్వతంత్ర

చలనాంశాల సమూహం బలంగా ఉంది. మొత్తంమీద ఇంటితో పోలిస్తే బయట పారిశుధ్య పరిస్థితులు ఎలా ఉన్నా ఒక ప్రధాన మతస్థులు పట్టించుకోరన్న విస్తృతాభిప్రాయాన్ని మా అధ్యయన ఫలితాలు బలపరుస్తున్నాయి. ఇతర మతాలతో పోలిస్తే "ఏ సౌకర్యం లేకపోయినా ఫర్వాలేద"న్న భావన కూడా వారిలో ఎక్కువని తేలింది. ఆధునికీకరణ ప్రక్రియలు కూడా పారిశుధ్య స్థాయిలకు దోహదపడతాయి. విద్యుత్, కొళాయి నీరు, టీవీ వంటి ఆధునిక సదుపాయాలు, వస్తువుల వాడకానికి, "ఫ్లష్ మరుగుదొడ్డి ఉండాలి" అన్న భావనకు పొంతన కుదురుతోంది. అంతేకాకుండా ఆధునిక రంగాల్లో పనిచేసేవారి రోజువారీ విధుల అనుభవాలతోపాటు శాస్త్రీయ, హేతుబద్ధ ప్రక్రియలు కూడా "ఫ్లష్ మరుగుదొడ్డి" వంటి ఆధునిక సదుపాయాలవైపు మొగ్గుచూపేలా చేస్తున్నాయి. నిరక్షరాస్యులు, స్వల్ప ఆదాయవర్గ సామాజిక-ఆర్థిక నేపథ్యం ఉన్నవారు సహజంగానే "ఏ సౌకర్యం లేకపోయినా'' ఫర్వాలేదనే వర్గంలోకి వస్తారనడంలో ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు.

**ఉపసంహారం**

ప్రజారోగ్యానికి సంబంధించి ఆధునికీకరణ ప్రక్రియ పారిశుధ్యాన్ని మెరుపరచి వ్యక్తిగత ఆరోగ్య ప్రయోజనాన్ని కలిగిస్తుందన్న వ్యవస్థీకృత సత్యాన్ని మా అధ్యయన ఫలితాలు మరోసారి రూఢీపరుస్తున్నాయి. ఈ విస్తృత సాధారణీకరణ ఆధారంగా పారిశుధ్య స్థాయిని మెరుగుపరిచే దిశగా సామాజిక-నిర్మాణ, బహుళ చలనాంశాల పద్ధతులను అనుసరించాల్సిన అవసరాన్ని, ప్రాముఖ్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. దేశంలో ప్రస్తుతం సాగుతున్న "సంపూర్ణ పారిశుధ్యం", "మహాత్మాగాంధీ పరిశుభ్ర భారతం" కార్యక్రమాలు ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి సదుపాయం కల్పించడం లక్ష్యంగా అమలవుతున్నాయి. తద్వారా బహిరంగ మలమూత్ర విసర్జనను నిర్మూలించడంపై దృష్టి సారించాయి. గొయ్యి, ఫ్లష్ మరుగుదొడ్లు అందరికీ అందుబాటులో లేవన్న భావన ఆధారంగా ఇలాంటి ప్రచారాలు, కార్యక్రమాలు రూపొందుతున్నాయి. అయితే, ఈ సదుపాయం ఇంట్లో ఏర్పడిన తర్వాత కూడా వాటిని ఎన్ని ఇళ్లలో ఉపయోగిస్తున్నారన్న విషయాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదన్నది బహిరంగ రహస్యం. అంతేకాకుండా మరుగుదొడ్ల నిర్మాణం నేపథ్యంలో బహిరంగ విసర్జనల కారణంగా వ్యాప్తిచెందే వ్యాధుల కేసులు ఏ మేరకు తగ్గాయన్నదానిపైనా తగిన పరిశోధన సాగడం లేదు. **ఏతావాతా ప్రజారోగ్య ప్రయోజనం సిద్ధించాలంటే పారిశుధ్య కార్యక్రమాలను ప్రజల దైనందిన వ్యవహారాల్లో అర్థవంతమైన మార్పులు తెచ్చే దిశగా మమేకం చేయాలన్నది స్పష్టమవుతోంది.** ఈ విషయంలో సామాజిక-నిర్మాణ, సాంస్కృతిక నేపథ్యంపై ఆధారపడిన పారిశుధ్య కార్యక్రమాలలోని చిక్కులను మా అధ్యయన ఫలితాలు వివరిస్తున్నాయి. సామాజిక-నిర్మాణ, సాంస్కృతికాంశాలతో కూడిన చలనాంశాలు పారిశుధ్య స్థాయిలతో ముడిపడి ఉండటాన్ని ఈ అధ్యయనం వివరిస్తోంది. విద్య, చేస్తున్న వృత్తి లేదా ఉద్యోగ చలనాంశాలు కూడా పారిశుధ్య స్థాయిలతో ముడిపడి ఉన్నాయి. విస్తృతంగా చూస్తే, పాఠశాలలు, కార్మికవాడలు వంటి సామాజిక వ్యవస్థలు పారిశుధ్య స్థాయిలను ప్రభావితం చేస్తాయి. కార్మిక విపణి విషయానికొస్తే వృత్తి సమ్మేళనంలో సంప్రదాయేతర నుంచి సంప్రదాయంవైపు మార్పులు కూడా పారిశుధ్య స్థాయికి సానుకూల తోడ్పాటునందిస్తాయి. అందువల్ల ఈ దిశగా మత బృందాలు, పాఠశాలలు, కార్మికవాడలను పారిశుధ్య ప్రచార కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలి. దయనీయ పారిశుధ్య స్థాయిల సామాజిక పరిణామాలను వివరించే సాహిత్యం లోటు చాలా ఉందని మేం ఎత్తిచూపాం. ఈ సమస్యకు పరిష్కారాన్ని చూపే ప్రయత్నం చేయకపోయినా జనాభా ఆరోగ్యం మెరుగుపరచాల్సిన రీత్యా దయనీయ పారిశుధ్య పరిస్థితుల సామాజిక పరిణామాలపై పరిశోధన అవసరమని ఈ అధ్యయనం స్పష్టం చేస్తోంది. ఈ పత్రాన్ని ముగించే ముందు దయనీయ పారిశుధ్య పరిస్థితుల సామాజిక పరిణామాలపై అధ్యయనానికి ఓ చట్రాన్ని నిర్దేశించే కొన్ని సూచనలు చేయదలచాం. ప్రజానీకానికి సరిపడా మౌలిక పారిశుధ్య సదుపాయాల కల్పనలో ప్రభుత్వ రంగ వైఫల్యమే ప్రైవేటు రంగానికి అవకాశాలిస్తోంది. అయితే, పారిశుధ్య పరిస్థితుల పరిణామాలు ప్రజారోగ్యాన్ని ప్రభావితం చేస్తాయిగనుక ప్రభుత్వ నియంత్రణ తప్పనిసరి అవుతోంది. కానీ, బలహీన ప్రభుత్వ వ్యవస్థలు తగిన ప్రజారోగ్య ప్రమాణాలు పాటించే దిశగా వాటి అమలు, నియంత్రణ, నిర్వహణలో ప్రభావం చూపలేకపోతున్నాయి. ఫలితంగా ప్రైవేటు పారిశుధ్య సేవలందించే సంస్థలు పట్టణ ప్రాంతాల్లో మానవ వ్యర్థాలను అనుమతిలేని చోట్ల చట్టవిరుద్ధంగా గుట్టలు పోస్తున్నాయి. పర్యవసానంగా ముక్కుపుటాలు పగిలేస్థాయిలో దుర్గంధం అలముకుంటోంది. పరిసర ఆవాసాల్లో నివసించే వారు అక్కడి దయనీయ పర్యావరణ పరిస్థితికితోడు అత్యంత హెచ్చుస్థాయిలోని ఈ కాలుష్యంతో నానారకాల అగచాట్లకు గురవుతున్నారు (అగ్రవాల్, 2014). సామాజికంగానూ వారిపై చిన్నచూపు, నిర్లక్ష్యం ప్రస్ఫుటమవుతున్నాయి. జనసమ్మర్దం గల పట్టణాల్లో స్థలాభావం వల్ల మరుగుదొడ్ల సదుపాయం కల్పన కష్టమవుతోంది. ముఖ్యంగా చిన్నపిల్లలు దీనివల్ల ఎంతో అసౌకర్యం అనుభవించాల్సి వస్తోంది. చివరగా ప్రస్తుత యువతరం వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్యంపై చాలా అవగాహన కలిగి ఉంది. పారిశుధ్యంపై అవగాహనలేని ముందుతరం ప్రవర్తనే దయనీయ పారిశుధ్య పరిస్థితులకు కారణమని వారు ఆరోపించవచ్చు. ఫలితంగా ఇది సామాజిక వర్గాల మధ్య సమన్వయ లోపానికి దారితీసే ప్రమాదమూ ఉంది. అన్నీ ఒకదాని తర్వాత ఒకటిగా చివరలోనే ఇవ్వాలి. ■

# సంపూర్ణ పారిశుధ్య సాధనలో అవరోధాలు

**భారత్**లో "పారిశుధ్యం" తగినవిధంగా పాటించని కారణంగా రోగాల సంఖ్య, మరణాల సంఖ్య ఎక్కువగా ఉంటున్నది. పారిశుధ్య వసతులు లేని ప్రపంచజనాభాలో దాదాపు నాలుగోవంతు భారత్‌లో ఉన్నారు. మరోవిధంగా చెప్పాలంటే భారత్‌లో 60 లక్షలకుపైగా ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జనచేస్తారు. వసతులు లేకపోవడం, ఉన్నా ఉపయోగించుకపోవడంవల్ల స్థూల దేశీయోత్పత్తి (జిడిపి) ఏటా 64శాతం తగ్గుతున్నది. దీనిమీద పరిశోధనలు, సర్వేలు చాలా విస్తృతంగా జరుగుతున్నా, దాని అవగాహన చాలా బలహీనంగా ఉంటున్నది.

దేశవ్యాప్తంగా జిల్లా ప్రాతిపదికగా తేడాలను ఈ వ్యాసంలో చూపడం జరిగింది. పారిశుధ్య సమస్యలు ఎక్కువగా జిల్లా స్థాయిల్లో ఉంటున్నాయని ప్రపంచ ప్రాదేశిక సంబంధిత పరీక్షలు నిర్ధారిస్తున్నాయి. 5 ఏళ్లలోపు పిల్లల మరణాలు ఎక్కువగా జరిగిన జిల్లాల్లో పారిశుధ్య వసతులు సరిగాలేవని స్థానిక పరీక్షలు చూపుతున్నాయి. పారిశుధ్య వసతులు సక్రమ వినియోగంలో సామాజిక, ఆర్థిక, సంస్థాగత సంబంధాలను లెక్కలోకి తీసుకున్న తర్వాత కూడా ఈ సమస్య కొనసాగుతున్నదని నిరూపించడానికి ఒక ప్రాదేశిక నమూనాను తీసుకోవడం జరిగింది. సమస్యాత్మక ప్రాంతాలున్న ప్రదేశాలు, జిల్లాస్థాయిలో వీటిని అవగాహనపరిచే శక్తిని పరిశీలిస్తే ఈ యంత్రాంగాన్ని రాష్ట్ర స్థాయి సర్వేల్లో, విశ్లేషణల్లో ఉపయోగించు కోలేదనిపిస్తుంది.

గ్రామస్థాయి, ఇరుగుపొరుగు స్థాయి ప్రాతిపదికగా లేదా రాష్ట్ర స్థాయి లేదా రాష్ట్రాల మధ్య పారిశుధ్య పరిస్థితులపై పరిశోధనలు ఎక్కువగా కేంద్రీకృతమయ్యాయి. అంటే మరీ సూక్ష్మ స్థాయిలో లేదా మరీ స్థూల స్థాయిలో జరుగుతున్న ఈ విశ్లేషణలకు భిన్నంగా జిల్లాస్థాయి పరిస్థితులను ఇటీవల ప్రాతిపదికగా తీసుకోవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం దేశంలోని 95శాతం జిల్లాల్లో సంపూర్ణ పారిశుధ్య ప్రచారం(టిఎస్‌సి) ప్రారంభించింది. దీనికింద నిధులను రాష్ట్ర స్థాయికి, జిల్లా స్థాయికి, గ్రామ స్థాయికి బదిలీ చేస్తారు. దీని లక్ష్యం– దేశంలోని అన్ని గ్రామాలలో బహిరంగ మలమూత్ర విసర్జనను పూర్తిగా నిరోధించడం. అయితే దీని మౌలిక నియంత్రణ, విశ్లేషణ జిల్లా ప్రాతిపదికగా జరుగుతుంది.

ఇటీవలి వరకు కూడా పారిశుధ్యానికి తగిన వసతులు లేకపోవడానికిగల కారణాలపై విస్తృత పరిశోధనలు అరాకొరాగా తప్ప పూర్తిస్థాయిలో జరగలేదు. సంపూర్ణ పారిశుధ్య ప్రచారం కింద జిల్లా స్థాయి కేటాయింపులను పరిశీలించిన స్పియర్ నివేదిక ప్రకారం–అది పిల్లల ఎత్తుమీద, శిశుమరణాలమీద బాగా ప్రభావం చూపినట్లు తెలుస్తున్నది. అయితే స్టాసిన్‌స్కీ ప్రకారం 2008 తర్వాత జిల్లాల్లో మరుగుదొడ్ల నిర్మాణం చెప్పుకోదగినట్లుగా జరగలేదు. వీటి నిర్మాణాన్ని ప్రోత్సహించే విధంగా ప్రచారం జరిగినా వాటికి కేటాయించిన వనరుల వినియోగాన్ని బాగా ప్రభావితం చేసినట్లు మరికొన్ని నివేదికలు స్పష్టంచేసాయి.

*తరువాయి 17వ పేజీలో...*

**గ్రెగరీ పీర్స్,** డిపార్ట్‌మెంట్ ఆఫ్ అర్బన్ ప్లానింగ్, యు.సి.ఎల్.ఎ.లుస్కిన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ అఫైర్స్, కాలిఫోర్నియా

# భారతదేశంలో పట్టణ పారిశుధ్యం: పక్కదారి పట్టిన పురోగతి

ఒక దేశ అభివృద్ధిని దాని ఆర్థిక సూచికలతో మాత్రమే కాకుండా మానవాభివృద్ధి సూచికలతో నిర్ణయిస్తారన్నది అందరికీ తెలిసిన సత్యమే! ఇక భారతదేశం విషయానికొస్తే మన దేశాన్ని అభివృద్ధి విషయంలో చైనా తరువాతి స్థానంలో ఉన్న సూపర్ పవర్‌గా అభివర్ణిస్తారు. అయితే సామాజిక అభివృద్ధి సూచికలను పరిగణనలోకి తీసుకుంటే అది అర్ధసత్యమే అని చెప్పాల్సి ఉంటుంది. భారతదేశంలో ఇవాళ అత్యధికులకు సెల్‌ఫోన్ అందుబాటులో ఉంది. అదే ఐక్యరాజ్యసమితి "ఐడబ్ల్యూహెచ్ఈ" అధ్యయనం ప్రకారం మరుగుదొడ్లు, మెరుగైన పారిశుధ్యానికి దేశీయులు అధిక సంఖ్యలో దూరంగానే ఉన్నారు. భారతదేశంలో ఒక అంచనా ప్రకారం అరవై రెండు కోట్లా అరవై లక్షల మంది ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. ఇలా బహిరంగ ప్రదేశాల్లో కాలకృత్యాలకు వెళ్లే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వారితో పోలిస్తే అది అరవై శాతంగా ఉన్నట్లు తేలింది. దేశంలోని అపరిశుభ్రత ఆర్థిక రంగంపై ప్రసరింపచేసే ప్రభావం ఆర్థిక మూల్యం ఒక్క ఏడాదిలో 53.8 బిలియన్ అమెరికన్ డాలర్లతో సమానం. ఇది భారత్ 2006 జీడీపీలో 6.4 శాతానికి సమానం (జలము మరియు పారిశుధ్యం కార్యక్రమం, 2007). కేంద్ర తాగునీరు, పారిశుధ్య మంత్రిత్వశాఖ 2020 నాటి బహిరంగ కాలకృత్య రహిత స్థాయిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంటే.. నడుస్తున్న కార్యక్రమాల వేగం ప్రకారం అది సాధ్యమయ్యే పరిస్థితులు సుదూరంలో కనిపించడం లేదు.

2010లో ఐక్యరాజ్యసమితి సర్వసభ్యమండలి తాగునీరు, పారిశుధ్య హక్కును గుర్తించింది. ఇదే మండలి విద్యా, ఆహార భద్రత, ఆరోగ్య హక్కులను కూడా ప్రతిపాదించింది. వీటిలో తాగునీరు, పారిశుధ్య హక్కుకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది. పేదరిక నిర్మూలనలో పరిశుభ్రమైన తాగునీరు, పారిశుధ్యం పాత్ర కీలకమైనవి కాగా, తద్వారా అన్ని మానవీయ హక్కుల సాధన సాధ్యమవుతుందని (యూఎన్‌డీపీ, 2011) తేలింది. వీటిని సాధించడానికి అవసరమైన ఆర్థిక ఆసరాను అందించడం ద్వారానే తాగునీరు, పారిశుధ్య కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం సాధ్యం అవుతుంది. మానవ హక్కులైన పారిశుధ్యం, సురక్షిత తాగునీటిపై సమర్పించిన "ప్రత్యేక సంయోజన" నివేదిక ప్రకారం ఆయా సేవలను అందించడానికి తగినన్ని నిధులను కేటాయించడమే కాకుండా, ఆయా హక్కుల అమలును క్రమబద్ధీకరించడానికి, సంస్థాగత సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి, ప్రణాళికా కసరత్తుకు అయ్యే వ్యయాన్ని కూడా భరించాల్సి ఉంటుంది (ఐక్యరాజ్యసమితి మరియు మానవ హక్కుల మండలి, 2011)

**భారత దేశంలో పట్టణ పారిశుధ్యం, స్థితిగతులు**

మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభం నాటి నుంచే తాగునీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలకు నిధులు కేటాయింపు జరుగుతూ వచ్చింది. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం కల్పించే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలపై ఉండగా... పట్టణ ప్రాంతాల్లో ఆ విధులు రాష్ట్రాలకు, మున్సిపాలిటీల కిందకు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇవ్వడంతో పాటు అనుబంధ సహకారాన్ని అందిస్తూ వచ్చింది. అయితే ఇతర రంగాలతో పోలిస్తే పారిశుధ్య రంగానికి అమిత ప్రాధాన్యత లభించ లేదన్నది సుస్పష్టం. పారిశుధ్య రంగంపై ప్రభుత్వం వెచ్చిస్తున్న నిధుల గణాంకాలను సరిపోలిస్తే ఈ రంగానికి ఇస్తున్న తక్కువ ప్రాధాన్యత తెలిసిపోతుంది. పారిశుధ్యానికి ఒక శాతం కన్న తక్కువ నిధులు కేటాయింపు జరిగితే 2008లో ఉన్న 0.57 శాతం నిధులు 2010 నాటికి 0.45 శాతానికి కుదించికొని

**త్రిష అగర్‌వాలా,** జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, e-mail : trisha14@gmail.com

పోయాయి. దీంతో పారిశుధ్య రంగానికి నిధుల కేటాయింపులో జరుగుతున్న వివక్షత అర్థమవుతోంది (వాటర్ ఎయిడ్, 2011).

అందుకనే భారతదేశంలో పారిశుధ్యం అన్నది అతి పెద్ద సవాలుగా ఉంటూ వచ్చింది. పట్టణ ప్రాంతాల్లోని జనాభాలో నాలుగో వంతుకు పరిశుభ్రత అందని మావిగా ఉండిపోయింది. ఇందులో 30 నుంచి 40 శాతానికి మురికినీరు, వ్యర్థ జలాలను పరిశుభ్రం చేయగా వచ్చిన నీటిని సరఫరా చేస్తుంటారు. ఇక 2001 లో పట్టణీకరణ స్థాయి 27.8 శాతం ఉండగా అది 2011 నాటికి 31.2 శాతానికి పెరిగిపోయింది (సెన్సస్, 2011). చాలా పట్టణాలు, నగరాల్లో బహిరంగ మల విసర్జన విస్తారంగా ఆచరణలో ఉంది. దీంతో పర్యావరణానికి, పారిశుధ్యానికి, ప్రజా ఆరోగ్యానికి పెను ముప్పు వాటిల్లింది.

**పట్టణ పారిశుధ్యంపై విధానాలు – పథకాలు**

దేశంలో పట్టణ పారిశుద్ధీకరణపై ఓ సమగ్ర చిత్రానికి పొందాలంటే... పారిశుద్ధీకరణకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ స్థాయిలో అమలవుతున్న పథకాలను మదింపు వేయాల్సి ఉంటుంది. అందులో కొన్ని పథకాలు, కార్యక్రమాలు: జవహర్‌లాల్ నెహ్రూ అర్బన్ రెన్యువల్ మిషన్ (జెఎన్ఎన్‌యూఆర్ఎమ్): (ఎ) పట్టణ పేదలకు ప్రాథమిక సౌకర్యాల కల్పన (బీఎస్‌యూపీ), (బి) రాజీవ్ ఆవాస్ యోజన (ఆర్ఏవై), (సి) సమగ్ర గృహ నిర్మాణ మురికివాడల అభివృద్ధి కార్యక్రమం (ఐహెచ్ఎస్‌డిపి).

పట్టణ పారిశుధ్య విధానం, 2008

జాతీయ పట్టణ ఆవాస మరియు గృహ విధానం, 2007

సమగ్ర చౌక పారిశుధ్య కార్యక్రమం (ఐఎల్‌సిఎస్)

కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని జెఎన్ఎన్‌యూఆర్ఎమ్ పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సౌకర్యం, పారిశుధ్యాన్ని కల్పించడంగా ఉంటూ నగర ప్రాంతాల్లో ఆర్థిక, సాంఘిక మౌలిక సౌకర్యాల కల్పన లక్ష్యంగా పని చేస్తూ పట్టణ పేదలకు అందుబాటు ధరల్లో నివాస సదుపాయాలు కల్పిస్తూ స్థానిక పురపాలక సంస్థలను బలోపేతం చేయడం ద్వారా 74వ రాజ్యాంగ సవరణ లక్ష్యాలను పరిపూర్తి చేసేదిగా ఉంటోంది. పట్టణ పేదలకు అందించే సేవల్లో నీటి సరఫరా, పారిశుధ్యం కీలకంగా ఉంటూ స్థానిక పాలన సమర్థవంతంగా సాగడానికి దోహదం చేస్తుంది. జెఎన్ఎన్‌యూఆర్ఎం పరిధిలోని నగరాల్లో దాని లక్ష్యాలు నగర అభివృద్ధి ప్రణాళిక రూపొందించడంతో పాటు అవన్నీ జెఎన్ఎన్‌యూఆర్ఎమ్ లక్ష్యాలకు అనుసంధానమై ఉండేట్లు చూడడం కీలకమైంది. దేశంలోని అన్ని నగరాల అభివృద్ధికి జెఎన్ఎన్‌యూఆర్ఎమ్ కింద ప్రణాళికలు రూపొందించినా... అవన్నీ సమాజంలోని అన్ని రంగాల వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొనే విధంగా లేకపోవడం ఒక లోటుగా కనిపిస్తుంది. జెఎన్ఎన్‌యూఆర్ఎమ్ మిషన్‌కు అత్యంత కీలకమైన స్థానిక సంస్థల నిర్మాణం సవ్యంగా లేకపోవడంతో అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకపోవడం జరిగింది. పట్టణ స్థానిక సంస్థలకు విధులు, నిర్వహణ, నిధులు అందించాలని ఆదేశించిన 74వ రాజ్యాంగ సవరణ చట్టం స్ఫూర్తికి పై అంశం విఘాతంగానే భావించాలి.

ఇక జెఎన్ఎన్‌యూఆర్ఎమ్ కింద పట్టణ పేదలకు ప్రాథమిక సేవలు (బీఎస్‌యూపీ) పట్టణ పేదలకు ప్రాథమిక సౌకర్యాల కల్పనలో తాగునీరు, పారిశుధ్యం కీలకమైనవి. ఈ ప్రాథమిక సౌకర్యాల కల్పన కోసం నిర్మాణాలు చేపట్టడం, వాటిని నిర్వహించడంలో కాలక్రమేణా అవి స్వయం పోషకాలుగా మారడం అన్నది ఈ పథకంలో కీలకాంశం. అయితే తాగునీరు, పారిశుద్ధ్యానికి ప్రత్యేక నిధుల కేటాయింపు లేకపోవడం గమనార్హం.

రాజీవ్ ఆవాస్ యోజన ఏకైక లక్ష్యం 'మురికి వాడలు లేని స్థాయి'కి ఎదగడం. ఇందులో ఇప్పటికే ఉన్న మురికి వాడల నిర్మూలనతో పాటు... మురికి వాడల సృష్టికి కారణమయ్యే అంశాలను పరిష్కరించడం ముఖ్యమైంది. ఈ పథకంలో పట్టణ పేదలకు ప్రాథమిక వసతులు కల్పించడంతో పాటు స్థానిక సంస్థల బడ్జెట్‌లో దానికి తగ్గ నిధుల కేటాయింపు కీలకమైంది. రాజీవ్ ఆవస్ యోజన పథకంలో సంస్కరణలో పేర్కొన్న పట్టణ పేదలకు ప్రాథమిక సౌకర్యాల కల్పనలో తాగునీరు, పారిశుధ్యం భాగంగా ఉంటాయి. ఈ పథకంలోని ప్రధాన ఉద్దేశ్యం అంతా ఏంటంటే.. ఈ లక్ష్యాలను సాధించడానికి ప్రత్యేకంగా నిధులను కేటాయించకపోవడం అతి ముఖ్యమైన అంశం.

నూతన గృహ నిర్మాణంతో పాటు ఉన్న వాటినే మెరుగు పర్చడం ద్వారా పేదలకు ఇంత గూడు కల్పించడంతో పాటు ఐహెచ్ఎస్‌డీపీ సామూహిక మరుగుదొడ్ల నిర్మాణం, నీటి సరఫరా, వర్షపు నీటి కాల్వల నిర్మాణం, సామూహిక స్నాన గదులు, ప్రస్తుతం ఉన్న వీధులను వెడల్పు చేయడం, మురికి పారుదల వ్యవస్థను మెరుగుపర్చి, వీధి లైట్లను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకంలో మురికివాడలను మెరుగుపర్చడం, నిర్వాసితులకు ఆవాసాలను కల్పించడం భాగంగా ఉంటూ పట్టణ ప్రణాళికపై దృష్టి కేంద్రీకరిస్తుంది. ఇక నిధుల కేటాయింపు యంత్రాంగం రూపు రేఖలు స్పష్టంగా రూపొందించడం జరిగింది.

జాతీయ పట్టణ పారిశుధ్య విధానం, 2008 లక్ష్యమంతా పట్టణ భారతాన్ని కమ్యూనిటీల నిర్వహణలోకి ఆరోగ్యవంతమైన, జీవించడానికి అనువైన నగరాలు, పట్టణాలుగా మారుస్తూ, విశ్వజనీన పారిశుధ్యాన్ని కల్పించడం. భారతదేశంలో పట్టణాలను పారిశుద్ధీకరిస్తూ అందులో పట్టణ పేదలను, మహిళలను భాగస్వాములుగా చేస్తూ " అన్ని భారతీయ పట్టణాలు నగరాల్లో సంపూర్ణ పారిశుధ్యాన్ని సాధించడంతో పాటు ఆరోగ్యకరమైన, జీవించడానికి అనువైన చక్కటి సుస్థిరమైన ప్రజా ఆరోగ్య, పర్యావరణ పరిస్థితులను అందరు పౌరులకు కల్పిస్తూ అందులోనూ పట్టణ పేదలు, మహిళలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం" (కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ, 2008) లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ విధానంలో ప్రధాన లక్ష్యమంతా ప్రజలను చైతన్యవంతులను చేయడం, అలవాట్లలో మార్పు తీసుకొని రావడం, బహిరంగ మలవిసర్జన లేని నగరాలుగా తీర్చిదిద్దడం, నగర వ్యాప్తంగా సమగ్ర పారిశుధ్యాన్ని సాధించడం, అన్ని పారిశుద్ధ్య వ్యవస్థల నిర్వహణను సరిగ్గా నిర్వర్తించడం కీలకమైనవి. ఇక్కడ కూడా, రాష్ట్రాల పట్టణ పారిశుద్ధీకరణ వ్యూహాలు మరియు నగర పారిశుధ్య ప్రణాళికలపై జాతీయ పట్టణ పారిశుధ్య విధానం, 2008 అధికాధికంగా ఆధారపడి ఉంది. ఇక పట్టణ పేదలను విపరీతంగా బాధించే మరో అంశం నివాస స్థలం, దీంతో వీరు నివాస పరంగా అస్థిరమైన అభద్రతకు గురవుతుంటారు. వీరికి ఎప్పుడూ ఖాళీ చేయాల్సిన భయంతో పాటు సౌకర్యాల లేమి పట్టి పీడిస్తుంటాయి. ఇందులో తాగునీరు, పారిశుధ్యం సమస్యలు కీలకం కాగా ఇదంతా చివరికి మురికివాడల్లోని అసౌకర్యాల లేమి, అపరిశుభ్రత మహిళలపై భారంగా మారుతుంటాయి. పారిశుధ్య విధానం అంశాలను పరిగణనలోకి తీసుకొన్నా... ఈ సమస్యలపై ఎలా స్పందించి పరిష్కరించాలో మున్సిపాలిటీలకు, ఈ రంగంలో కృషి చేసేవారికి, మరీ ప్రధానంగా పారిశుద్ధ్య కల్పన, తాగునీటి సౌకర్యాల ఏర్పాటులో భాగస్వాములైన వారికి దశాదిశా నిర్దేశం లేకపోవడం ఒక లోపంగానే భావించాలి.

జాతీయ పట్టణ ఆవాస మరియు గృహ నిర్మాణ విధానం, 2007 సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటు ధరల్లో అన్ని సేవలు, గూడు, భూమి పంపిణీలో సమానత్వాన్ని పాటిస్తూ దేశంలో సుస్థిరమైన నివాసల అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో మహిళలను కూడా అన్ని స్థాయి నిర్ణయాల్లో భాగస్వామ్యులను చేయడం ద్వారా గృహనిర్మాణ విధానం, కార్యక్రమాల రూపకల్పన చేయడంలో, అమలు చేయడంలో వారికి భాగం కల్పించడం కీలకమైంది. దీంతో పాటు, మహిళ నేతృత్వంలో నడిచే గృహాల్లో ప్రత్యేక అవసరాలను అంటే ఒంటరి మహిళలు, పనిచేసే మహిళలు, సంక్లిష్టమైన పరిస్థితుల్లో జీవనం సాగించే మహిళ ప్రత్యేక అవసరాల కోసం అందించే మౌలిక సౌకర్యాల కల్పనలో తాగునీరు, పారిశుధ్యం ముఖ్యమైనవి. తన మార్గదర్శకాల్లో మహిళలను కూడా భాగస్వామ్యం చేసే ఏకైక విధానం ఇదొక్కటే కావడం గమనార్హం.

కేంద్ర పట్టణ పేదరిక నిర్మూలన, గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ ఐఎల్‌సీఎస్ వంటి కేంద్రీకృత అనుబంధ పథకాలను పట్టణ ప్రాంతాల్లో అమలు చేస్తుంది. ఈ పథకంలోని ప్రధాన లక్ష్యం అంతానూ పాత పద్ధతిలోని మరుగు దొడ్ల స్థానే నీటితో నిండిన సెప్టిక్ ట్యాంకు లావెట్రీలను ఈడబ్ల్యుఎస్ కేటగిరి కిందకు వచ్చే దేశంలోని పట్టణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు లేని ప్రాంతాల్లో నిర్మించడం. ఇది పట్టణాల్లో ప్రధానంగా పారిశుధ్యాన్ని మెరుగుపరుస్తుంది. అయితే మరింత ముఖ్యమైన విషయం ఏంటంటే మనుషులతో మలాన్ని ఎత్తివేసే విధానాన్ని నిర్మూలిస్తుంది. కేంద్ర పట్టణ పేదరిక నిర్మూలన, గృహ నిర్మాణ మంత్రిత్వశాఖ, 2007 మదింపు నివేదిక ప్రకారం పారిశుద్ధ్యంతో కూడిన మరుగుదొడ్ల నిర్మాణంతో వాటి సొంతదారులకు సాంఘిక ప్రతిష్ట పెరుగుతుంది.

పారిశుధ్యానికి సంబంధించినంత వరకు విధానాలు, పథకాలు ఎన్ని ఉన్నప్పటికీ ఆయా పథకాల ద్వారా పట్టణ పారిశుధ్యానికి జరిగిన కేటాయింపులను గుర్తించడం కష్టతరమైన విషయంగానే చెప్పాలి. ఐఎల్‌సీఎస్ పథకం ఒక్కటే బడ్జెట్‌లోని కేటాయింపుల్లో మనకు కనిపిస్తుంది. కింది పట్టిక ఒకటిలో సూచించిన విధంగా ఐఎల్‌సీఎస్‌కి హెచ్‌యూపీఏ కింద జరిపిన కేటాయింపులు నామమాత్రంగా ఉంటూ వర్ధమాన సంవత్సరంలో మరీ తక్కువకు కుదించుకొని పోవడం గమనించవచ్చు. 2011లో గృహాల జాబితా, గృహ గణాంకాల ప్రకారం దేశంలో 7.94 లక్షల మరుగుదొడ్లు ఉండగా, మలాన్ని రాత్రిపూట తీసుకెళ్లే కార్మికుల సంఖ్య అత్యాధికంగా ఉండడం ఆందోళన కలిగిస్తుంది (సెన్సస్ ఆఫ్ ఇండియా, 2011).

పట్టణ పారిశుధ్య విధానం మరియు సమగ్ర చౌక పారిశుద్ధ్య కార్యక్రమం కాకుండా ఇందులోని మరే విధానం, పథకం కూడా నేరుగా తాగునీటి సరఫరా, పారిశుధ్యంపై పనిచేయడం లేదు. ఉపాధి కల్పన లేదా పేదలకు గృహ నిర్మాణ కార్యక్రమాలతో తాగునీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలు అనుసంధానమై ఉంటూ వాటికంటూ ప్రత్యేక కార్యక్రమం లేకపోవడం గమనార్హం. అయితే పారిశుధ్యం అంటే కేవలం మరుగుదొడ్ల నిర్మాణం ఒక్కటి మాత్రమే కానందున పరిశుభ్రమైన వాతావరణం సృష్టించాల్సి ఉన్నందున చెత్తాచెదారాన్ని తొలగించే సదుపాయాలు గుర్తింపు పొందని మురికి వాడల్లో 38 శాతంగా ఉండడం ఆందోళన కలిగించే విషయం.

**భారతదేశంలో పట్టణ మురికివాడల్లో కీలకాంశాలు (శాతంలో)**

| పట్టణ మురికివాడల్లో కీలక సూచికలు | గుర్తించినవి | గుర్తించనవి |
|---|---|---|
| మరుగుదొడ్డి సౌకర్యం లేనివి | 16 | 42 |
| డ్రైనేజీ సౌకర్యం లేని మురికివాడలు | 11 | 45 |
| చెత్త ఎత్తివేసే ఏర్పాట్లు లేని మురికివాడలు | 11 | 38 |

**(వనరు:** భారతదేశంలో పట్టణ మురికివాడల కీలక సూచికలు, ఎన్ఎస్ఎస్, 69వ రౌండ్, జాతీయ శ్యాంపిల్ సర్వే కార్యాలయం, కేంద్ర గణాంక మరియు పథకాల అమలు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం 2013).

పట్టణ మురికివాడల్లో పారిశుధ్య సమస్యను గురించి వివరించాలంటే తమిళనాడులోని తిరుచునాపల్లిని చక్కటి ఉదాహరణగా పేర్కొనవచ్చు. పట్టణాధికారులు, కమ్యూనిటీలు, ఎన్జీవోలు కలిసికట్టుగా నగరంలోని పారిశుధ్య సమస్యను చక్కగా పరిష్కరించారు. పట్టణంలోని మురికివాడల నివాసితులకు సామూహిక నిర్వహణలోని మరుగుదొడ్లను అందుబాటులోకి తెచ్చారు. దీంతోపాటు స్నానం, బట్టలు ఉతికే సౌకర్యాలను కల్పించారు (వాటర్ ఎయిడ్ ఇండియా, 2008). ఇదంతా

కేవలం నగరాభివృద్ధి అధికారులు, కమ్యూనిటీలు, ఎన్జీవోలు కలిసికట్టుగా సాగించిన కృషి ఫలితంగా సాధ్యమైందని చెప్పాలి. దీంతోపాటు మురికి లేని పరిశుభ్రమైన వాడల కల్పనకు భారీ యెత్తున నిధులు అవసరం లేదని రుజువైంది. అంతే కాకుండా, మురికివాడల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టే నగరాధికారులు ఉండాలని తేలింది. దీనికి సామూహిక కార్యాచరణ, కమ్యూనిటీల భాగస్వామ్యం, ఎన్జీవోల సహకారం అవసరమని రుజువైంది. కమ్యూనిటీలే వారి మరుగుదొడ్ల నిర్వహణ చేపట్టడంతో మహిళా సాధికారతతో పాటు అనేకానేక సానుకూల ప్రభావాలు వ్యక్తిగతంగా కమ్యూనిటీ పరంగా వెలుగు చూశాయి.

మరోవైపు, ఆసియా నగరాల్లో తాగునీరు, పారిశుధ్యం అందుబాటులో మహిళల హక్కులు (2009–2011) అధ్యయనంలో అంతర్జాతీయ అభివృద్ధి పరిశోధనా కేంద్రం (ఐడిఆర్సి), జాగోరి మరియు అంతర్జాతీయ నగరాల్లో మహిళలు సంస్థ పరిశీలనలో ఢిల్లీ ప్రభుత్వం 2011–12 సంవత్సరంలో జేజే కాలనీ వాసుల కోసం నీటి సరఫరాకి కేవలం రూ.30, పారిశుధ్యానికి రూ.80 మాత్రమే వ్యయం చేయడం బయటపడింది. ఢిల్లీలో అనేక సంస్థలు తాగునీరు, పారిశుధ్య నిర్వహణ చేస్తుండడంతో ఎవరికీ బాధ్యత లేకపోవడం, జావాబుదారీతనం లేకపోవడం గుర్తించారు. దీంతోపాటు ఈ రంగాలకు అతి తక్కువ కేటాంపులు జరగడం వెనుక తాగునీటి సరఫరా, పారిశుధ్యంపై రాజకీయ చిత్తశుద్ధి రాహిత్యం బహిర్గతం అయింది. పైగా జేజే పునరావాసిత కాలనీల్లో నివాసముండే వారి యెడల యూఎల్బీల్లో నిరాశజనక వైఖరి ఉన్నట్లు తేలింది. అందువలన, ఈ రెండు ఉదాహరణలను పరిగణనలోకి తీసుకుంటే దేశంలో పారిశుధ్య పథకాల అమలు భిన్నాభిన్నంగా ఉంటూ వాటి విజయాలు అనేక అంశాలపై ఆధారపడినట్లు తేలడంతో ఒకే విధానం అంతటా వర్తిస్తుందని చెప్పలేని స్థితిని గమనించాల్సి ఉంటుంది.

**ముగింపు**

భారతీయ అభివృద్ధి కథనంలో ఒక ఆసక్తికరమైన అంశం ఏంటంటే దేశంలోని పారిశుధ్య గణాంకాలను గుణించడానికి ఎవరైన ఎక్కువ శ్రమించాల్సిన అవసరం లేదు. మురికివాడల జనాభా నిరంతరం పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రాథమిక వసతులైన తాగునీరు, పారిశుధ్యం వంటివి కూడా కనాకష్టంగా మారుతున్నాయి. పారిశుధ్య పరిష్కారానికి మరుగుదొడ్లు ఒక పరిష్కారం మాత్రమే కాగా, మురుగునీరు, వ్యర్థ జలాల నిర్వహణ, చెత్త నిర్వహణను కూడా నగరాభివృద్ధి అధికారులు కీలక అంశాలుగా పరిగణించాలి.

మురికివాడల్లో సురక్షిత, సుస్థిర పారిశుధ్యంతో మహిళలకు, బాలికలకు ఆరోగ్యం, రక్షణ, ప్రైవసీ, గౌరవం వంటి విషయాల్లో అపరిమితమైన ప్రయోజనాలు సిద్ధిస్తాయి. ఏది ఏమైనా ఈ అనేకానేక పథకాల్లో మహిళ ప్రాధాన్యత కనిపించకపోవడం విషాదమైతే, వాస్తవంగా మాత్రం ఇప్పటికీ మనుషులతో మలాన్ని ఎత్తివేసే విధానం అమల్లో ఉండడం శోచనీయం. ఎండిపోయిన మరుగుదొడ్ల స్థానే నీటితో నిల్వ ఉండే లావెట్రీల నిర్మాణంలో మనం ఎంతైనా చేయాల్సి ఉందన్నది తేలుతోంది. మరింత సుస్థిరమైన, విస్తృతమైన ప్రచారంతోనే పారిశుధ్య హక్కుపై భారీ స్థాయిలో అవగాహన కల్పించడం సాధ్యమవుతుంది. మొదట మనుషుల చేత మలాన్ని ఎత్తివేసే వ్యవస్థను సంపూర్ణంగా రద్దు చేయాల్సి ఉంది. మరుగుదొడ్ల నిర్మాణంలో సరికొత్త, వినూత్న సాంకేతికతను ప్రోత్సహిస్తూ, సురక్షిత పారిశుధ్య ఆచరణపై అవగాహన పెంచాలి.

మురికివాడల్లో భూమిపై హక్కులు, జీవనోపాధి అవకాశాలు, విద్య, ఆరోగ్య సౌకర్యాలు వంటి మౌలిక అంశాలపై దృష్టి పెట్టడం ద్వారా పారిశుధ్య పథకాలను మరింత ప్రభావవంతంగా అమలు చేయడం మరీ ప్రత్యేకించి పట్టణ ప్రాంతాల్లో సాధ్యమవుతుంది (పాండా మరియు అగర్వాల్, 2013). పట్టణ పారిశుద్ధీకరణలో విధానాలు, పథకాలన్నీ ప్రభావవంతమైన ఆచరణ, బడ్జెట్లో కేటాయింపులు లేకపోతే తక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. బలమైన రాజకీయ ఆచరణ అన్నది రాష్ట్ర స్థాయిలో, మునిసిపల్ లెవల్లో ఉండడం కూడా పట్టణ పారిశుద్ధీకరణను ప్రభావవంతం చేస్తుంది.

ఇప్పుడు "స్మార్ట్ సిటీస్" అన్న నినాదం తెరపైకి వస్తోంది. దీన్ని ఆహ్వానించాల్సిందే. అదే సమయంలో ప్రస్తుత ప్రభుత్వం స్వచ్ఛ్ భారత్ అభియాన్ కార్యక్రమం ద్వారా పారిశుధ్యంపై దృష్టి పెట్టింది. కోట్లాది రూపాయల వ్యయంతో మహాత్మాగాంధీ క్లీన్ ఇండియా ప్రోగ్రామ్ కూడా వచ్చింది. ఏదేమైనా దేశంలో పారిశుధ్యం అన్నది చెత్త పదంగా కాకుండా ప్రాముఖ్యత సంతరించుకోవడమన్నది కాలక్రమంలోనే తేలాల్సి ఉంది.

**యోజన**

ఫిబ్రవరి 2015 సంచిక **"సమాఖ్య విధానం మరియు రాజ్యపరిపాలన"** అనే అంశంతో, మార్చి 2015 సంచిక **"బడ్జెట్ 2015–16"** అనే అంశంతో ప్రత్యేక సంచికగా వెలువడుతుంది.

యోజన (తెలుగు) పత్రిక చందా వివరాలు, చిరునామా మార్పు, పత్రిక అందకపోవడం వంటి విషయాలపై ఫోన్ నెంబర్ 040–23310162 పై నేరుగా సంప్రదించవచ్చు. యోజన పత్రిక చందాకు సంబంధించిన వివరాల కోసం yojana_subscribe@yahoo.in కి మెయిల్ చేయగలరు.

***– సీనియర్ ఎడిటర్***

# స్వచ్ఛభారత్ అభియాన్ - నూతన ఒరవడి

గత ప్రభుత్వం అమలు చేసిన నిర్మల్ భారత్ అభియాన్ ప్రస్తుత సర్కారు నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ అభియాన్‌ల ఉద్దేశ్యం ఏమిటంటే కేవలం కొంతమంది చీపుళ్ళు చేతబట్టి రోడ్లు ఊడ్చడం ఒక్కటే కాదు. దీని విశాల లక్ష్యం పరిశుభ్రతపై అవగాహనను ఉధృతం చేయడమే! ఈ వ్యాసం ద్వారా రచయిత పరిశుభ్రతపై ప్రచారాన్ని మూలాల నుంచి విశ్లేషించి దేశంలోని వివిధ నగరాలలో పారిశుధ్య నిర్వహణ అందులోని లోపాలను క్షుణ్ణంగా పరీక్షించి మనముందు ఉంచారు. రాజ్యాంగపరంగా చూస్తే పురపాలక సంఘాలు స్వయంగా కాని, నియమిత ఏజంట్ల ద్వారాగాని ఘనపు వ్యర్థాల నిర్వహణ చేపట్టాలి. అసంఘటిత రంగంలో చెత్తను ఏరుకొనే వారు, వీధి వీధి తిరుగుతూ చెత్త సామాన్లు కొనుగోలు చేసేవారు, తిరిగి వినియోగింపదగిన వ్యర్థాలు ఉత్పన్నం చేసే వారి నుంచి, పురపాలక సంఘం కూడబెట్టిన వ్యర్థాలను కొనుగోలు చేసి వీటిని తిరిగి వినియోగంలోనికి తీసుకువచ్చే సంస్థలకు సరఫరా చేసే వ్యాపార సంస్థలు మనకు కనిపిస్తాయి. పరిశుభ్రతపై నిర్వహించే ఏ ప్రచారమైనా వ్యర్థాలు తొలగించే విధానంలో పనిచేసే వ్యక్తుల గౌరవానికి న్యాయపరమైన డిమాండ్లను పరిగణనలోనికి తీసుకోవాలి. ఈ రంగాలకు అనుబంధ రంగాలను తగిన సంస్థాగత అమరికల ద్వారా పటిష్ఠం చేయాలి.

**పరిచయం**

సమయానుకూలంగా ఏర్పాటుచేసిన కమిటీలు వివిధ ప్రభుత్వాలను ఘనపు రూప వ్యర్థాల నిర్వహణలో సంఘటిత, అసంఘటిత వ్యవస్థల మధ్యనున్న సంబంధాన్ని విశదీకరించాయి. ఈ రెండు వ్యవస్థలను ఒకదానితో మరొకటి విలీనం చేయవలసిన అవసరాన్ని కూడా నొక్కి చెప్పాయి. ప్రణాళికా సంఘంచే నియమించబడిన జె.ఎస్. బజాజ్ సారథ్యంలోని అత్యున్నత కమిటీ ఘన రూప వ్యర్థాల తొలగింపు పై 1995లో కొన్ని విలువైన సూచనలు చేసింది. బజాజ్ కమిటీ నివేదికలో కొన్ని భాగాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

"అభివృద్ధి చెందిన దేశాలకు భారతదేశం అనుసరణీయమైన మార్గాన్ని సూచిస్తోంది. ఘనవ్యర్థాలలో ఏ ఒక్కటీ మిగల కుండా కాగితం, ప్లాస్టిక్ వస్తువులు, గాజు వస్తువులు, గుడ్డలు వంటి వాటిని కూడా తిరిగి వినియోగంలోకి భారత్ తీసుకువస్తోంది. వ్యర్థాలను తిరిగి వినియోగంలోకి తీసుకురావడాన్ని ప్రోత్సహించి, ఈ విధమైన వ్యాపకాన్ని మరింత బలోపేతం చేయాలి. సేకరించడానికి కొంత నామమాత్రపు ఖర్చు మాత్రమే అవుతుంది. పట్టణ ఘన వ్యర్థాలనుంచి చెత్త ఏరుకునేవారు తిరిగి వినియోగించదగిన వస్తువులను సేకరించడంలో ముఖ్య పాత్రపోషిస్తారు. అయితే మహిళలు, బాలలతో కూడినట్టి చెత్త ఏరుకునేవారు. అత్యంత అపరిశుభ్రమైన పరిస్థితులలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. తిరిగి వినియోగించదగిన వస్తువులు సేకరణ, వినియోగంలో ప్రస్తుతం అమలులోనున్న వ్యవస్థను మరింత మెరుగుపరచాలి. చెత్త ఏరుకునేవారి వ్యవస్థను క్రమబద్దీకరించి వీరిని ఒక సహకార సంస్థ పరిధిలోకి తీసుకొని రావాలి. తిరిగి వినియోగించే వీరు ఇళ్ళనుంచే సేకరించేవిధంగా తీర్చిదిద్దాలి. వ్యర్థాలను

---

**పూర్ణిమ చికర్మాని,** అసోసియేట్ ప్రొఫెసర్, ఎస్.ఎన్.డి.వి. మహిళా విశ్వవిద్యాలయం, పూణె

అదేసమయంలో ఇళ్ళనుంచేవారు వ్యర్థాల సేకరించి రహదారులకు ఇరువైపులా గల చెత్తను పారవేసే స్థలాలలో నిక్షిప్తం చేసేలా చర్యలు తీసుకోవాలి. అసంఘటిత రంగంలోని నగర పేదలు రహదారి పక్కన ఉండే చెత్తను పారవేసే స్థలాలను తిరిగి వినియోగించే చెత్తను తవ్వితీసే విధానాన్ని వారు స్థాయిలోని కేంద్రాల నుంచి గ్రహించే విధానంతో మార్పుచేయాలి. ఈ కేంద్రాలకు చిన్న చిన్న బళ్ల ద్వారా చెత్తను చేరవేస్తారు. చెత్తను సేకరించే వారితో ఏర్పడిన సహకార సంస్థ లేదా స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి కేంద్రాల నిర్వహణలో పాలుపంచుకోవాలి. ప్రత్యామ్నాయంగా చెత్త సేకరించే వారిని పురపాలక సంఘాలు విధులలోకి చేర్చుకోవాలి. తద్వారా వీరికి నగర ఘనవ్యర్థాలసేకరణకు తిరిగి చెత్త వినియోగంలోనికి తెచ్చే విధానానికి మధ్య ఏర్పడ్డ కీలక లింకుగా గుర్తింపు లభిస్తుంది. వ్యర్థాలు పారవేసే స్థలాల నుంచి వాటిని సేకరించడం వలన కలిగే ఆరోగ్య సమస్యలను నిరోధించడమేగాక వీరు కార్యకలాపాలు నిర్వహించుటకు తగిన పరిస్థితులు ఏర్పడతాయి. తద్వారా వీరికి మరింత ఆర్థిక వెసులుబాటు కలిగే వీలుంది. వ్యర్థాలను తిరిగి వినియోగంలోనికి తెచ్చే వ్యాపారంలో వీరికి కలిగిన లోతైన అవగాహనతో తిరిగి వినియోగంలోనికి తెచ్చే వ్యర్థాలను సక్రమంగా వినియోగిస్తారు. వీరునిర్వహించే సహకార సంస్థ ఏదో ఒకనాడు లాభదాయకమైన పరిశ్రమగా రూపాంతరం చెందేవీలుంది.

సమీప భవిష్యత్‌లో నానాటికి వృద్ధి చెందుతున్న నగరాలు ఘనవ్యర్థాలను త్యజించేవిధానాన్ని రూపొందించుకోవాలి. ముడి పదార్థాల ఖర్చు పెరుగుతున్న దృష్ట్యా, పర్యావరణానికి కలిగే హానిని నిరోధించడానికి వ్యర్థ పదార్థాలను తిరిగి వినియోగంలోనికి తేవడం చాలా ముఖ్యం. దీనిని అన్ని స్థాయిలలోనూ అమలు చేయాలి. వీటితోపాటు నగరాలలో వ్యర్థాలను త్యజించడంకోసం అయ్యే ఖర్చు దృష్ట్యా వ్యర్థాల సేకరించేవారు నగర ఆర్థిక వ్యవస్థకు నగరాలను శుభ్రపరుస్తూ తిరిగి వినియోగించే పదార్థాల సేకరణ కార్మికులను సమకూరుస్తూ ఎన్నో పరిశ్రమలకు ముడిసరుకును అందిస్తున్నారు. ఈ దృష్ట్యా వ్యర్థాలను సేకరించేవారు ఎంతో ప్రాముఖ్యతగల వృత్తిని నిర్వర్తిస్తున్నారు. వీరిని గౌరవంతో చూస్తూ మరింత క్రమపద్ధతిలో తీర్చిదిద్దవలసిఉంది.

నగర ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ చర్యలకు ప్రణాళికా బద్ధంగా పారిశుధ్య పనివారి సహకార సంఘాలను స్వచ్ఛంద సంస్థల తోడ్పాటుతో ఏర్పాటు చేయాలి. మొదటి తరగతికి చెందిన నగరాల ఘన వ్యర్థాల నిర్వహణపై నివేదిక, రెండవ జాతీయ లేబర్ కమిషన్ నివేదికలు కూడా బజాజ్ కమిటీ నివేదికల వంటి వాటినే వెలువరించాయి. నవంబర్ 2014లో నివేదిక సమర్పించిన టిఎస్ఆర్ సుబ్రమణియన్ ఆధ్వర్యంలోని అడవులు, పర్యావరణంపై అత్యున్నత కమిటీ కూడా దాదాపు ఇటువంటి నివేదికనే సమర్పించింది. ఈ కమిటీల సిఫారసుల ద్వారా తెలిసిందేమంటే మార్కెట్ ప్రేరేపిత రీసైక్లింగ్ పరిశ్రమ ప్రభుత్వ తోడ్పాటు లేకుండానే మనుగడసాగిస్తోంది. లక్షలాది టన్నుల వ్యర్థాలు గుంతలు పూడ్చడానికి ఉపయోగపడే బదులు తయారీ రంగంలోకి మళ్లించబడుతూ సహజవనరులను పొదుపుగా వినియోగించడానికి ఎంతో తోడ్పాడుతున్నాయి. ఈ విధానంలో వ్యర్థాలు త్యజించే స్థలాలనుంచి చెత్తను పరిశ్రమలకు మళ్ళించి ఎంతోమంది ఉపాధి పొందుతున్నారు. సుమారు ఒక శాతం నుంచి 2 శాతం వరకు నగరాలలో పనిచేసే వారు వ్యర్థాలను రీసైక్లింగ్‌కు సేకరించుట, వ్యర్థాలతో వ్యాపారం నిర్వహించుట, ఇతర మధ్యంతర విధానాల ద్వారా వ్యర్థాలను ఉత్పత్తి రంగాలకు మళ్ళించుట వంటి కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారు.

**ఘనవ్యర్థాల నిర్వహణ, తిరిగి వ్యర్థాలను వినియోగంలోకి తేవడం : సమాంతర రేఖలు**

వ్యర్థాలను తిరిగి వినియోగంలోనికి తేవడం ప్రయోజనకారి అయితే, సంఘటిత అసంఘటిత రంగాలను విలీనం చేయడం అనే అంశం గత రెండు దశాబ్దాలుగా ఎందుకు నత్తనడకన సాగుతోంది.

మనం పురపాలక సంఘాలు, డిమాండ్ కోణాల నుంచి ఈ సమస్యపై మొదటిగా దృష్టి సారిద్దాం. మొట్టమొదటిలోపం ఏమంటే ఆలోచనకు అమలుకు మధ్య పొంతన లేకపోవడమే. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా నగరాల వ్యర్థాలను నగరాల నుంచి తొలగించిన చెత్తను సక్రమంగా పారవేయడాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించాల్సిన బాధ్యత పురపాలక సంఘాల అధికారులపై ఉంది. నిర్వచనం ప్రకారం "వ్యర్థాలు అనగా దీనిని త్యజించవలసింది. ఇది ఎవరికి ఉపయోగపడనిది. దీనికి విలువ శూన్యంకాబట్టి దీనిని పారవేయవలసి ఉంటుంది". పురపాలక సంఘాలలో అనాదిగా వస్తున్న అభ్యాసం ఏమిటంటే వ్యర్థాలను సేకరించడం దీనిని నియమిత స్థలాలకు రవాణాచేసి త్యజించడం. ఇటీవల వ్యర్థాలను మండించి ధ్వంసం చేస్తున్నారు. దీనికి కారణం కొన్ని పురపాలక సంఘాలకు చెత్తలో ఏఏ పదార్థాలు ఉంటాయి. వీటిని తిరిగి వినియోగంలోనికి ఎలా తేవాలి వంటి అంశాలపై అవగాహన లేకపోవడమే. వ్యర్థాల నిర్వహణ అనగా సేకరించబడిన చెత్తలోనున్న వివిధ వ్యర్థాలను గుర్తించి వాటిని తగిన విధంగా పరిష్కరించడం. చెత్తను తిరిగి వినియోగంలోనికి తేవడం. కొన్ని రకాల వ్యర్థాలకు మరమ్మత్తులు నిర్వహించడం, తగిన విధానంలో తిరిగి వినియోగంలోకి తేవడం, కేవలం తిరిగి వినియోగంలోనికి తేవడానికి వీలుపడని

వ్యర్థాలను గుంతలు పూడ్చడానికి వినియోగించుకోవడం. అయితే వ్యర్థాల నిర్వహణపై తగిన అవగాహన లేమి కనిపిస్తోంది. రెండవది పురపాలక సంఘాలు సాంకేతిక యజమాన్య సంస్థల సమ్మోహన శక్తినుంచి బయట పడలేకపోతున్నాయి. మూడవకారణం చెత్తను ఉత్పన్నం చేసే ఓటర్లను అదనపు పన్నులు చెల్లించేలా రాజకీయ నాయకులు ప్రేరేపించలేక పోతున్నారు. అంతేగాక చెత్తను అట్టడుగుస్థాయిలోనే వేరుచేయడం వంటి నిబంధనలు అమలు చేయడంలో ఆశక్తులౌతున్నారు.

నాలుగవ కారణం చెత్త ఉత్పన్నం చేసేవారు సమీప గ్రామాలలోని చెత్తను త్యజించడం, వీధులలో మాయమైన చెత్త తరువాత ఏమౌతుందో అసలు పట్టించుకోవడం లేదు.

చివరగా విధాన నిర్ణేతలు, సంస్థాగత మదుపుదారులు ఖర్చుతో కూడుకున్నట్టి, సాంకేతిక విజ్ఞానం ఆధారిత కేంద్రీకృత పరిష్కారాలపై మాత్రమే మొగ్గు చూపుతున్నారు. ఇతర పరిష్కారాలపై కినుక వహిస్తున్నారు. సేవల అందచేత బాధ్యత పురపాలక సంఘాలపై ఉంది. అయితే వీటి పన్నురాబడి వనరులు అంతంతమాత్రమే. ఇవి నిధులకోసం కేంద్ర రాష్ట్రప్రభుత్వాలపై ఆధారపడి ఉన్నాయి.

అసంఘటిత రంగంలోనున్న రీసైక్లింగ్ వర్కర్ల కోణం నుంచి సమస్యను పరికిస్తే, ఇటువంటి పని వారల పేర్లను నమోదుచేసి వారికి గుర్తింపు నిచ్చే వ్యవస్థ ఏదీ అమలులో ఉన్నట్లు కనిపించదు. చెత్త ఏరుకునే పనంటే ఏవగింపు ప్రజలలో ఉంది. ఇటువంటి పని అట్టడుగు వర్గాలకు చెందిన దళితులు, అల్పసంఖ్యాక వర్గాలుమాత్రమే చేపడతారని అపోహ. చెత్త ఏరుకునేవారు ఇంటింటికి తిరిగి చెత్తను కొనుగోలు చేసేవారు స్వతంత్రంగా గాని, కుటుంబం లేదా రక్తసంబంధీకుల సమూహాల పరిధిలో పనిచేస్తారు. వర్కర్ల సంఘాలు, ట్రేడ్ యూనియన్లు వీరిని ఏమాత్రం పట్టించుకోవు. తిరిగి వినియోగించబడే పదార్థాలను ఏరుట, వాటిని వివిధ విభాగాలుగా వర్గీకరించటం నైపుణ్యతతో కూడిన పని. వీరు సేకరించే వ్యర్థాలకు మార్కెట్ లేదు. నియమిత పని చేసే స్థలం లేకపోవుటచే వీరు బహిరంగ స్థలాలలో పనిచేస్తారు. ఈ కారణంచే పురపాలక సంఘాలు, ప్రజలు వీరే సమస్యకు కారణం అని వ్యవహరిస్తున్నారు. నిజానికి వీరుపరిష్కారం కొంత మేర సూచిస్తున్నారు. మునిసిపల్ వర్కర్ల, చట్టం అమలుచేసే అధికారుల నుంచి వేధింపులు సర్వసామాన్యం అసంఘటిత రంగ కార్మికులు చెత్తను కొనుగోలు దారుపైనే ఆధారపడతారు. వీరు కొనుగోలు దారుకు చెత్తను విక్రయిస్తారు. అవసరమైనపుడు ఆదుకుంటాడని అతనికే విక్రయిస్తారు. సంఘటిత, అసంఘటిత వ్యవస్థలు ఒకదానికొకటి సమాంతరంగా పనిచేస్తాయి. ఇవి చెత్తను వేరు చేసే ప్రక్రియలో మాత్రమే కలుస్తాయి. ఆ సమయంలో అసంఘటిత రంగ కార్మికులు చెత్తనుంచి తిరిగి వినియోగపడే వస్తువులను సేకరిస్తారు. తర్వాత విభాగంలో అసంఘటిత రంగ కార్మికులను సంఘటిత రంగంలోనికి విలీనం చేసే దిశగా జరిగిన ప్రయత్నాల గురించి చర్చిద్దాం.

**పనివారల వ్యవస్థల విలీనానికి గల అవకాశం**

ఘనవ్యర్థాల నిర్వహణ, తిరిగి వినియోగంలోనికి తేవడం ప్రక్రియలో చెత్త ఉత్పన్నం చేసే వారి నుంచి విధ రకాలుగా వేరు చేయబడిన చెత్తను సేకరించటం, రవాణాలో ఇవి ఒకదానితో మరొకటి కలిసి పోకుండా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. వేరు చేయబడిన చెత్తను తిరిగి ప్రాసెస్ చేయడానికి చాలా విధానాలు అమలులో ఉన్నాయి. అయితే దీనిని కేంద్రీకృత సేకరణ, రవాణా విధానాలద్వారా సేకరించాలి. పెరటితోటలు, ఇతర వ్యర్థాలు, ఇతర గృహసంబంధ వ్యర్థాలన్నీ గుంతలు పూడ్చడానికి తప్ప ఇంకెందుకూ పనికిరావు. చెత్త ఏరుట, వీధులు ఊడ్చుట అనేవి ఎక్కువ పనివారి సేవలు అవసరమయ్యే విధులు. ఈ కారణంగా అరకొర సిబ్బందితో సతమతమయ్యే పురపాలక సంఘాలలో ఇటువంటి పనివారలే హెచ్చుగా ఉంటారు. ఘన వ్యర్థాల రీసైక్లింగ్‌లో చెత్త సేకరణ, రవాణా ఖర్చుతో కూడుకున్నట్టివి. ఈ కారణ:గా అసంఘటిత రంగ కార్మికులను చెత్త సేకరణలో సంఘటిత రంగంలో విలీనం చేయడం వలన నిర్దిష్ఠ ప్రయోజనాలున్నాయి. మహారాష్ట్రలోని పూణె పురపాలక సంఘం, సిప్రీంచించ్‌వాడ్ పురపాలక సంఘాలలో జరిగిన విలీనాన్ని సోదాహరణంగా పరిశీలిద్దాం.

**పుణెమునిసిపల్ కార్పొరేషన్‌లో అసంఘటిత రంగాలలో విలీనం**

కగడ్, కచ్‌పాత్ర కష్టకారి పంచాయత్ (స్వచ్ఛ్) పూణె మునిసిపల్ కార్పొరేషన్‌లతోడ్పాటుతో స్వయం ఉపాధి పొందుతున్న పారిశుధ్య కార్మికుల స్వయం ప్రతిపత్తిగల సహకార సంస్థ 2007లో రూపుదాల్చింది. ఇంటింటికీ తిరిగి 4 లక్షల గృహయజమానులు, 28 వేల మురికివాడల నుంచి 2300 మంది స్వచ్ కార్మికులు చెత్తను రోజూ సేకరిస్తారు. దీనికి వీరు యూజర్ ఫీను వసూలుచేస్తారు. అత్యల్ప రుసుం నిర్ణయించారు. అయితే దీనిని సేవలు అందచేసేవారు, పొందేవారు పరస్పరం చర్చించి సమయానుకూలంగా మార్పు చేసే వీలుంది.

ప్రతి స్వచ్ సభ్యుడు తన ఆదాయంలో ఐదు శాతం సహకార సంస్థకు చెల్లిస్తారు. తిరిగి వినియోగించగలిగే వ్యర్థాల విక్రయం ద్వారా లభించే ఆదాయం స్వచ్ వర్కరుకే చెందుతుంది.

పూణె మునిసిపల్ కార్పొరేషన్, స్వచ్ఛ్ 2008 - 2013 కాలానికి ఒక ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీని ప్రకారం పూణె మునిసిపల్ కార్పొరేషన్ స్వచ్ సంస్థకు ఆఫీసు నెలకొల్పేందుకు స్థలం

కేటాయించాలి. దుస్తులు, రెయిన్‌కోట్లు, జోళ్ళు, భద్రతా పరికరాలు తోపుడుబళ్లు, బకెట్స్ చెత్తను వేరు చేయుటకు షెడ్లు, మురికివాలనుంచి చెత్తను సేకరించుటకు సబ్సిడీ ఏర్పాటు చేయాలి. అంతేగాక సంక్షేమ చర్యలు చేపట్టాలి. పర్యవేక్షణ ఖర్చులు భరించాలి. అవసరమైన శిక్షణను అందచేయాలి. ఒప్పందం ప్రకారం పూణె నగర పురపాలక సంఘం ప్రతి ఇంటికి రూ. 206లు చొప్పున స్వచ్ సంస్థకు చెల్లించాలి. అయితే స్వచ్ సంస్థ ప్రతి ఇంటికి పెట్టిన ఖర్చు రూ. 98లు మాత్రమే. ఈ ఒప్పందం ఈ అయిదు సంవత్సరాల అనుభవంతో కొన్ని మార్పులు, చేర్పులతో తిరిగి నవీకరించవలసి ఉంది.

గత ఐదు సంవత్సరాల ఒప్పందకాలంలో చెత్త సేకరణకు పరికరాల లేమి కారణంగా భద్రతా పనిముట్లను సమకూర్చడంలోగల లోపాలు, సంక్షేమ చర్యలు చేపట్టడంలో అలసత్వం వల్ల కలిగిన నష్టాలు

- చెత్త సేకరణ కార్మికులకు సంక్షేమ చర్యల ప్రయోజనాలు చెల్లించని కారణంగా కలిగిన నష్టం రూ. 80,50,000
- మురికివాడల సబ్సిడీలు చెల్లించని కారణంగా వీరికి కలిగిన నష్టం రూ. 50,16,000.
- పారిశుధ్య పరికరాలు సమకూర్చని కారణంగా కలిగిన నష్టం రూ. 4.67కోట్లు.
- పెరిగిన నిర్వహణా ఖర్చులు చెల్లించని కారణంగా చెత్త సేకరణ పరికరాలు మార్చకపోవడం వలన మొత్తం కలిగిన నష్టం రూ. 1.38కోట్లు.
- ఈ ఒప్పందం కాలంలో పారిశుధ్య కార్మికులను కలిగిన మొత్తం నష్టం రూ. 2.68కోట్లు.
- ఏటా చెత్త తరలింపులో పూణె మునిసిపల్ కార్పొరేషన్‌కు అయ్యే ఖర్చులో రూ. 7.22కోట్లు ఆదా (90ఎంటిపిడిల చెత్తను 365 రోజులూ రీసైక్లింగ్‌కు టన్నుకు రూ. 2200 ఖర్చుతో తరలింపు)
- ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించడంలో పొదుపు అయిన మొత్తం రూ. 30కోట్లు (రూ.10,000 కనీస వేతనం × 2300 పనివాళ్లు × 12 నెలలు = రూ. 27కోట్లు + కనీసం 10శాతం సేవల అందచేతదారు ఖర్చులు)
- చెత్తను ప్రాసెస్ చేసే ఆపరేటర్లకు ఇచ్చే టిప్పులో ఒక కోటి రూపాయలు ఆదా.
- ఈ పథకం కారణంగా పూణె మునిసిపల్ కార్పొరేషన్ ఏటా ఆదా చేసిన సొమ్ము రూ. 38 కోట్లు.

**పిప్రీ, చించ్‌వాడి మున్సిపల్ కార్పొరేషన్లలో అసంఘటిత రంగంలోని చెత్త ఏరుకునేవారి విలీనం**

2012 నవంబరు నుంచి పిప్రీ, చించ్‌వాడీ మునిసిపల్ కార్పొరేషన్ పరోక్షంగా మూడు ఒప్పందాల ద్వారా ఇంటింటికి తిరిగి చెత్త సేకరణకు 300 మంది కార్మికులను నియమించింది. ప్రతి గుత్తేదారు స్వయంరోజ్‌గార్ బేలరోజ్‌గార్ సహకార సంస్థ తరపున పనిచేస్తూ ఒప్పందాన్ని అనుసరించి పనివారలకు కనీస వేతనాలు చెల్లించాలి. పురపాలక సంఘం గుత్తేదారులకు పనివారలకు ఒక్కొక్కరికి ఇంత అని చొప్పున ప్రతినెల చెల్లిస్తుంది. దీనిని మంథన్ అని వ్యవహరిస్తారు. ప్రతి ఒక్కరికి రోజుకి చెల్లించే మంథన్ రూ. 200 పనివారల వేతనాలు, పరికరాలు బీమా సేవల పన్ను, కార్యాలయ నిర్వహణ ఖర్చులు, ఇతర ఖర్చులు, గుత్తేదారు లాభాలు అన్నీ కలిపి ఒక్కో పనివానికి రూ. 200చొప్పున చెల్లిస్తుంది. అయితే గుత్తేదార్లు వాస్తవంగా పనివారలకు చెల్లించేది రూ. 75 నుంచి రూ. 120 మాత్రమే. మంథన్ కింద చెల్లించే సొమ్ము కనీస వేతనాల కన్నా తక్కువ. సఫాయి కర్మచారీలకు వీధులు శుభ్రపరిచే మంథన్ రూపేణా చెల్లించేది తక్కువ. పనివారలకు రోజుకు ఎనిమిదిగంటల పని వేళలు, వారాంతపు సెలవులు, వేతనాలతో కూడిన సెలవు, బోనస్, గ్రాట్యూటీ ఆరోగ్య పరిరక్షణ, ప్రావిడెంట్ ఫండ్, మెటర్నిటీ ప్రయోజనాలు వంటి వాటిని కూడా అందచేయడం లేదు.

గత సంవత్సరంలో పురపాలక సంఘం పనివారలకు చెల్లించవలసిన చట్టపరమైన బాకీలు రూ. 2.3కోట్లు. మనం మునిసిపల్ కార్పొరేషన్‌ను తప్పుపట్టాలి. టెండర్లు పిలిచినపుడు అందులో సూచించినసొమ్ము కనీస వేతనాల కన్నా తక్కువ. పురపాలక సంఘం చెత్త సేకరణలో అమలుచేస్తున్న మరో ఒప్పందంలో కూడా ఇది కనీస వేతనాలను పేర్కొనలేదు. ఇది ఈ ఒక్క మున్సిపాలిటీకే పరిమితం కాదు. రాజ్యాంగం ఆర్టికల్ 12 ప్రకారం ఆదర్శవంతమైన యజమానిగా విధులు నిర్వర్తించవలసిన పురపాలక సంఘం పనివారల సంక్షేమం అమలు అయ్యేటట్లు చూడాలి. కాని ఇది తన ముఖ్యమైన కార్యకలాపాలను నిర్బంధ కార్మిక విధానంలో కార్మికులను నియమించుకొని నిర్వర్తిస్తోంది. సుప్రీంకోర్టు సంజిత్ రాయ్ వర్సెస్ రాజస్థాన్ (1983 (ఎస్‌సిసి 1525) కేసులో ఫోర్స్‌డ్ లేబర్ అనే పదాన్ని నిర్వచించింది. వత్తిడి కారణంగా కనీస వేతనం కన్నా తక్కువ వేతనానికి ఎవరైనా వ్యక్తి సేవలు అందించవలసి వస్తే అటువంటి వ్యక్తి తనకు రాజ్యాంగం 23వ ఆర్టికల్ ద్వారా సంక్రమించిన ప్రాథమిక హక్కును అమలు చేయమని కోర్టును ఆశ్రయించవచ్చును. తద్వారా తనకు కనీస వేతనం ఇప్పించేలా చేయమని కోరవచ్చును. ఆర్టికల్ 23 ఉల్లంఘనను నిరోధించి తను అందించిన సేవలు ఫోర్స్‌డ్ లేబర్ పరిధిలోనికి రాకుండా ఉపశమనం పొందవచ్చును.

(పీపుల్స్ యూనియన్ ఫర్ డెమోక్రాటిక్ రైట్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా (1982 ఎఐఆర్ 1473).

**ముగింపు**

అసంఘటిత రంగంలోని రీసైక్లింగ్ వర్కర్‌ను సంఘటిత రంగంలోనికి తీసుకువచ్చే ప్రక్రియలో, చెత్త ఏరుకునేవారు స్వచ్, పూణె విధానంలో స్వతంత్రంగా వ్యవహరిస్తూ స్వచ్‌కు జవాబుదారీగా ఉన్నారు. అతను ఏవిధంగా పనిచేయాలి. మోటారు వాహనం సహాయంతో చెత్త సేకరించాలా, మరో విధానంతోనా అన్నది అతనికే పూర్తిగా వదిలివేయబడింది. మార్కెట్ పరిస్థితి ననుసరించి తన రుసుం నిర్ణయించుకునే స్వేచ్ఛ వర్కరుకు ఇవ్వబడింది. ఒప్పందంలోనే వారాంతపు సెలవు, సెలవులు, వార్షిక దీపావళి బోనస్ వంటి వాటిని పేర్కొన్నారు.

పింప్రీ, చించ్‌వాడి ఉదాహరణల్లో కనీసవేతనం చెల్లింపు కేవలం ఊహాజనితం. వేతనంతో కూడిన వారంతపు సెలవు, దీపావళి బోనస్ పొందుటకు వర్కర్లు అర్హులుకారు. మోటారు వాహనాల ద్వారా చెత్తను సేకరించేవిధానం అమలులో ఉండడం వలన వర్కర్లకు చెత్త పెద్ద మొత్తంలో సమకూరుతుంది. అయితే వర్కర్లు చెత్తను స్వతంత్రంగా ఏమి చేయజాలరు. వర్కర్లు సమస్యల పరిష్కారంకోరే స్వచ్ఛ్ లేదు.

కొద్దోగొప్పో రెండు ఉదాహరణలలోను రాజ్యం, పురపాలక సంఘాలు అట్టడుగు స్థాయి పనివారల హక్కుల పరిరక్షణలో ఘోరంగా విఫలమయ్యాయి. పూణె చించ్‌వాడి పురపాలక సంఘం వర్కర్లను కాంట్రాక్టర్ల దయా దాక్షిణ్యాలకు వదిలివేసింది. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే. చెత్త సేకరించేవారు దేశవ్యాప్తంగా హేయమైన పరిస్థితులలో విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ పరంగా, ఇతరంగాను శుభ్రతపై ప్రచారం నిర్వహించేవారు కనీస వేతన చట్టాలు, వృత్తిపరంగా సంభవించే అనారోగ్యాలు, వర్కర్ల భద్రత వంటి వాటిని దృష్టిలో ఉంచుకోవాలి. పనివారలు గౌరవంతోనూ, సరైన వేతనాలు ఆదాయంతోను, సామాజిక భద్రతతోనూ విధులు నిర్వర్తించేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ■

## సవరణ

యోజన డిసెంబర్, 2014 సంచిక "విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు: విధాన మార్పులు" వ్యాసం 10వ పేజీలో 1991 నుండి 1996 వరకు మాంటెక్ సింగ్ ఆహ్లూ వాలియా ఆర్థిక మంత్రిగా పని చేసినట్టు పొరబాటున ప్రచురితమైంది. ఈ కాలంలో మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ఉండగా, ఆహ్లూవాలియా ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేశారు. పొరపాటుకు చింతిస్తున్నాము.

*8వ పేజీ తరువాయి...*

## సంపూర్ణ పారిశుధ్యం సాధించడంలో అవరోధాలు

**పారిశుధ్యంలో ప్రాదేశిక కోణం**

మరుగుదొడ్ల వినియోగంలో సామాజిక, ఆర్థిక అంశాల నియంత్రణ తర్వాత పరిశీలించాల్సిన అంశం-వాటి సామీప్యత గ్రామాల్లో, పట్టణాల్లో పారిశుధ్య వసతులు సరిపడాలేవని తీర్మానించడం తేలికయిన పనే. బహిరంగ మల, మూత్ర విసర్జన ప్రభావం కూడా అలానే వ్యతిరేకంగా ఉంటుందని చెప్పవచ్చు. కానీ ఒక ప్రాంతంలో కొన్ని ఇళ్ల కుటుంబసభ్యులు బహిర్భూమికి వెళ్ళినా, దాని ప్రభావం మొత్తం ఆ ప్రాంతమంతా ఉంటుందికదా ! అదీకాక కొన్ని దేశాల్లో లాగాకాకుండా మనదేశంలో కిందిస్థాయి విచక్షణాధికారాలు అన్నీ రాష్ట్ర స్థాయి, మౌలిక సేవావిధానాలపైనే ఆధారపడతాయి.


సంపూర్ణ పారిశుధ్య ప్రచార(టిసిఎస్) కార్యక్రమం ప్రకారం జిల్లాస్థాయిలో తీసుకునే నిర్ణయాలు, వనరుల కేటాయింపు, మరుగుదొడ్లు ఎంత అందుబాటులో ఉన్నాయి, ఎలా ఉపయోగపడుతున్నాయనే అంశాన్ని ప్రభావితం చేయవచ్చు. కొందరు నాయకుల కృషి, సమర్ధవంతమైన ప్రచారాల ద్వారా జిల్లాల్లో పారిశుధ్య పరిస్థితిని బాగా మెరుగుపరచవచ్చు. ఒక జిల్లాలో మెరుగైన పారిశుధ్యం ఇరుగుపొరుగు జిల్లాలకు కూడా బాగా ప్రేరణ కలిగించవచ్చు.విధాన నిర్ణయాలు తీసుకునే వారుకూడా రాష్ట్రంలో తమకు నచ్చిన జిల్లాలకు వనరులను తరలించవచ్చు. మోరాన్స్ పరీక్షా ఫలితాలను చూస్తే మరుగుదొడ్లను ఒకే తరహాలో వినియోగించే జిల్లాలు పక్కపక్కనే ఉండడాన్ని గమనించవచ్చు. పారిశుధ్యాన్ని బాగా పాటించే జిల్లాల చుట్టూ మరింత ఎక్కువగా పాటించే జిల్లాలు ఉండడాన్ని దేశ నైరుతీమూలన, ఉత్తరాన, ఈశాన్య ప్రాంతాల్లో చూడవచ్చు.

2003-04 మధ్యకాలంలో నిర్వహించిన సర్వే గణాంకాల ఆధారంగా ఐదేళ్ళలోపు పిల్లల మరణాల రేటుపై జరిపిన లీసా పరీక్షాఫలితాల చూడవచ్చు. మరుగుదొడ్ల వాడకంలో ప్రాదేశిక సామీప్యత ఒక ముఖ్యకారణం కాగా, మరికొన్ని కారణాలుకూడా ఉన్నాయి. జలవనరులు అందుబాటులో ఉండడం మరో కారణం. ఆదాయ గణాంకాలు భారత్‌లో కచ్చితంగా దొరకనందువల్ల జిల్లాలో వంటగ్యాస్ కనెక్షన్ ఉన్న ఇళ్ళశాతాన్ని, అలాగే దారిద్ర్యరేఖకు దిగువన ఉండేవారు ఉపయోగించే కార్డులను, ఆర్థికహోదాను కూడా మరుగుదొడ్ల వాడకానికి సంబంధించిన సర్వేల్లో పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. రాష్ట్రానికంటే తక్కువ గ్రామాలకంటే ఎక్కువగా ఉండే జిల్లా, నగరం, తహశీల్‌వంటి ప్రాంతాల్లో మరుగుదొడ్ల వాడకాన్ని ఇతోధికంగా ప్రోత్సహించాలని ఈ అధ్యయనం సూచించింది. ■

# విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల నిర్ణయాలు - భారత్, చైనా తులనాత్మక పరిశీలన

**పరిచయం**

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఆర్థిక ప్రగతికి పట్టు గొమ్మలు ప్రసుత్త పరిస్థితులలో ఎఫ్.డి.ఐ.లు ఆర్థిక ప్రగతిలో కీలక భూమిక పోషిస్తున్నాయని ఎన్నో అధ్యయనాలు తెలియచేస్తున్నాయి. అయితే వాటి వలన వ్యతిరేక ఫలితాలు సహితం ఉంటాయని (Abdurramane-2014) వంటి అధ్యయానాలు వెల్లడిస్తున్నాయి. ఆయా పరిశోధనల సారాంశమేమిటంటే, ఈ ఎఫ్‌డిఐలు ఆ దేశ ఆర్థిక పరిస్థితిని బట్టి తమ ప్రభావాన్ని చూపెడతాయి ఎఫ్‌డిఐ లు విరివిగా వస్తున్న భారత్, చైనాల గురించి ఈ వ్యాసంలో చర్చించడం జరుగుతోంది. ఈ రెండు దేశాలపై ఎఫ్.డి.ఐల ప్రభావం, ఆర్థిక విశ్లేషణ ద్వారా నిర్ణయించవచ్చు ,ఈ రెండు దేశాలనే ఎంపిక చేసుకోవడానికి కారణం ఏమంటే , ప్రపంచంలో అన్ని దేశాల కంటె ఈ రెండు దేశాలలోకి ఎఫ్.డి.ఐల ప్రవాహం మెండుగా ఉంటోంది. (UBCTAD Report : 2008) ఎఫ్.డి.ఐ. ఇంటలిజెన్స్ రిపోర్టు ప్రకారం ప్రపంచంలో ఎఫ్.డి.ఐ.ల ఆకర్షించే దేశాలలో మొదటి ఐదు స్థానాలలో భారత్, చైనా దేశాలున్నాయి. ఈ రెండు దేశాలలోనే వివిధ రంగాలలో వాటి ఆవశ్యకతను గూర్చి చర్చించడం జరుగుతోంది. ఎఫ్.డి.ఐ. ఎఫ్.ఐ,ఐ, లు రెండూ ఏ దేశానికైనా పెట్టుబడి రూపంలో తరలివస్తాయి త ద్వారా అంతర్జాతీయ ఆర్థిక వ్యస్థను పటిష్ట పరుస్తాయి. అలా ఎఫ్.డి.ఐ. ఎఫ్‌ఐ.ఐ.ల ద్వారా తమ ఆర్థిక రంగాన్ని గణనీయంగా మెరుగు పర్చుకున్న దేశాలలో సింగపూర్, చైనా, కొరియా, ప్రధానమైనవి. ఎఫ్.డి.ఐ. ఎఫ్.ఐ.ఐ.లు కేవలం ఆర్థిక వనరులుగానే కాకుండా, ఆయాదేశలలో నైపుణ్యాల పెంపుదలకు, నూతనావిష్కరణలకు హేతువులుగా నిలుస్తాయి. భారత ఆర్థిక వ్యవస్థ యువతరం మీద ఆధారపడి ఉండడం మూలంగా విదేశీ పెట్టుబడులను ఆకర్షించగలుగుతుంది. కార్మికశక్తి ఉన్నత విద్యావంతమైతే ప్రగతిపై సానుకూల ప్రభావం ఉంటుందని BORENSZTEIN, DEGREGORIO, LEE (1998) పేర్కొన్నారు. అయితే BLOOMSTORM, LIPSEY, ZEJAN (1994) దీనితో విభేదిస్తున్నారు. విద్యాధికులు కావడం అంత ప్రధానం కాదనీ, ఆదేశం ధనికదేశమైతే ఎఫ్.డి.ఐ.లు సత్ఫలితాలనిస్తాయని వారి అభిప్రాయం భారత్ , చైనాలకు సంబంధించి, స్థూల జాతీయోత్పత్తి వంటి అంశాల ఆధారంగా ఈ వ్యాసంలో చర్చించడం జరిగింది. భారత్‌తో పోలిస్తే చైనాలో ఆర్థిక మాంద్యం, వడ్డీరేట్లు, విదేశీ మారకపు విలువలు బాగా తక్కువ కావడం కారణంగా చైనాలోకి ఎఫ్.డి.ఐ.లు విరివిగా వస్తున్నాయి.




పై చిత్రంతో చూపించినట్లుగా 1991లో చైనాకు 7993.6 మిలియన్‌ల అమెరికాడాలర్లు ఎఫ్,డి.ఐ.ల రూపంలో రాగా, 2013లో అవి 208253.01 మిలియన్ అమెరికా డాలర్లు, అదే సమయంలో భారత్‌లోకి 191 164.05 మిలియన్ అమెరికా డాలర్లు పెరిగి కాగా 2013లో అవి 15361.5 మిలియన్ అమెరికా డాలర్లు స్థూల దృష్టికి ఇది గణనీయమైన పెరుగుదలే అయినప్పటికీ, చైనాతో పోల్చుకుంటే మాత్రం స్వల్పమే,

**విశ్లేషణ - వాస్తవాలు**

దేశాలలోని నిర్ణీత కాలంలోని గణాంకాలను విశ్లేషించి, ఆయాగణాంకాలు కేవలం అంకెలకే పరిమితమైనాయా లేక వాస్తవాలా అనే దృష్టితో చూడాలి.


**నేహా సైనీ,** పరిశోధకులు, యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ,
**డా. మోనికా సింఘానియా,** అసోసియేట్ ప్రొఫెసర్ యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ

అనంతరం, భారత్ చైనాలకు చెందిన విదేశీ మారకపు విలువలు వాణిజ్యం తదితరాలను సరిపోల్చి చూడాలి. చివరగా White test పద్ధతి ద్వారా Hemoscedasticity నుంచి Heteroscedasticityని తేల్చాలి

భారత్‌లో ARMA పద్ధతి ప్రకారం, స్థూల దేశీయోత్పత్తి, స్వేచ్ఛావిపణి, ఆర్థిక మాంద్యం, వడ్డీరేట్లు, వైజ్ఞానిక పురోగతి, విదేశీమారకపు విలువ, అనేవి ఎఫ్‌డిఐల రాకను నిర్దేశిస్తున్నాయి. ఆశ్చర్యకరంగా, సాంకేతిక ప్రగతి, రూపాయి విలువ తగ్గించడం వంటివి ఏమాత్రం ఎఫ్.డి.ఐలకు ఆకర్షకాలు కాలేకపోతున్నాయి. అయితే మిగిలినవి మాత్రం ఒకింత సానుకూలంగా పనిచేస్తాయి. భారత్ దేశంలో ఎఫ్,డి.ఐ.ను ఆధారంగా తీసుకుని జి.డి.పి. ని గణించే ఎ.ఆర్,ఎమ్,ఎ, మెడల్‌ను అనుసరిస్తే సత్ఫలితాలుంటాయి.

ఇదేవిధానాన్ని చైనాకు అనువర్తింపజేస్తే అంటే 51.12శాతం ఎఫ్.డి.ఐ. అన్న మాట ఈ సిద్ధాంతం ప్రకారం. సర్దుబాటు చేయబడిన జి.డి.పి. విదేశీ మారకద్రవ్యం ఆర్థిక మాంద్యం, వడ్డీరేట్లు ,అనేవి ఎఫ్.డి.ఐల రాకకు వ్యతిరేక ప్రభావాన్ని చూపిస్తాయి. వాస్తవాలు మరోవిధంగా కూడా ఉంటాయి. సూక్ష్మ ఆర్థిక వ్యత్యాసాలతోపాటు, సడలించిన ఆర్థిక విధానాలు, నైపుణ్యం గలిగిన కార్మికశక్తి అందుబాటులో ఉండడం అంతర్గత ఆర్థిక విధానం ద్రవ్యవిధానం, వంటివి కూడ కీలక పాత్ర పోషిస్తాయి.

**విధానాల అమలు – విశ్లేషణ**

విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డిఐ)ల వలన దేశీయంగా ఉపాధి అవకాశాలు ఎన్నో రెట్లు పెరుగుతాయి. వివిధ వృత్తుల వారికి ఉద్యోగాలు లభిస్తాయి. ఆదాయం పెరుగుతుంది. సాంకేతికత మెరుగుపడుతుంది. మార్కెట్ పోటీలను తట్టుకునే శక్తి సమకూరుతుంది. ఉత్పత్తులు వాటి నాణ్యత పెరుగుతుంది. అయితే ఎఫ్‌డిఐలను ఆకర్షించడం తేలికైన పనికాదు. భారతదేశంలో ఈ ఎఫ్‌డిఐలను ఆకర్షించడంలోని విధాన లోపాలను గుర్తించి, వాటిని మెరుగు పర్చుకుంటే దేశం నిర్మాణాత్మకంగా సుభిక్షంకాగలదు.

**ఎ. స్థిరమైన ఆర్థిక స్థితిగతులు :** ఎఫ్‌డిఐలను ఆకర్షించడంలో ఆర్థిక స్థితిగతులు కీలక భూమికను పోషిస్తాయి. వరల్డ్ డెవలప్‌మెంట్ ప్రొడికేటర్స్ గణాంకాల ప్రకారం, చైనాలో ఈ స్థితులు మెరుగ్గా ఉండడం వలన ఎఫ్‌డిఐలను ఆకట్టుకోవడంలో ఆదేశం అగ్రస్థానంలో ఉంది. ఆర్థిక మాంద్యం రేటు తక్కువగా ఉండం, వడ్డీరేట్లు తక్కువగా ఉండడం, దేశీయ కరెన్సీ విలువ నిలకడగా ఉండడం,(ఇది ఆర్థిక స్థిరత్వానికి సంకేతం) అధిక స్థాయి ఎగుమతులు, వస్తు సేవల స్వేచ్ఛా వాణిజ్యం ఇవి అక్కడ ఆర్థిక స్థితిగతుల సానుకూలతలు ఇవి ఆదేశంలో ఎఫ్‌డిఐల ప్రవాహాన్ని ఎంతగానో ప్రోత్సహిస్తున్నాయి.

**బి. ఎఫ్‌డిఐలను రాబట్టేందుకై వివిధ రంగాలలో సరళీకృత విధానం :** సరళీకరణ ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ అనే విధానం విదేశీ మదుపర్లను ఆకర్షిస్తుంది. 1991 తరువాత భారత్ చైనాలలో ఈ ఎఫ్‌డిఐలు గణనీయంగా పెరిగాయి. వాటిని మరింత రాబట్టుకోవడానికి వివిధ రంగాలలో సరళీకృత విధానాలు రూపొందించాలి. తద్వారా ఆయా రంగాలలో సామర్థ్యం, ఉత్పాదకత అత్యధిక స్థాయికి చేరుకుంటాయి. సాంకేతిక బదిలీ, నూతన వస్తువుల లైసెన్సుల విధానం ఇత్యాదులలో ఈ సరళీకరణ ఉంటుంది.

**సి. అభివృద్ధి రంగాలు, మౌలిక వనరులపై భారీ పెట్టుబడులు :** ఆయా దేశాలలో పెట్టుబడి పెట్టడం కోసం , అక్కడ మౌలిక వనరుల అస్థిత్వం, అభివృద్ధికోణాలు ఉన్నాయా అన్న దృష్టితో బహుళజాతి సంస్థలు అన్వేషిస్తున్నాయి. ఆ కోణంలో భారతదేశంకంటే చైనా ఎంతోముందుంది. ఆకారణంగా అది ఎఫ్‌డిఐలను విరివిగా ఆకర్షించగలుగుతుంది. ఆ దేశం యొక్క వనరులు సమకూర్చే సూచి భారత్‌తో పోలిస్తే ఎంతో అధికంగా ఉంది.

**డి. సెకండరీ స్థాయిలో వృత్తి నైపుణ్యాల శిక్షణ :** భారత్ ఆర్థిక వ్యవస్థ కంటే చైనా ఆర్థిక వ్యవస్థ విస్తారమైనది. భారత ఆర్థిక వ్యవస్థ జనాభాతో పెనవేసుకొని ఉండడం వలన ఎఫ్‌డిఐలు మెరుగ్గా ఆకర్షించవచ్చు. అధిక సంఖ్యలో ఇక్కడ శ్రమశక్తి లభిస్తున్నప్పటికీ, నాణ్యత గల శ్రమశక్తికి కొరవడుతుంది. అది చైనాలో పుష్కలంగా లభిస్తుంది. దీనికి పరిష్కారం, పాఠశాల స్థాయిలో వృత్తి విద్యా శిక్షణను అందించడమే. అనగా 17 సంవత్సరాల లోపు వయస్సులోనే వృత్తి నైపుణ్యాన్ని బోధించడం పూర్తికావాలి.

**సారాంశము – సిఫార్సులు**

భారత్ చైనాలలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులపై ఈ అధ్యయనం చేయడం జరిగింది. స్థూల జాతీయోత్పత్తి, సాంకేతిక ప్రగతి, వడ్డీరేట్లు, విదేశీ మారకపు విలువ, స్వేచ్ఛా వాణిజ్యం, ఆర్థికమాంద్యంల ద్వారా ఈ రెండు దేశాల ఎఫ్‌డిఐ ఆకర్షక కారకాలను విశ్లేషించడం జరిగింది. ఎఆర్ఎంఎ పద్ధతి ద్వారా సర్దుబాటు చేసిన జిడిపి విదేశీ మారకపు విలువ, స్వేచ్ఛా వాణిజ్యం, ఆర్థిక మాంద్యంల వ్యత్యాసాలు ఇక్కడ 72శాతం కాగా చైనాలో 51శాతం. దీనివలన అర్థమయ్యేది ఏమంటే చైనా స్థూల ఆర్థిక విధానాలు ఎఫ్‌డిఐల రాకకు ప్రోత్సాహకరంగా ఉన్నాయని, అయితే విదేశీ మదుపురులు పెట్టుబడి పెట్టేముందు ఆర్థిక స్థిరత్వం, మరిన్ని సరళీకృత విధానాలు, అధికస్థాయిలో మౌలిక సదుపాయాలు, సమర్థులైన నిపుణులైన శ్రామికులు, ఇత్యాదులను పరిగణనలోకి తీసుకుంటారు. కాబట్టి భారత్ వీటిపై దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉంది.

చివరగా, స్థూల ఆర్థిక వ్యత్యాసాలతోపాటు, ఇతరాలు కూడా ప్రధానమైనవే. విధాన నిర్ణయాల రూపకల్పనలో ఆయా వ్యత్యాసాలను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. ■

ప్రత్యేక వ్యాసం

# భారతదేశంలో ఆదాయ అసమానతలు

"ఏ పట్టణం అయినా, అది ఎంత చిన్నదే అయినా, అది రెండుగా విడిపోయి ఉంటుందనేది మాత్రం తిరుగులేని నిజం. ఒక భాగం పేదరికానికి ప్రతీక అయితే, రెండవ భాగం సౌభాగ్యానికి నిలయం. ఈ రెంటి మధ్య ఎప్పుడూ సంఘర్షణ/యుద్ధం సాగుతూనే ఉంటుంది.".-- ప్లేటో (గ్రీక్ తత్వవేత్త - క్రీ. పూ 427-347) .

గత శతాబ్ద కాలంలో అంటే 2011 ముందు కాలంలో ఆదాయ పంపిణి (అందులో దాగున్న అసమానతలు), అభివృద్ధి పై దాని ప్రభావం అనే విషయంపై జరిగిన చర్చలో అనేక నాటకీయ మార్పులు చోటు చేసుకున్నాయి. తొలి తుది భావనలు ఒకదానికొకటి పూర్తి విరుద్ధం అనిపించే స్థాయిలో చర్చలు సాగాయి. ఆర్థిక అసమానతలు ఆర్థిక ప్రగతి, అభివృద్ధి పై సానుకూల ప్రభావం చూపుతాయనే సంప్రదాయ భావన నుంచి పరిమిత ప్రభావం మాత్రమే ఉంటుందన్న నయా ఆధునిక భావన వరకు, అక్కడి నుంచి అభివృద్ధి పై అసమానతలు తీవ్ర వ్యతిరేక ప్రభావాన్ని చూపుతాయన్నఅత్యాధునిక అభిప్రాయం వరకు చర్చ లేదా విశ్లేషణలు అనేక మలుపులు తిరిగిన విషయం తెలిసిందే.

ఒక్క మాటలో చెప్పాలంటే గతంలో అసమానతలు ఆర్థికవృద్ధి పై సానుకూల ప్రభావం చూపుతాయనే అభిప్రాయం ఉండేది. కానీ, ఇప్పుడది పూర్తిగా తిరగబడింది. అంతే కాదు, అభివృద్ధి ప్రక్రియ పై ఆర్థిక అసమానతల ప్రభావం పరిమితంగా మాత్రమే ఉంటుందనే నయా ఆధునిక భావన కూడా అడుగంటిపోయింది. ఇప్పుడు ఆర్థిక అసమానతలు ఆర్థిక ప్రగతి పై గట్టి వ్యతిరేక ప్రభావం చూపుతాయనే అభిప్రాయం బలపడిపోయింది. అయితే, పికెట్టి (2014) ప్రచురించిన "21వ శతాబ్దంలో పెట్టుబడులు" అనే గ్రంథంలో ప్రముఖంగా పేర్కొన్న క్రియాత్మక అవశిష్ట/కారక ఆదాయ పంపిణి తో ఈ చర్చ 360 డిగ్రీలు తిరిగి వచ్చినట్లు అయింది. రెండవ ప్రపంచ యుద్ధఅనంతర కాలంలో అసమానతలు వ్యక్తులు, కుటుంబాలకు వారసత్వంగా వస్తాయనే అభిప్రాయం ఉండేది. ఈ నేపథ్యంలో ఆధునిక ఆర్థిక శాస్త్రం ఆర్థిక అసమానతల మూలాన్ని ప్రధానంగా కార్మికులు- పెట్టుబడిదారుల మధ్య ఆదాయ పంపిణి పై అంటే వ్యవస్థీకృత ఆదాయ పంపిణి గా గుర్తించింది. ఆదాయ పంపిణి వ్యక్తి నుంచి వ్యవస్థీకృత రూపం దాల్చిందన్న కొత్త ఆలోచన (తత్సబంధ అసమానతలు) మనదేశంలో అభివృద్ధి పురోగతి చర్చపై ఎలాంటి ప్రభావం చూపుతున్నది? మన దేశంలో అసమానతలను కొలిచే సాధనాలు ఏమిటి? వ్యవస్థీకృత అసమానతలను నడిపించే చోదక శక్తులు ఏమిటి? చివరగా, విధానపరమైన నిర్ణయాలపై, మారిన ఆలోచనా ధోరణుల ప్రభావం ఏమిటి వంటి అంశాలను ఈ వ్యాసంలో చర్చించుకుందాం.

అసమానతల చర్చలో ఆదాయ పంపిణి ప్రాధాన్యత: ఆర్థిక అసమానతలను ప్రధానంగా రెండు కోణాల నుంచి విశ్లేషించవలసి ఉంటుంది. అందులో మొదటిది కుటుంబ ఆదాయ పంపిణి, రెండవది కారక ఆదాయ పంపిణి. ఆర్థిక వ్యవస్థలో భాగంగా కుటుంబాల నడుమ ఆదాయ పంపిణీ అంశాన్ని మొదటి కోణం, భూమి, కార్మికులు, పెట్టుబడి వంటి ఉత్పాదక అంశాల మధ్య ఆదాయ పంపిణి అంశాన్నిరెండవ కోణం అధ్యయనం చేసింది. ఆదాయ అసమానతలను కొలిచేందుకు సాధారణంగా గిని కో -ఎఫిషియెంట్ పద్ధతిని అనుసరిస్తారు. ఈ పద్ధతిలో ప్రధానంగా వ్యక్తిగత (కుటుంబ) అసమానతలను, అది కూడా పన్నుల చెల్లింపు అనంతర ఆదాయం ఆధారంగా అసమానతలను గుర్తిస్తారు.అయినప్పటికీ, కుటుంబ ఆదాయ పరిమిత దృక్కోణం నుంచి చూసినా మన దేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో తృతీయ ఆదాయ పంపిణినే మరింత ప్రాధాన్యతను కలిగి ఉంటాయన్నది సుస్పష్టం. మరీ ముఖ్యంగా, వ్యక్తిగత ఆదాయ అసమానతల కొలమానాలు, సదరు ఆదాయం ఉత్పత్తి ప్రక్రియలోని ఏ అంగం ద్వారా సమకురింది అనే విషయంలో స్పష్టత లేదు. ఉదాహరణకు దౌదియ-గ్రచిఅ పెనిసోలా (2007)వ్యక్తిగత ఆదాయ పంపిణి కారక ఆదాయ పంపిణి పై ఆధారపడి ఉంటుందని, సదరు సంబంధం గణాంకాల పరంగా చూస్తే గణనీయమని

ఎస్.ఆర్.కేశవ, ఆచార్యులు,ఆర్థికశాస్త్ర విభాగం, బెంగళూరు విశ్వవిద్యాలయం. e-mail : srkeshava@yahoo.com

నిర్ధారించారు. అదే సమయంలో, కారక ఆదాయ పంపిణీకి సంబంధించిన ఇతర అభిప్రాయాల ప్రకారం స్థూల జాతీయ ఆదాయ గణాంకాలకు సూక్ష్మస్థాయి గణాంకాలు పునాదులుగా నిలుస్తాయని, వాదనల ఆధారంగా నిలుస్తుంది. దీనితో పాటుగా సామాజిక న్యాయం, ఇతర సంబంధిత అంశాలు కూడా వ్యక్తిగత ఆదాయ అసమానతలను అర్థం చేసుకునేందుకు ఉపకరిస్తాయి .

ఇదిలా ఉంటే, "వేతన ఆర్థిక వ్యవస్థ'లో కారక అసమానతల అంశం తో పాటుగా స్థూల ఆర్థిక వ్యవస్థ పై అసమతల ప్రభావం అంశాన్ని కూడా హార్వర్డ్ ఆర్థిక వేత్త మార్టిన్ వేజ్మన్ (1984) అధ్యనం చేసారు. ఆయన పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థలలో నిరంతర నిరుద్యోగ సమస్య కు ప్రధానంగా స్థిర వేతన విధానం కారణమని నిర్ధారించారు. ఈ కారణంగా ఆర్థిక సంక్షోభ కాలంలో కంపెనీలు లేఆఫ్ ప్రకటించవలసి వస్తుంది. ఆ విధంగా సమస్య మరింత జటిలం అవుతుంది అని వేజ్మన్ తమ అధ్యనంలో పేర్కొన్నారు. స్థిర వేతన విధానం స్థానంలో లాభాల పంపిణి ఆధారిత వేతన విధానన్ని ప్రవేశ పెడితే సంక్షోభ సమయాలలో లే ఆఫ్‌తో కార్మికులు, ఉద్యోగులు ఉపాధి కోల్పోయి నిరుద్యోగులుగా వీధుల పాలు కావడంలాంటి సమస్యలు తలెత్తవని ఆయన పేర్కొన్నారు. నిజానికి, విభిన్న వేతన విధానం స్థానంలో కనీస వేతన విధానం ప్రవేశ పెట్టడం ద్వారా కార్మికుల డిమాండ్ పెరుగుతుందని, కాబట్టి లాభాల పంపిణి ఆధారిత వేతన విధానమే సమస్య పరిష్కారానికి తారక మంత్రమని వేజ్మన్ తమ అధ్యయనం ద్వారా స్పష్టం చేసారు. అయితే ఈ విధానం విజయవంతం కావాలంటే అంతవరకూ వేతన విధానంలో ఉన్న అన్ని లేదా ఇంచుమించుగా అన్ని సంస్థలు ఒకే సరి నూతన లాభాల ఆధారిత వేతన విధానంలోకి మారాల్సి ఉంటుంది. (వేజ్మన్ 1985:945). అది సాధ్యం అయ్యేందుకు ప్రభుత్వం లాభాల ఆధారిత వేతన విధానం లోని కార్మికులకు పన్ను రాయితీలను కలిపించాలని వేజ్మన్ సూచించారు. నిజానికి ఇది, ముఖ్యంగా మన దేశం లో అయ్యే పనికాదు నిపిస్తుంది. అయితే వేజ్మన్ జపాన్ లో ఇంచుమించుగా ఇదే విధానం అమలవుతోందని, జపాన్ బోనస్ విధానాని, షేర్ ఎకానమీలను అందుకు ఉదాహరణగా చూపుతున్నారు. అలాగే జపాన్ లో 1990 కంటే ముందు కాలంలో నిరుద్యోగ సమస్య సాపేక్షం గా తక్కువున్న విషయాన్ని కూడా ఉదాహరిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ఇది మరింత లోతుగా అధ్యయనం చేయవలసిన అంశంగా కనిపిస్తోంది. కాగా, ఇటీవల కాలంలో, పికెట్టి (2014) అనే ఆర్థిక వేత్త ప్రజాస్వామ్య పరిరక్షణ ప్రక్రియలో భాగంగా పెట్టుబడి పై వచ్చే ఆదాయం, ఆర్థిక వృద్ధి,ఆధారంగా కారక అసమానతలను నిరోధించాలని పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధిరేటు కంటే, పెట్టుబడిపై వచ్చే ఆదాయం గణనీయంగా ఎక్కువగా ఉంటే 21 శతాబ్దిలో 19 శతాబ్ది నాటి పరిస్థితులు పునరావృతం అవుతాయని పికెట్టి పేర్కొన్నారు. పేర్కొన్నారు. కాస్త స్థిమితంగా ఆలోచిస్తే 19 శతాబ్దం లోలాగా వారసత్వ సంపద నుంచి వచ్చే ఆదాయం పెట్టుబడి పై వచ్చే ఆదాయం కంటే చాల వేగంగా వృద్ధి చెందుతుంది. ఇలాంటి పరిస్థితిలో వారసత్వ సంపద గల వ్యక్తులు పెట్టుబడులపై వచ్చే ఆదాయంలో స్వల్ప మొత్తాలను మాత్రమే పొదుపు చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ వృద్ధి వేగం కంటే పెట్టుబడి వేగంగా పెరిగేలా చూసుకుంటారు. ఈ పరిస్థితిలో వారసత్వ సంపద జీవితకాల కష్టార్జితం మధ్య ఓ పెద్ద అగాధం ఏర్పడుతుంది. అంటే, ఆర్థిక అసమానతలు పెరిగిపోయి సామాజిక న్యాయం లాంటి ఆధునిక ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలు మరుగున పడి పోతాయి.

**భారత దేశంలో అసమానతలు**

మనదేశంలో జాతీయ, రాష్ట్రాల స్థాయిలో తలసరి వ్యయం ఆధారంగా గిని కో- ఎఫిసిఎంట్ పద్ధతిలో అసమానతలను కొలుస్తారు. తలసరి వ్యయం ఆధారంగా చూస్తే, 1973-74 నుంచి 2009-10 మధ్య కాలంలో అసమానతలు అంతగా తగ్గ లేదు. అయితే, వ్యయ ఆధారిత గణాంకాలు చాల సందర్భాలలో అసమానతలను తక్కువ చేసి చూపిస్తాయి, కాబట్టి ఈ అసమానత సూచికలను మరింత జాగ్రత్తగా విశ్లేషించవలసి ఉంటుంది. వ్యయ ఆధారిత లెక్కల కంటే, కుటుంబ ఆదాయ అసమానతలు మరింత విశ్వసనీయ సూచికలుగా ఉంటాయి.

మన దేశంలో 2010 లో మనవ అభివృద్ధి సర్వే నిర్వహించారు. ఈ సర్వే కుటుంబాల మధ్య ఆదాయ పంపిణి ఆధారంగా నిర్వహించారు. ఇందులో, ఊహించిన విధంగానే, గిని కో-ఎఫిసిఎంట్ విధానంలో వెలుగు చూసిన అసమనతల కంటే అధికంగా ఆర్థిక అసమానతలు వెలుగు చూసాయి. గిని- కోఎఎఫిసిఎంట్ విధానంలో మన దేశంలో ఆర్థిక వినియోగ అసమానతలు 0.30 గా ఉంటే, గిని ఆదాయ ఆధారిత అసమానతలు సుమారు 052 గా ఉన్నాయి. అలాగే, ఆర్థిక అసమానతలు పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా ఉంటాయనే భ్రమలను కూడా ఈ సర్వే ఫలితాలు పూర్వ పక్షం చేసాయి. సహజంగా పట్టణ ప్రాంత ఆదాయాలు గ్రామీణ ప్రాంత ఆదాయాల కంటే ఎక్కువగా ఉంటాయి కాబట్టి అసమానతలు తక్కువగా ఉంటాయనే సాధారణ అభిప్రాయం.

నిజంగా నిజం కాదని కూడా సర్వే ఫలితాలు సూచిస్తున్నాయి. గిని కో- ఎఫిసిఎంట్ ప్రకారం పట్టాన ప్రాంతాల్లో అసమానతలు 0.48 కాగా గ్రామీణ ప్రాంతాల్లో 0.49. అంటే కాకుండా, చాలా వరకు గ్రామీణ అసమానతలలో నైపుణ్యం లేని కార్మికుల వేతనాలు ప్రాధాన్యత కనబరుస్తున్నాయి. అంటే, నైపుణ్యంగల పట్టణ ప్రాంత అంతర్ కారక (అంతర్ - కార్మిక) ఆదాయ సమానతలతో పోల్చి చూస్తే , నైపుణ్యం


లేని గ్రామీణ ప్రాంత కార్మిక ఆదాయ అసమానతలు ప్రత్యేక మైనవని అర్ధమవుతోంది.

మన దేశంలో చాలా వరకు కుటుంబాలు బహు ముఖ ఆదాయాలు పొందుతున్నాయి. అంటే వివిధ మార్గాల ద్వారా మార్గాల ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకుంటున్నాయి. మరీ ముఖ్యంగా అధిక శాతం (57.4) కుటుంబాలు వ్యవసాయ వేతనాల ద్వారా ఆదాయాన్ని పొందుతున్నారు. ఈ పరిస్థితులలో అత్యధిక ఆదాయం వేతనాల ద్వారా సమకురుతున్న నేపధ్యంలో వ్యక్తిగత ఆదాయ అసమానతలకు ఆదాయ అసమానతలు చోదక శక్తులుగా ఉంటున్నాయి.

**కారక అసమానతల ప్రపంచ, దేశీయ చోదకాలు**


కారక అసమానతల చోదక శక్తులను ప్రధానంగా రెండు వర్గాలుగా పేర్కొనవచ్చును. అందులో ప్రపంచీకరణ నేపధ్యంగా వచ్చిన అంతర్జాతీయ చోదకాలు ఒకటి కాగా దేశీయ విధానాల కారణంగా వచ్చే జాతీయ చోదకాలు రెండవది. అంతర్జాతీయ చోదకాలలో స్వేచ్ఛావాణిజ్యం, సరళీకృత ఆర్ధిక విధానాలు, (విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల అనుమతులు) సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన మార్పులు, ప్రధానమైనవి. ఇందుకు అదనంగా, ద్రవ్య విధానాలు, విదేశీ మారక ద్రవ్య విలువలో వచ్చే మార్పులు, మొదలైనవి జాతీయ చోదక శక్తులుగా పేర్కొనవచ్చును, ఈ అంతర్జాతీయ, జాతీయ చోదక శక్తులు అభివృద్ధి పైన, పెట్టుబడుల పైన, ఉద్యోగ, ఉపాధి రంగాల పైన వ్యతిరేక ప్రభావాలను చూపుతుంది. (యుఎన్ డీపీ 2013). జాతీయ స్థూల ఆదాయం (జీడీపీ) లో ఎగుమతి, దిగుమతి వాణిజ్య శాతాన్ని, వాణిజ్య సరళీకరణ కొలమానంగా పేర్కొంటాము. దేశంలోకి కాపిటల్ /షేర్ మార్కెట్ ద్వారా వచ్చే విదేశీ ఆదాయాన్ని బట్టి సరళీకృత స్థాయిని నిర్దేసిస్తారు. సాంకేతిక బదిలీని కాపిటల్ /లేబర్ (కె /ఎల్) రేషియో లో చూస్తారు. ఈ క్రింది పట్టికలో స్వేచ్ఛా వాణిజ్యం, కార్మిక వాటాల మధ్య గల సంబంధాన్ని రెండవ పట్టిక ఆర్ధిక సరళీకరణ – కార్మిక వాటా మధ్యత సంబంధాన్ని చూపుతోంది. ఇందులో చూపిన విధంగా స్వేచ్ఛా వాణిజ్యం, విదేశీ పెట్టుబడులు రెండూ పెరిగినందున కార్మికుల వాటా తగ్గిపోయింది.

**పట్టిక–1 భారతదేశంలో స్వేచ్ఛా వాణిజ్యం మరియు ఆర్థిక అసమానతలు**




వనరు : పెన్ వరల్డ్ టేబుల్ వర్షన్ 7.1, 8.0

**పట్టిక – 2 ఆర్థిక సరళీకరణ మరియు అసమానతలు**




వనరు : ఆర్‌బిఐ వార్షిక నివేదిక, పెన్ వరల్డ్ టేబుల్ వర్షన్ 7.1, 8.0

ఆ తర్వాత, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ ప్రభావం ఎలా ఉందొ చూద్దాం. ఆర్ధిక వ్యవస్థలో కార్మికుల సంఖ్య 'ఈ' సగటు మానవ వనరుల పెట్టుబడి, 'హెచ్ సి' ఆధారంగా ఫీన్ స్ట్రా ఎట్ అల్ విధానంలో సాంకేతిక బదిలీ ప్రభావాన్ని లెక్కిస్తారు. ఈ విధంగా గుణించినప్పుడు వచ్చే 'ఎల్' కార్మిక భాగస్వామ్యాన్ని, పెట్టుబడిని సూచిస్తుంది. ఈ విధంగా చూచినప్పుడు 1991 నుంచి పెట్టుబడి – కార్మికుల రేషియో 2.37 రెట్లు పెరిగింది.మరో వంక జాతీయ స్థూల ఉత్పత్తి (జీడీపీ) లో కార్మికుల వాటా (ప్రస్తుత జాతీయ ధరల సూచి ప్రకారం) 0.65 నుంచి 0.485 కు తగ్గింది.

స్థిర జాతీయ ధరల సూచిక ప్రకారం మొత్తం కారక ఉత్పాదకత 0.77 నుంచి 1.07 (ఆధారం 2005వ1) కు పెరిగింది. ఈ మొత్తం పరిణామాలను గమనిస్తే, సాంకేతిక బదిలీ కారణంగా కలిగిన మొత్తం కారక ఉత్పాదకత లాభాలు లేదా ప్రయోజనాలు కార్మికుల ఖాతాలో కంటే పెట్టుబడి దారుల ఖాతాలోకే ఎక్కువగా చేరాయి.

ఈ విధంగా మన దేశం ప్రపంచ దేశాలతో వస్తువులు, సేవలు, పెట్టుబడుల బదలాయింపు విషయంలో పెద్ద ఎత్తున సమ్మిళిత మైంది. సాంకేతిక అభివృద్ధి వలన ప్రయోజనం పొందింది. అయితే అదే సమయంలో, 1991– 2011 మధ్యకాలంలో కార్మికుల వాటా తగ్గిపోయింది. అయినప్పటికీ, అందుబాటులో ఉన్న సమాచారం నైపుణ్యం గల కార్మికులు, అది లేని కార్మికుల మధ్య సాపేక్ష అసమానతలను, దేశీయ అసమానతలను నిర్ధారించలేక పోయింది. ఈ పరిణామాలను విస్తృత స్థాయిలో బేరీజు వేసి చూస్తే, కార్మిక వాటా పై స్వేచ్ఛా వాణిజ్యం, సాంకేతిక మార్పుల ప్రభావం అంతర్జాతీయ అనుభవాలకు సరి తూగేలా ఉంది.నిజానికి, 1995– 2013 మధ్య కాలంలో జీడీపీ శాతంలో లో కార్మికుల వాటా

అంతర్జాతీయంగా పడిపోయిందని, అయితే ఇందుకు సంబంధించి, ఇరుగు పోగు దేశాలతో పోల్చుకుంటే మన దేశం అతి తక్కువ స్థాయిలో ఉందని వాణిజ్య అభివృద్ధి నివేదిక స్పష్టం చేసింది. అసలే అంతంత మాత్రంగా ఉన్న కార్మికుల వాటా తరిపోవడం వలన కార్మికుల వ్యక్తిగత వినిమయ వ్యయం పై ప్రభావం చూపుతుంది. అది దేశ ప్రగతి పైన ప్రబహ్వాన్ని చూపుతుంది.

ఆదాయ అసమానతలపై దేశీయ కారకాల ప్రభావం ఎలా ఉంటుంది.? ద్రవ్య సమతుల్య, ధరల స్థిరీకరణ దిశగా కినేషియా సూక్ష్మ స్తిరికరణకు తీసుకున్న చర్యలు రుణ సంక్షోభానికి దారి తీసిన నేపథ్యలో ఇందుకు సంబదించిన అవధారణ లో మార్పు చోటు చేసుకుంది. ఇది అసమానతల పెరుగుదలకు చోదకంగా మారింది. ఆ విధంగా పరస్పర విరుద్ధ ద్రవ్య విధానాలు, వడ్డీ రెట్లు, పెట్టు బదులు , అభివృద్ధి పై వాటి వ్యతిరేక ప్రభావం, నిరుద్యోగాన్ని ఎగదోసింది. సరళీకరణ ఆర్థిక విధానాలు వాస్తవ సామర్థ్య మారక రేటు (ఆర్ ఈ ఈ అర్ ) పై ప్రభావం చూపింది,అది దిగుమతులను పెంచింది, దేసేయ ఉత్పత్తి పై ప్రభావం చూపింది. ఫలితంగా ఉపాధి అవకాశాల పై వ్యతిరేక ప్రభావం పడింది. అదే విధంగా ద్రవ్య సమతుల్యత సాధించేందుకు మౌలిక సదుపాయాల కల్పన, విధి వైద్యం వంటి రంగాలలో వ్యయాన్ని తగ్గించుకోవడం జరిగింది. దీంతో పేద ప్రజల ఆదాయ మార్గాలు మూసుకు పోయాయి. సామజిక కదలిక పైనా ఈ పరిణామాలు ప్రభావం, చూపాయి. (యుఎన్ డీపీ ఆ విధంగా ధరల స్థిరీకరణ, ద్రవ్య సమతుల్యత సాధన కోసం ఉద్దేశించిన విధానాలు, జీడీపీ లో కార్మికుల వాటాను కుదించి వేసే అవాంచిత పరిణామాలకు దారి తీసాయి.

భారతదేశం, ముఖ్యంగా 2010 ప్రపంచ ఆర్థిక సంక్షోభం అనతరం, ఆర్థిక స్థిరీకరణ చర్యల్లో భాగంగా కఠిన ద్రవ్య విధానాలను అమలుచేసింది. అయితే, లక్ష్య సాధనలో, అంటే, ధరల స్థిరీకరణ, ద్రవ్య లోటును తగ్గించుకోవడం లో ప్రయోజనం ఏదైనా జరిగి ఉంటే అది పరిమితంగానే ఉంది. అయితే, ఈ చర్యల వల్ల అభివృద్ధి కుంటుపడింది, ఉపాధి అవకాశాలు అడుగంటి పోయాయి, కార్మికుల వాటా పడి పోవడంతో కారక అసమానతలు పెరిగిపోయాయి. అయితే, అంతర్జాతీయ పరిణామ, ప్రభావాలను ఎదుర్కునేందుకు, ఇలాంటి విధానాలను అనుసరించడం జరుగుతుంది. ఇవి అంతర్జాతీయ, స్థాయిలో కారక అసమానతలకు చోదకాలుగా పని చేస్తాయి.

**విధాన పరిణామాలు**

ఇక ఇప్పుడు సంక్లిష్ట అసమానత సమస్యను విభిన్న దృకోణంలో చూడవలసిన సమయం ఆసన్నమైంది. అంటే, కార్మిక పరిహారం, జాతీయ ఆదాయంలో కార్మికుల వాటా కోణం నుంచి అసమానతలను పరిశీలించ వలసిన సమయం ఆసన్నమైంది. అలాంటి అసమానతలను ఏ విధంగా పరిష్కరించాలి, ఇందులో ప్రభుత్వ పాత్ర ఏమిటి అన్నది ఇప్పుడు పరిశీలించవలసి ఉంది. మన దేశ కార్మిక చట్టాల్లో ఉన్న విధంగా కార్మికుల వాటాను పరిరక్షించడం అయ్యే పని కాదు. ఇది, మరింత నిరుద్యోగానికి ( కాంట్రాక్టు కార్మికుల రూపంలో) పెంచడం లేదా మరింత యాంత్రీకరణ దిశగా దారి దీసే విపరినమలకు దారి తీసే ప్రమాదం ఉంది. అలాగే, పెట్టుబడులపై ప్రగతిశీల పన్నుల విధానం కూడా పని చేయదు.

అది మరింతగా పన్నుల ఎగవేతకు దారితీస్తుంది. ఒక వంక మనం ప్రభుత్వానికి లాభాల పంపిణి విధానాలను అనుసరించే సంస్థలకు పన్ను రాయితీ వంటి సున్నిత పరిష్కారాలను సూచిస్తున్నాం. ఇది కేవలం అసమానతలను తగ్గించడం మాత్రమే కాదు, స్థూల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. వ్యక్తిగత వినిమయ వ్యయాన్ని పెంచడం, డిమాండ్ మొత్తాన్ని పెంచడం ద్వారా,స్థూల ఆర్థిక వ్యవస్థ మంచి ఫలితాలు ఇచ్చేలా చేస్తుంది. (జయ కుమార్ 2014, ఏప్రిల్ 30) మరో వంక ప్రభుత్వ స్థూల ఆర్థిక విధానాలలో మార్పులు అవసరం. ప్రపంచీకరణ (ముఖ్యంగా ఆర్థిక ప్రపంచీకరణ), సాపేక్ష కారక వాటా పై చూపుతున్న సాంకేతిక మార్పుల ప్రభావ సమస్యలను పరిష్కరించుకునేందుకు, అభివృద్ధి, ద్రవ్యోల్బణం కోణం నుంచి ఉపాధి, నైపుణ్యం దిశగా ఆర్థిక విధానాలలో మార్పులు చేసుకోవలసిన అవసరం ఉంది. నగదు బదిలీ, ముఖ్యంగా గ్రామీణ వేతన జీవులకు నగదు బదిలీని వర్తింప చేస్తే, మన దేశంలో కారక అసమానతలను తగ్గించ వచ్చును. మొత్తంగా చూస్తే, వ్యక్తిగత అసమానతలు కూడ సంస్థాగత అసమానతలను తగ్గించుకునేందుకు ఉద్దేశించిన మిశ్రమ చర్యలు దీర్ఘకాల ప్రయోజనాన్ని సమకూరుస్తాయి. ■

**గమనిక**

**వ్యాసకర్తలకు సూచన :** యోజన మాసపత్రికకు వ్యాసాలు రాసేవారు తమ వ్యాసాల సాఫ్ట్‌కాపీని పేజీమేకర్ 6.5, అను 6.0 ఫాంట్‌లలో టైప్ చేసి పంపుతూ, వ్రాత ప్రతిని కూడా తప్పనిసరిగా హామీపత్రంతో జతచేసి పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదము /అనుకరణ కాదని మాత్రమే కాక, ఈ వ్యాసాన్ని మరే పత్రికకు పంపలేదు / పుస్తకంగా ముద్రించలేదు అని కూడా పేర్కొనాలి. వ్యాసాలను పేజిమేకర్,మరియు పిడిఎఫ్ ఫార్మెట్‌లోనూ, అలాగే యూనికోడ్‌లో టైప్‌చేసి వర్డ్ ఫార్మెట్‌లోనూ అందచేయవచ్చును. రచనలు 15వ తేదీలోపు హామీ పత్రంతో పంపాలి.

ప్రచురణను నోచుకోని వ్యాసాలు తిరిగి పంపబడవు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వ్యాసకర్తలు గమనించగలరు.

– *సీనియర్ ఎడిటర్*

# బయో టాయిలెట్లు - స్వదేశీ పరిజ్ఞానంతో పారిశుధ్య నిర్వహణ



తెల్లారి లేస్తే మనమందరం బహిరంగ మల విసర్జన దురలవాటు గురించి అనేక వార్తలు వింటూనే ఉంటాము. నిజానికి ఈ దురలవాటు ఒక జాతీయ లక్షణంగా మారిపోయింది. మన దేశం పేరు చెప్పగానే విదేశాలకు పాములు, ఏనుగులు ఎలా గుర్తుకు వస్తాయో అలాగే ఈ బహిరంగ మల విసర్జన కూడా గుర్తుకు వస్తున్నదని చెప్పడం దురదృష్టకరం. ప్రపంచం మొత్తంలోని బహిరంగ మలవిసర్జన చేసే వారిలో 60 శాతం పైగా మన దేశంలోనే ఉన్నట్లు అంచనా! 62 కోట్ల మంది లేదా దేశ జనాభా లో సగం మంది ఈ దురలవాటును కొనసాగిస్తున్నారు. కాలం గడచిన కొద్దీ, ఈ సంఖ్యలో తగ్గుదల లేదు సరికదా, పట్టణ జనాభాలో సైతం దాదాపు 18 శాతం మంది (గ్రామాలలో 69 శాతం మంది) ఈ దూరాలవాటును కొనసాగిస్తున్నారు.

సరైన మరుగుదొడ్డి లేకపోవడం పిల్లల చదువులపై కూడా తన ప్రభావాన్ని చూపుతున్నది. గ్రామీణ ప్రాంతాలలో చాలామటుకు పాఠశాలలు బాల బాలికలు ఇద్దరూ కలిసి చదువుకొనేటట్లుగానే ఉంటాయి. వీటిలో మాధ్యమిక స్థాయి నుండి బాలికల శారీరక అవసరాల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు లేకపోవడం వల్ల, ముఖ్యంగా యుక్తవయసులో స్కూలు మానేస్తున్నారు. సౌందర్య దృష్టితోనే కాదు, బహిరంగ మాలవిసర్జన ఒక పెద్ద ప్రజారోగ్య ప్రమాదం కూడా! నదులు, చెరువులు వంటి బహిరంగ నీటి వనరులతో బహిరంగ మల విసర్జనలోని మలశేషం కలిస్తే, ముఖ్యంగా వానా కాలంలో అది పెద్ద ప్రమాదకారే కదా!

పైగా గ్రామీణ ప్రాంతాలలో శాస్త్రీయమైన నీటి శుద్ధి సౌకర్యాలు తగినంతగా అందుబాటులో లేవు. అందువలననే, టైఫాయిడ్, అతి సారం, పచ్చ కామెర్లు వంటి వ్యాధులకు అడ్డు లేకుండా పోతున్నది. యధార్ధంగా చెప్పాలంటే సెప్టిక్ టాంక్ తవ్వకంతో నిర్మించే మరుగుదొడ్డి మనకు వ్యాధుల నుండి పూర్తి రక్షణనివ్వదు. అయితే, ప్రతి ఇంటిలోనూ కనీసం ఇటువంటి ఒక మరుగుదొడ్డిని నిర్మించడం కూడా నేటి మన భారతంలో ఒక విశేషమే అయి కూర్చున్నది. మన కంటికి కనిపించని విషయాలు ఎన్నో వున్నాయి. కేవలం ఒక సోకింగ్ గుంటను తవ్వి మరుగు దొడ్డి కట్టించడం వినడానికి సులభంగానే ఉంటుంది కానీ, మలంలోని అవశేషాలు సమీపంలోని నీటివనరులోకి వెళ్లవని హామీ లేదు. ఆ గుంట లోని నీరు క్రమంగా చుట్టుపక్కల మట్టిలోనికి ఇంకుతూ విస్తరిస్తుంది. అంతేకాదు, ఇది పైకి కనిపించని సమస్య కనుక, గ్రామీణులు తక్షణ ప్రతిచర్య తీసుకోలేరు. అంటే మరుగుదొడ్డి కట్టుకుంటే ఆరోగ్య భద్రత ఉంటుందన్న హామీ పైకి కనిపించినా, అంతర్లీనంగా ప్రమాదం పొంచి వుంటుంది.

**బయో టాయిలెట్లు :** ఈ నేపథ్యంలో బయో టాయిలెట్లుపై చర్చ ప్రాధాన్యం సంతరించుకున్నది. సెప్టిక్ టాంక్ లేదా గుంటకు బదులుగా ఈ బయో టాయిలెట్లవిధానం విసర్జించిన మలాన్ని ఇతర హాని కారక పదార్ధాలను జీర్ణించుకుంటుంది. సెప్టిక్ టాంక్ విధానంలో విసర్జకాలు నేలలో ఇంకి పోయేంతవరకూ నిరీక్షించాలి, దీనికి నెలలు, సంవత్సరాలు పట్టవచ్చు కానీ ఈ బయో టాయిలెట్ల విధానంలో విసర్జకాలను వెంటనే ఎరువు రూపంలోకి మారుస్తారు. ఆక్సీజన్ లేకుండా జీవించే ఒక రకమైన సూక్ష్మ జీవుల సహాయంతో ఈ పనిని చేస్తారు. ఒక సారి గుంటలోకి ప్రవేశపెట్టిన వెంటనే ఈ సూక్ష్మజీవి అతి వేగంగా వ్యాప్తిచెంది. మలంలోని హానికారక అవశేషాలను నిర్వీర్యం చేసి ఎరువుగా మారుస్తుంది. ఈ బయోటాయ్‌లెట్లవల్ల మరికొన్ని ఇతర ప్రయోజనాలు కూడా ఉన్నాయి. సాధారణ సెప్టిక్ టాయిలెట్లకు అవసరమైన స్థలంలో మూడవ వంతు మాత్రమే ఈ బయో టాయిలెట్లకు సరిపోతుంది. సెప్టిక్ టాంక్ గుంతలను నిర్ణీత కాలంలో ఖాళీ చేస్తుండాలి. కానీ, బయో టాయిలెట్లకు ఈ అవసరం లేదు. అంటే నిర్వహణ ఖర్చు ఉండదు. దాదాపు 50 సంవత్సరాలు తన సేవలను అందిస్తుంది. అదే సెప్టిక్ టాంక్ అయితే ప్రతి సంవత్సరం శుభ్రం చేయించడం, ప్రతి ఐదు సంవత్సరాలకొకసారి గుంతలను మళ్ళీ తవ్వడం చేయాలి.

**నీటి సమస్య:** మన దేశంలో బహిరంగ మల విసర్జన దూరాలవాటు కొనసాగడానికి నీటి కొరత ఒక కారణం. చక్కగా నిర్మించుకున్న మరుగుదొడ్లు సైతం వాడకుండా పాడు బెట్టటం మనం చూస్తూనే ఉంటాము. దీనికి కారణం నీటి కొరత. గ్రామాలలోనైనా, పట్టణాలలోనైనా బహిరంగ విసర్జనకు వెళ్ళేవాళ్లు ఒక చెంబుతో నీటిని తీసుకెళ్తారు గానీ, బకెట్ తో కాదు కదా! దీనితో మనం ప్రజారోగ్య రక్షణలో మరుసటి దశకు వెళ్తున్నాము. అదే సరిపోయినంత నీటి సరఫరా. నీరు లేకుండా మరుగు దొడ్లను కట్టించి మాత్రం లాభమేమిటి? ■

**డా. హుజైఫా ఖోరాకివాలా,** సిఇఓ, వోకార్ట్ ఫౌండేషన్

**విశేష వ్యాసం**

# సాంకేతిక విజ్ఞానం పౌర విధానాల ప్రభావశీలత : హరిత విప్లవం

**భా**రత దేశంలో "హరిత విప్లవం"గా 1960లలో అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని దశాబ్దంలోపే లక్షలాది రైతులు ఉత్సాహంగా అందిపుచ్చుకున్నారు. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞాన ప్రగతి గురించి అందరికీ తెలిసిన ఉదాహరణలలో ఇదే ప్రధానమైనది. ఈ విజయాన్ని పురస్కరించుకొని వేడుకగా నిర్వహించిన కార్యక్రమంలో నాటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ 1968లో "గోధుమ విప్లవం" పేరిట ప్రత్యేక తపాలా బిళ్లను విడుదల చేశారు. హరిత విప్లవ రూపకర్త డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ మాటల్లో... "శాస్త్రవిజ్ఞానం, ప్రభుత్వ విధానాల చొరవ, అంతర్గత పరిశోధనలు, అంతర్జాతీయ సహకారం 1960లనాటి హరిత విప్లవానికి దారితీశాయి. అధిక ఉత్పాదకత, దిగుబడి సాధించేలా రైతుల ఆసక్తికి ఉత్తేజం ఇవ్వడంలో స్థిరమైన, ప్రతిఫలాత్మక విపణి అవకాశాలు కీలక పాత్ర పోషించాయి (గోధుమ అభివృద్ధి, అధిక దిగుబడి కార్యక్రమాలు పూర్తి దేశీయంగా రూపొందాయి). వేగంగా ముందడుగు పడింది... ఎందుకంటే సాంకేతిక పరిజ్ఞాన వెల్లువ, సేవలు, ప్రభుత్వ విధానాల మధ్య భారతదేశం సమన్వయం సాధించింది." దాదాపు ఐదు దశాబ్దాల కిందట అధిక దిగుబడి వంగడాల ఆధారిత కొత్త వ్యవసాయ వ్యూహానికి శ్రీకారం చుట్టాక బి.ఎస్.మిన్హాస్, టి.ఎన్.శ్రీనివాసన్ జనవరి 1966 నాటి ''యోజన'' సంచికలో విశ్లేషణ వ్యాసం రాశారు. అప్పట్లో హెచ్.వై.శారదాప్రసాద్ (ప్రస్తుతం దివంగతులు) పత్రిక సంపాదకత్వం వహించేవారు.

**భారత్‌లో హరిత విప్లవ దోహదాంశాలు**

భారత్‌సహా వర్ధమాన దేశాల్లో ప్రతి ఎకరాకూ వ్యవసాయ దిగుబడిని పెంచేందుకు దోహదపడటం ద్వారా దేశంలో వ్యవసాయ ఉత్పత్తిని ప్రభావవంతంగా గరిష్ఠ స్థాయికి చేర్చడానికి ఉద్దేశించిన సాంకేతిక పరిజ్ఞానం బదిలీనే హరిత విప్లవంగా పిలుస్తున్నాం. సంప్రదాయ రకాలతో పోలిస్తే ప్రతి ఎకరాకూ అధికోత్పత్తి ఇచ్చే స్వాభావిక సామర్థ్యంగల అధికదిగుబడి వంగడాల విత్తనాలతోపాటు సాగునీరు, ఎరువులు, పురుగుమందుల అదనపు వినియోగంద్వారా వ్యవసాయోత్పత్తి గణనీయంగా పెరిగింది. ఫలితంగా భారత్‌సహా ఇతర వర్ధమాన దేశాల్లో ఆహార సంక్షోభం తప్పింది. దేశంలో హరిత విప్లవానికి అనేక అంశాలు దోహదపడ్డాయి. దేశంలో తలసరి ఆహారధాన్యాల వినియోగం రోజుకు కేవలం 395 గ్రాములు మాత్రమే కావడం, వ్యవసాయోత్పత్తి కూడా సాపేక్షంగా పరిమితం కావడం వాటిలో ఒకటి. అన్నిటికన్నా ముఖ్యమైనది రైతులు జీవనాధారంగా మాత్రమే వ్యవసాయాన్ని పరిగణించేవారు. ప్రాథమికంగా తమ కుటుంబ వినియోగానికి సరిపడా పంటలు పండించేవారు తప్ప విపణిలో విక్రయానికి వీలైనమేర మిగులు పండించే యోచన వారికి ఉండేది కాదు. అంతేకాకుండా పంటల సాగు అత్యధికంగా అనిశ్చిత రుతుపవన వర్షాలమీద, పరిమితంగా సాగునీటి సదుపాయాలపైన ఆధారపడి ఉండేది. దీనికితోడు ప్రభుత్వం కూడా వ్యవసాయంకన్నా పారిశ్రామికీకరణకు అధిక ప్రాధాన్యమిచ్చింది (భగవతి అండ్ దేశాయ్, 1970). దీంతో సాపేక్షంగా వ్యవసాయం నిర్లక్ష్యానికి గురైంది. అత్యంత వేగంగా పెరుగుతున్న జనాభాతో పోలిస్తే వ్యవసాయోత్పత్తి వృద్ధి తీరు వెనుకబడింది. మరోవైపు మరణాల తీరు పెరుగుతుండగా సాపేక్షంగా సంతాన సాఫల్యత తీరు మందగిస్తూ వచ్చింది. దేశంలో 1961-66

**టి.ఎన్.శ్రీనివాసన్,** ఆచార్యుడు, యేల్ యూనివర్సిటీ
**పవన్ కాట్కర్,** సహాయ ప్రణాళిక విశ్లేషకుడు, ఆర్.ఎ.ఎన్.డి. కార్పోరేష్

మధ్య తలసరి ఆహారధాన్యాల లభ్యత (గోధుమకు మినహా) 1950-51 స్థాయికి పడిపోయింది. వాస్తవానికి ఫోర్డ్ ఫౌండేషన్ 1959లో ఆహార కొరత గురించి భారత్‌ను హెచ్చరించింది. దీనికితోడు ప్రపంచ వ్యాప్తంగానూ కొరత తప్పదన్న అంచనాల నడుమ ఆ పరిస్థితిని తప్పించడానికి కొన్ని చర్యలు చేపట్టారు.

అంతేకాకుండా వ్యవసాయోత్పత్తిని పెంచగల సామర్థ్యం భారత్‌కు పరిమితమేనన్న భావన ఉండేది. "ఆహారోత్పత్తి పెంచుదాం" (గ్రోమోర్ ఫుడ్ (జిఎంఎఫ్) వంటి ప్రచారం, లక్ష్య సాధనలో దాని వైఫల్యం (ఎం.ఓ.ఎఫ్.ఎ, 1952), కొనసాగిన సంప్రదాయ సాగు పద్ధతులు, పరిమితంగా లేదా అసలు కనిపించని రసాయన ఎరువులు-పురుగుమందుల వినియోగం, వ్యవసాయాన్ని జీవనాధారంగా మాత్రమే పరిగణించడం వంటివి భారత ఉత్పాదక సామర్థ్యాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి. పొలాల్లో బోరుబావులన్నవి లేకపోగా, సాగునీటి సదుపాయాలు మెల్లగా వృద్ధి చెందుతూ వచ్చాయి. గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం పరిమితం కావడం వల్ల వ్యవసాయావసరాలకు పశువులు, రైతుకూలీలే ఆధారం. ఇలాంటి ఎన్నెన్నో ప్రతికూలతలు వ్యవసాయ దిగుబడికి అవరోధాలుగా మారాయి. గోధుమ, ధాన్యం దిగుబడి 1960-61లో హెక్టారు (2.5 ఎకరాలు)కు 851 కిలోలు, 1013 కిలోలు కాగా, 2011-12 నాటికి అది 3,177 కిలోలు, 2,393 కిలోలకు పెరగడాన్నిబట్టి పరిస్థితుల్లో వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవచ్చు.

**ఆహార దిగుమతులకు పరిమితులు**

దేశీయ ఆహారోత్పత్తికి ప్రత్యామ్నాయం విదేశాల నుంచి ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడమే. ఈ సందర్భంగా భారత రిజర్వు బ్యాంకు (ఆర్బీఐ) 2014లో విడుదల చేసిన "భారత ఆర్థిక వ్యవస్థ గణాంక కరదీపిక" (Handboom of statistics on Indian Economy)ను ఒకసారి పరిశీలిస్తే... 1950-51లో రూ.991 కోట్లుగా ఉన్న మన విదేశీమారక ద్రవ్య నిల్వలు 1964-65నాటికి ఏకంగా రూ.116 కోట్లకు పడిపోయాయి. అలాగే విదేశీ మారకం రేటు మూల్యాంకనం, నిరాశాపూరిత ఎగుమతుల స్థితిస్థాపకత (సింగ్, 1964-వుల్ఫ్ 1982)ల ఫలితంగా అంతర్జాతీయ వాణిజ్యపరంగా భారత్ స్థానం తీవ్రంగా బలహీనపడింది. దీంతో ఇతర దేశాల నుంచి ఆహారధాన్యాలు దిగుమతి చేసుకునే పరిస్థితి కూడా లేకుండా పోయింది. ఇక అమెరికా చేపట్టిన "శాంతి కోసం ఆహారం లేదా పీఎల్-480, కార్యక్రమం కింద కొంత ఉచితంగా, మరికొంత రూపాయల్లో చెల్లించి ఆహారధాన్యాలు దిగుమతి చేసుకుందామన్నా రాజకీయంగా ఆనాటి అంతర్జాతీయ వాతావరణం అవరోధంగా మారింది. ఆనాడు భారత్‌కు ఆహారధాన్యాలు అందించడానికి వీలుగా అమెరికన్ కాంగ్రెస్ పబ్లిక్ లా-480 పేరిట చట్టాన్ని రూపొందించినా అధ్యక్షుడు లిండన్ జాన్సన్ పరోక్షంగా మోకాలడ్డుపెట్టారు. వియత్నాంపై అమెరికా యుద్ధాన్ని భారత్ వ్యతిరేకించిందన్న అసంతృప్తితో ఆహార ధాన్యాల రవాణాను అస్థిరపరుస్తూ, మందలింపు ధోరణితో దారిలోకి తెచ్చుకునే ప్రయత్నం చేశారు. అమెరికా సృష్టించిన ఈ అనిశ్చితికి తోడు 1965-66, 1966-67 సంవత్సరాల్లో వచ్చిపడిన వరుస కరువులతో దేశీయ ఆహారోత్పత్తితోపాటు వ్యవసాయాధార ఉత్పత్తుల ఎగుమతులపైనా తీవ్రమైన దెబ్బ పడిరది. భారత చెల్లింపుల సమతూకం దారుణంగా మారడంతో 1966నాటి ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడం కోసం అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ప్రపంచ బ్యాంకులను ఆశ్రయించక తప్పలేదు. సహజంగానే రుణం కోరి వెళ్లిన భారత్‌పై రూపాయి విలువ తగ్గింపు, విదేశీ వాణిజ్య విధానాల సరళీకరణలను తమ సహాయానికి ముడిపెడుతూ ఆ రెండు సంస్థలు షరతులు, ఆంక్షలు విధించాయి.

**దేశీయ రాజకీయాలు**

దేశంలో నాటి రాజకీయ పరిణామాలు కూడా హరిత విప్లవానికి సమయం ఆసన్నమయ్యేందుకు కారణమయ్యాయి. అప్పటి రాజకీయ నేపథ్యంలో నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ తక్షణ చర్యలకు ఉపక్రమించక తప్పలేదు. అంతర్జాతీయ ద్రవ్య సహాయ సంస్థల ఒత్తిడి మేరకు 1966లో రూపాయి విలువను తగ్గించారు. అయితే, ఆ పరిణామం అటు ఎగుమతులను పెంచలేదు సరికగా, పెద్దగా పెట్టుబడులనూ ఆకర్షించలేదు. దీనికిముందు అమెరికా చేతిలో పీఎల్-480 ప్రహసనంతో రాజకీయ భంగపాటుకు గురైన నేపథ్యంలో ఆహారధాన్యాల కోసం ఆ దేశంపై ఆధారపడటాన్ని వీలైనంత వేగంగా తగ్గించుకోవాలని ఆమె కృతనిశ్చయానికి వచ్చారు. దేశీయ వ్యవసాయోత్పత్తిని గణనీయంగా పెంచే సంకల్పం పట్టారు. ఆనాటి ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి సి.సుబ్రమణ్యం నేతృత్వంలో "వ్యవసాయాభివృద్ధి దిశగా కొత్త వ్యూహం" రూపకల్పనకు శ్రీకారం చుట్టారు.

**వ్యవసాయ పరిశోధన**

సుబ్రమణ్యం వెంటనే రంగంలో దిగారు. ప్రసిద్ధ వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్, నార్మన్ బోర్లాగ్‌లతోపాటు అమెరికా వ్యవసాయ శాఖను, ఫోర్డ్ ఫౌండేషన్, రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్‌లకు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఆర్థికశాస్త్ర నిపుణులను విస్తృతంగా సంప్రదించారు. అటుపైన భారత ఆహారోత్పత్తి సామర్థ్యానికి ఉత్తేజమిచ్చే దిశగా వ్యవసాయ శాఖ వివిధ కార్యక్రమాలను చేపట్టి పకడ్బందీగా అమలు చేస్తుందని ఆయన లోక్‌సభకు హామీ ఇచ్చారు (ఫ్రాంకెల్, 1969). ఆహారోత్పత్తిని పెంచేందుకు కొత్తగా అభివృద్ధి చేసిన అధిక దిగుబడి రకాల (హెచ్‌వైవి) విత్తనాల అసాధారణ సామర్థ్యం ఆధారంగానే ఆయన అలాంటి వాగ్దానం చేయగలిగారు. ఈ రకాలపై

పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను మెక్సికోలోని "అంతర్జాతీయ జొన్న, గోధుమ అభివృద్ధి కేంద్రం" (CIMMIT), ఫిలిప్పీన్స్‌లోని "అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (IRRI), "భారత వ్యవసాయ పరిశోధన మండలి" (ICAR)ల్లో నిర్వహించారు. భారత పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా అధిక దిగుబడి రకాలను అభివృద్ధి చేయడంలో అత్యంత హేతుబద్ధంగా వ్యవహరించారు.

**ప్రయోగశాల నుంచి పండించే క్షేత్రానికి...**

ఇప్పుడిక హరిత విప్లవం దిశగా మన దృష్టిని మళ్లించినవేమిటన్న ప్రశ్న నుంచి, అదెలా స్థిరత్వం సంతరించుకుని కొనసాగిందో చూద్దాం. భూ కమతాలతో నిమిత్తం లేకుండా అధిక దిగుబడి రకాలను లాభదాయకంగా సాగు చేసుకోవచ్చునని నిరూపితమైంది. సాధారణ రకాలతో పోలిస్తే వీటివల్ల ఫలసాయం పెరిగి మరింత లబ్ధి చేకూరుతుందని తేలింది. ప్రతి హెక్టారుకు రసాయన ఎరువులు, నియంత్రిత నీటి సరఫరాద్వారా ఈ విత్తనాలు చక్కగా స్పందిస్తాయన్నదీ తెలిసివచ్చింది. అటుపైన... తగిన మోతాదులో ఎరువులు, పురుగుమందులు, సాగునీరు అందించడం ద్వారా ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. అదే సమయంలో హెక్టారుకు విత్తనాలు, ఎరువులు, నీరు, పశుగణ-మానవ వనరుల వినియోగం తదితరాలన్నీ పోగా ఆదాయం గరిష్ఠంగా వచ్చింది. ఈ ఫలితాలతో అధిక దిగుబడి రకాలకు "అద్భుత విత్తనాలు"గా పేరొచ్చింది. హెచ్‌వైవీ విత్తనాల దిగుబడి సామర్థ్యాన్ని రైతులకు ప్రత్యక్షంగా చూపడమే హైచ్‌వైవీ కార్యక్రమంలో ప్రధానాంశం. కాబట్టే 1960 దశకం మధ్యభాగం వరకూ ఈ అద్భుత విత్తనాలను వీటిని ప్రయోగాత్మక పరిశోధనల కింద నియంత్రిత పరిస్థితులలో సాగుచేశారు. ఆ తర్వాతే రైతుల పొలాల్లో శాస్త్రవేత్తల ప్రయోగాలు పెద్ద ఎత్తున మొదలయ్యాయి.

**హెచ్‌వైవీ సాంకేతికత ప్రధానాంశాలు**

వరి, గోధుమ అధిక దిగుబడి రకాల (హెచ్‌వైవీ)లో విశిష్ట లక్షణం వాటి "మధ్యస్థ మరుగుజ్జు" (పొట్టి) రూపమే. ఇది మొక్క వాలిపోయే ప్రతికూలతను తగ్గించి దిగుబడి పెరగడానికి పరోక్షంగా తోడ్పడుతుంది. "కాండం వాలిపోవడం" లేదా పడిపోవడం అన్నది వివిధ రకాల శిలీంధ్రాలు కాండాన్ని బలహీనపరచడం వల్ల జరుగుతుంది. దీనికి గాలి, భారీ వర్షం, లేదా వడగళ్లు వంటి బాహ్య కారణాలు కూడా తోడై, మొక్క నేలకు వాలిపోయినప్పుడు గింజ రాలిపోతుంది. దీన్నే కాండం వాలిపోవడం (పింథస్, 1974) అంటారు. పొట్టి రకాలతో పోలిస్తే మొక్క పొడుగైన కొద్దీ ఈ ప్రమాదం ఎక్కువ. కాబట్టి సంప్రదాయ పొడుగు రకాలను రసాయన ఎరువులు, సాగునీటి సదుపాయం తోడ్పాటుతో సాగు చేస్తే అవి మరింత పొడవు పెరిగి, వాలిపోయే ముప్పు ఇంకా ఎక్కువై గింజ రాలిపోవడంతో దిగుబడి నష్టపోవాల్సి వస్తుంది. మొక్కకు అగ్రభాగాన కంకులు వస్తాయిగనుక "మరుగుజ్జు, మధ్యస్థ మరుగుజ్జు" వరి, గోధుమ హెచ్‌వీఐ వంగడాలు కాండం వాలిపోయే ముప్పును తగ్గిస్తాయి. దీనికితోడు వరి పండే భూములలో తేమ, వదులైన నేలల కారణంగా కాండం బలహీనపడటం లేదా భూమితో వేర్ల పట్టుకు గట్టిదనం లేకపోవడం వల్ల మొదలువద్ద మొక్క బలహీనపడుతుంది (ibid). కాబట్టి జపాన్, చైనా (Dairymple 1974-79)లలో సాగయ్యే గోధుమ, వరి మధ్యస్థ మరుగుజ్జు రకాలు మరింత పరిశోధనకు అత్యంత అనువైన ఎంపికని తేలింది.

**మధ్యస్థ మరుగుజ్జు రకాలు-హెచ్‌వైవీలు**

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జపాన్ మధ్యస్థ మరుగుజ్జు గోధుమ (నోరిన్-10) రకాన్ని అమెరికా వ్యవసాయ శాస్త్రవేత్త ఒకరు తమ దేశానికి తీసుకెళ్లి మరో రకం గోధుమ (బ్రెవర్)తో సంకరం చేశారు. ఆ తర్వాత దాన్ని మెక్సికో పంపగా, అక్కడి సీఐఎంఎంవైటీ (Dalrymple 1974-79)లో నార్మన్ బోర్లాగ్ కొన్ని ఇతర రకాలతో సంకరం చేశారు. ఇక 1950 తొలినాళ్లలో జపాన్ పొట్టి రకం (జపానికా)ను ఒడిషా రాష్ట్రం కటక్‌లోని కేంద్రీయ వరి పరిశోధన సంస్థ (Dalrymple)లో స్థానిక రకం (ఇండికా)తో సంకరపరిచే ప్రయత్నాలు చేసినా పరిమిత ఫలితాలు మాత్రమే వచ్చాయి. అలాగే 1961లోనూ కాండం వాలుడును తట్టుకునే, చీడపీడల నిరోధక, సకల పర్యావరణ పరిస్థితులకు అనువైన అధిక దిగుబడి మధ్యస్థ మరుగుజ్జు రకాలను అభివృద్ధి చేసే కార్యక్రమాన్ని ఫిలిప్పీన్స్‌లోని అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థలో చేపట్టారు. ఈ ప్రయత్నాలు ఫలించి 1966 నవంబరులో నిర్దేశిత సాంకేతిక లక్షణాలతో ఐఆర్-8 పేరిట కొత్తరకాన్ని విడుదల చేశారు. అనూహ్య అదృష్టంలా అందివచ్చిన ఈ హెచ్‌వైవీ వరి, గోధుమ వంగడాలే భారత్‌లో హరిత విప్లవానికి నాంది పలికాయనడం వాస్తవం. అయితే, ఈ రకాలు భారత పర్యావరణ చట్రంలో ఇమడగలవా? వాటికి నిలకడ ఎంతమాత్రం అన్నది కీలక సమస్యగా నిలిచింది. ఈ పరిస్థితుల్లో అంతర్జాతీయ సహకారం లభించి ఉండకపోతే భారత్‌లో హెచ్‌వైవీ విత్తనాలకు స్థిరత్వం సమకూరి ఉండేది కాదు.

**భారత పర్యావరణానికి తగిన హెచ్‌వైవీలు.. సంక్షిప్త చరిత్ర**

డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ సలహా మేరకు భారత ప్రభుత్వం 1961లో డాక్టర్ నార్మన్ బోర్లాగ్‌ను మన దేశానికి ఆహ్వానించింది. అంతర్జాతీయ హెచ్‌వైవీ గోధుమను భారత పర్యావరణ పరిస్థితులకు అనువుగా రూపొందించడంపై క్షేత్రస్థాయి ప్రయోగాల గురించి ఆయనను సంప్రదించ తలపెట్టింది. అయితే ఆయన రెండేళ్ల తర్వాత 1963లోగానీ భారత్‌కు రావడం వీలుకాలేదు. ఆ తర్వాత డాక్టర్ బోర్లాగ్‌తో కలసి స్వామినాథన్ మరికొందరు నిపుణులైన శాస్త్రవేత్తలు దేశంలో గోధుమ పండే ప్రాంతాలలో పర్యటించి సాగు పరిస్థితులను పరిశీలించారు. ఆ తర్వాత ఎంపిక చేసిన మెక్సికో పొట్టిరకం గోధుమ

(సొనోరా-63, 64, మేయో-64, లెర్మా రోజో-64ఎ) వంగడాలను పంపేందుకు బోర్లాగ్ అంగీకరించారు. ఈ రకాలు అప్పటికే పాకిస్థాన్‌లో మంచి ఫలసాయమిచ్చినవి కావడంతో భారత్‌లోనూ అధిక దిగుబడినిచ్చాయి (స్వామినాథన్, 2013). ఆ వెంటనే భారత శాస్త్రవేత్తలు మన దేశంలో ఐదు పొట్టి గోధుమ రకాలు లెర్మా రోజో-64ఎ, సొనోరా-63, 64, మేయో-64, ఎస్-227, 200లపై విస్తృత ప్రయోగాలు ప్రారంభించారు. దీంతోపాటు భారత పర్యావరణ పరిస్థితులకు అనువైనవా కాదా అన్న అంశంపై అదనంగా ఇదేవిధమైన మరికొన్ని పొట్టి గోధుమ రకాలపైనా ప్రయోగాలు చేశారు. ఈ పరిశోధనలకు రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్‌తోపాటు మెక్సికో వ్యవసాయ మంత్రిత్వ శాఖ వ్యవసాయ పరిశోధన సహాయం కింద నిధులు ఆర్థిక తోడ్పాటునిచ్చాయి. ఈ కృషి ఫలించి 1964నాటికి లెర్మా రోజో-64ఎ, సొనోరా-64, పివి-18 రకాలు భారత్‌లో అధిక దిగుబడినివ్వగలవని నిరూపితమైంది.

**ప్రయోగాలు-కష్టాలు-కొన్ని రాజకీయాలు**

ప్రణాళిక సంఘం తీవ్రంగా వ్యతిరేకించినా ప్రధాని గట్టి మద్దతివ్వడంతో లెర్మా రోజో-64ఎ, సొనోరా-64 రకాల విత్తనాలను 18వేల టన్నుల మేర దిగుమతి చేసుకోవడానికి 1966లో వ్యవసాయ శాఖ మంత్రి సి.సుబ్రమణ్యం నిర్ణయించారు. దేశంలోని 4 లక్షల హెక్టార్లలో ఈ విత్తనాలను సాగుచేయగా 1966-67లో 11.3 మిలియన్ టన్నులున్న గోధుమ దిగుబడి 1967-68లో 16.5 మిలియన్ టన్నులకు దూసుకుపోయింది. అయితే, రైతులతోపాటు వినియోగదారులు సంప్రదాయక గోధుమతోగల సాంస్కృతిక అనుబంధాన్ని తెంచుకోలేక ఈ "ఎర్ర" గోధుమపై పెద్దగా ఆసక్తి చూపలేదు. తెల్లటి గోధుమ గింజలు వారికి అలవాటైన చపాతీలు-రుచికి అనువుగా ఉండటం, ప్రాథమిక స్థాయి సదుపాయాలతోనే వాటిని నిల్వ చేసుకోగల వీలు ఇందుకు కారణం (స్వామినాథన్, 1969). అదేవిధంగా హెచ్‌వైవీ రకాల విత్తనాలతో పండించిన వరి ధాన్యం రుచి కూడా వినియోగదారుల ఆమోదం పొందలేకపోయింది.

**ప్రభుత్వ విధానాల చొరవ**

భారత్ 1960 దశకం మధ్యభాగంలో అధిక దిగుబడి విత్తనాల ప్రయోజనాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునే పరిస్థితిలో లేదు. దేశంలో వ్యవసాయం రుతుపవన వర్షాధారితం కావడం ఇందుకు మొదటి కారణం. ఇక 1960-61తోపాటు 1964-65లలో స్థూల సాగునీటి సదుపాయ విస్తీర్ణ శాతం నిష్పత్తి 18.3 కాగా, పంటలు పండిరచే విస్తీర్ణ శాతం నిష్పత్తి 19.3 (DES 2012). రెండో కారణం... దేశీయంగా రసాయన ఎరువుల ఉత్పత్తి, అందరికీ అందుబాటులో ఉంచే స్థాయిలో దిగుమతి చేసుకోగల ఆర్థికశక్తి పరిమితం కావడం. అయితే, హెచ్‌వైవీలకు నియంత్రిత సాగునీటి సదుపాయం, రసాయన ఎరువులు, పురుగుమందులు వంటివి తోడైతే దిగుబడులు గరిష్ఠంగా పెరుగుతాయన్న వాస్తవం విధాన రూపకర్తలకు బాగా తెలుసు. కాబట్టే నీటిపారుదల సదుపాయాలు మెరుగుపరచటం, ఎరువుల ఉత్పాదన పెంచడం, అవసరమైతే దిగుమతి చేసుకోవడం దిశగా ప్రభుత్వ విధానపరమైన జోక్యం తప్పనిసరైంది. ఇటువంటి లక్షిత విధానం అమలుకు వివిధ స్థాయిలలో చొరవ అవసరమైంది. వీటిలో మొట్టమొదటిది... భారత వ్యవసాయ రంగం పూర్తిగా లక్షలాది వ్యక్తిగత రైతుల చేతిలో ఉన్న ప్రైవేట్ రంగంలాంటిది. ఈ రైతులలో అధికశాతం హెక్టారుకన్నా తక్కువ భూమిగల వారే. కాబట్టి వీరంతా హెచ్‌వైవీల సాగుకు అలవాటుపడాలంటే కొన్ని ప్రోత్సాహకాలు ఇవ్వడం అవసరం. రెండోది వారికి కావాల్సిన ఉత్పాదకాలు (ఇన్‌పుట్స్) ధారాళంగా అందడంమీద ప్రోత్సాహకాలు ఆధారపడి ఉండటం. ఇక మూడోది, రెండోదానితో సమానంగా చేపట్టాల్సింది సకాలంలో, సమృద్ధిగా ఉత్పాదకాలు అందించగల సరైన వ్యవస్థీకృత యంత్రాంగాల సృష్టి. హెచ్‌వైవీల లక్షణాలు ఈ మూడు అంశాలనూ ప్రభావితం చేశాయి.

స్వామినాథన్ (2013) చెప్పినట్లు "సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ విధానాలు, రైతుల ఉత్సాహం... ఈ మూడింటి మధ్య సమన్వయం కుదిరింది కాబట్టే హరిత విప్లవ విజయం సాధ్యమైంది." ఆ సమయంలో ప్రవేశపెట్టిన విధానాల లక్ష్యం హెచ్‌వైవీల సాగును విస్తృతం చేయడమే. ప్రభుత్వ సాగునీటి సదుపాయాల విస్తరణ, రసాయన ఎరువులు-పురుగుమందుల వాడకం పెంచడం కోసం వాటిపై రాయితీలు, గ్రామీణ విద్యుదీకరణ, వ్యవసాయ వినియోగ విద్యుత్తు, డీజిల్‌పై రాయితీలు, వ్యవసాయ రంగానికి రుణ సదుపాయం విస్తరణ, వ్యవసాయోత్పత్తుల ధరల విధానం, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి విస్తృతంగా ప్రభుత్వ పెట్టుబడులు వగైరాలన్నీ ఈ లక్ష్యంలో భాగంగా ఉన్నాయి. రసాయన ఎరువుల లభ్యత పెంచడం కోసం దేశీయ ఉత్పత్తిదారులకూ విధాన రూపకర్తలు రాయితీ పథకాలు ప్రకటించారు. వినియోగ సబ్సిడీలు పెంచడంద్వారా గిరాకీ పెరిగేలా చేశారు. ఈ చర్యలకు సమాంతరంగా ఎరువుల దిగుమతి పరిమాణాన్నీ పెంచారు. వీటన్నిటికీ తోడు వ్యవసాయ రుణ పరపతి సదుపాయం మెరుగుపడిరది. విద్యుత్తు, డీజిల్‌పై రాయితీలవల్ల రైతులు భూగర్భజలాలను పంటల సాగుకు విరివిగా వినియోగించుకునే వీలు కలిగింది. తగిన మేర రాయితీలు, ప్రోత్సాహకాలద్వారా రైతులు వర్షాలపై ఆధారపడటం గణనీయంగా తగ్గి, నియంత్రిత సాగునీటి పద్ధతిలో త్వరలోనే హెచ్‌వైవీల సాగుకు అలవాటుపడ్డారు.

ఉత్పాదకాల సంబంధిత ప్రభుత్వ విధానాల జోక్యం వల్ల రైతులు తమకు అవసరమైనవన్నీ "అందుబాటు" ధరల్లో పొందగలిగే హామీ లభించింది. కానీ, సాగు ప్రతిఫలం విపణి ధరలపై ఆధారపడి ఉండటంతో రైతుకు గిట్టుబాటు ధర లభించేలా విధాన రూపకర్తలు

మరింత మద్దతు ఇస్తూ "విత్తే సమయంలోనే ధర నిర్ణయం"పై చొరవ తీసుకున్నారు. నీటిపారుదల రంగం, ఎరువులు, ఇతర పరిశ్రమలలో ప్రభుత్వ పెట్టుబడులు దిగుబడిని పెంచడంలో ఎంతగానో తోడ్పడ్డాయి. అయితే, ఈ చర్యలు సామాజికంగా ఏ మేరకు లబ్ధి కలిగించాయో అంచనా వేయడం కూడా అవసరం. ఎందుకంటే వీటివల్ల ఊహించని, అవాంఛనీయ ఆర్థిక, పర్యావరణపరమైన పరిణామాలు తలెత్తాయి.

**హెచ్‌వైవీ కార్యక్రమం**

1. వ్యవసాయాభివృద్ధి కోసం 1966-67లో (ప్లానింగ్ కమిషన్, 2013) చేపట్టిన నూతన వ్యూహంలో ప్రధాన అంతర్భాగం హెచ్‌వైవీ కార్యక్రమం. హెచ్‌వైవీపీ విజయవంతం కావడం కోసం తగిన ప్రాంతాలను ఎంచుకోవడం కూడా కీలకాంశం. ఈ దిశగా ప్రారంభ సంవత్సరాలకు సంబంధించి 1965 చివరలో కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సదస్సు కింది సిఫారసులు చేసింది (వ్యాస్, 1975):-1) ఎంపిక చేసే ప్రాంతాలలో అవసరమైన సదుపాయాలు, నిర్వహణ యంత్రాంగం సిద్ధంగా ఉండాలి. కాబట్టి సహజంగానే ముమ్మర వ్యవసాయాభివృద్ధి కార్యక్రమం (HYVP), ముమ్మర వ్యవసాయ ప్రాంతీయకరణ కార్యక్రమం అమలులోగల జిల్లాలే ఇందుకు సరైనవి.
2) ఎంపిక చేసిన ప్రతి ప్రాంతం కచ్చితంగా నీటిపారుదల సదుపాయం కలిగినదై ఉండాలి. అందులో అధికశాతం చిన్న నీటి పారుదల కింద ఉన్నది కావాలి. అలాగైతేనే నీటి సరఫరాపై నియంత్రణ సాధ్యం.
3) ఐఏడీపీ, ఐఏఏపీ అమలుకాని ప్రాంతాలను ఎంపిక చేసేట్లయితే, వాటిలో గణనీయ ప్రాంతం అప్పటికే సాగులోకి వచ్చి ఉండాలి... దాంతోపాటు గోధుమ సాగుకు అనువైనది కావాలి.

ఈ పరిమితులకు అనుగుణంగా హెచ్‌వైవీపీ అమలుకు అలాంటి ప్రాంతాలను గుర్తించడం. సాగుదారులను ఎంపిక చేయడంలో 1966లో నిర్వహించిన అఖిలభారత ముఖ్యమంత్రుల సమావేశం కీలక పాత్ర పోషించింది. దీంతోపాటు దేశంలో వర్షపాతం సమృద్ధిగా ఉండే కొన్ని అగ్రగామి ప్రాంతాలను ఎంపిక చేశారు.

**వ్యవస్థాగత తోడ్పాటు**

భారత వ్యవసాయ పరిస్థితుల్లో ఈ కొత్త సాంకేతికత సంక్లిష్టత, పరిధి, విస్తృతి దృష్ట్యా విస్తారమైన వ్యవస్థాగత తోడ్పాటు అవసరమైంది. ఇందుకోసం ప్రభుత్వం భారత జాతీయ విత్తన సంస్థ సహా అనేక "సంస్థల సముదాయాన్ని" ఏర్పరచింది. హెచ్‌వైవీపీ కింద ఎంపికచేసిన అగ్రగామి ప్రాంతాల్లో రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచేందుకే కాకుండా వాటి విక్రయానికి సమితుల స్థాయిలో విత్తన డిపోలను ఏర్పాటు చేసింది.

**ఎరువుల సరఫరాలో రైతు సహకార సంఘాలు**

రైతులకు కావాల్సిన ఉత్పాదకాలు, రుణాలు, ఎరువులు సరఫరా చేసే కీలక బాధ్యతలను ప్రభుత్వం రైతు సహకార సంఘాలకు అప్పగించింది. గ్రామస్థాయిలోని సహకార సంఘాలు తమ అవసరాలను జిల్లాస్థాయి గిడ్డంగుల సహకార సంఘాలకు తెలియజేస్తాయి. ఈ వివరాలను అవి క్రోడీకరించి రాష్ట్రస్థాయి సహకార విపణి సమాఖ్యకు పంపుతాయి. ఆ తర్వాత వీటికి తగిన పరిమాణంలో ఎరువులు సరఫరా అయ్యేలా వ్యవసాయ శాఖ కార్యదర్శి పర్యవేక్షిస్తారు. అటుపైన జిల్లా, గ్రామస్థాయి సహకార సంఘాలకు చేరేలా చూస్తారు. అవి ఆ ఎరువులను రైతులకు రాయితీ ధరలపై విక్రయిస్తాయి. ఆ విధంగా రైతులకు సులభంగా రుణాలు అందించగలిగేలా ఆర్థిక పునాదిని పటిష్ఠం చేసుకునే బాధ్యతను కూడా సహకార సంఘాలకు అప్పగించారు. ఇవి రుణ అవసరాలను క్రోడీకరించి, జిల్లా సహకార బ్యాంకులకు పంపితే, అక్కడి నుంచి ఆ వివరాలు రాష్ట్రస్థాయికి చేరి, రాష్ట్ర సహకార బ్యాంకుద్వారా భారత రిజర్వు బ్యాంకుకు అందుతాయి. అటుపైన మంజూరైన రుణ మొత్తం ఇదే క్రమంలో దిగువస్థాయివరకూ వెళ్లి, రైతులకు అందుతుంది.

భారత ఆహార సంస్థ (FCI) కేంద్ర ప్రభుత్వ స్థాయిలో ఆహారధాన్యాల క్రయవిక్రయాలను క్రమపద్ధతిలో నిర్వహిస్తుంది. రైతుల నుంచి ఆహారధాన్యాల సేకరించి వాటిని రాష్ట్రాలకు చేరవేస్తే, ప్రభుత్వాలు వాటిని ప్రజా పంపిణీ వ్యవస్థ కింద చౌకదుకాణాల ద్వారా వినియోగదారులకు విక్రయిస్తాయి. భారత ఆహార సంస్థ రైతుల నుంచి ఆహారధాన్యాలు కొనుగోలు చేయవలసిన ధరను సిఫారసు చేయడం కోసం వ్యవసాయ ధరల కమిషన్ (APC)ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సదరు ధరలు గిరాకీ, సరఫరాలకు అనుగుణంగానే గాక రైతుకు గిట్టుబాటయ్యేలా చూడటం ఏపీసీ విధి.

**వ్యవసాయ పరిశోధన**

దేశంలో హైవైవీ సంబంధిత సాంకేతిక పునాదిని మెరుగుపరచడం ధ్యేయంగా వివిధ సరుకులకు సంబంధించి 35 సమన్వయ పరిశోధన కార్యక్రమాలను చేపట్టారు. ఈ క్రమంలో అనేక కొత్త వ్యవసాయ విశ్వవిద్యాలయాలు నెలకొల్పడంతోపాటు అప్పటికే ఉన్నవాటికి నిధుల లభ్యతను పెంచడమే కాకుండా వాటిలో పరిశోధన, విస్తరణ సదుపాయాలను మెరుగుపరిచారు. ఈ ప్రభుత్వ సంస్థలలో వ్యవసాయ పరిశోధనలను పర్యవేక్షించేందుకుగాను భారత వ్యవసాయ పరిశోధన మండలి (ICARS)కి ప్రభుత్వం తగినన్ని ఆర్థిక, మానవ వనరులను సమకూర్చడంతోపాటు అధికారాలు కూడా ఇచ్చింది. "కొత్తగా ప్రారంభించిన వ్యవసాయ విశ్వవిద్యాలయాలు శాస్త్రవేత్తలతో రైతుల అనుసంధానానికి దోహదపడ్డాయి. కొత్త వంగడాలను

ఆమోదించిన రైతులు– ట్రాక్టర్లు, గొట్టపుబావులు, రసాయన ఎరువులు, పంటల రక్షణ రసాయనాలు తదితరాల తోడ్పాటుతో వాటిని సాగుచేయడం ప్రారంభించారు. కొత్త వంగడాలతోపాటు ఆధునిక సాంకేతికతను కూడా అనుసరించడంతో ఆహారధాన్యాల ఉత్పత్తి ఇతోధికంగా పెరిగి, 1965–66 ప్రాతిపదికగా చూస్తే 12 ఏళ్లలో దాదాపు మూడు రెట్లు అధిక దిగుబడి వచ్చింది. ముఖ్యంగా గోధుమ ఉత్పత్తిలో పెరుగుదల అత్యద్భుతం" (రణ్‌ధవా, 1979). మొత్తంమీద అధిక దిగుబడి రకాల సాగు కార్యక్రమం కింద కల్పించిన వ్యవస్థాగత మౌలిక సదుపాయాలు హరిత విప్లవ విజయానికి తోడ్పడ్డాయని స్పష్టమైంది.

**మెరుగుపడిన ఎరువుల లభ్యత–విదేశీ ప్రైవేటు పెట్టుబడులు**

హెచ్‌వైవీ కార్యక్రమం విజయవంతం కావాలంటే ఎరువుల విస్తృత వాడకం అవసరం కాబట్టి అవి రైతులకు చౌకగా లభ్యమయ్యేలా చూడాల్సి వచ్చింది. దేశీయ ఉత్పత్తి సామర్థ్యం పెంచితేనే ఇది సాధ్యంగనుక స్వదేశీ, విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించడంతోపాటు అవసరాన్నిబట్టి దిగుమతి చేసుకోవడం కూడా అంతే కీలకం. అయితే, 1960లలో విదేశీ ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించే పరిస్థితి లేదు. ఆ సమయంలో కేంద్ర వ్యవసాయ మంత్రి సి.సుబ్రమణ్యం భారత్‌లో ఎరువుల పరిశ్రమలకు ప్రాధాన్యమిస్తూ విదేశీ ప్రైవేటు పెట్టుబడులను అనుమతించే కొత్త విధానాన్ని ప్రకటించారు. ఆ సమయంలో భారత్‌లో పెట్టుబడుల వాతావరణం ఆకర్షణీయమైనది కాదని భావించిన విదేశీ ఎరువుల పరిశ్రమలు తమ దేశం నుంచి ఎగుమతులకే మొగ్గు చూపాయి. అయితే, భారత్‌లోని పరిశ్రమలలో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు తోడ్పడాల్సిందిగా ప్రభుత్వం విదేశీ కంపెనీలను కోరింది. మరోవైపు ఎరువులతోపాటు ఉక్కు పరిశ్రమల స్థాపనపై దృష్టి సారించాల్సిందిగా భారతీయులను ప్రోత్సహించింది (ఎరువులపై పోస్గేట్, 1974' ఉక్కుపై డి"కోస్టా, 2009). అయితే, విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ఉద్దేశించిన ఈ విధానం అంతగా విజయవంతం కాలేదు. అందువల్ల ప్రభుత్వరంగ ఎరువుల కర్మాగారాల్లో ప్రభుత్వమే పెట్టుబడులను పెంచడంతోపాటు దేశీయంగా ఎరువుల తయారీ కర్మాగారాల ఏర్పాటుకు లైసెన్సులిచ్చింది. అయినప్పటికీ దేశీయంగా ఉన్న గిరాకీకి సరిపడా ఎరువుల తయారీకి పెట్టుబడులు సరిపోనందువల్ల దిగుమతి కొనసాగించక తప్పలేదు.

**దేశీయ ఉత్పత్తికి ఆర్థిక ప్రోత్సాహకాలు**

నత్రజని ఎరువుల తయారీ కోసం... వాతావరణం నుంచి నత్రజనిని గ్రహించి, దానిని ఉదజనితో సంయోగం ద్వారా అమ్మోనియాను తయారుచేస్తారు. అటుపైన దాన్ని గంధకికామ్లం, నత్రికామ్లం, స్ఫురికామ్లం (భాస్వరం)లతో సమ్మేళనం చెందించి అమ్మోనియం సల్ఫేట్, నైట్రేట్, ఫాస్ఫేట్ వగైరా ఉత్పత్తి చేస్తారు. ఇక ఉదజనిని ఉత్పత్తి చేయడం కోసం విద్యుత్తు, నీరు, బొగ్గు, నాఫ్తా తదితరాలతో అనేక ప్రక్రియలు అవలంబిస్తారు. ఈ ముడిపదార్థాలలో బొగ్గు, విద్యుత్తు మినహా మిగిలినవాటిలో అధికశాతం దిగుమతి చేసుకోవాల్సినవే. వీటి లభ్యత, ధరల పరిస్థితి ఎప్పటికప్పుడు మారిపోతూండేది. ఎరువుల కర్మాగారాలు ఏర్పాటయ్యే నాటికి ఏవి అందుబాటులో ఉంటే వాటితో ఉత్పత్తి కొనసాగించేవి. ఫలితంగా ఉత్పత్తి వ్యయంలో వ్యత్యాసం ఉండేది. ఎరువులకు విపరీతమైన గిరాకీ ఉండటంతో పూర్తి సామర్థ్యంతో కర్మాగారాలు ఉత్పత్తి కొనసాగించాల్సి వచ్చింది. దీంతో వాటికి ఉత్పాదన గిట్టుబాటయ్యేలా చూడాలన్న "ఎరువుల ధరల కమిటీ" సిఫారసు మేరకు ప్రభుత్వం 1977లో "నిలకడ ధర పథకం" (RPS) ప్రవేశపెట్టింది. ప్రతి ఎరువుల కర్మాగారానికి నికర విలువ వ్యయంపై పన్ను తర్వాత 12 శాతం ప్రతిఫలం ఉండేలా ఆర్‌పిఎస్‌ను నిర్ణయించింది. అయితే, కర్మాగారాలు నిర్దేశిత సామర్థ్య నిబంధనలను పాటించాలన్న షరతు విధించింది. మరోవైపు రైతులకు విక్రయ ధరలో భారీ రాయితీలిచ్చింది. కర్మాగారాలకు ప్రకటించిన ఆర్‌పిఎస్‌కు, రైతులకు విక్రయించే ధరకు మధ్య వ్యత్యాసాన్ని ప్రభుత్వం భరించింది. ఆ విధంగా అటు ఫ్యాక్టరీల, ఇటు రైతుల ప్రయోజనాలను రక్షించిందన్న మాట. ఈ చర్యల ఫలితంగా తక్కువ ధరకు లభించిన ఎరువులను రైతులు అత్యధికంగా వినియోగించుకోగలిగారు. ఎరువుల అధిక వినియోగంతో పెట్టుబడిదారులకు కచ్చితమైన ప్రతిఫలం లభించగా దేశీయ ఎరువుల పరిశ్రమలో పెట్టుబడులకు ప్రోత్సాహం లభించినట్లయింది. ఇలా ఎరువుల ఉత్పత్తి, వినియోగానికి లభించిన ప్రేరణే "హరిత విప్లవ' విజయానికి గణనీయంగా తోడ్పడిందనడంలో సందేహం లేదు.

నత్రజని ఎరువుల ఉత్పత్తికి ప్రధానంగా యూరియా కోసమే ప్రభుత్వం ఆర్‌పిఎస్‌ను వర్తింపజేసింది. పొటాసియం ఆధారిత ఎరువులు, దాదాపు 90 శాతం భాస్వరం ఆధారిత (MOP) ఎరువులు పూర్తిగా దిగుమతి చేసుకోవాల్సిందే (ప్రణాళిక సంఘం, 2011), అందువల్ల వాటికి ఆర్‌పిఎస్‌ను వర్తింపజేయలేదు. ఎరువుల వాడకాన్ని ప్రభుత్వం ప్రోత్సహించడంతో రైతులు ఏటికేడు మరింత ఎక్కువగా ఉపయోగిస్తూ వచ్చారు. దీంతో 1970–71లో హెక్టారుకు 13 కిలోలుగా ఉన్న వినియోగం 1980–81 నాటికి ఏకంగా 31 కిలోలకు దూసుకుపోవడమే కాదు... వేగంగా పెరుగుతూ వచ్చింది.

**సాగునీటి సదుపాయాల విస్తరణ**

విత్తనాలు, ఎరువులతోపాటు హెచ్‌వైవీ సాగులో మూడో ఉత్పాదకమైన నీటికోసం వర్షాలపైన, కృత్రిమ సాగునీటి సదుపాయంమీద ఆధారపడాలి. అంటే హెచ్‌వైవీల సాగులో హెక్టారుకు

మరింత ఎక్కువ సాగునీరు కావాలన్నది దీని అర్థం కాదు. దేశవాళీ వంగడాలతో పోలిస్తే వీటికి నియంత్రిత పద్ధతిలో సాగునీరు అందించాల్సి ఉంటుంది (Kanwar, 1969). వివిధ దశలలో మొక్క ఎదుగుదలకు నీరు పెట్టాల్సి ఉంటుంది. ప్రతి దశలో తగినంత నీరందించకపోతే దిగుబడి తగ్గుతుంది. సాగునీటి సదుపాయం పెంచడానికి తగిన పెట్టుబడులు పెట్టకుండా, అందుబాటులోగల సాగునీటి మౌలిక సదుపాయాల నిర్వహణ, పునరుద్ధరణ లేకుండా హరిత విప్లవ విజయాన్ని ఊహించలేం (Cassman & Grasini, 2013).

**నీటిపారుదలలో మౌలిక మార్పు**

దేశంలో 1960 తొలినాళ్ల వరకూ ప్రభుత్వ సాగునీటి విధానం రక్షిత సరఫరా ఆదర్శంగా కొనసాగింది. అంటే నదీ ప్రవాహంద్వారా లేదా జలాశయాల నుంచి లభ్యమయ్యే నీటిని భౌగోళిక పరీవాహక ప్రాంతం పొడవునా విస్తరించిన వీలైనంత ఎక్కువమంది రైతులకు సమానంగా సరఫరా చేయాలన్న సూత్రం అమలులో ఉండేది. పంటలు దెబ్బతినకుండా, వర్షాభావం వల్ల కరవుబారిన పడకుండా చూడాలన్నదే ఇందులో అంతరార్థం Juriensetal, 1996). సామాజిక ప్రతిఫలాన్ని గరిష్ఠస్థాయికి పెంచడంకన్నా సామాజిక ముప్పును వీలైనంతమేర తగ్గించాలన్నదే మార్గదర్శకంగా ఉండేది. అయితే, నష్టభయాన్ని తప్పించుకోవటం కోసం ప్రధాన పంటలకన్నా చెరకు వంటి వాణిజ్య పంటలు పండించుకోవాలని రైతులు భావించేవారు. వీటి సాగును నిరుత్సాహపరచడం కోసం ప్రభుత్వం నీటి శిస్తు విధిస్తే, రైతులు తరచూ ఎగవేసేవారు. హెచ్‌వైవీల సాగు దిశగా రైతులను ఉత్తేజితుల్ని చేయడం కోసం సామాజికంగా, వ్యక్తిగతంగా దీన్ని లాభదాయకం చేయడంతోపాటు నష్టభయాన్ని సర్దుబాటు చేయాల్సి వచ్చింది. దీనికోసం నీటిపారుదల విధానంలో మార్పు అవసరమైంది. రక్షణాత్మక సరఫరా నుంచి ఉత్పాదకత పెంపు లక్ష్యంగా నీటి సరఫరాద్వారా వ్యక్తిగతంగానే కాకుండా సామాజికంగానూ లాభదాయకతను చూపాల్సి వచ్చింది. హెచ్‌వైవీల సాగుకు ఎక్కువ నీటి సరఫరా అవసరం కావడంతో సాగునీటి సదుపాయాల కోసం ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులు కూడా కావాల్సి వచ్చాయి.

ఈ మార్పు రెండు దశల్లో చోటు చేసుకుంది. ఇందులో ప్రభుత్వ స్థాయిన... ఉపరితల జలాలను సమర్థంగా వినియోగించుకోవడానికి కాలువల వ్యవస్థను, చిన్న నీటిపారుదలను కూడా ప్రభుత్వ పెట్టుబడులతో భారీ ఎత్తున విస్తరించింది. రైతుల స్థాయిలో భూగర్భజలాల వినియోగానికి వీలుగా గొట్టపుబావులు తవ్వుకోవడానికి వ్యవస్థీకృత రుణం రూపంలో ప్రైవేటు పెట్టుబడులు సమకూరాయి. దీంతోపాటు విద్యుత్తు, డీజిలు రాయితీ ధరలపై సమకూరాయి. సహజంగానే నీటిపారుదల విధానంలో ఈ మార్పువల్ల 1970-71లో 3.82 కోట్ల హెక్టార్లు (హెచ్‌వైవీ కింద 1.53 కోట్ల హెక్టార్లు)గా ఉన్న స్థూల సాగు ప్రాంతం (GIA) 2010-11నాటికి ఏకంగా 8.94 (6.49) కోట్ల హెక్టార్లకు పెరిగింది (1990-91) (DES, 2013). ఈ పరిణామం వ్యవసాయోత్పత్తి పెరుగుదలలో గణనీయ పాత్ర పోషించింది. నియంత్రిత సాగునీరు అవసరమైన హెచ్‌వైవీల వంటి వేసవి పంటలతో బహుళ పంటల సాగుకు వీలు కలగడమే ఇందుకు కారణం. దీంతో 1970-71లో 108.4 మిలియన్ టన్నులుగా ఉన్న ఆహారధాన్యాల ఉత్పత్తి 2012-13 నాటికి 255.36 మిలియన్ టన్నులకు పెరిగింది (DES, 2013).

**వ్యయం రాబట్టుకోవడం**

సాగు విస్తీర్ణం పెరగడానికి కారణం ప్రభుత్వం తక్కువ రుసుముతో కాల్వలద్వారా నీరు సరఫరా చేయడమేగాక విద్యుత్తు, డీజిల్ రాయితీ ధరలకు అందించడమే. ఇక 1960ల నుంచి నీటి సదుపాయాల అభివృద్ధి, కాల్వల నిర్వహణ తదితరాలకు పెట్టిన పెట్టుబడి వ్యయాన్ని రాబట్టుకోవడంపై ప్రభుత్వం యోచిస్తూ వచ్చింది. ప్రణాళిక సంఘం లెక్కల ప్రకారం (1992)... ప్రభుత్వ సాగునీటి పథకాల్లో పెట్టుబడులకు 1.5:1 "లబ్ధి-వ్యయం" నిష్పత్తికి అనుగుణంగా ఉంటేనే వాటిని ఆమోదించాలి. వార్షిక నికర లబ్ధి (ప్రాజెక్టు వల్ల అదనపు ఉత్పత్తి), కాల్వల నిర్వహణ-వాటిపై పెట్టిన పెట్టుబడిమీద 10 శాతం చొప్పున వడ్డీ-తరుగుదల మధ్య నిష్పత్తిగా దీన్ని నిర్వచించింది (ఇరిగేషన్ కమిషన్, 1972). అయితే, ఈ నిష్పత్తిని కచ్చితంగా అమలు చేసిందీ లేనిదీ సందేహాస్పదమే. నీటి శిస్తు విధింపు అధికారం రాష్ట్రాల చేతుల్లో ఉండటంతో కచ్చితంగా అవి అతి తక్కువగానే వసూలు చేసి ఉంటాయనడం నిస్సందేహం. సామాజిక లబ్ధికన్నా రాజకీయ లబ్ధికే ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇచ్చి ఉంటాయి కాబట్టి ఇది సహజం.

**వ్యవసాయ ధరల విధానం**

వ్యవసాయోత్పత్తిని పెంచడానికి హెచ్‌వైవీ వినియోగం-విస్తృతి కోసం రైతులకు రాయితీలు-తద్వారా అధిక దిగుబడి సాధన, పెరిగే సాగు ఖర్చుకు అనుగుణంగా గిట్టుబాటు ధర కల్పించడం అనే మూడు లక్ష్యాలపై 1965నాటి కొత్త వ్యవసాయ విధానం దృష్టి సారించింది. ఇందులో ముఖ్యమైన భాగం కనీస మద్దతు ధర. పంట చేతికొచ్చేనాటికి విపణిలో ధరలు పతనమయ్యే సందర్భాల్లో ప్రభుత్వం రైతుల నుంచి ఈ ధరకు పంట కొనుగోలు చేస్తుందన్న మాట. వాస్తవానికి ఆహారధాన్యాల అధిక దిగుబడుల వల్ల ధర పడిపోయే పరిస్థితి ఏర్పడే సందర్భాల్లో బీమా కల్పించాలి. ఇక వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయంపై ప్రభుత్వానికి సలహా ఇచ్చేందుకు 1965లో వ్యవసాయ ధరల కమిషన్ (ఏపీసీ) ఏర్పడగా, 1980నాటికి దాని పేరు "వ్యవసాయ వ్యయాలు-ధరల కమిషన్" (MSP)గా మారింది. ఇది "కనీస మద్దతు

ధర" "సేకరణ ధర", "జారీ ధర" పేరిట మూడు రకాల ధరలను సిఫారసు చేసింది. వీటిలో మొదటిది... ఇంతకుముందే చెప్పినట్లు మార్కెట్ ధర పతనం నుంచి రైతుకు రక్షణ కల్పించేది. అతి తక్కువ మార్కెట్ ధరకన్నా దీన్ని కొంచెం ఎగువన ఉండేలా నిర్ణయిస్తారు. రెండోది... ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం ప్రభుత్వ పరిమిత కొనుగోళ్లకు లక్షించినది. దీన్ని మద్దతు ధరకన్నా కొంచెం ఎగువన ఉంచుతారు. మూడోది... ప్రభుత్వం ప్రజలకు- ముఖ్యంగా పేదలకు చౌక దుకాణాలద్వారా సరఫరా చేసే ధర. కాబట్టే దీన్ని సేకరణ ధర+రవాణా+నిల్వ ఖర్చులు కలిపిన మొత్తంకన్నా తక్కువగా నిర్ణయిస్తారు. అయితే, దురదృష్టవశాత్తూ వ్యవసాయ వర్గాల తీవ్రమైన ఒత్తిడి ఫలితంగా మద్దతు-కొనుగోలు ధరల మధ్య విభజన రేఖతోపాటు ప్రభుత్వం కొనుగోలు చేసే ఆహారధాన్యాలపై పరిమితి కూడా చెరిగిపోయింది. దీంతో రైతులు ఎంత ధాన్యం అమ్మితే అంతా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. దీనికితోడు వ్యవసాయ వర్గాలు మద్దతు ధర నిలకడగా పెరిగేలా చూసుకుంటూ వచ్చాయి.

**విధాన విరూపం**

ధరల మద్దతు, ఉత్పాదకాలపై రాయితీలు, పంట రాగానే సిద్ధంగా కొనుగోలుదారు... ఫలితంగా హరిత విప్లవ కాలంలో వ్యవసాయోత్పత్తికి గణనీయ ఉత్తేజం లభించింది. అయితే, ఈ మొత్తం ప్రక్రియలో భాగంగా స్వల్ప, మధ్యకాలిక వ్యవధులలో, సమయానుకూల చర్యలతో వ్యవసాయ ఉత్పాదకత, దిగుబడులను మెరుగుపరచడంపైనే విధానపరంగా దృష్టి కేంద్రీకృతమైంది. అయితే, హెచ్‌వైవీల సాగుకు దాదాపు రైతులంతా అలవాటుపడిన తర్వాత, దీనివల్ల కొత్తగా తలెత్తిన ఆర్థిక, పర్యావరణ విరూప పరిస్థితులు చూశాక కూడా ఈ రాయితీలు, మద్దతు ధరలు వంటివి దీర్ఘకాలం కొనసాగించాలా? అన్నదాన్ని గురించి విధాన రూపకర్తలు పట్టించుకోలేదు. హెచ్‌వైవీల సాగుకు ఉత్పాదకాలు, ఎరువులు, నీరు, కార్మిక శక్తి వంటివి అవసరం కావడంతోపాటు వాటివల్ల ఉత్పత్తి, ఉత్పాదక సామర్థ్యం గణనీయంగా పెరిగినా, ఆ సాంకేతికత అర్థవంతమైన విధానంగా రూపుదిద్దుకోలేదు. కొత్త విజ్ఞానం ఫలితంగా అందివచ్చిన ఉత్పాదకాల అనుకూలత కాస్తా, అదుపు తప్పిన రాయితీల పర్యవసానంగా విరూపం చెందడంతోపాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక భారానికి దారితీసింది.

**ఎరువుల విధానం**

లక్షలాది రైతులు హెచ్‌వైవీల సాగు చేపట్టిన నేపథ్యంలో నత్రజని ఎరువులకు సబ్సిడీలవల్ల శాస్త్రీయ సిఫారసుల ప్రకారం మిగిలిన ఎరువుల వాడకం నిష్పత్తిలో తీవ్ర అసమతౌల్యం తలెత్తింది. పర్యవసానంగా భూసారం దెబ్బతిని, ఉత్పాదక సామర్థ్యం దెబ్బతిన్నది (స్వరూప్, 2000). మొదటి విపరిణామం... 1992-97 మధ్య ప్రతి కిలో నత్రజని ఎరువుకు 7.5 కిలోల ధాన్యం (7.5:1) దిగుబడి వచ్చింది. అయితే, ఈ ఎరువులనే ఎక్కువగా వాడటం, ఇతర ఎరువుల వాడకంలో సమతూకం లోపించడం వల్ల 1997-99లో ఈ నిష్పత్తి 7:1కి, 1999-2000కల్లా 6.5:1కి భూసారం దిగజారింది. రెండోది... ఎరువుల కర్మాగారాలకు సుదీర్ఘ రాయితీ సదుపాయం. అతి తక్కువ ఉత్పాదక సామర్థ్యంగల పద్ధతులు అనుసరించే ఎరువుల కర్మాగారాలకూ ఆర్‌పిఎస్‌ను వర్తింపజేయడంతో అన్ని ఫ్యాక్టరీలూ అనతికాలంలోనే లాభదాయక స్థితికి చేరుకున్నాయి. ఎరువుల ఉత్పత్తిలో వాడే ముడిపదార్థాలపై వాటి ఉత్పాదక సామర్థ్యం ఆధారపడి ఉంటుంది. ఈ ముడి పదార్థాలలో నాఫ్తావంటి మిగిలినవాటితో పోలిస్తే సహజవాయువుతో యూరియా ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుంది. అంతేకాకుండా వాయు కాలుష్య పరిమాణం కూడా స్వల్పంగా ఉంటుంది. ఈ నేపథ్యంలో 2003లో వచ్చిన "కొత్త ధరల విధానం" అధిక వ్యయమయ్యే నాఫ్తాను వినియోగించే ఫ్యాక్టరీలన్నీ సహజ వాయు వినియోగానికి మళ్లాలని సూచనప్రాయంగా పేర్కొనగా, చివరకు 2014 ఏప్రిల్‌లో ప్రభుత్వం దాన్ని తప్పనిసరి చేసింది. ఈ మార్పు చేసుకోకపోతే జూన్ 30 నుంచి రాయితీలు అందబోవని కూడా స్పష్టం చేసింది. ఇక ఎరువుల రాయితీ విధానంవల్ల అదనపు భారం పడటం ఆర్థిక వ్యవస్థపై మరో ప్రతికూల ప్రభావం. ఆర్‌పిఎస్ పథకం ప్రవేశపెట్టిన నాటినుంచీ అటు ఎరువుల ఉత్పత్తి దారులకు, ఇటు వినియోగదారులకు ప్రభుత్వ రాయితీలు పెరుగుతూనే పోయాయి. ఈ రాయితీలను తగ్గిస్తే ఖజానాపై ఆర్థిక భారం తగ్గినా, ధరలు పెరిగినందువల్ల రైతులు వాటిని వాడటం మానేస్తారు. దీంతో ఆహారధాన్యాల దిగుబడిపై ప్రతికూల ప్రభావం తప్పదు. దీనికితోడు రాయితీల రద్దు సంస్కరణలు చేపడదామన్నా, దశలవారీగా ఎరువుల ధరల విధానాన్ని తొలగిద్దామని ప్రభుత్వం యోచించినా వివిధ వర్గాల నుంచి తీవ్ర ఒత్తిళ్లు తప్పవు. వాటిని పట్టించుకోకుండా ముందుకెళ్దామని ప్రయత్నిస్తే రాజకీయంగా మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందేమోనన్న భయం పార్టీలను వెన్నాడుతూంటుంది.

**నీటిపారుదల విధాన విరూపం**

అధిక దిగుబడి వంగడాల సాగు కోసం నీటిపారుదల సదుపాయాలను ప్రభుత్వం గణనీయంగా మెరుగుపరచింది. అయితే, వాటిపై వెచ్చించిన నిధులతో పోలిస్తే అతి తక్కువ శిస్తుతో 1965 నుంచి 1985వరకూ రైతుకు నీరు సరఫరా చేస్తూ, ఆధునిక పరిజ్ఞానాన్ని అందుకునేలా ప్రోత్సహించింది. ఆ తర్వాత దాన్ని ప్రాజెక్టులు-కాల్వల నిర్మాణం, వాటి నిర్వహణ వ్యయానికి తగినట్లు జాతీయ జలవిధానం ప్రకారం పెంచాల్సిందేనన్న ప్రణాళిక సంఘం సూచన మేరకు 1987లో ప్రభుత్వం సవరించింది. కానీ, రాష్ట్రాల స్థాయిలో శిస్తు వసూళ్లు ఈ విధానానికి అనువుగా సాగడం లేదు. పైగా శిస్తు పెంపు ప్రయత్నాలకు

సహజంగానే వ్యవసాయ లాబీ అడ్డం పడుతూంటుంది. అయితే, నీటి శిస్తుపై నిర్ణయలోపానికి కనిపించే ఈ కారణం నాణేనికి ఒకవైపే. మరోవైపు చూస్తే–హరిత విప్లవం కోసం విద్యుత్తు, డీజిల్‌పై రాయితీలు మరో కారణంగా గోచరిస్తాయి.

**ఇంధనం, విద్యుత్తు రాయితీ**

విద్యుత్తు రాయితీ ఫలితంగా భూగర్భజలాల వినియోగం పెరిగింది. దాంతోపాటే గ్రామీణ వ్యవసాయ లాభాలు, గ్రామీణ రాబడులు పెరిగాయి. అందుబాటులో నీరు, విద్యుత్తు ప్రాముఖ్యాన్ని గుర్తించిన రైతులు ఓ శక్తిమంతమైన "ఓటుబ్యాంకు"గా రూపాంతరం చెందారు. అలాగే భారత్‌లో వ్యవసాయాదాయం ఆదాయపు పన్ను కిందకు రాదు. దీంతో నకిలీ రైతులు తమ వ్యవసాయేతర ఆదాయాన్ని ఈ పద్దుకింద చూపుతూ ఈ ఓటుబ్యాంకును మరింత బలమైనదిగా తయారుచేశారు. దీంతో వ్యవసాయానికి విద్యుత్తు, ఇంధన రాయితీలకు సమాంతరంగా తీవ్రమైన పర్యావరణ, ఆర్థిక సమస్యలు తలెత్తాయి. భూగర్భ జలాల విపరీత తోడివేత, లోపభూయిష్ట వినియోగాలు మురుగు పేరుకుపోవడానికి, లవణీయత పెరిగి, భూసారం క్షీణించడానికి దారితీశాయి. దీంతోపాటు భూగర్భ జలమట్టం దారుణంగా పడిపోతూ తోడుకునే వ్యయం పెరిగింది. ఉచిత, రాయితీ విద్యుత్తు సరఫరా అన్ని స్థాయిలలో ఆర్థిక లోటుకు కారణమై, చివరకు విద్యుత్ చౌర్యం పెరిగి, విద్యుత్తు సరఫరా–పంపిణీ (T&D) నష్టాలు కాస్తా, చౌర్యం–దోపిడీ (Theft & Dacolty) నష్టాలుగా చెప్పుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. మరోవైపు ఇది విద్యుత్ కొరతకు, రాష్ట్రాల విద్యుత్ బోర్డుల ఆదాయనష్టానికీ కారణమైంది. దేశంలో దయనీయ, అవిశ్వసనీయ, అనూహ్య విద్యుత్ సరఫరాకు ముఖ్య కారణాల్లో విద్యుత్ రాయితీలు అత్యంత ముఖ్యమైన కారణమనడంలో సందేహం లేదు.

మరోవైపు పారిశ్రామిక, వాణిజ్యరంగాలు విద్యుదుత్పాదక వ్యయంకన్నా సగటున అధిక చార్జీలు చెల్లిస్తున్నాయి. అంటే వ్యవసాయ రంగానికి ఇస్తున్న ఉచిత, రాయితీ విద్యుత్ భారం ఈ రంగాలపై పడుతోంది. ఉదాహరణకు కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో సగటు ఉత్పాదక వ్యయం (130 శాతం) కన్నా సగటు చార్జీలు (150) ఎక్కువ. పోనీ, అధిక చార్జీలు చెల్లిస్తున్నా అందుకు తగినట్లు నాణ్యమైన విద్యుత్, కోత లేకుండా అందుతుందన్న భరోసా లేదు. అందుకే "భారత ఆర్థిక వృద్ధి, ప్రగతికి ఒకే ఒక్క, అత్యంత ప్రధాన ప్రతిబంధకం నాసిరకం విద్యుత్తే" అని ప్రపంచ బ్యాంకు ఒక సందర్భంలో కుండబద్దలు కొట్టింది. ఎట్టకేలకు 2003లో కొత్త విద్యుత్ చట్టం అమలులోకి వచ్చాక "ఉత్పాదన, సరఫరా, పంపిణీ" విభాగాలుగా విద్యుత్ సరఫరా వికేంద్రీకృతమై పీకలదాకా నష్టాల ఊబిలో మునిగి ఉన్న రాష్ట్ర విద్యుత్ బోర్డుల ఆధిపత్యానికి తెరపడింది.

**ఉత్పత్తి ధర విధాన విరూపం**

భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) వ్యవస్థీకృతం చేసిన కొత్త ధర విధానం హరిత విప్లవానికి నాంది పలకడం నిజమే అయినా, కొన్ని ప్రతికూల ప్రభావాలు కూడా ప్రసరించింది. వీటిలో మొదటిది ఎలాంటి సామాజిక, ఆర్థిక ప్రయోజనానికి దోహదపడని అనర్హ రాయితీల వాటా పెరిగిపోతూ ఆర్థిక భారం గుదిబండలా మారడం. ఇందులో కొంత వాటా ఆహారధాన్యాల సేకరణ, రవాణాలో ఎఫ్‌సీఐ అసమర్థతకు సంబంధించినది కాగా, మిగిలిన వాటా ఎఫ్‌సీఐ వెచ్చించిన అధిక వ్యయాలపై పెరుగుతున్న వినియోగదారు రాయితీల భారానిదే. విపణి కార్యకలాపాలతో ఉత్తేజం పొందిన వినియోగదారులు ప్రభుత్వ జారీ ధర మేరకు రాయితీ రూపంలో ప్రోత్సాహకం పొందటమేగాక, ఆ తర్వాత సదరు ఆహారధాన్యాలను సేకరణ ధరకు విక్రయించడం గమనార్హం. ఈ ఆర్థిక ఒత్తిడిని సడలించే దిశగా ధరల విధానాన్ని సంస్కరించే ప్రయత్నం జరిగినప్పుడల్లా వ్యవసాయ వర్గాల నుంచి తీవ్ర ఒత్తిడి తప్పేది కాదు. ఇక రెండోది... ధరల విధానం, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వంద్వ విపణులను సృష్టించాయి. ఇటు చౌక దుకాణాలద్వారా ప్రభుత్వ నియంత్రిత విపణి, అటు ప్రైవేటు వ్యాపారుల నాయకత్వంలో బహిరంగ విపణి ఏర్పడ్డాయి. దీనివల్ల తక్కువ ధరగల విపణి నుంచి ఎక్కువ ధర ఉన్న విపణివైపు సరుకులు దొంగచాటుగా తరలిపోసాగాయి. అంతేకాకుండా వివిధ రాష్ట్రాల మధ్య ఆహారధాన్యాల జారీ ధర భిన్నంగా ఉండటం వల్ల ప్రోత్సాహకాల్లో వ్యత్యాసం ఏర్పడి ధర మధ్యవర్తిత్వానికి, ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి రవాణాకు దారితీసింది. దీన్ని అరికట్టేందుకు వ్యాపారుల ధాన్యం రవాణా కార్యకలాపాలపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఈ ఆంక్షలు నల్లబజారు సృష్టికి దారితీసి, మరో విపరిణామానికి కారణం కావడమేగాక, రైతులు తమ ఉత్పత్తిని లాభాదాయక ధరకు విక్రయించుకునే వీల్లేకుండా చేశాయి. మూడోది... అంతర్జాతీయ విపణిలో ఆహారధాన్యాల ధరలు పెరిగినప్పుడల్లా దేశీయంగా మద్దతు ధర పెంపు కోరుతూ ప్రభుత్వంపై వ్యవసాయ వర్గాల ఒత్తిడి పెరగటమే కాదు... చాలాసార్లు విజయవంతమవుతుంది కూడా! అదీగాక అనేక సందర్భాల్లో ఈ ధర సీఏసీపీ సిఫారసు చేసినదానికన్నా ఎక్కువగా ఉండటమూ కద్దు. చివరకు ఇది అడపాదడపా కాకుండా ఓ సంప్రదాయంగా మారిపోవడం ఇంకొక విపరిణామం. నాలుగోది... అన్ని వ్యవసాయ విపణులూ పూర్తిస్థాయి స్పర్థాపూర్వకం కాకపోవడం, ధరల్లో తేడాతోపాటు అసమర్థ సేకరణ–నిల్వ (గిడ్డంగుల్లో కాకుండా బయటే వదిలేయడంసహా) మరో రకం విరూపానికి దారితీయడం (గంగూలీ అండ్ గులాటి, 2013). కొన్ని సందర్భాల్లో హేతుబద్ధ నిల్వ మేరకు కాకుండా అనవసర, అధిక నిల్వలు పేరుకుపోవడం,

*తరువాయి 47వ పేజీలో...*

# దర్పణం

## భారత-ఇజ్రాయెల్ దేశాల రక్షణ సహకారం




రక్షణ రంగంలో సంయుక్త సహకారంతో భారత ఇజ్రాయెల్ దేశాలు బరాక్–8 క్షిపణిని రూపొందించాయి. ఆ దేశంనుండి విజయవంతంగా ప్రయోగించిన ఈ క్షిపణి భారత ఇజ్రాయెల్ దేశాల సంయుక్త సహకారానికి ఒక విజయవంతమైన ఉదాహరణ. బహుముఖ పనితనం గల ఈ క్షిపణి నేటి ప్రపంచంలో అత్యంత అధునాతనమైన క్షిపణి. గత అక్టోబర్‌లో మనదేశం ఇజ్రాయెల్ నుండి 565 మిలియన్ డాలర్ల రక్షణ పరికరాల దిగుమతికి ఒప్పందం చేసుకున్నది.

## ఐ-మ్యాక్



కేంద్ర రక్షణ మంత్రి మనోహర పారిక్కర్ గుర్గావ్ లో సమాచార నిర్వహణ, విశ్లేషణ కేంద్రాన్ని (Commissioned Information Management and Analysis Centre) నవంబర్ 24న ప్రారంభించారు. అదే సమయంలో నౌకాదళం, కోస్ట్‌గార్డ్‌ల గస్తీకి ప్రాణవాయువు అయిన National Command Control Communication Intelligence System (NC3I) విధానాన్ని జాతికి అంకితమిచ్చారు. ఇటీవల నూతనంగా ప్రారంభించిన coastal radar chain విధానానికి కూడా ఈ NC3I ప్రాణవాయువునిస్తుంది. అతి సుదీర్ఘంగా 7,500 కిలోమీటర్ల పొడవున్న మన తీర ప్రాంతాన్ని అనుక్షణం గస్తీ కాయదానికి నౌకాదళానికి చెందిన 20 కోస్ట్ గార్డ్ కు చెందిన 31 కేంద్రాలను ఈ NC3I నిర్వహిస్తూ ఉంటుంది.

## రక్త ధార



అంటార్టికా ధృవ ప్రాంతంలో రక్త ధార Blood Falls అనే ఒక ప్రత్యేక హిమనదం ఉన్నది. చూడటానికి రక్త వర్ణంలో కనబడే ఈ గ్లేసియర్ అచ్చంగా రక్తం ధారలుగా కారుతున్నదా అనే భ్రమ కల్పిస్తుంది. నిజానికి ఐరన్ ఆక్సైడ్ మంచులో కలవడం వల్ల ఇలాంటి భ్రమ చూపరులకు కలుగుతుంది. టేలర్ గ్లేసియర్ గా పిలువబడే ఈ గ్లేసియర్ తూర్పు అంటార్కిటికా లోని మ్యాక్ ముర్డో డ్రై వ్యాలి లో ఉంటుంది. ఇనుము సమృద్ధిగా గల ఉప్పు నీరు గడ్డకట్టటం వల్ల ఈ గ్లేసియర్ ను 1911 లో ఆస్ట్రేలియన్ భూభౌతిక శాస్త్రవేత్త గ్రిఫిత్ టేలర్ కనుగొన్నారు.

## వరకట్నపు వేధింపుల కేసు రుజువు కాకపోతే విడాకులే!




మహిళలకు వరకట్న దురాచారం నుండి రక్షణకు ఏర్పాటు చేసిన ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 498ఏ ఇటీవల కాలంలో అనేకవిధాలుగా దురుపయోగం కావడం మనం వార్తలలో గమనిస్తూనే ఉన్నాం. ఇకపై ఇలాంటి దురుపయోగాన్ని నివారించడానికి తప్పుడు కేసులు పెట్టిన మహిళలకు విడాకులు మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు ఒక నిర్ణయాన్ని ప్రకటించింది. ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన కె. శ్రీనివాస్ vs కె. సునీత కేసులో భార్య పెట్టిన కేసు ఆధారాలు లేని తప్పుడు కేసుగా నిర్ధారిస్తూ సుప్రీం కోర్టువారి వివాహాన్ని రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. జూన్ 30, 1995న నా భర్తను విడిచిపోయిన భార్యపై క్రూరత్వం క్రింద భర్త కేసు పెడితే, భార్య ప్రతిగా భర్త కుటుంబంపై వరకట్న కేసు పెట్టింది.

కానీ, తగిన ఆధారాలు లేక కేసు నిలవలేదు. రాష్ట్ర హై కోర్టు తీర్పును సమర్ధిస్తూ సుప్రీం కోర్టు ధర్మాసనం తప్పుడు కేసు పెట్టడం విడకులకు ఆధారంగా తీర్పు ఇచ్చింది. ఈ మేరకు లా కమిషన్ 1978, 2009 లలో ఇచ్చిన సిఫారసుల ఆధారంగా హిందూ వివాహ చట్టం (సవరణ) బిల్లును రాజ్య సభ ఇప్పటికే ఆమోదించింది.

## సెక్షన్ 428 దయాధర్మం కాదు



భారతీయ నేరశిక్షా స్మృతి లోని సెక్షన్ 428 ప్రకారం నేరం నిరూపితమయ్యే వరకు, అంటే కోర్టు విచారణ జరిగినంత కాలం జైల్ రిమాండ్ లో గడిపిన ఖైదీలకు/ ఆరోపితులకు ఈ కాలాన్ని మొత్తం శిక్షా కాలంనుండి తగ్గిస్తారు. అయితే ఇది న్యాయమూర్తుల దయధర్మం పై ఆధారపడి కాక, చట్ట నిబంధనల ప్రకారమే ఉంటుందని చెన్నై హై కోర్టు తీర్పు ఇచ్చింది. జస్టిస్ ఎస్. రాజేశ్వరన్, జస్టిస్ పి.ఎన్. ప్రకాష్‌లతో కూడిన ధర్మాసనం ఈ విషయంపై సెక్షన్ 428 అతి స్పష్టంగా వివరణ ఇచ్చిందనీ, దీనిలో ఎటువంటి సందేహాలకూ తావు లేదని ధర్మాసనం వివరించింది. ఇలాంటి కేసులలో కారాగార అధికారులు ఖచ్చితమైన సమాచారాన్ని న్యాయస్థానానికి తెలియచేయకపోతే, వారిపై తగిన చర్యలను తీసుకోవాలని కూడా

ధర్మాసనం సూచించింది. వివిధ ఆరోపణలతో అరెస్టు అయిన వారిని వారిమీద ఆరోపించబడిన నేరానికన్న ఎక్కువ కాలం కారాగారాలలో ఉంచినట్లయితే, వారిని వెంటనే విడుదల చేయాలని సుప్రీం కోర్ట్ ఆదేశించింది. జాతీయ నేర రికార్డుల అంచనాల ప్రకారం ఇటువంటి దురదృష్టవంతులు దేశంలో 2012 సంవత్సరం చివరికి 2,54,857 మంది ఉన్నారు. అంటే దేశంలోని మొత్తం జైళ్ల సామర్థ్యంలో మూడింట రెండువంతులు వీరే! ఈ విషయంలో త్వరితగతిన తగిన చర్యలు చేపట్టమని సుప్రీం కోర్ట్ కింది కోర్టులను ఆదేశించింది.

### ఈ-లాకర్

మహారాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డ్ ఆధారంగా ఒక ఈ–లాకర్ ను రూపొందించింది. ప్రజలు తమ విలువైన పత్రాలను ఈ లాకర్ లో భద్రపరుచుకోవచ్చు. మహా డిజిటల్ లాకర్‌గా పిలిచే ఈ సౌకర్యంలో ప్రజలు తమ సర్టిఫికెట్లను, పెట్టుబడులకు సంబంధించిన పత్రాలను, ఇతర విలువైన పత్రాలను నిశ్చింతగా భద్రపరుచుకోవచ్చు. వ్యక్తుల ఆధార్ నంబరే ఈ లాకర్ కు తాళంచెవిగా/ పాస్‌వర్డ్‌గా పనిచేస్తుంది. సంబంధిత వ్యక్తి మినహా, ఈ లాకర్‌ను ఈ ఇతర వ్యక్తి లేదా ప్రభుత్వ విభాగం తెరువలేదు. ఈ లాకర్ ను తెరిచే ప్రతిసారి ఒక One Time Password (OTP) ను పంపుతారు. ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టును ముందుగా రాష్ట్రంలోని వార్ధా జిల్లాలో ప్రారంభించారు.



### ఎన్ని ఆటంకాలు ఎదురైనా....

మనలో చాలామంది జీవితంలో ఒక చెడు జరిగితే పూర్తిగా ఢీలా పడిపోవడం కద్దు. అయితే హర్యానా లోని ఒక కుగ్రామానికి చెందిన క్రాంతి రెండు సంవత్సరాల అతి పిన్న వయసులోనే పోలియో మహమ్మారి బారిన పడింది. పాఠశాలలోని తోటి స్నేహితులూ, ఇంటి చుట్టుపక్కల వారు, గ్రామంలోని మిగతా ప్రజలూ ఆమెను అనుక్షణం నీవు కుంటిదానివి, ఏమీ చేయలేవు అంటూ మానసికంగా కించపరిచే మాటలు అనుక్షణం అనేవారు. అయిన ఆమె నిరుత్సాహపడలేదు. ఉత్సాహంతో అనుక్షణం శ్రమిస్తూ ఆమె నేడు మొత్తం గ్రామానికే గర్వకారణమైంది. అంతేకాదు, నేడు మొత్తం జిల్లాలో ఆమె మొదటి మహిళా IAS అధికారి. గ్రామంలోని సాధారణ పంచాయతీ బడిలో తన చదువు మొదలుపెట్టిన క్రాంతి నేడు ఈ స్థాయికి చేరింది. వికలాంగురాలు కనుక ఆమెకు వివాహం నిశ్చయమే ఒక సవాలు లాంటిదని, ఒక వేళ కుదిరినా, లక్షల రూపాయల కట్నం ఇచ్చుకోలేమోనని భయపడినట్లు ఆమె తల్లి మాయా అన్నది. క్రాంతి నిజంగా సార్థక నామధేయురాలే కాదు, ఎంతోమందికి ప్రేరణ కూడా!



### అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21



ఐక్య రాజ్య సమితి జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించింది. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి మేరకు డిసెంబర్ 11 వ తేదీన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఈ తీర్మానాన్ని చేసింది. ప్రపంచంలో ఇంతవరకు ఎప్పుడూ లేనివిధంగా 177 సభ్య దేశాలు ఈ ప్రతిపాదనకు మద్దతు తెలిపాయి. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది తమ శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు ప్రతి రోజూ యోగసాధన చేస్తున్నారు. భక్తి, జ్ఞాన, కర్మల మేలుకలయికే యోగా. యుజ్ అనే సంస్కృత పదం నుండి వచ్చింది యోగా. యుజ్ అంటే ఆత్మ, పరమాత్మల అనుసంధానం.

### బయో మెట్రిక్ హాజరు



కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రస్తుతమున్న సంప్రదాయ హాజరు విధానానికి ప్రభుత్వం ఇకపై స్వస్తి పలకనున్నది. జనవరి ఒకటవ తేదీనుండి మొదలయ్యే నూతన విధానంలో ఆధార్‌కార్డ్ ఆధారంతో పనిచేసే బయో మెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేస్తారు. కేవలం ఢిల్లీ లోని కేంద్ర కార్యాలయాలలోనే కాక, దేశంలోని ఇతర ప్రదేశాలలోని అనుబంధ కార్యాలయాలలో కూడా ఈ విధానాన్ని అమలు చేస్తున్నారు. దీనిని రెండు నెలలలోపు పూర్తి చేస్తారు. ఢిల్లీ లో మాత్రం జనవరి 26 నాటికి పూర్తి చేస్తారు. ఈ మేరకు కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదుల విభాగం తగిన ఆదేశాలను జారీ చేసింది. నూతన విధానం ప్రకారం ప్రస్తుతమున్న 9.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు ఉండే పని సమయానికి కేవలం 15 నిముషాల ఆలస్యాన్ని మాత్రం అనుమతిస్తారు. సాయంత్రం త్వరగా వెళ్ళినా కూడా ఉదయం లేటుగా వచ్చినట్లుగానే పరిగణించి ఒక్కొక్క ఆలస్య సంఘటనకు, సగం రోజు కాసువల్ లీవ్ మినహాయిస్తారు. ఇది నెలకు రెండు సార్లు మాత్రమే అనుమతిస్తారు. ఆపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారు.

ఈ బయో మెట్రిక్ యంత్రాలను DGS&D ధరపై అందచేస్తారు. దీనికి అయ్యే వ్యయాన్ని ఆయా విభాగం వారే భరించాల్సి వుంటుంది.

## జన ధన యోజన పై స్పందన

ప్రధాన మంత్రి జనధన యోజనపై ప్రజల అభిప్రాయాలను, స్పందనను ప్రధాని నరేంద్ర మోడి కోరుతున్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను http://mygov.in అనే వెబ్సైట్ కు పంపవచ్చు.

*యోజన సంపాదకవర్గం*




# విజ్ఞాన విపంచి

**ప్రాతూరి పోతయ్యశర్మ**

1. నాగార్జునసాగర్ కి శంకుస్థాపన ఎప్పుడు చేశారు?
(ఎ) 10-12-1955 (బి) 4-8-1967
(సి) 1-11-1956 (డి) 1-10-1953
2. 2014-15 షుగర్‌సీజన్‌లో భారతదేశం ఎన్ని మిలియన్ టన్నుల షుగర్ ఉత్పత్తి చేస్తుంది?
(ఎ) 24.7 (బి) 15 నుండి 25.5
(సి) 20 (డి) 15
3. నేషనల్ మిల్క్‌డే ఎప్పుడు?
(ఎ) జనవరి 26 (బి) నవంబర్ 26
(సి) నవంబర్ 29 (డి) ఆగస్టు 29
4. సిబిఐ కొత్త డైరెక్టర్ ఎవరు?
(ఎ) రంజిత్ సిన్హా (బి) అనిల్‌కుమార్ సిన్హా
(సి) అరూప్‌రాయ్‌చౌదరి (డి) జోగిందర్ సింగ్
5. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) COPTA : సిగరెట్ & అదర్ టొబాకో ప్రొడక్ట్స్ యాక్ట్ (బి) SFLC : సాఫ్ట్‌వేర్ ఫ్రీడం లాసెంటర్ (సి) 10 TWS : ఇండియన్ ఓషన్ సునామివార్నింగ్ &మిటిగేషన్ సిస్టం(డి) పైవన్నీ
6. మద్రాస్ ప్రెసిడెన్సీకి , ప్రిన్సీస్టేట్ ఆఫ్ ట్రావెంకోర్‌కు మధ్య ముళ్ళపెరియార్ సంబంధించిన లీజు ఒప్పందం ఎపడు చేసుకున్నారు?
(ఎ) 1886 (బి) 1909
(సి) 1947 (డి) 1950
7. ముళ్ళపెరియార్ లీజు ఒప్పందం వివరాలేవి?
(ఎ) ముళ్ళ పెరియార్ పొడవు 244కిమీ
(బి) దీని రెండు ఒడ్డులు, కేరళలోనే ఉన్నాయి
(సి) లీజు ఒప్పందం 1886లో జరిగినా, ఇప్పటి వరకు అమలులోనే ఉంది. డ్యాంలో నీటిమట్టం 136 అడుగుల నుండి 146 అడుగులకు పెంచదల్చింది. తమిళనాడు (డి) పైవన్నీ
8. సాధారణంగా క్రికెట్ బాల్ బరువెంత?
(ఎ) 300గ్రాములు (బి) 163 గ్రాములు
(సి) 100 గ్రాములు (డి) 85 గ్రాములు
9. సాధారణంగా క్రికెట్ బాల్ రేడియస్ ఎంత? (సెంటీమీటర్లలో)
(ఎ) 5 (బి) 3.4 (సి) 6 (డి) 7
10. ఒక గాజుప్లేటు పగిలిపోవటానికి ఎంత పీడనం (ప్రెజర్) ఉండాలి?(పౌండ్లు, ఒక చదరపు అంగుళానికి)
(ఎ) 0.15 (బి) 2 (సి) 4 (డి) 0.5
11. వి. కళ్యాణం ఎవరికి ప్రైవేట్ సెక్రటరీగా పనిచేశారు?
(ఎ) మహాత్మాగాంధీ (బి) జవహర్‌లాల్‌నెహ్రూ
(సి) సర్ధార్‌వల్లభాయ్‌పటేల్
(డి) జయప్రకాష్ నారాయణ్
12. ఫిలిస్‌డోరోథిజేమ్స్ (పిడిజేమ్స్) రాసిన డిటెక్టివ్ పుస్తకాలేవి?
(ఎ) యాన్ అన్ స్యూటబుల్ జాబ్‌ఫర్ ఏ ఉమెన్
(బి) దిస్కల్ బనీత్‌దిస్కిన్ (సి) చిల్డ్రన్ ఆఫ్ మెన్
(డి) పైవన్నీ
13. తపన్‌రాయ్‌చౌదరి రాసిన పుస్తకాలేవి?
(ఎ) బంగాల్ నామా
(బి) దికేంబ్రిడ్జ్ ఎకనామిక్ హిస్టరీ ఆఫ్ ఇండియా
(సి) జాన్ కంపెనీ ఇన్ కోరమాండల్ (1962)
(డి) పైవన్నీ
14. మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్ గారెంటీ (మహాత్మాగాంధీ నెరెగా) ఎన్ని "బ్లాక్"లలో అమలు చేస్తున్నారు?
(ఎ) 7500 (బి) 2500
(సి) 400 (డి) 5000
15. ప్రధానమంత్రి జనధనయోజన క్రింద జనవరి 26, 2015 నాటికి 10కోట్ల బ్యాంక్ ఖాతాలు తెరవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని వివరాలేమిటి?
(ఎ) ఇప్పటివరకు తెరచిన ఖాతాలు : 7.64కోట్లు (బి) 5.74కోట్ల ఖాతాలలో, ఎటువంటి డబ్బు డిపాజిట్ చేయలేదు
(సి) 1.9కోట్ల ఖాతాలలో రూ. 6,015కోట్ల డిపాజిట్ చేశారు. సగటున ప్రతి అకౌంట్‌లో రూ. 3165.78 ఉంది. (డి) పైవన్నీ
16. 2015 జనవరి 26, నాడు రిపబ్లిక్ రోజు ముఖ్య అతిథిగా ఎవరు వస్తున్నారు?
(ఎ) యుఎస్ఎ అధ్యక్షుడు – బారాక్ ఓబామా
(బి) జపాన్ ప్రధానమంత్రి – జిషింజో అబే
(సి) రష్యా అధ్యక్షుడు – వ్లాడిమిర్ ప్యుతిన్
(డి) ఆస్ట్రేలియా ప్రధానమంత్రి –టోనిఅబ్బట్
17. క్రికెట్ ఆటలో బాల్‌తగలడం వల్ల ఎవరెవరికి హాని కలిగింది?
(ఎ) నారికాంట్రాక్టర్ (1962) (బాల్ తగిలింది కాని బ్రతికాడు) (బి) రమణ్ లాంబా (1998) (సి) ఫిలిప్ హ్యూస్ (2014) (మరణించాడు) (డి) పై అందరూ
18. నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌లో ఎవరుంటారు?
(ఎ) ప్రధానమంత్రి (బి) కేంద్ర కేబినెట్ మంత్రులు (సి) రాష్ట్ర ముఖ్యమంత్రులు & స్టేట్ ఆర్థిక మంత్రులు (డి) పై అందరూ
19. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) ప్రస్తుతం ఉన్న కేంద్రప్రభుత్వ పథకాలు, 60కి పైగా (బి) కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు జిడిపిలో 2.5శాతం ప్లానింగ్ కమిషన్ ద్వారా ఇస్తోంది. వివిధ పథకాలకోసం (సి) కేంద్ర ప్రభుత్వ పథకాలు 10కి తగ్గించవచ్చును
(డి) పైవన్నీ
20. దిడ్రమెటిక్ డికేడ్ : ది ఇందిరాగాంధీ ఇయర్స్ పుస్తక రచయిత ఎవరు?
(ఎ) ఆర్. వెంకట్రామన్ (బి) ప్రణబ్ ముఖర్జీ
(సి) కె.ఆర్. నారాయణ్ (డి) జ్ఞానీ జైల్‌సింగ్
21. రివర్స్ అస్మాసిస్ ప్లాంట్ ఏమి చేయగలదు?
(ఎ) ఉప్పునీటిని మంచినీరుగా మార్చగలదు
(బి) పెరుగు తయారు చేయగలదు
(సి) పాలు కాచగలరు
(డి) చల్ల చేయగలదు
22. COPTA 2003 వివరాలేవి?
(ఎ) సిగరెట్స్ & అదర్ ప్రొడక్ట్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ అడ్వర్టయిజ్‌మెంట్ & రెగ్యులేషన్ ఆఫ్ ట్రేడ్ & కామర్స్ ప్రొడక్షన్స్ సప్లయ్ & డిస్ట్రిబ్యూషన్) యాక్ట్ 2003 (బి) డబ్ల్యుహెచ్ఓ ఫ్రేం వర్క్ కన్వెన్షన్ ఆన్ టొబాకో కంట్రోల్ (డబ్ల్యుహెచ్ఒఎఫ్‌సిటిసి) మీద భారతదేశం సంతకం చేసింది (సి) అన్ని రకాల పొగాకు ఉత్పత్తుల పాకెట్లమీద బాగా స్పష్టంగా విధంగా టొబాకోహానిగురించి తెలియచేయాలి
(డి) పైవన్నీ
23. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) బియాండ్ హోరైజన్స్ : మేజర్ ఎకెసింగ్
(బి) శాలా : మిలింద్ బోకిల్
(సి) దిముళ్ళపెరియార్ వాటర్‌వార్ : ప్రదీప్ దామోదరన్ (డి) పైవన్నీ
24. లాల్‌బహదూర్‌శాస్త్రి నేషనల్ అవార్డ్ ఎవరికిచ్చారు?
(ఎ) ఎ. శివథానుపిళ్ళై (బి) అవినాష్‌చందర్
(సి) ఆర్‌ఎ మహేల్కర్(డి) కె. కస్తూరి రంగన్
25. ప్రణాళిక సంఘం పేరును ఏ విధంగా మార్పు చేశారు?
(ఎ) నీతి అయోగ్ (National Institute for Transforming India(NITI)(బి) మిషన్ ఇండియా
(సి) స్వచ్ఛభారత్ అభియాన్ (డి) ఉజ్వల్ భారత్
26. ప్లానింగ్ కమిషన్‌ని దేనిద్వారా ఏర్పాటుచేశారు?
(ఎ) భారతరాజ్యాంగం ప్రకారం
(బి) పార్లమెంటరీ చట్టం ప్రకారం
(సి) 15-3-1950 కాబినెట్ రిజల్యూషన్ ద్వారా (డి) ఇవేవీ కావు
27. ప్లానింగ్ కమిషన్ ఛైర్మన్‌గా ఎవరు ఉండేవారు?
(ఎ) ప్రధానమంత్రి (బి) ఆర్థికమంత్రి
(సి) వాణిజ్యమంత్రి (డి) రక్షణమంత్రి
28. షేర్ ఐ కాశ్మీర్ క్రికెట్‌స్టేడియం ఎక్కడుంది?
(ఎ) డార్జిలింగ్ (బి) శ్రీనగర్, జె & కె
(సి) గుల్‌మార్గ్ (డి) హరిద్వార్

29. GSLV - మార్క్- III రాకెట్ వివరాలేవి?
(ఎ) 630 టన్నుల బరువు (సుమారు)
(బి) శ్రీహరికోట నుండి పంపారు
(సి) అన్‌మాన్‌డ్ క్రూమాడ్యూల్ ని దీనితో పంపిస్తారు (డి) పైవన్నీ

30. 2022 నాటికి100బిలియన్ డాలర్ల ఖర్చుతో భారతదేశం ఎంత సోలార్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తుంది? (గిగావాట్లలో)
(ఎ) 20 (బి) 100 (సి) 50 (డి) 40

31. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) INDC : ఇంటెడెడ్ నేషనల్లీ డి టర్మిన్‌డ్ కంట్రిబ్యూషన్ (బి) ICANN: ఇంటర్నెట్ కార్పోరేషన్ ఫర్ ఎసైన్డ్ నేమ్స్ & నంబర్స్
(సి) TLD : టాప్‌లెవల్ డొమైన్స్ (డి) పైవన్నీ

32. హగుపిట్ (కొరడాదెబ్బ) అనే తుఫాను ఏ దేశాన్ని తాకింది?
(ఎ) లుజాన్ దీవి, ఫిలిప్పైన్స్ (బి) జపాన్
(సి) సింగపూర్ (డి) ఇండోనేషియా

33. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) బోర్డర్స్ టు బోర్డ్ రూం' : హబీబ్ రెహమాన్ విత్ సారిష్ భట్టాచార్య
(బి) దిలాండ్ ఇడ్రీం ఆఫ్ : మనీషా శోభారాజని
(సి) టాకింగ్ ఆఫ్ జస్టిస్ : లీలాసేథ్ (డి) పైవన్నీ

34. 2014-15 రెండవ క్వార్టర్‌లో భారతదేశ కరెంట్ అకౌంట్ డెఫిసిట్ (సిఎడి) ఎంత? (బిలియన్ డాలర్లలో)?
(ఎ) 10.1 (బి) 5.6
(సి) 7.5 (డి) 4.5

35. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) OTP : వన్ – టైం పిన్
(బి) PIN : పర్సనల్ ఐడెంటిఫికేషన్ నంబర్
(సి) POS : పాయింట్ ఆఫ్ సేల్(డి) పైవన్నీ

36. 2014–15లో భారతదేశ ప్రత్తి ఉత్పత్తి ఎంత? (మిలియన్ బేళ్ళల్లో)?
(ఎ) 40 (బి) 7.69
(సి) 9 (డి) 8

37. ఇంటర్నేషనల్ ప్రీమియర్ టెన్నిస్ లీగ్ (ఐపిటిఎల్) ఎక్కడ ఆడారు?
(ఎ) న్యూఢిల్లీ (బి) హైదరాబాద్
(సి) చెన్నయ్ (డి) బెంగుళూరు

38. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీపోటీ ఎక్కడ జరిగింది?
(ఎ) అడలైడ్, ఆస్ట్రేలియా (బి) టోక్యో, జపాన్
(సి) వెల్లింగ్‌టన్, న్యూజిలాండ్ (డి) ఇవేవీకావు

39. అతిపెద్ద బ్లాస్ట్‌ఫర్నేస్ (స్టీల్ ప్యాక్టరీ) ఎక్కడుంది?
(ఎ) రూర్కేలా (బి) బర్న్‌పూర్, పశ్చిమబెంగాల్
(సి) దుర్గాపూర్ (డి) భిలాయ్

40. అక్టోబరు 2014లో భారతదేశపు కోర్‌సెక్టార్ వృద్ధి రేటు ఎంత?
(ఎ) 4 శాతం (బి) 6.3శాతం
(సి) 3 శాతం (డి) 1.6శాతం

41. కోర్ సెక్టార్‌లో ఏఏ పరిశ్రమలున్నాయి?
(ఎ) బొగ్గు, క్రూడాయిల్, నేచురల్ గ్యాస్
(బి) రిఫైనరీ ఉత్పత్తులు, ఫెర్టిలైజర్స్
(సి) స్టీల్, సిమెంట్, ఎలక్ట్రిసిటి (డి) పైవన్నీ

42. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) 'నాట్ జస్ట్‌యాన్ ఎక్కౌంటెంట్ : వినోద్‌రాయ్ (బి) దిన్యూకోల్డ్‌వార్ : ఎడ్వార్డ్ ల్యూకాస్ (సి) థర్డ్‌సిటీస్ : ఎం. దినేష్ కుమార్ (డి) పైవన్నీ

43. UNFCCC చీఫ్ ఎవరు?
(ఎ) క్రిస్టియానా ఫిగ్యురెస్ (బి) క్రిస్టిన్‌లగార్డే
(సి) డొనాల్డ్ టస్క్ (డి) మార్గరేట్ ఛాన్

44. పెరూ దేశ రాజధాని లిమాలో ఇటీవల ఏ సమావేశం నిర్వహించారు?
(ఎ) జి– 20 (బి) UNFCCC
(సి) సార్క్ (డి) ఈస్ట్ ఏషియా సమ్మెట్

45. ఈ క్రిందివాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) కిసామా, నాగాలాండ్ : హార్న్‌బిల్ ఫెస్టివల్ నిర్వహించారు (బి)NEZ: నేచురల్ ఎకనామిక్ జోన్ (సి) నాగాలాండ్ రాష్ట్ర హోదా 50 ఏళ్ళక్రితం పొందింది (డి) పైవన్నీ

46. వాండరింగ్ ఇన్‌మెనీ వరల్డ్స్ అనే స్వీయ చరిత్ర రాసిందెవరు?
(ఎ) వి.కె. క్రిష్ణ అయ్యర్ (బి) నీల్‌ముఖర్జీ
(సి) అభిమన్యుమహతో (డి) సల్మానర్షీద్

47. జీశాట్ – 16 వివరాలేమిటి?
(ఎ) కౌరు, ఫ్రెంచ్ గయానా నుండి ప్రయోగించారు (బి) ఏరియానా 5 విఎ 221 రాకెట్ ద్వారా పంపారు (సి) దీనిలో 48 ట్రాన్స్‌పాండర్స్ ఉన్నాయి (డి) పైవన్నీ

48. షిపిబో ప్రజలు ఎక్కడ నివశిస్తారు?
(ఎ) ఉకాయాలి, పెరూ
(బి) అండమాన్ & నికోబార్ దీవులు
(సి) ఇండోనేషియా (డి) ఆస్ట్రేలియా

49. డ్యురాండ్‌లైన్ వివరాలేవి?
(ఎ) ఇది పాకిస్తాన్ – ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు రేఖ (బి) మార్టియర్ డ్యురాండ్ పొడవు 2640 కి.మీ. (సి) ఈలైన్‌ని 1893 సంవత్సరంలో, అబ్దుల్ రహమాన్ ఖాన్ పాలకుడితో ఒప్పందం ప్రకారంగీశారు (డి) పైవన్నీ

50. భారతదేశ బొగ్గుగనులకు సంబంధించినవి క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) తొలి దశలో 92 బ్లాక్‌లు అమ్మదలిచారు
(బి) 57 బ్లాక్‌లు పవర్ సెక్టార్ కిస్తారు
(సి) 23 వేలంపాట వేస్తారు, 23 రాష్ట్రాలకు ఎలాట్ చేస్తారు (డి) పైవన్నీ

51. 2014–15 సంవత్సరంలో భారతదేశ పెట్రోల్ సబ్సిడి ఎంత? (కోట్ల రూపాయలలో)
(ఎ) 63,427 (బి) 50,000
(సి) 40,000 (డి) 20,000

52. వరల్డ్ బ్యాంకు తయారు చేసిన ఇండియాస్ డూయింగ్ బిజినెస్ రిపోర్ట్ ప్రకారం భారత దేశ స్థానం ప్రస్తుతం ఎంత?
(ఎ) 142 (బి) 140 (సి) 50 (డి) 60

53. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ఇండెక్స్‌లో ఏఏ అంశాలు పరిగణనలోకి తీసుకుంటారు?
(ఎ) వ్యాపారం మొదలుపెట్టడం, నిర్మాణానికి అనుమతులు (బి) విద్యుశ్చక్తి పొందటం, ఆస్తిరిజిస్ట్రేషన్ అప్పు పొందటం, పన్నులు కట్టడం (సి) ఇతర దేశాలతో వ్యాపారం చేయడం, కాంట్రాక్ట్‌లు అమలు చేయడం, దివాళా పరిస్థితులు చక్కదిద్దడం (డి) పైవన్నీ

54. 2016 నాటికి విలేజ్ పంచాయత్‌లను హైస్పీడ్ బ్రాడ్ బ్యాండ్ సర్వీసులతో కనెక్ట్ చేయటానికి ఎన్ని కిలోమీటర్ల ఆప్టికల్ ఫైబర్‌కేబుల్స్ వేయదల్చుకున్నారు?
(ఎ) 7 లక్షలు (బి) 6 లక్షలు
(సి) 5 లక్షలు (డి) 2 లక్షలు

55. వీలునామా రాయడానికి ఏ సంస్థ ఆన్‌లైన్‌లో సేవలు అందించటానికి ముందుకొచ్చింది?
(ఎ) ఎస్‌బిఐ కాప్‌ట్రస్టీ (బి) టిసిఎస్
(సి) విప్రో (డి) ఇన్ఫోసిసి

56. కేంద్ర ప్రభుత్వం స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఓ.ఎఫ్.ఎస్ పద్ధతి ద్వారా ఎంతశాతం షేర్లు అమ్మదలిచింది? వివరాలేమిటి?
(ఎ) 5శాతం (బి) దీని ద్వారా : 1.715 కోట్లు వస్తాయని అంచనా (సి) ఇది కాకుండా అదనంగా 10శాతం రిటైల్ ఇన్వెస్టర్లకు ఇచ్చింది (డి) పైవన్నీ

57. కేంద్ర ప్రభుత్వం ఏ కంపెనీలలో తనవాటా షేర్లను అమ్మదల్చింది?
(ఎ) కోల్ ఇండియాలిమిటెడ్‌లో 10శాతం షేర్లు
(బి) ఓఎన్‌జిసిలో 5శాతం షేర్లు
(సి) నేషనల్ హైడ్రో పవర్ కార్పోరేషన్‌లో 11.36శాతం షేర్లు (డి) పైవన్నీ

58. మహారాష్ట్ర ప్రభుత్వంలోకి ఎంతమంది శివసేన ఎం.ఎల్.ఎలు మంత్రులుగా చేరారు?
(ఎ) 10 (బి) 5 (సి) 6 (డి) 29

59. 1968 మూడు భాషల పాలసీ ప్రకారం కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఏఏ భాషలు బోధించాలి?
(ఎ) ఇంగ్లీష్ : ఫస్ట్ లాంగ్వేజ్ (బి) హిందీ : సెకండ్ లాంగ్వేజ్ (సి) ఏ రాష్ట్రంలో కేంద్రీయ విద్యాలయం ఉందో ఆ రాష్ట్ర అధికార భాషను మూడో భాషగా బోధించాలి (హిందీ రాష్ట్రాలలో సంస్కృతాన్ని మూడవ భాషగా చెపుతున్నారు. 2011 నుండి జర్మనీ కూడా చెపుతున్నారు (డి) పైవన్నీ

60. గౌహతి – ఢాకాల మధ్య ప్రారంభించిన బస్సు సర్వీసు వివరాలేవి?
(ఎ) షిల్లాంగ్, డాకీ (మేఘాలయ) గుండా పోతుంది (బి) భారత భూభాగంలో 196 కిమీ ప్రయాణం మరియు బంగ్లాదేశ్‌లో 300 కిమీ ప్రయాణదూరం ఉంటుంది (సి) మేఘాలయ – బంగ్లాదేశ్ సరిహద్దు గుండా ప్రయాణిస్తుంది (డి) పైవన్నీ

61. భగవద్గీత ప్రేరణ మహోత్సవ్ ప్రకారం ఎన్ని సంవత్సరాల క్రితం భగవద్గీత ఆవిర్భవించింది?
(ఎ) 5151 (బి) 10,000
(సి) 8,000 (డి) 16,000

62. భారతదేశం ఏ దేశంతో ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్ చర్చలు చేయదల్చింది?
(ఎ) ఇజ్రాయిల్ (బి) ఆస్ట్రేలియా
(సి) జపాన్ (డి) యుఎస్ఎ

63. ఈ క్రింది వాటిల్లో ఏది కరెక్ట్?
(ఎ) భారతదేశాన్ని క్లైమేట్ ఛేంజ్ పెర్‌ఫార్మెన్స్ ఇండెక్స్ 2015 రిపోర్ట్‌లో 31 స్థానంలో ఉంచి మోడరేట్ ఫెర్‌ఫార్మర్ అన్నారు (బి) గత 5 ఏళ్ళలో కార్బన్ డయాక్సైడ్ విడుదల 40శాతం పెరిగింది (సి) డెన్మార్క్ ఉత్తమ పెర్ ఫార్మర్‌గా తెలిపింది (డి) పైవన్నీ

64. BASICలో గల దేశాలేవి?
(ఎ) బ్రెజిల్, సౌత్ ఆఫ్రికా (బి) ఇండియా
(సి) చైనా (డి) పైవన్నీ

65. చైనా దేశం ఎంత న్యూక్లియర్ విద్యుశ్చక్తి ఉత్పత్తి చేస్తోంది ( MWలలో)?
(ఎ) 19,095 (బి) 30,000
(సి) 26,000 (డి) 15,000

66. వ్యవసాయ రంగం తర్వాత ఏ రంగం అత్యధిక మందికి ఉద్యోగం / ఉపాధి కల్పిస్తోంది?
(ఎ) టెక్స్‌టైల్స్ (బి) సిమెంట్
(సి) జనపనార (డి) బొగ్గు

67. ఇటీవల రూపొందించిన ఎస్‌బిఐ కాంపోజిట్ ఇండెక్స్‌లోగల అంశాలేవి?
(ఎ) కన్స్యూమర్ స్పెండింగ్ (బి) మైనింగ్
(సి) ఇంటరెస్ట్‌రేట్లుచ ద్రవ్యోల్బణం, ఎక్స్చేంజ్ రేట్లు (డి) పైవన్నీ

68. జి-20 దేశాల సమావేశం ఇటీవల (2014)లో ఎక్కడ నిర్వహించారు?
(ఎ) బ్రిస్‌బేన్, ఆస్ట్రేలియా
(బి) వాషింగ్టన్ డిసి, యుఎస్ఎ
(సి) లండన్, యుకె (డి) మాడ్రిడ్, స్పెయిన్

69. ధనుష్ క్షిపణి వివరాలేవి?
(ఎ) 155ఎంఎం, 45-కాలిబర్‌గన్ ఇది
(బి) సాల్వోమోడ్ (పద్ధతి)లో 38 కిమీ వరకు సత్తా చూపిస్తుంది(సి) బోఫోర్స్ హోవిట్జర్‌లకంటే గొప్పగా అభివృద్ధి పరిచారు (డి) పైవన్నీ

70. యూరోపియన్ స్పేస్ ఏజన్సీ పంపిన రోసెట్టా మదర్‌షిప్‌నుండి విడిపోయిన ఫిలీ రోబో ప్రోబ్ ఏ తోక చుక్క మీద దిగింది?
(ఎ) తోకచుక్క 67పి / ఛుర్యుమోవ్‌సజె రాసిమెంకో (బి) హేలీతోకచుక్క
(సి) WASP-436 (డి) WASP-36

71. ప్రధానమంత్రి జనధనయోజన క్రింద ఏ రాష్ట్రంలో అన్ని కుటుంబాల వారు బ్యాంకు అకౌంట్‌లు ఓపెన్‌చేశారు?(12.8లక్షలు)
(ఎ) తమిళనాడు (బి) కేరళ
(సి) కర్నాటక (డి) గోవా

72. సోనేపూర్ (జంతువుల సంత), బీహార్ ఏ నదుల సంగమస్థలం వద్ద ఉంది?
(ఎ) గంగ & గండకీనదులు
(బి) గంగ, యమున (సి) హుగ్లీ, దామోదర్
(డి) మహానది, నర్మదనది

73. 45వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా, 2014 వివరాలేమిటి?
(ఎ) అమితాబచ్చన్ & రజనీకాంత్ పాల్గొన్నారు
(బి) రజనీకాంత్‌కి సెంటెనరీ అవార్డ్ ఇచ్చారు
(సి) వాంగ్‌కార్ వైయ్ (చైనా ఫిల్మ్‌మేకర్)కి అవార్డు (డి) పైవన్నీ

74. నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజన్సీ (ఎన్‌డబ్ల్యుడిఎ) వివరాలేమిటి?
(ఎ) ఇది 30 నదుల లింక్‌లు, 16 పెనిన్‌స్యులాల్లో, 14 హిమాలయాల్లో గుర్తించారు (బి) దామన్‌గంగ - పింజాల్ లింక్‌ని మహారాష్ట్ర, గుజరాత్‌లకు డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు పంపిచారు (సి) పార్ - టాపి -నర్మదలింక్‌కు సంబంధించిన డిపిఆర్ తయారు చేస్తున్నారు (డి) పైవన్నీ (ఇప్పటివరకు ఎన్‌డబ్ల్యుడిఎకు 46 ప్రతిపాదనలు వచ్చాయి)

75. 2014లో ఏషియా -పసిఫిక్ ఎకనామిక్ కోఆపరేషన్ (ఎపిఆసి) సమావేశం ఎక్కడ నిర్వహించారు?
(ఎ) బీజింగ్, చైనా (బి) ఫ్రీట్రేడ్ ఏరియా ఆఫ్ ది ఏషియా & పసిఫిక్‌ని మొదలుపెట్ట దల్చుకున్నారు. దీనిలో రష్యాని కూడా కల్పుకోదల్చుకున్నారు.
(సి) FTAAP వల్ల గ్లోబల్ ఎకానమీకి 2.4 ట్రిలియన్ డాలర్లు చేకూరుతుంది (డి) పైవన్నీ

76. వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్‌పోటీలు ఎక్కడ నిర్వహించారు?
(ఎ) సోఛి, రష్యా (బి) కొలంబో, శ్రీలంక
(సి) మాడ్రిడ్, స్పెయిన్ (డి) ఓస్లో, నార్వే

77. కోటక్ మహీంద్ర బ్యాంక్‌లో ఏ బ్యాంకు విలీనం అయింది?
(ఎ) ఇంగ్‌వైశ్యాబ్యాంక్ (బి) లక్ష్మీవిలాస్ బ్యాంక్
(సి) ఫెడరల్ బ్యాంక్
(డి) భారత్ ఓవర్‌సీస్ బ్యాంకు

78. బ్రంట్‌క్రూడాయిల్ రేటు తగ్గటానికి కారణాలేవి?
(ఎ) యుఎస్ షేల్ ఆయిల్ ఉత్పత్తి పెరగడం
(బి) జపాన్ వృద్ధిరేటు తగ్గిపోవడం
(సి) ప్రపంచ వృద్ధిరేటులో పెద్దమార్పు లేక పోవడం (డి) పైవన్నీ

79. పలటానా ప్రాజెక్ట్ ఏ రాష్ట్రంలో ఉంది?
(ఎ) త్రిపుర (బి) మేఘాలయ
(సి) నాగాలాండ్ (డి)అరుణాచల్‌ప్రదేశ్

80. ఇందిరాగాంధీ ప్రైజ్ ఫర్‌పీస్, డిజార్మమెంట్ & డెవలప్‌మెంట్-2014 ఎవరికిచ్చారు?
(ఎ) ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)
(బి) జాన్సన్ ఎల్లెన్‌సర్‌లీఫ్(సి) ఏంజెలామేర్కెల్
(డి) వీరెవరూకాదు

81. ఫిజి దీవుల వివరాలేవి?
(ఎ) సువ రాజధాని(బి) పసిఫిక్ మహా సముద్రం లో ఉన్నాయి (సి) ఈ దేశానికి 80 మిలియన్ డాలర్లు, భారత ప్రధాని ఇచ్చారు (డి) పైవన్నీ

82. టిబెట్‌లో ఏనదిని యార్‌లంగ్‌త్సాంగ్‌పో అని పిలుస్తారు?
(ఎ) గండకీ నది (బి) బ్రహ్మపుత్ర
(సి) సట్లేజ్‌నది (డి) బియాస్‌నది

83. యూనివర్సల్ హెల్త్ ఎష్యూరెన్స్‌స్కీమ్ (UHAM) వివరాలేమిటి?
(ఎ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుని 75:25 నిష్పత్తిలో భరిస్తాయి (బి) 348 మందులు ఉచితంగా ఇస్తారు (సి) బిపిఎల్ కుటుంబాలకు ఆర్ఎస్‌బివైల కిస్తారు (డి) పైవన్నీ

84. యివు - మాడ్రెడ్ రైలు వివరాలేమిటి?
(ఎ) 82 వాగన్ల కార్గొరైలు యివు నగరం (చైనా) నుండి బయలుదేరి, రష్యాగుండా స్పెయిన్‌కి చేరుతుంది (బి) 40 దేశాలలో 3 బిలియన్ ప్రజలను చేరుతుంది (సి) దాదాపు 10,000 కిమీ ప్రయాణిస్తుంది (డి) పైవన్నీ

85. INS విక్రాంత్ పాతపేరేది? వివరాలేమిటి?
(ఎ) HMS హెర్క్యులెస్ (దీన్ని 1957లో బ్రిటన్ నుండి కొన్నారు) (బి) 16000 టన్నుల షిప్ ఇది (సి) 1971 యుద్ధంలో ఎనలేని సేవలు చేసింది (డి) పైవన్నీ

86. 2014 సంవత్సరపు ఎథ్లెట్స్ గా ఎవర్ని ప్రకటించింది IAAF ?
(ఎ) ఉసెన్‌బోల్ట్ (బి) రెనాడ్‌లావిల్లెనీ (పోలోవాల్ట్) & వాలెరీ ఆడమ్స్ (షాట్‌పుట్)
(సి) అంజూబాబీజార్జ్(డి) సుమిత్‌మాలిక్

87. సెంట్రల్ ఇంటిలిజెన్స్ ఏజన్సీ (CIA) (USA) ప్రధాన కార్యాలయం ఎక్కడుంది?
(ఎ) లాంగ్లీ, వర్జీనియా (బి) న్యూయార్క్
(సి) వాషింగ్టన్ డిసి (డి) సీటెల్

88. పోంజీస్కీం అనే మనీ సర్క్యులేషన్ స్కీం లను ఎవరు ప్రారంభించారు?
(ఎ) పొంజీ అనే వ్యక్తి ప్రారంభించాడు
(బి) ఆడమ్‌స్మిత్ (సి) రాబర్డ్ మాక్‌న మారా
(డి) వీరెవరూకాదు

89. GSLV-Mark-IIIద్వారా పంపించబోయే 3.65 టన్నుల అన్‌మాన్‌డ్ క్రూమాడ్యూల్‌వివరాలేవి??
(ఎ) దీన్ని క్రయోజెనిక్ స్టేజ్‌లో ఆకాశంలో 125 కిమీ ఎత్తులో వదిలేస్తారు. (బి) అది 15 కిమీ ఎత్తులో ఉండగా 3 పెద్ద పారాఛూట్‌లు విచ్చుకుని, ఏరియల్ బాల్లే (డాన్స్) చేస్తుంది. క్రమేణా క్రిందికి దిగుతుంది (సి) ఇది ప్రయోగించినప్పటి నుండి 20 నిమిషాల వ్యవధిలో అండమాన్ & నికోబార్ వద్ద బంగాళాఖాతంలో సముద్రంలో పుతుంది
(డి) పైవన్నీ

**జవాబులు (జనవరి 2015)**

| | | | |
|---|---|---|---|
| 1 - ఎ | 23 - డి | 45 - డి | 67 - డి |
| 2 - బి | 24 - ఎ | 46 - ఎ | 68 - ఎ |
| 3 - బి | 25 - ఎ | 47 - డి | 69 - డి |
| 4 - బి | 26 - సి | 48 - ఎ | 70 - ఎ |
| 5 - డి | 27 - ఎ | 49 - డి | 71 - బి |
| 6 - ఎ | 28 - బి | 50 - డి | 72 - ఎ |
| 7 - డి | 29 - డి | 51 - ఎ | 73 - డి |
| 8 - బి | 30 - డి | 52 - బి | 74 - డి |
| 9 - బి | 31 - డి | 53 - డి | 75 - డి |
| 10 - ఎ | 32 - ఎ | 54 - ఎ | 76 - ఎ |
| 11 - ఎ | 33 - డి | 55 - ఎ | 77 - ఎ |
| 12 - డి | 34 - ఎ | 56 - డి | 78 - డి |
| 13 - డి | 35 - డి | 57 - డి | 79 - ఎ |
| 14 - ఎ | 36 - ఎ | 58 - ఎ | 80 - ఎ |
| 15 - డి | 37 - ఎ | 59 - డి | 81 - డి |
| 16 - ఎ | 38 - ఎ | 60 - డి | 82 - బి |
| 17 - డి | 39 - బి | 61 - ఎ | 83 - డి |
| 18 - డి | 40 - బి | 62 - ఎ | 84 - డి |
| 19 - డి | 41 - డి | 63 - డి | 85 - డి |
| 20 - బి | 42 - డి | 64 - డి | 86 - బి |
| 21 - ఎ | 43 - ఎ | 65 - ఎ | 87- ఎ |
| 22 - డి | 44 - బి | 66 - ఎ | 88 - ఎ |
| | | | 89 - డి |

# మీకు తెలుసా ?

## బ్యాంకుల పునర్‌పెట్టుబడీకరణ

నియమిత ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి ఒక సంస్థ యొక్క ఆస్తులు, అప్పులను నియంత్రించడాన్ని పునర్‌పెట్టుబడీకరణ ప్రక్రియగా అభివర్ణిస్తారు. ఒక సంస్థ వద్ద వున్న ఆస్తులపై చెల్లించే పన్నులను లేదా పునర్వ్యవస్థీకరణ ద్వారా దివాళాను నియంత్రించడానికి ఈ చర్యలు అవసరం అవుతాయి. సాధారణంగా పునర్‌పెట్టుబడీకరణ అనేది వ్యాపారానికి సంబంధించినది అయినప్పటికీ లాభాపేక్షేతర సంస్థలు, ఆర్థిక సంస్థలు, బ్యాంకులు, రుణ సంస్థలకు, వ్యక్తులకు దీన్ని అన్వయించవచ్చును. మరో మాటగా చెప్పాలంటే పునర్‌పెట్టుబడీకరణ బ్యాంకులకు నిధులు అందించే మార్గంలో ముఖ్యమైన మార్పు. ప్రభుత్వం నుంచి బ్యాంకులు నిధులు పొందడం లేదా వాటాల అమ్మకం ద్వారా ఇది సాధ్యమవుతోంది. ప్రాథమికంగా పునర్‌పెట్టుబడీకరణ అంటే బ్యాంకులకు కొత్తగా పెట్టుబడులు సమకూర్చడం. ఉదాహరణకు ప్రభుత్వం బ్యాంకుల వాటాలను కొనుగోలు చేయడం. దీని ద్వారా బ్యాంకుల నిల్వలను పెంపొందించి, వాటిని ఆర్థికంగా సుస్థిరం చేయడం ద్వారా దివాళా తీయకుండా చూడవచ్చు.

ఇటీవలే కేంద్రం దేశంలోని పబ్లిక్ సెక్టార్ బ్యాంకు (పిఎస్‌బి) లకు అవసరాలకు అనుగుణంగా కొత్తగా పెట్టుబడులు అందించడానికి సూత్రపాయంగా అంగీకరించింది. ఇది 2013-14 నుంచి 2018-19 ఆర్థిక సంవత్సరం వరకూ బ్యాంకుల పెట్టుబడి అవసరాల మేరకు బెసెల్(బిఎసిఈఎల్)-3 క్యాపిటల్ అడెక్వసీ నియమాలకు అనుగుణంగా అమలవుతోంది. ఇది ఆర్థిక వ్యవస్థలోని ఉత్పాదక రంగాలకు విత్త సదుపాయం కల్పిండమే కాకుండా బ్యాంకులకు చేయూత నివ్వనుంది. ఇది బ్యాంకుల దేశీయ, విదేశీ సేవలను ఉత్తేజితం చేయడంతో పాటు, పెట్టుబడిదారుల్లో నమ్మకం పెంచడంతో పాటు మార్కెట్‌ను సుస్థితరం చేయనుంది. ఇది ప్రభుత్వం రంగ బ్యాంకుల పెట్టుబడులను పెంచుకోవడానికి స్తోమత కల్పించడంతో పాటు వాటి విత్త అవసరాలను పెంపొందించుకోవడానికి అవకాశం కల్పిస్తోంది. అధనంగా అందుబాటులోకి వచ్చే విత్త పరపతి వల్ల ఉపాధినిచ్చే రంగాలైన చిన్న, సూక్ష్మ పరిశ్రమలు, వ్యవసాయం, ఎగుమతి, ఔత్సాహిక పారిశ్రామికులు ప్రయోజనం చేకూరనుంది. ఇది అయా రంగాల ఆర్థిక కార్యకలాపాలను ఉత్తేజితం చేయడం ద్వారా దేశ ఆర్థిక ప్రగతికి దోహదం చేస్తుంది. బెసెల్-3 నిబంధనలు అనుగుణంగా ఉన్న బ్యాంకులకు 2018 నాటికి రూ. 2లక్షల 40 వేల కోట్లు పెట్టుబడులుగా అవసరమవుతాయని ఇటీవలే ప్రకటించారు. ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు సమకూర్చడానికి దశలవారిగా బ్యాంకుల వాటాలను ప్రజలకు విక్రయించాల్సి ఉంటుంది. అయితే బ్యాంకుల్లో ప్రభుత్వ వాటా 51 శాతం మాత్రం అలాగే కొనసాగుతోంది.

## టూరింగ్ టెస్ట్

కంప్యూటర్లు మానవుల్లా ఆలోచించగలవా లేదా పరీక్షించడానికి టూరింగ్ టెస్ట్ లేదా కృత్రిమ మేధస్సు పరీక్షను ఆంగ్ల పరిశోధకుడు అలెన్ ఎం. టూరింగ్ కనుగొన్నారు. చర్యలు, ప్రతిచర్యలు, సంప్రదింపులు ద్వారా కంప్యూటర్లు కూడా మానవుడి వలే ఆలోచించగలవో లేదో తెలుసుకోవడానికి ఈ పరీక్ష ఉద్దేశించబడింది. ఈ పరీక్షలో మూడు టెర్మినల్లు అనుసంధానిస్తారు. ఒకటి కంప్యూటర్‌కు రెండు మనుషులకు అనుసంధానిస్తారు. ప్రతీ టెర్మినల్ దేనికదే మిగతా వాటితో వేరుగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రశ్నలు అడగడం ద్వారా సంప్రదింపులు చేస్తారు. ఒక నియమిత పద్ధతిలో నిమిత అంశంపై వ్యక్తికి, కంప్యూటర్‌కు ప్రశ్నలు అడగడం జరుగుతోంది. కొంత సమయం తరువాత ఏ టెర్నినల్ దార్వా వ్యక్తి, కంప్యూటర్ సమాధానాల ఇచ్చారో నిర్ధారిస్తారు. మనుషులు కంప్యూటర్ల మధ్య బేధం ఏమిటో చెప్పమని ఇరువురిని ప్రశ్నించడం ద్వారా ఒక నిర్ధారణకు వస్తారు. సంప్రదింపులు జరిపే వ్యక్తి కంప్యూటర్ సగానికి పైగా ప్రశ్నలు స్రైన సమాధానం చెబితే ఆ కంప్యూటర్‌కు కృత్రిమ మేధస్సు ఉన్నట్టు నిర్ధారిస్తారు. ఈ పరీక్షలో ప్రశ్నల సరళీపై , కంప్యూటర్ మేధస్సుపై అనేక విమర్శలున్నాయి. ప్రశ్నల సమాధానాలు ఎస్ మరియు నో మాత్రమే ఉండడంతో కొన్ని సమయాల్లో కంప్యూటరే మనుషుల కంటే అధికంగా మార్కులు పొందుతోందనే విమర్శ ఉంది. ప్రశ్నలు విషయ పరంగా సామాజికంగా, ఆలోచన పరంగా లోతుగా ఉంటే కంప్యూటర్ మానవుడి వలే ఆలోచించడానికి అవకాశం ఉండదు. కంప్యూటర్ మానవుల కంటే చురుకుగా పని చేయడంతో ప్రశ్నలు అడిగే వ్యక్తి సులభంగా కంప్యూటర్‌ను గుర్తిస్తున్నారు. ఇప్పటికే గూగూల్, యావూ, అల్టా విస్టా లాంటి కంప్యూటర్ అప్లికేషన్లు టూనింగ్ టెస్ట్‌లో మానవుడ్ని జయించగలియాయి.

*యోజన సంపాదకవర్గం*

# 'స్వచ్ఛ్ భారత్ అభియాన్': దేశ ప్రగతికి సోపానం

మహాత్మా గాంధీ సూక్తి Cleanliness is next to Godliness ననుసరించి కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వచ్ఛ్ భారత్ అభియాన్ నిజంగా ఒక విలువైన, పవిత్రమైన పథకం. స్వాతంత్ర్యం వచ్చిన 67 సంవత్సరాల తర్వాత కూడా మన దేశంలోని 74 శాతం జనాభా పారిశుధ్య సమస్యతో అతలాకుతలం అవుతోంది. అపారిశుధ్యం రోగాలకు మూలమని, పారిశుధ్యం వలన ప్రజారోగ్యాన్ని బాగుపరచవచ్చని అందరికీ తెలిసిన విషయమే. పట్టణ ప్రాంతాలలోని జనాభాలో కనీసం సగం మందికి 2015 నాటికీ, మొత్తం ప్రజలకు 2025 నాటికి సంపూర్ణ పారిశుధ్యాన్ని అందుబాటులోకి తేవాలని సహస్రాబ్ది లక్ష్యాల నివేదిక దీనిపై సంతకం చేసిన ప్రతి దేశానికీ లక్ష్యంగా నిర్ణయించింది. అంటే, గృహాలలో పారిశుధ్య స్థితిలో మార్పు లేకుండా, ప్రజలందరికీ తగిన సౌకర్యాలు కల్పించకుండా, బహిరంగ మాలవిసర్జనను నిషేధించకుండా ఈ లక్ష్య సాధన సాధ్యం కాదు. ఒక్కొక్కసారి దేశంలోని కొన్ని అంచనాలు ఈ లక్ష్య సాధనలో తీవ్ర నిరాశకు గురిచేస్తున్నై. ప్రపంచ ఆరోగ్య సంస్థ, UNICEFల సంయుక్త ప్రకటన ఒకటి ప్రస్తుతమున్న తీరులో భారతదేశం 2054 నాటికి కానీ, సహస్రాబ్ది లక్ష్యాన్ని చేరుకోలేదని తెలిపింది. మార్చి 27, 2014 న జరిగిన ఒక ప్రపంచ వ్యాప్త సర్వే ప్రకారం, అయితే, 2060 నాటికి కానీ ఈ లక్ష్యాన్ని చేరుకోలేదని తెలుస్తున్నది.

స్వచ్ఛ్ భారత్ అభియాన్ విజయవంతం కావాలంటే మనం కొన్ని విషయాలను జాగ్రత్తగా గమనించాలి. అవి ఏమంటే:

- అన్ని నివాస ప్రాంతాలలోనూ నీరు సమృద్ధిగా ఉండాలి.
- అన్ని నివాస ప్రాంతాలలోనూ తగినన్ని మరుగుదొడ్లు ఉండాలి.
- మురుగు నీటి పారుదలకు, చెత్తను పారవేయడానికి తగిన సదుపాయం ఉండాలి.
- పారిశుధ్య నిర్వహణకు తగిన ప్రాథమిక సౌకర్యాలుండాలి.
- ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలకు తగిన అవగాహన ఉండాలి.

**నీటి లభ్యత:** వర్తమాన ఆర్థిక సంవత్సరం ప్రారంభానికి, దేశంలోని 16,96,664 నివాస ప్రాంతాలలో కేవలం 12,49,695 ప్రాంతాలలో మాత్రమే తగినంత తాగు నీరు ( రోజుకు తలసరి కనీసం 40 లీటర్లు) లభ్యమవుతున్నది. అసంఖ్యాకమైన గ్రామాలు ఇంకా తమ తాగు నీటి అవసరాల కోసం చెరువులు, బావుల వంటి సంప్రదాయ వనరుల పైనే ఆధారపడి ఉన్నాయి. వేసవి కాలాల్లో వాటి వెతలు చెప్పనలవికాదు. మనకు నగరాలలోని వ్యర్థాల అంచనాకు సరైన విధానమే లేదు. ప్రస్తుతము అందుబాటులోనున్న విధానం సరి అయినది కాదు. స్థానిక సంస్థలు సరఫరా చేస్తున్న నీటిలో 80 శాతాన్ని మురుగు నీటిగా పరిగణించవచ్చు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే 2005–06 వివరాల ప్రకారం, కేవలం 18.8 శాతం మరుగుదొడ్లు మాత్రమే సరైన నీటి సౌకర్యంతో ఉన్నాయి. మన చుట్టుపట్ల సరైన పరిశుభ్రతను కల్గి వుండటానికి మనకు తగినంత నీరు అందుబాటులో ఉండాలి. నీరు తగినంతగా అందుబాటులోఉండటం ఒక ఎత్తైతే, దానిని సక్రమంగా అన్నీ ప్రాంతాలకు సరిగ్గా సరఫరా చేయడం మరోఎత్తు. ప్రస్తుతం మనం అనుసరిస్తున్న నీటి సరఫరా విధానం ఎంతో

---

**కె.ఎస్. పాఠక్,** సంయుక్త సలహాదారు, ప్రణాళికాసంఘం

లోపభూయిష్టమైనది. సరఫరాలో నీరు ఎంతో వృథా అవుతున్నది. ఈ లోపాలను సవరించుకుంటూ, సరైన పద్ధతిలో నీటి సరఫరా ఈ స్వచ్ఛ్ భారత్ అభియాన్ పథక విజయానికి ఎంతో అవసరం.

**మరుగుదొడ్ల లభ్యత:** ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 2.5 మిలియన్ల మందికి సరైన మరుగుదొడ్డి సదుపాయంలేదు. వీరిలో మూడవ వంతు మనదేశంలోనే ఉన్నారు. ఐక్యరాజ్యసమితి వారి సహస్రాబ్ధి లక్ష్యాల నివేదిక ప్రకారం, కేవలం మనదేశంలో 626 మిలియన్ల మందికి సరైన మరుగుదొడ్డి సదుపాయం లేకపోవడంతో బహిరంగ మలవిసర్జనకు పాల్పడుతున్నారు. జాతీయ ప్రతిచయన సంస్థ (ఎన్ఎస్ఎస్) వారు 2012 లో నిర్వహించిన 69వ వార్షిక సర్వే ప్రకారం మన పట్టణ ప్రాంతాలలో 8.8 శాతం మందికి, గ్రామీణ ప్రాంతాలలో 59.4 శాతం మందికి మరుగుదొడ్డి సౌకర్యం లేదు.

మురుగు నీరు, వ్యర్థాల నిర్వహణ: మానవ వ్యర్థాలను సక్రమంగా పారవేయడం వంటి నిర్వహణ చర్యలు లేకుంటే వ్యాధులు ప్రబలే ప్రమాదమున్నది. ఒక అంచనా ప్రకారం దీనికోసం మనం దేశ ఆదాయంలో దాదాపు 60 శాతం వెచ్చిస్తున్నాము. జాతీయ పట్టణ పారిశుధ్య విధానం ప్రకారం, ఈ పారిశుధ్య లోపంవల్ల వచ్చే నష్టాలు అధికంగా పేదలపైననే ఉంటాయి. దాదాపు 22 శాతం మంది పట్టణ పేదలు, అందునా పిల్లలు, మహిళలు, వృద్ధులు ఈ వ్యాధులకు గురవుతున్నారు. అంతేకాదు, ఇళ్ళలో మనం వాడుకున్న నీటిని తగిన జాగ్రత్తలు లేకుండా బయటకు పంపడం వల్ల దేశ వ్యాప్తంగా 75శాతం ఉపరితల జలవనరులు కలుషితం అవుతున్నాయి.

**పారిశుధ్య నిర్వహణకు ప్రాథమిక అవసరాలు :** ఈ స్వచ్ఛ్‌భారత్ అభియాన్ విజయానికి తగిన ప్రాథమిక సౌకర్యాల కల్పన అంటే తగిన నీటి సరఫరా, సబ్బులు, మురుగునీటిని బయటకు పంపటానికి తగిన సౌకర్యాలు, చెత్త, మానవ వ్యర్థాలవంటి వాటిని తగిన విధంగా ట్రీట్ చేయడం వంటివి అత్యంతావశ్యకము. మనదేశంలో అధిక శాతం మందికి ఈ సౌకర్యాల తగిన విధంగా లేవు. ఇందుకోసం ప్రత్యేక చర్యలు ఎంతో అవసరం.

**విస్తృత అవగాహన అవసరం :** సమాజంలోని అన్ని వర్గాలూ, విద్యార్థులు,పెద్దలు, మహిళలు, యువకులు అందరికీ వారివారి భావ స్థాయిలను బట్టి తగిన అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి సమాచారాన్ని మూలమూలలకూ చేరవేయాలి. సమగ్ర పారిశుధ్య విధానానికి క్రింద పేర్కొన్న చర్యలు కూడా ఎంతో అవసరం:

(1) ప్రజలందరికీ అవగాహన పారిశుద్ధ్యానికి గల సామాజిక, వృత్తిపరమైన కోణాలు.

(2) నియంత్రణ సంస్థల మధ్య సరైన అవగాహన.

(3) సమగ్రమైన విధాన ప్రయత్నం.

(4) సాంకేతిక పరిజ్ఞానాన్ని గరిష్టంగా వినియోగించుకోవడం.

(5) మారుమూల ప్రాంతాలకు కూడా చేరడం.

(6) గిరాకీ, సరఫరాల మధ్య వ్యత్యాసం లేకుండా చూడడం.

**సామాజిక, వృత్తిపరమైన కోణాలు:** మనుష్యులచేత మానవ వ్యర్థాలను తొలగించే పనిని సంపూర్ణంగా నిర్మూలించాలి. దేశంలోని పారిశుధ్య కార్మికులకు వృత్తిపరంగా ఎదురవుతున్న ప్రమాదాల నుండి, అనారోగ్యాల నుండి రక్షణకు తగిన చర్యలు చేపట్టాలి. అందరికీ మరుగుదొడ్లు అందుబాటులోకి వస్తే ఈ సమస్య పరిష్కరించబడుతుంది.

**నిర్వహణా సంస్థల మధ్య సమన్వయం:** ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించే అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రైవేటు సంస్థలు ఖచ్చితమైన సమన్వయంతో పనిచేయాలి. ఎటువంటి సందేహాలు లేకుండా ప్రతివారు తమ విధి నిర్వహణపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి. అప్పుడే సరైన ఫలితాలను పొందవచ్చు. ఇలాంటి సమగ్రమైన ఏకీకృత ఆలోచన విధానంతోనే ఉపాధి హామీ పథకం క్రింద కానీ, పార్లమెంట్ సభ్యుల నియోజకవర్గ అభివృద్ధి పథకం క్రింద కానీ నిధులను క్రింద పేర్కొన్నటువంటి అనేక కార్యక్రమాలకు వ్యయం చేయాలి:

ఇళ్లలోనూ, పాఠశాలలలోను, అంగన్వాడీ కేంద్రాలలోనూ, మురికివాడలలోనూ మరుగుదొడ్లను వ్యక్తిగతంగానూ, సామూహికం గాను నిర్మించాలి. సామూహిక మరుగుదొడ్ల సక్రమ నిర్వహణను నియంత్రించాలి సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమం (Total Sanitation Campaign-TSC), గ్రామాలలో పట్టణ సౌకర్యాల కల్పనా పథకం (Provision of Urban amenities in Rural Areas -- PURA), ఇందిరా ఆవాస్ యోజన, జాతీయ గ్రామీణ ఆరోగ్యపథకం, ఆదర్శ గ్రామ యోజన వంటి అన్ని పథకాల/కార్యక్రమాల మేలు కలయికగా ఈ కృషి జరగాలి. పారిశుధ్య నిర్మాణాల (మరుగుదొడ్లు వంటివి) నిర్వహణ తగిన శ్రద్ధతో చేయాలి. దీనికోసం స్థానిక సంస్థలను బలోపేతం చేసి వాటికి కూడా దీనిలో భాగస్వామ్యం కల్పించాలి.

ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయమేమంటే, మొత్తం కార్యక్రమాన్ని సమగ్ర దృష్టితో నిర్వహించాలే కానీ, ఎవరికి వారు తమవంతు పని ముగించికుని వెళ్లాలనే విధానం ఆశించిన ఫలితాలను ఇవ్వదు. దీనికోసం వ్యక్తిగత గృహాలనుండి మొదలుపెట్టి కార్యాచరణ విధానం సమగ్రంగా రూపుదిద్దుకోవాలి. అవసరమైతే వ్యక్తులను, స్వచ్ఛంధ సంస్థలను కూడా ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేలా చేయాలి. అందుబాటులోనున్న అన్ని వనరులను, సాంకేతిక విధానాలను సమగ్రంగా వినియోగించుకోవాలి. అనేక మురికివాడలు, పేదల నివాస ప్రాంతాలు, గుర్తించని కాలనీల వంటి చోట్ల తగిన స్థలం లేకపోవడంతో మరుగు దొడ్లు నిర్మించలేకపోవడం అనే ఆటంకాలు ఎదురుకావచ్చు. వీటికోసం సామూహిక ఏర్పాట్లు ఉత్తమం. పట్టణ పారిశుధ్య విధాన

ప్రణాళిక మొత్తం నిధులలో కనీసం 20 శాతాన్ని మురికివాడలలో సౌకర్యాల కల్పనకు వినియోగించాలని నిర్దేశిస్తున్నది. అదే విధంగా గ్రామీణ పేదలకు తామంతా తాము మరుగు దొడ్లు ఏర్పరుచు కుంటున్నప్పుడు వీలైనన్ని రాయితీలు ఇవ్వవచ్చు. చిన్న చిన్న పట్టణాలలో డ్రైనేజ్ సౌకర్యాల కల్పనకు స్థానిక సంస్థల వద్ద తగినన్ని నిధులు లేకపోవచ్చు. అలాంటప్పుడు, జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుండి సహాయాన్ని ఆహ్వానించవచ్చు. అయితే నిర్వహణలో మాత్రం స్థానికులకు భాగస్వామ్యం కల్పించాలి. ఏ కార్యక్రమం విజయవంతం కావడానికైనా, సరఫరా నియంత్రణ సరిగా ఉండాలి. దీనిలో పట్టణ/స్థానిక సంస్థల పర్యవేక్షణ అవసరం.

ఈ కార్యక్రమాల పర్యవేక్షణకు తగిన వ్యవస్థ వుండాలి. విజయవంతంగా లక్ష్యాలను సాధించిన గ్రామాలు, పట్టణాలకు తగిన ప్రోత్సాహక బహుమతులు ఇవ్వడం మంచిది. దీనితో ప్రజల/సంస్థల మధ్య పోటీ తత్వం పెరుగుతుంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ శ్రమించి రూపొందించిన జాతీయ గ్రామీణ పారిశుధ్య-ఆరోగ్య వ్యూహం 2012-2022 కు అనుగుణంగా స్వచ్ఛ భారత్ అభియాన్ కార్యక్రమ అమలు వుండాలి. మొత్తం కార్యక్రమ లక్ష్యాలు విజయవంతం కావాలంటే, ప్రజల మానసిక పరివర్తన ఎంతో అవసరం. ఇందుకు తగినట్లుగా అవగాహనా కార్యక్రమాలను రూపొందించుకోవలి.

**ఋణ సౌకర్య లభ్యత :** ఎంతో మంది దారిద్ర్య రేఖకు దిగువున ఉన్న ప్రజలు, బలహీన వర్గాల ప్రజలు తమ స్వంత మరుగుదొడ్లు ఏర్పాటు చేసుకోలేక పోయారు. కనుక, ప్రభుత్వం బ్యాంకులకు నిర్ణీత మొత్తాన్ని హామీగా ఇచ్చి, ప్రజలకు మరుగుదొడ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం చేసేటట్లు చూడాలి.

**సమాచార వ్యూహం :** ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే జాతీయ స్థాయిలో ఒక సమాచార వ్యూహం ఉండాలి. అట్టడుగు స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించే కార్యకర్తలకు సమయాను కూలంగా తగిన శిక్షణ నిస్తుండాలి. అన్నీ విధాలా అంటే, పోస్టర్లు, కరపత్రాలు, సినిమాలు వంటి అన్నీ సమాచార ఉపకరణాలనూ అట్టడుగు స్థాయి కార్యకర్తలకు (స్వచ్ఛతా దూతలు) అందుబాటులో ఉంచాలి. తద్వారా ప్రజల ఆలోచనా విధానాన్ని మార్చేందుకు కృషి జరగాలి. గ్రామ స్థాయిలో నూరు శాతం లక్ష్య సాధనకు గ్రామ పంచాయతీలు ప్రధాన భూమిక నిర్వహించగలవు కనుక, వాటికి తగిన ప్రోత్సాహకాలను అందచేయాలి. గ్రామ స్థాయిలో నీరు, ఆరోగ్య మరియు పారిశుధ్య సంఘాలను చురుకుగా ఉంచాలి. గ్రామ పంచాయతీలు మనుగడలో లేకపోతే ఆ పంచాయతీకి అనుబంధంగా ఉండే గ్రామ ఆరోగ్య, తాగునీరు, పారిశుధ్య సంఘాలను కూడా నిర్వీర్యం చేసే విధానానికి స్వస్తి పలకాలి. భూమి లేని ప్రజలు, రాకపోకలలో ఉండే (స్థిరనివాసులు కాకుండా) ప్రజలకోసం సామూహిక మరుగుదొడ్లు కూడా నిర్మించి సక్రమంగా నిర్వహించాలి. తగిన నాయకత్వం కోసం కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయి రాజకీయ నాయకులకు కూడా తగిన శిక్షణ ఇవ్వాలి. ప్రజల ఆలోచనా విధానాన్ని మార్చడంలో వారి పిల్లలు ప్రధాన భూమిక వహిస్తారు కనుక, పాఠశాలలకు వెళ్ళే పిల్లలకు తగిన అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలి. ఆడ పిల్లలు బడి మధ్యలో మానివేయడానికి తగిన మరుగుదొడ్లు లేకపోవడం ఒక ప్రధాన కారణం కనుక, ఈ విషయంలో

ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. ఈ విషయంలో సిక్కిం రాష్ట్రంలోని విధానాన్ని అన్ని రాష్ట్రాలూ ఆదర్శంగా తీసుకోవాలి. ఈ కార్యక్రమం సంపూర్ణంగా విజయవంతం కావడానికి కారణమయ్యే మరో ప్రధాన వర్గం మహిళలు. ఇంటి నిర్వహణ ప్రధానంగా మహిళలదే కనుక, ఇంటిలోని కుటుంబ సభ్యులకు అలవాట్లు మప్పడం, ఇంటిని ఏపరిశుభ్రంగా ఉంచడం వంటి క్రియలు మహిళలు సమర్థంగా నిర్వహించగలరు. Research Institute for Compassionate Economics (RICE) అనే సంస్థ హర్యానా, రాజస్తాన్, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో జరిపిన ఒక సర్వే ప్రకారం ప్రజలకు ఇళ్ళలో మరుగుదొడ్లు ఉన్నప్పటికీ, ఒక్కో కుటుంబం నుండి కనీసం ఒక్కరైనా, బహిరంగ మల విసర్జన చేస్తున్నారు. దీనివల్ల, మరుగుదొడ్లు కట్టించుకోవటంతోటే సరిపోదు, దానిని వాడడం కూడా అలవాటు చేయాలి అనేది తేటతెల్లం అవుతున్నది. ఏ కార్యక్రమమైనా విజయవంతం కావాలంటే సరైన నియంత్రణ అవసరం. కార్యక్రమ అమలులో ఉన్న కార్యకర్తలకు సమయానుకూలంగా శిక్షణ ఇవ్వడానికి జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ (National Institute of Rural Development-NIRD) తరహాలో జాతీయ నీరు, పారిశుధ్య సంస్థను ఏర్పాటు చేశారు. ■

**గమనిక**

**వ్యాసకర్తలకు సూచన :** యోజన మాసపత్రికకు వ్యాసాలు రాసేవారు తమ వ్యాసాల సాఫ్ట్‌కాపీని పేజీమేకర్ 6.5, అను 6.0 ఫాంట్‌లలో టైప్ చేసి పంపుతూ, వ్రాత ప్రతిని కూడా తప్పనిసరిగా హామీపత్రంతో జతచేసి పంపాలి. హామీ పత్రంలో ఇది తమ స్వంత రచన అనీ, దేనికీ అనువాదము /అనుకరణ కాదని మాత్రమే కాక, ఈ వ్యాసాన్ని మరే పత్రికకు పంపలేదు / పుస్తకంగా ముద్రించలేదు అని కూడా పేర్కొనాలి. వ్యాసాలను పేజీమేకర్,మరియు పిడిఎఫ్ ఫార్మెట్‌లోనూ, అలాగే యూనికోడ్‌లో టైప్‌చేసి వర్డ్ ఫార్మెట్‌లోనూ అందచేయవచ్చును. రచనలు 15వ తేదీలోపు హామీ పత్రంతో పంపాలి.

ప్రచురణను నోచుకోని వ్యాసాలు తిరిగి పంపబడవు. ఈ విషయంలో ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వ్యాసకర్తలు గమనించగలరు.

– *సీనియర్ ఎడిటర్*

# జస్టిస్ కృష్ణ అయ్యర్ మరణం భారత న్యాయ వ్యవస్థకు తీరని లోటు

ప్రముఖ న్యాయమూర్తి జస్టిస్ వైద్యనాథపురం రామకృష్ణ అయ్యర్, (జస్టిస్ వి.ఆర్. కృష్ణ అయ్యర్) డిసెంబర్ 04 వ తేదీన కొచ్చిలో తుది శ్వాస విడిచారు. నవంబర్ 15, 1914న పాలక్కాడ్‌లో జన్మించిన కృష్ణ అయ్యర్, భారత రాజ్యాంగ స్ఫూర్తిని నిలపడానికి తన జీవితాంతం విశేష కృషి చేశారు. ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులతో ప్రఖ్యాతి చెందిన అయ్యర్, న్యాయవాదిగాను, న్యాయమూర్తిగా మాత్రమే కాదు, మానవత్వం మూర్తీభవించిన ఒక సామాజిక కార్యకర్త కూడా! నిండు నూరేళ్లూ గడచి, మరో 19 రోజులు జీవించిన అయ్యర్ చివరికి గుండె, మూత్రపిండాలు విఫలంకావడంతో మృతి చెందారు. తలసేరి లోని ప్రముఖ క్రిమినల్ లాయర్ రామ అయ్యర్ కు జన్మించిన కృష్ణ అయ్యర్, తండ్రి వారసత్వం పుణికి పుచ్చుకుని 1937 లో న్యాయవాద వృత్తిలోనికి ప్రవేశించారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్ర శాసన సభ్యునిగా 1952 లో ఎన్నికయ్యారు. ప్రత్యేక కేరళ రాష్ట్రం 1957 లో ఏర్పడిన తర్వాత నంబూద్రిపాద్ మంత్రివర్గంలో మొదటి న్యాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. 1965 లో శాసన సభ ఎన్నికలలో ఓటమి చవి చూసి మరలా న్యాయవాది వృత్తిలోకి ప్రవేశించారు. 1962 జూలై 02 న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగానూ, జూలై 17, 1973 న సుప్రింకోర్టు న్యాయమూర్తిగానూ పదవీ బాధ్యతలు స్వీకరించారు. మంత్రివర్గానికీ, రాష్ట్రపతికి మధ్య అధికార గుర్తింపు పై వివాదం వచ్చిన షంషేర్ సింగ్ కేస్ లోనూ, మేనక గాంధీ (ఆర్టికల్ 21, జీవించే హక్కు) కేసులోనూ ఆయన ఇచ్చిన తీర్పులు చారిత్రాత్మకం. భారత న్యాయ చరిత్రలో మొదటిసారిగా న్యాయమూర్తి బాధితులను స్వయంగా వెళ్ళి పరిశీలించే పద్ధతికి శ్రీకారం చుడుతూ ఆయన రత్లామ్ మున్సిపాలిటీ కేసులో తనదైన ముద్రవేశారు. న్యాయ విధానంలో సంస్కరణ పద్ధతిని మొదలుపెట్టి, మరణ శిక్ష విధించాలనే అత్యంత ప్రత్యేకమైన పరిస్థితులలో మాత్రమే విధించాలని ఒక ఒరవడిని ప్రవేశ పెట్టి దేశంలో మరణ శిక్షలపై పరిమితిని విధించారు.



అలహాబాద్ హై కోర్టులో రాజ్ నారాయణ్ ఆనాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఎన్నిక చెల్లదంటూ దాఖలు చేసిన కేసులో తీర్పు ఇస్తూ అప్పీల్‌కు మూడు వారాల గడువు ఇచ్చి దేశ వ్యాప్తంగా విమర్శలకు గురి అయ్యారు. ఈ గడువును వినియోగించు కుంటూ ఇందిరా గాంధీ దేశంలో అత్యవసర పరిస్థితిని విధించారు. 1999 లో పద్మ విభూషణ్ సత్కారం పొందిన అయ్యర్, 2002 లో జస్టిస్ సావంత్ నేతృత్వంలోని గుజరాత్ అల్లర్లపై ఏర్పాటైన విచారణ సంఘంలో సభ్యునిగా సేవలందించారు. కేరళ న్యాయ సమీక్ష సంఘానికి 2009లో నేతృత్వం వహించారు. దాదాపు 70 పుస్తకాలు రాసిన అయ్యర్ నీతిమంద్రముమ్ సమన్వయ మానితనుం పేరుతో తన జీవిత చరిత్రనుకూడా రాశారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ముందుగానే స్వర్గస్తురాలయింది.

---

**వెంగళ నారాయణ రావు,** ఫ్రీలాన్సర్

# చేనేత - వికాస, పతనావస్థలు - ఒక పరిశీలన

## వస్త్ర ఉత్పత్తి పరిచయం

మానవునికి ప్రాథమిక అవసరాలైన అన్నము, వస్త్రము అనే రెండింటిలో అన్నము తర్వాత మానవులకు కావాల్సినవి వస్త్రాలు, ఇవి మానవునికి శీతోష్ణముల వల్ల కలిగే ఇబ్బందులను తొలగిస్తాయి. అంతేకాక మానవుల మానమర్యాదలు కాపాడి, నవనాగరికులుగా తీర్చిదిద్ది, సమాజంలో సమున్నత స్థానానికి కారణాలౌతాయి. అందుకే పెద్దలు, శీతవాతోష్ణ, సంత్రాణం లజ్జాయ లక్షణం పరం, దేహాలంకారణం వస్త్రం ఆచ్ఛాదనం అన్నారు. ఈ వస్త్రాలు తొక్కపందు, పురుగు, వెంట్రుక అనే నాల్గింటి చేత పుడుతున్నాయని, కాకుమాను మూర్తికవి' రాజవాహన విజయము, అనే కావ్యంలో త్వక్ఫల క్రిమిరోమాణి చత్వారో వస్త్రయోనమః అని వివరించాడు.

ఋగ్వేద అథర్వణవేద మంత్రాల్లోను, బ్రహ్మ, విష్ణు, స్కాంద, పద్మ, మార్కండేయాది పురాణాల్లోను, రామాయణ, భారత, భాగవతాది గ్రంథాల్లోను, బౌద్ధ సాహిత్యంలోను శాసనాల్లోను, వత్సాయనుడి కామాసూత్ర గ్రంథం, కౌటిల్యుని అర్థశాస్త్రం వంటి రచనల్లోను వస్త్రోత్పత్తిని గురించి, వస్త్ర నిర్మాతల గురించి తెలియచేయబడింది. మొట్టమొదట మార్కండేయుని కుమారుడైన భావనాఋషి, బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల అనుగ్రహంతో విష్ణుమూర్తి వద్ద సేకరించిన పద్మనాళపు తంతువులతో వస్త్రాలను తయారు చేసి సర్వదేవతలకు అంగవస్త్రాలను సమర్పించినట్లు తెలుస్తుంది. కాబట్టి చేనేత వస్త్ర నిర్మాణానికి ఆద్యుడు భావనాఋషి' అని పెద్దలు చెబుతుంటారు.

**హరప్పా - సింధు నాగరికతలనాటి 'సింధు' ప్రాంతానికి 'సింధు' అనే ఒక రకమైన నూలు వస్త్రం వల్ల ఆపేరు వచ్చిందని పరిశోధకులు నిర్ధారించారు.** అసలు ఈ చేనేత వృత్తి మన దేశంలో సుమారు ఆరువేల సంవత్సరాలకు పూర్వం నుండే ఉన్నదనీ, మొట్టమొదటి 'ఆస్ట్రిక్' అనే జాతివాళ్ళు నూలు వస్త్రాలను తయారు చేశారని తెలుస్తున్నది. ఆ తర్వాత వీటిని మన దేశంలో పద్మశాలి, పట్టుసాలి, దేవాంగ, తొగటి, సాలి, కైకాల, ఖత్రి, కురహీన తదితర కులాలవాళ్లు, సిక్కులు, బౌద్ధులు, క్రైస్తవులు, మహ్మదీయులలో జులహాలు, మోమినులు, షేకులు, లబ్బీలు మొదలైనవాళ్ళు తయారు చేస్తున్నట్లు స్పష్టమౌతుంది.

## వస్త్రోత్పత్తి వికాసము

పూర్వం ఈ చేనేత కళాకారులు ప్రత్తి పట్టు, జరీ వంటి వాటిని ఉపయోగించి 'రవసెల్లాలు', రుమాళ్ళు, పట్టు పుట్టములు, దుకూలాంబరాలు, ముస్లీను (మజ్లీను)లు మొదలైనవి తయారు చేసేవాళ్ళు. అవి దేశీయరాజుల, రాణుల మన్ననలు పొందటమేగాక, ఖండ ఖండాంతరాలకు సైతం ఎగుమతై అక్కడివారి అభిమానాన్ని కూడా చూరగొన్నాయి. అందువల్ల క్రీ.పూ. 1500 నుండి క్రీ.శ. 1500 వరకు కొన్ని శతాబ్దాలపాటు నూలు వస్త్రాల ఉత్పత్తిలో భారతదేశం ఏకచ్ఛత్రాధిపత్యం వహించింది. అందమైన నైపుణ్యంగల మన వస్త్రాలు గ్రీసు, రోము, ఈజిప్టు, ఇంగ్లాండు వంటి దేశాలకు ఎగుమతి అయ్యేవి.

---

**డా. కాటాబత్తుల ప్రభాకర్,** తెలుగు అధ్యాపకుడు, ప్రకాశం జిల్లా. సెల్ : 9985927356

ఆ కాలంలో మన భారతీయ వస్త్రాల కోసం విదేశీయ వ్యాపారస్తులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి మన దేశానికి వచ్చేవాళ్లు. వాళ్ళు మన చేనేత కళాకారులు తయారు చేసిన సన్నని నైపుణ్యంగల వస్త్రాలను ఎత్తుకెత్తు బంగారం ఇచ్చి కూడా కొనుగోలు చేసేవాళ్ళని పలురచనల పరిశీలనవల్ల తెలుస్తుంది. ఒక ఔన్సు దూదితో కొన్ని మైళ్ళపొడవు ఉండే సున్నితమైన దారం తీసి 'మస్లీన్' లను తయారు చేసే సుకుమారమైన కళకు 'ఢక్కా' ప్రసిద్ధి పొందింది. అలాగే కాలికట్ తీరంలో తయారయి ఎగుమతయ్యే వస్త్రాలు 'కాలికో ' వస్త్రాలుగా పేరు పొందాయి. శాతవాహనుల శాసనాల వల్ల, పెరిప్లస్ గ్రంథం వల్ల, మెగస్తనీస్, ఫాహియాన్, మార్కోపోలో వంటి విదేశీయాత్రికుల రచనలవల్ల మన దేశ వస్త్రాల ఔన్నత్యం తెలుస్తున్నది. శాతవాహనుల కాలంలోని శాసనాలలో కోలికు (నేతగాళ్ళు) ప్రసక్తి ఉంది. ఆకాలంలో వీళ్ళకు వృత్తిశ్రేణులు ఉండేవి. వాటిల్లో ప్రభువులు, సామాన్యులు కూడా ధనాన్ని నిలువ ఉంచేవాళ్ళు, క్రీ.శ. 199–200లో ఋషభదత్తుడు గోవర్ధనాహారలోని నేతగాళ్ళశ్రేణిలో పెట్టుబడిపెట్టినట్లు నాసిక్‌శాసనం వల్ల తెలుస్తున్నది. అంటే అప్పట్లో నేతపనిచేసే వాళ్ళ స్థితిగతులు ఉన్నతంగా ఉండి, వాళ్ళు ప్రభువుల విశ్వాసాన్ని చూరగొన్నట్లు మనం గమనించవచ్చు.

చాళుక్య – చోళుల యుగము క్రీ. శ. 11వ శతాబ్దంలో నేతగాళ్ళు తయారు చేసిన వస్త్రాలపైన, బట్టల వర్తకులపైన పన్నులు వేసి, వసూలు చేసిన ధనాన్ని దేవాలయాలకోశమునకు చేర్చే వారని తెలుస్తుంది. ఈ కాలంలో నిపుణులైన నేతగాళ్ళు రాజాస్థానాల్లో 'వస్త్రభాంగారీకులనే' పేరుతో ఉండేవాళ్ళు. వస్త్రాల నాణ్యత విలువలను తెలుసుకొని రాజులు, రాణులు అవసరాలకు వాటిని కొనుగోలు చేయటం ఈ ఉద్యోగుల విధి, వీరి కాలంలో నేతవస్త్రాలకు ఎంతో విలువ ఉండేదని అర్థమౌతోంది. అలాగే తెలుగు ప్రజలందరినీ ఒకే పరిపాలనలోకి తెచ్చి సమైక్యం చేసిన పాలకులు కాకతీయులు. వీళ్ళకాలంలో మన ఆంధ్రదేశంలో తయారయ్యే సన్నని నూలు, పట్టు వస్త్రాల గురించి పాల్కురికి సోమనాథుడు తన బసవపురాణ కావ్యంలో తెలియచేశాడు. అందులో 'వెంజావళియు, జయరంజియు, మందుపుంజంబు, మణిపట్టు... శ్రీవన్నియు .... చీనియును... పచ్చనిపట్టు.... సరిపట్టు.... సంకుపట్టు.... మాందోళరవియు" అని వర్ణించి అప్పట్లో తయారవుతున్న వివిధ రకాల పట్టు వస్త్రాల విశేషాలు వివరించాడు. రెడ్డి రాజుల కాలంలో మంచి కీర్తి ప్రతిష్ఠతలను పొందిన మహాకవి శ్రీనాథకవి సార్వభౌముడు (క్రీ.శ. 1385–1475) ఈయన సంస్కృత భాషలో శ్రీహర్షుడు వ్రాసిన హర్ష నైషధం కావ్యాన్ని శృంగార నైషధమను పేరుతో ఆంధ్రభాషలోకి అనువదించాడు. ఈ కావ్యం ప్రథమాశ్వాసంలోని కెరలిమహాసి వేమ సహకృత్వరి తద్భట కోటి చాతురీ తురి.... యశోంబరముల నేయుచుండ... తద్గుణంబులన్' అనే పద్యంలో నలుదిక్కులను కప్పుచున్న నలమహారాజు కీర్తిని నేతగాని వస్త్రంతోపోల్చాడు. అంటే ఆనాడు చేనేత పరిశ్రమ ఉన్నత స్థితిలో ఉండి నేతవస్త్రాలు ఎంతో విలువను సంపాదించుకున్నవని చెప్పవచ్చు. అలాగే శ్రీనాథుని బాల్యసఖుడైన అవచి తిప్పయ్యశెట్టి' అనే కొండవీటి వ్యాపారి చైనా, మలయా, జావా, సింహళ ప్రాంతాలతో వ్యాపారం సాగించినట్లు దృష్టాంతాలున్నాయి. ఆయన సిల్కు, సుగంధ ద్రవ్యాలు దిగుమతి చేసుకొని వజ్రాలు, చేనేతవస్త్రాలు మొదలైనవి. ఎగుమతి చేస్తుండేవాడట. కాబట్టి ఆ కాలంలో నేతవస్త్రాలు విదేశాలకు ఎగుమతి అయ్యాయని తెలుస్తుంది. ఈ యుగంలోనే ప్రసిద్ధుడైన మరోకవి తాళ్ళపాక అన్నమాచార్యులు (క్రీ.శ. 1424 – 1503) ఈయన తన సంకీర్తనల్లో వాడవాడల వెంటవాడెవో, నీడ నుండి చీరలమ్మే నేత బేహారి, పంచభూతములనెడి పలువన్నెనూలు, చంచలపు గంజితోడ చరిసేసి యింటిబేహారి అంటూ శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని ఇల్లిల్లు తిరిగుతూ చీరలమ్మే నేత వ్యాపారిగా వర్ణించాడు. భగవంతుని సృష్టి నిర్మాణాన్ని నేతగాని వస్త్ర నిర్మాణంతో పోల్చి, నేతవృత్తికి దైవత్వాన్ని ఆపాదించాడు.

విజయనగర సామ్రాజ్య కాలపు తామ్రశాసనాల్లో చాతుర్వర్ణాల వారితోపాటు తంతువాయకులు (నేతపనివాళ్ళు), దేవాంగులు (దారంతీసేవాళ్ళు), వస్త్ర భేదకులు (బట్టలకు రంగులు వేసేవాళ్ళు), వస్త్ర రక్షకులు (దర్జీలు) గురించి తెలియచేయబడింది. ఈ కాలంలో సాలి, పట్టుసాలి వంటి వస్త్ర నిర్మాతలకు వృత్తి శ్రేణులు ఉండేవని శ్రీకృష్ణదేవరాయల విరచితమైన ఆముక్తమాల్యద కావ్యం వల్ల తెలుస్తుంది. ఇంకా శ్రీకృష్ణదేవరాయల ఆస్థాన కవులైన అల్లసానిపెద్దన మనుచరిత్రలోను, నందితిమ్మన పారిజాతాపహరణం లోను చేనేతల దువ్వలువల (సన్నని వస్త్రాలు) నాజూకు గురించి తెలిపే వర్ణనలున్నాయి. ఈకాలంలో బ్రాహ్మణులు తప్ప మిగతా కులాల స్త్రీలు రాట్నము పై నూలు వడికే వాళ్ళని పాలవేకరి కదిరీపతి వ్రాసిన శుకసప్తతి అనే కథాకావ్యం వల్ల తెలుస్తుంది. ఇంకా మధుర నాయక రాజులకాలంలో శేషము వేంకటకవి వ్రాసిన తారాశశాంక విజయం కావ్యంలో మాదరపాక రవసెల్లా గురించిన వర్ణన ఉంది.

**పతనావస్థ**

ఇలా మహాకవుల కావ్యాల్లో కూడా సమున్నత స్థానాన్ని సంపాదించుకున్న ఈ చేనేత వస్త్ర పరిశ్రమ వైభవమంతా, మన దేశానికి ఈస్టిండియా కంపెనీవారి రాకతో అడుగంటిపోయింది. మనదేశాధికారం ఆంగ్ల పరిపాలకుల చేతుల్లోకి పోవటంతో వాళ్ళు

ఇంగ్లాండులో యంత్రాలమీద తయారైన నూలును, వస్త్రాలను మన దేశానికి దిగుమతి చేశారు. దాంతో మన వస్త్రాలకు గిరాకీ తగ్గిపోయింది. పైగా ఆంగ్లపాలకులు నూలువడికే రాట్నాలు, మగ్గాలు, దోనెలు వంటి వృత్తి పరికరాలపై మోతుర్పా పేరుతో పన్నులు విధించారు. దీంతో రాట్నాలు, మగ్గాలు మూలనపడి చేనేత కార్మికులు తిండికిమాడి అల్లాడుతున్నారు. పాలకుల ఒత్తిళ్ళు భరించలేక కొందరు ఈ వృత్తినే వదిలిపెట్టి శ్రీలంక, బర్మా, మారిషస్ వంటి దేశాలకు కూలీలుగా వలస వెళ్ళారు. ఆ తర్వాత ఆంగ్లపాలకులకు నేతకార్మికుల దుస్థితి తెలిసి కొన్ని వృత్తిపరమైన రాయితీలు ప్రకటించారు. అయినా వీళ్ళ ఆర్థికపరిస్థితిలో మార్పేమీరాలేదు.

సరిగ్గా ఇట్టి స్థితిలో దేశంలో వందేమాతర ఉద్యమం జరుగుతోంది. అప్పుడు బాలగంగాధర తిలక్ స్వదేశీపరిశ్రమల ప్రోత్సాహం, విదేశీ వస్తు బహిష్కారాలకు ముందుకు రమ్మని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ పిలుపునందుకొన్న దేశప్రజలు కలకత్తా నగరంలో విదేశీ వస్త్రాలను పెద్ద ఎత్తున తగులబెట్టారు. దీంతో బ్రిటీషు వాళ్ల చేనేత పరిశ్రమపై మరింతగా ద్వేషం పెంచుకున్నారు. బ్రిటీష్‌వారి అణచివేతలతో కూనారిల్లుతున్న ఈ పరిశ్రమ, మళ్ళా కొంతకాలం తర్వాత మహాత్మాగాంధీ స్వాతంత్ర్యోద్యమంలోకి ప్రవేశించటంతో తెప్పరిల్లుకుంది. ముఖ్యంగా గాంధీ మిల్లునూలు, మిల్లు వస్త్రాలను వ్యతిరేకించారు. అంతేగాక ప్రతి ఒక్కరూ చేతిరాట్నాలపై నూలువడికేందుకు, ఆవడికిన నూలుతో నేసిన ఖద్దరు వస్త్రాలనే స్వదేశీయులందరూ ధరించేటందుకు కృషిచేశారు. తద్వారా దేశీయ కుటీర పరిశ్రమైన చేనేత వర్థిల్లుతుందనీ, నేతపనివాళ్ళకు ఆదాయం సమకూరుతుందని గాంధీగారు ఆలోచన చేశారు. ఇలా చేస్తే ఆంగ్లేయుల వ్యాపారం దెబ్బతిని వాళ్ళే ఈ దేశం వదిలిపెట్టి వెళ్ళిపోతారని గాంధీజీ అభిప్రాయం.

1925–26 సం.లో గాంధీ ప్రోత్సాహంతో అఖిలభారత చరఖా సంఘం ఖద్దరు పరిశ్రమ పూర్వాపరాలపై రాట్నము – మగ్గము అను గ్రంథాన్ని వెలువరించింది. అలాగే ఎన్.జి. రంగా చేనేత పరిశ్రమపై లండన్ ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో పరిశోధన చేసి డాక్టరేట్ పుచ్చుకున్నారు. ఆయన ఎకనామిక్స్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ అన్న గ్రంథాన్ని రచించి చేనేత ఉద్యమానికి బీజాలు నాటాడు. టంగుటూరి ప్రకాశం పంతులు, కొండా వెంకటప్పయ్య, కాశీనాధుని నాగేశ్వరరావు, గరిమెళ్ళ సత్యనారాయణ, తుమ్మల సీతారామమూర్తి వంటి దేశభక్తుల కృషి దీనికి తోడైంది. దుర్గాబాయి దేశ్‌ముఖ్, మాగంటి అన్నపూర్ణమ్మ, కనపరి వరలక్ష్మమ్మ, నాళం సుశీలమ్మ, ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ మొదలైన శ్రీమూర్తులు, విదుషీమణులు గాంధీ ఖద్దరు చేనేత ఉద్యమాలకు తమ వంతు తోడ్పాటునందించారు.

ఎన్‌జి రంగాప్రోత్సాహంతో తూర్పుగోదావరి జిల్లా ఉప్పాడలో 1936లో ఉత్పల సత్యనారాయణ అధ్యక్షతన, ప్రథమ ఆంధ్రరాష్ట్ర చేనేత సంఘం మహాసభ జరిగింది. ఇది భారతదేశ చేనేతరంగంలో ఏర్పడిన తొలి చేనేత సంఘం. 1938లో రేపల్లె తాలూకా చెరుకుపల్లి నుండి చేనేతరక్షణయాత్రలు ప్రారంభమయ్యాయి. 16-7-1938న గుంటూరులో గాడిచర్ల హరి సర్వోత్తమరావు అధ్యక్షతన ప్రథమ చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామిక మహాసభ జరిగింది. ప్రజాబంధు ప్రగడ కోటయ్య పర్యవేక్షణలో 1-9-1947 నుండి చేనేత వారపత్రిక గుంటూరు జిల్లా నిడుబ్రోలు నుండి ప్రారంభమై 1952 వరకు నడిచింది. ఎన్.జి.రంగా ప్రోత్సాహంతో ప్రగడకోటయ్య, అక్కల కోటయ్య, దామర్ల రమాకాంతరావు, కొండా లక్ష్మణ బాపూజీ వంటి చేనేత నాయకుల కృషివల్ల చేనేత పరిశ్రమ మళ్ళీ ఒక రూపాన్ని సంతరించుకుంది.

అప్పట్లో దేశ స్వాతంత్ర్యం సంపాదించటానికి రాట్నమే ఆయుధంగా గాంధీమహాత్ముడు భావించటం వల్ల, భారత స్వాతంత్ర్య సమరానికి రాట్నం చిహ్నంగా మారిపోయింది. రాట్న చక్రమంటే శ్రీహావిష్ణువు సుదర్శన చక్రంతో సమానమైనది. అలాగే రాట్న చక్రంతో దుష్టులైన బ్రిటీష్‌వారిని భారతదేశం వదిలి వెళ్ళిపోయేవరకు తరిమి తరిమి కొట్టాలని గాంధీ చెప్పారు. ఈ సూత్రం జాతీయోద్యమంలో అక్షరాలా అమలుజరిగింది. ఆనాడు జాతియావత్తును ఒక్కతాటిమీద నిలిపి దేశ స్వాతంత్ర్యం సంపాదించటానికి సహాయపడిన రాట్నం, మగ్గం పరిశ్రమల ఉనికే నేడు ప్రమాదంలో పడిపోయింది.

అయినా ఈ పరిశ్రమను నమ్ముకొని దేశవ్యాప్తంగా నేటికీ లక్షలాదిమంది అసంఘటిత కార్మికులు గ్రామ ప్రాంతాల్లో జీవిస్తున్నారు. ప్రపంచంలో అన్ని దేశాల్లో సుమారు 200 సంవత్సరాల పూర్వమే చేనేత పరిశ్రమ నశించిపోయింది. అక్కడ ఏ పారిశ్రామిక విద్యాలయాల్లో కూడా సాక్ష్యం కోసం అయినా మగ్గం కన్పించదు. కానీ భారతదేశంలో మాత్రం అదే జీవనోపాధిగా, అదేకులవృత్తిగా గల కుటుంబాలు ఇప్పటికీ చాలా ఉన్నాయి. చేనేత వస్త్రాలకు ఇంతకుముందు పవర్‌లూమ్స్, షటిల్‌మగ్గాలు, స్పిన్నింగుమిల్లులు, ప్రాసెసింగ్ మిల్లులు వంటి వాటితో పోటీ ఎదురవుతుండగా, నేడు కంప్యూటర్ సాయంతో ఎయిర్‌జెట్ వంటి మగ్గాలు తయారు చేసిన వస్త్రాలపోటీ వచ్చిపడింది.

చేతి వృత్తుల్లో అతిపెద్దదైన ఈ చేనేత మిగతా వృత్తుల కంటే భిన్నమైనది. పూర్తిగా పర్యావరణ అనుకూలమైనది. ఇందులో కార్మికుని సర్వావయవాలు ఏకకాలంలో సమన్వయంతో పనిచేస్తూ ఉండాలి. ఇది ఏ ఒక్కరిద్దరితో పూర్తయ్యే పనికాదు. కుటుంబంలో వాళ్లు తలా ఒక చెయ్యివేస్తేనే అది ఒక రూపుకు వస్తుంది. అంటే కార్మికుని ఇంట్లో

ఈ వృత్తి చేస్తుంటే ప్రత్యక్షంగానో పరోక్షంగానో అందరికీ ఏదో ఒక పని ఉంటుందన్నమాట. మిల్లు వస్త్రాలవల్ల వీళ్ళందరూ పనికోల్పోరాదు. గ్రామీణ నిరుద్యోగ నిర్మూలనకు తోడ్పడే ఈ చేనేత వృత్తిని, మన తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణాల రెండింటిలోనూ పద్మశాలి, దేవాంగ, పట్టుసాలి, తొగట, జాంధ్ర వంటి కులాలవాళ్ళు ఇప్పటికీ అనుసరిస్తున్నారు. వీరితోపాటుగా చేనేత అనుబంధ వృత్తుల్లో వడ్రంగి, మేదర, మాదిగ, మాల, ఎరుకల, మహ్మదీయ వంటి వేర్వేరు సామాజిక వర్గాల వాళ్ళున్నారు. అంటే ఒక చేనేత కార్మికుడు ఈ వృత్తిచేస్తుంటే తనతోపాటు మరో నలుగురు కూడా ఉపాధిని పొందుతుంటారని బోధపడుతుంది.

చేనేత వృత్తి ద్వారా తయారయ్యే పట్టుచీరలు, జరీచీరలు, కాటన్‌చీరలకు చీరాల మంగళగిరి, పెడన, మచిలీపట్నం, వెంకటగిరి, మాధవరం, గద్వాల, సిద్ధిపేట, పోచంపల్లి, నారాయణపేట మొదలైన ప్రాంతాలు నేటికీ ప్రసిద్ధి. అలాగే పొందూరు ధోవతులు పుత్తూరు లుంగీలు అంటూ ఒక్కో ప్రాంతం ఒక్కో చేనేత వస్త్రం వల్ల ప్రసిద్ధిపొందాయి. ఇలా ప్రఖ్యాతి గాంచిన చేనేతరంగ వర్తమాన పరిస్థితిని చూస్తే చాలా బాధాకరంగా ఉంది. నేతకార్మికులు తమ శ్రమకు విలువలేక, కుటుంబం జరుగుబాటుకోసం కొందరు భవన నిర్మాణ కూలీలుగానో, ఇతర కూలీలుగానో వలసలు వెళుతున్నారు. మరికొందరు మాత్రం నేతపని తప్ప మరేపనీ చేయలేక అవస్థలుపడుతూ ప్రభుత్వ సబ్సిడీలకోసం, పథకాలకోసం కళ్లలో వత్తులువేసుకొని ఎదురుచూస్తున్నారు.

మంచుతెరల వంటి పలుచని వస్త్ర కళాఖండాలు సృష్టించి జగజ్జేగీయమానమైన కీర్తిని ఆర్జించిన నేతకార్మికుడు, తన ఇంటినే వృత్తి విద్యా నిలయంగా మార్చుకొని, పడుగుపేకలవలె తన జీవితాన్ని తీర్చిదిద్దుకొని ఈ దిగంబర సమాజాన్ని తాను నేసిన వస్త్రాలతో అలంకరించే మహోన్నతుడు. కాబట్టి నేటి ప్రభుత్వాలు చేనేతల ఘనమైన గత చరిత్రనంతా దృష్టిలో ఉంచుకొని చేనేత పరిశ్రమను చేనేత కళాకారులను గుర్తించి ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా ఉంది.


**సామాజిక అనుసంధాన వేదిక**
**ఫేస్‌బుక్‌లో యోజన మాసపత్రిక లభ్యమవుతోంది.**
ఈ పత్రిక విశేషాలు, వ్యాసాలు, వ్యాసకర్తల వివరాలు
**https://www.facebook.com/pages/Yojana-Journal/181785378644304?ref=hl**
ఫేస్‌బుక్ అడ్రస్‌లో చూడవచ్చును.


*33వ పేజీ తరువాయి...*

## సాంకేతిక విజ్ఞానం పౌర విధానాల ప్రభావశీలత : హరిత విప్లవం

పర్యవసానంగా ఎగుమతి రాయితీలతో వీటి ఎగుమతికి అనుమతించాల్సి రావడం మరో విరూపం. ఉదాహరణకు 2002లో నిల్వలు 82 మిలియన్ టన్నుల మేర పేరుకుపోయి, పాడైపోయే ప్రమాదం ఏర్పడటంతో జూన్ నెలలో ప్రభుత్వం ఇలా చేయాల్సి వచ్చింది (ఇబిడ్). ఐదవది... ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO)లో వ్యవసాయంపై ఒప్పందానికి సంబంధించిన కట్టుబాట్లను దేశీయంగా ఆహార భద్రత కోసం ప్రభుత్వం చేపట్టిన విధానాలు ప్రభావితం చేశాయి. స్థూలంగా చెబితే–హరిత విప్లవానికి మద్దతుగా ప్రభుత్వం చేపట్టిన విధానాల వల్ల భారత్ నేడు అంతర్జాతీయ వాణిజ్యపరంగా తీసుకుంటున్న నిర్ణయాలు అతి స్వల్ప ప్రయోజనమిస్తున్నాయి లేదా ఏ ఫలితమూ లేనివిగా మిగిలిపోతున్నాయి.

**సారాంశం... కీలకాంశాలు**

భారత్‌ను 1960 దశకం మధ్యలో ఆహార సంక్షోభం చుట్టుముడుతుందన్న భయాందోళనలు నెలకొన్నాయి. ఆ దశలో హరిత విప్లవం పేరిట అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం తద్వారా అధిక దిగుబడి వంగడాల సాగుతో వ్యవసాయోత్పత్తిలో సుస్థిర ప్రగతి ఆ దుస్థితిని తప్పించింది. తదనంతరం పరిణామాల్లో ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకుంటూ పలు కొత్త విధానాలను ప్రవేశపెట్టి హరిత విప్లవ విజయాన్ని కొనసాగించేందుకు కృషి చేశాయి. అయితే, ముఖ్యంగా ప్రోత్సాహక విధానాలు సానుకూల ఫలితాలనేగాక వివిధ రూపాల్లో ఆర్థిక, పర్యావరణ దుష్ఫలితాలకూ దారితీశాయి. హరిత విప్లవ ప్రాముఖ్యం నేపథ్యంలో దేశంలో ఆయా సాంకేతిక–విధాన సమ్మేళన ఫలితాలను, పర్యవసానాలను కళ్లకు కట్టేందుకు ఈ పత్రం ప్రయత్నించింది. అధిక దిగుబడి వంగడాల సాగును ప్రోత్సహించి, ఆహారోత్పత్తిని పెంచేందుకు ఉద్దేశించిన విధానాలను ఆ లక్ష్యం సాధించిన తర్వాత కూడా వ్యవసాయ వర్గాల ఒత్తిడి, రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వాలు కొనసాగించాయి. వాటన్నిటినీ ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రమంగా వదిలించుకోవడం అవశ్యం. కనీసం మెల్లిమెల్లిగా సంస్కరిస్తూ, పూర్తిగా మాయంచేసే చర్యలు తీసుకోవడం అవసరం. అసలు వీటికి నిర్దేశిత కాలపరిమితి తర్వాత సమీక్ష, ముగింపు తదితర విధివిధానాలు లేకుండా ప్రవేశపెట్టడమే తొలి తప్పుగా భావించాల్సి ఉంటుంది. ఎప్పటికప్పుడు తలెత్తే సమస్యలకు తాత్కాలిక ఉపశమనంగా చర్యలు చేపట్టడమే తప్ప, దీర్ఘకాలిక పరిష్కారం గురించి యోచించకపోవడం ప్రస్తుత పరిస్థితులకు కారణమని ఇప్పుడందరికీ అర్థమైంది. ఈ వాస్తవాన్ని గుర్తించిన ప్రభుత్వాలు దశలవారీగా రాయితీ భూతం భారాన్ని దించుకునేందుకు ప్రయత్నిస్తుండటం శుభపరిణామం.

# విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు - ఓ అధ్యయనం

## పరిచయం

ప్రపంచంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ)ను విశేషంగా ఆకర్షిస్తున్న 15 అగ్రశ్రేణి దేశాల్లో భారత్ దాదాపు దశాబ్దంగా తన స్థానాన్ని నిలబెట్టుకుటోంది. ఈ క్రమంలో 2008లో తొలి పది దేశాల జాబితాలోకెక్కి ఒక దశలో ఎనిమిదో స్థానానికి దూసుకెళ్లింది కూడా. అదే సమయంలో దేశం వెలుపల పెట్టుబడులు పెడుతున్న అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థలలో 25వ స్థానం ఆక్రమించింది. అయితే, ఈ ఘనతతోపాటు ప్రస్తుతం "భారత్‌లో ఉత్పత్తి చేయండి" (మేక్ ఇన్ ఇండియా) నినాదంతో శక్తిమంతమైన ప్రచారం చేపట్టినా ఎఫ్‌డీఐ మీద ప్రాథమిక సందేహాలకు కూడా కచ్చితమైన సమాధానాలు ఇవ్వలేని స్థితిలో ఉన్నాం. అసలు ఎఫ్‌డీఐలు ఎక్కడినుంచి వస్తున్నాయి? ఎటు పోతున్నాయి? ఆతిథ్య ఆర్థిక వ్యవస్థ వృద్ధికి అవి ఏ మేరకు తోడ్పడుతున్నాయి? భారత్‌పై వాటి ప్రభావం ఏమిటి?... ఇత్యాది ప్రశ్నలకు పార్లమెంటులో ప్రతిస్పందనలే ఇందుకు నిదర్శనం. ఈ అంశంపై న్యూఢిల్లీలోని "అనువర్తిత ఆర్థిక పరిశోధన జాతీయ మండలి" నిర్వహించిన అధ్యయనం ఇటీవలే పూర్తయింది. ఇందులో భాగంగా 2009 జూలై 7 నుంచి 2014 ఫిబ్రవరి 21వరకు ప్రత్యేకించి ఎఫ్‌డీఐపై పార్లమెంటులో లేవనెత్తిన 1,210 ప్రశ్నలను సవివరంగా పరిశీలించింది. భారత్‌పై ఎఫ్‌డీఐల ప్రభావం, ఆతిథ్య ఆర్థిక వ్యవస్థకు అవి అందించిన తోడ్పాటుపై 322 ప్రశ్నలు వచ్చాయి. అయితే, సంబంధిత మంత్రిత్వ శాఖలు వీటిలో 40 శాతానికన్నా తక్కువ ప్రశ్నలకు మాత్రమే పూర్తిస్థాయిలో జవాబివ్వగలిగాయి. వీటితో పోలిస్తే, నిర్దేశిత రంగాల్లో ఎఫ్‌డీఐ విధివిధానాలు, ప్రభుత్వ చర్యల సంబంధిత అంశాలపై 1,039 ప్రశ్నలకుగాను ఏకంగా 81 శాతానికి పూర్తిస్థాయి సమాధానాలు ఇవ్వగలగడం గమనార్హం. అలాగే ఎఫ్‌డీఐ గణాంకాలపై ప్రశ్నలలో 58 శాతానికి పూర్తిస్థాయి జవాబులిచ్చాయి. దేశీయ పారిశ్రామిక రంగం, రంగాలవారీ అభివృద్ధిపై ప్రశ్నలు వేయటానికి పార్లమెంటు సభ్యులు ఎక్కువగా ఆసక్తి చూపారు. అయితే, ఈ రెండు అంశాలపై స్పందించడంలో మంత్రిత్వ శాఖలు చాలా ఇబ్బందిపడ్డాయని అధ్యయనంలో తేలింది. "దేశీయ పారిశ్రామిక రంగంపై ఎఫ్‌డీఐ ప్రభావానికి సంబంధించి కేంద్రంవద్ద సమాచారం అందుబాటులో లేదు" అన్నదే కాకుండా "నిర్దేశిత రంగాలకు ఎఫ్‌డీఐ తోడ్పాటుపై ఇంకా అధ్యయనం చేయలేద"న్నది కూడా సర్వసాధారణ సమాధానంగా వినిపించింది. దీంతోపాటు విదేశీ సంస్థలు భారత్‌లో ఎన్ని ఉద్యోగాలు కల్పించాయి లేదా కల్పించబోతున్నాయి? అనే అంశంపై ఎదురైన ప్రశ్నల్లో సగానికిపైగా ప్రశ్నలకు జవాబివ్వడంలో మంత్రిత్వ శాఖలు తడబడ్డాయి. ఈ సందర్భంలోనూ "ప్రభుత్వం దీనిపై ఎలాంటి సమాచారం నిర్వహించడంలేద"న్నదే సర్వసాధారణ సమాధానం. ఇక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎఫ్‌డీఐ నిష్పత్తి లేదా విదేశీ సంస్థల పెట్టుబడులు– నిర్దేశిత రంగాల్లో వాటి విపణి వాటాపైనా ప్రశ్నలకు "సమాచారం నిర్వహించడం లేద"న్న కారణంతోనే మంత్రిత్వ శాఖలు జవాబివ్వలేకపోయాయి.

### భారత్ ఎఫ్‌డీఐ సమాచారంలో ఫలితాలపైనే దృష్టి

దేశంలో ఎఫ్‌డీఐ పరిణామాలకన్నా, ఫలితాలపైనే గణాంక సేకరణ వ్యవస్థ దృష్టి సారించిన కారణంగానే మంత్రిత్వ శాఖలు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోయాయి. జాతీయ స్థాయిలో ఎఫ్‌డీఐల కృషిపై

**ప్రమీలా నజారెత్,** పరిశోధకురాలు, యూనివర్సిటీ ఆఫ్ ఢిల్లీ
**శ్రేష్ఠి ఆనంద్,** పరిశోధకుడు, కారక్ సంస్థ

1991 నుంచి ఫలితాలు రాబట్టే దిశగానే తప్ప, క్రమపద్ధతిలో ఎఫ్‌డీఐల ప్రగతిశీలతను పరిశీలించి, ఫలితాలను ద్విగుణీకృతం చేయడంమీద దృష్టి పెట్టలేదు. ఎఫ్‌డీఐల ఫలితాలకే ప్రాధాన్యం అన్న వాస్తవాన్ని మన గణాంక వ్యవస్థ ప్రతిబింబిస్తోంది. దేశంలోకి ఏ మేరకు సొమ్ము ఎఫ్‌డీఐ రూపంలో వచ్చింది (ఎఫ్‌డీఐ ఫలితం) అన్న విషయాన్ని చెప్పడం మీద మాత్రమే కేంద్ర స్థాయిలో భారతీయ రిజర్వు బ్యాంకు, పారిశ్రామిక విధానం-ప్రోత్సాహక విభాగం దృష్టి పెడుతున్నాయి. అదేవిధంగా రాష్ట్రాల స్థాయిలో ఎన్ని విదేశీ పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చాయి... వాటిలో ఎన్ని ఆమోదం పొందాయి... ఎన్ని వాస్తవరూపం దాల్చాయి అన్న వివరాలను మాత్రమే పరిశ్రమల శాఖ, పెట్టుబడుల ప్రోత్సాహక సంస్థలు ప్రాథమికంగా నివేదిస్తాయి. ఒక్క మాటలో చెబితే... దేశంలోకి వచ్చే పెట్టుబడుల పరిమాణాన్ని లెక్కగట్టడంలో భారత ఎఫ్‌డీఐ గణాంక వ్యవస్థ చాలా పటిష్ఠమైనది. భారత్‌లో పెట్టుబడులు పెట్టే విదేశీ సంస్థలు అనుసరించాల్సిన ప్రమాణాలు విస్తృతమైనవి కావడంవల్ల ఆ వివరాలను అవి కూలంకషంగా తెలియజేయాల్సి ఉండటమే ఇందుకు వీలు కల్పిస్తోంది. ఏదిఏమైనా విదేశీ పెట్టుబడిదారులు ఎంత ఉత్పత్తి, ఉపాధి, విక్రయాలు, పరిశోధన-అభివృద్ధి, వాణిజ్య పరిమాణం సాధించగలరు లేదా ఇతర విలువను ఏ మేరకు జోడించగలరు? (ఎఫ్‌డీఐ పరిణామం) తదితరాలపై అటు కేంద్ర, ఇటు రాష్ట్రాల ఎఫ్‌డీఐ గణాంక వ్యవస్థలు ఇప్పటికీ చెప్పలేకపోతున్నాయి. ఎఫ్‌డీఐ సొమ్ము తరలివచ్చాక, వాటితో చేపట్టిన ప్రాజెక్టులు పని ప్రారంభించాక మాత్రమే వివరించ గలుగుతాయి.

### దేశంలో స్పష్టతలేని ఎఫ్‌డీఐ

దేశంలో విదేశీ నిధులు ఎక్కడ పెట్టుబడిగా ప్రవహిస్తున్నాయన్న ప్రాథమిక అంశాన్ని కూడా మనం చెప్పలేని స్థితిలో ఉన్నాం. రాష్ట్రాలు లేదా జిల్లాల్లో పెట్టుబడులు కేంద్రీకృతమవుతున్న భౌగోళిక సమాచారాన్ని కేంద్రం నివేదించలేదు. పెట్టుబడుల ప్రవాహాన్ని పర్యవేక్షించే రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలు ఆ విషయాన్ని మాత్రమే స్పష్టంగా చెప్పగలవు. కాబట్టే దేశంలోకి వస్తున్న, వెలుపలికి వెళుతున్న ఎఫ్‌డీఐలపైన మాత్రమే పార్లమెంటులో ఎంపీలు వేసే ప్రశ్నల్లో 75 శాతానికి మంత్రిత్వ శాఖలు పూర్తిస్థాయిలో జవాబివ్వగలుగుతున్నాయి. అయితే, రాష్ట్రాలకు సంబంధించి అవి ఇచ్చే గణంకాలు ఆధారపడదగినవి కాకపోవడం గమనార్హం. ఇక సమాధానాల్లో తరచూ వినిపించేది "దేశంలోని రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలకు అందిన సమాచారం ప్రకారం ఈ వివరాలిస్తున్నాం. రాష్ట్రాలవారీ పెట్టుబడుల ప్రవాహం వివరాలతో ఇవి సరిపోలవు. ఎందుకంటే... కంపెనీలు ఒక రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేసుకుని, ఇతర రాష్ట్రాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుండవచ్చు. అలాగే ఓ రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం పరిధిలో ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ రాష్ట్రాలు ఉండటం ఇందుకు కారణం.

రిజర్వు బ్యాంకుకు 17 ప్రాంతీయ కార్యాలయాలు మాత్రమే ఉన్నాయి. కానీ, దేశంలోని 36 రాష్ట్ర, కేంద్రపాలిత, రాజధాని ప్రాంతాల ఎఫ్‌డీఐల వివరాలను ఇవి క్రోడీకరించాల్సి ఉంటుంది. దీంతో వీటిలో 10 కార్యాలయాలు 2 నుంచి 4 రాష్ట్రాల వంతున ఎఫ్‌డీఐలను పర్యవేక్షిస్తుంటాయి. ఇక ఢిల్లీ కార్యాలయానికి గణాంకాల విషయంలో ప్రత్యేక సమస్య ఉంది. జాతీయ రాజధాని ప్రాంతం (ఢిల్లీ, గుర్‌గావ్, నోయిడా)లోకి వచ్చే మొత్తం పెట్టుబడులను కలిపి ఈ కార్యాలయం నివేదిస్తుంది. ఈ మూడు ప్రాంతాల్లో గుర్‌గాంవ్ హర్యానా రాష్ట్ర పరిధిలోనిది కాగా, నోయిడా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కిందకు వస్తుంది. అందువల్ల దేశంలోకి వచ్చే ఎఫ్‌డీఐలను ఎక్కువగా దక్కించుకునేవాటిలో రెండో స్థానంలో నిలిచే ఈ మూడు ప్రాంతాలకు పెట్టుబడుల ప్రవాహంపై కచ్చితమైన సమాచారం లభించదు. అలాగే హర్యానా లేదా ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు వచ్చే పెట్టుబడుల సంగతీ ఇదమిత్థంగా తెలుసుకోలేం. ఈ రెండు రాష్ట్రాలోని ఇతర ప్రాంతాలకు వచ్చే పెట్టుబడులను చండీగఢ్, కాన్పూర్‌లలోని రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయాలు పర్యవేక్షిస్తుండటమే ఇందుకు కారణం.

చివరకు రిజర్వు బ్యాంకు కార్యాలయాలున్న రాష్ట్రాలు (కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, గోవా, రాజస్థాన్, ఒడిషా) కూడా తమ పరిధిలో ఎఫ్‌డీఐలు ఎక్కడెక్కడున్నదీ కచ్చితంగా చెప్పలేవు. ఆయా రాష్ట్రాల పరిధిలో జిల్లాలవారీ వివరాల నివేదన అన్నది దేశంలో నేటికీ అమలు కాకపోవడమే ఇందుకు కారణం. ఇక మన గణాంక సేకరణ వ్యవస్థ కార్పొరేట్ సంస్థల ప్రధాన కార్యాలయం లేదా కార్యస్థానం నుంచి ప్రవహించే ఎఫ్‌డీఐలను మాత్రమే గ్రహించి నివేదించగలదు ఆ సంస్థల శాఖలవారీ వాస్తవ పెట్టుబడుల గురించి చెప్పజాలదు. ఉదాహరణకు కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులో ప్రధాన కార్యాలయంగల సంస్థ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు బెంగళూరులో ఏ మేరకు ఉన్నదీ వివరించగలదు. కానీ, అదే రాష్ట్రంలోని మంగళూరు లేదా పక్క రాష్ట్రమైన తమిళనాడులో దాని శాఖలలో పెట్టుబడుల పరిమాణాన్ని వెల్లడించజాలదు. అంతేగాకుండా గడచిన పద్నాలుగేళ్లలో వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐల భౌగోళిక గమ్యం గురించి మనకు తెలియదు.

ఎఫ్‌డీఐల అంతిమ గమ్యం జాడను పసిగట్టలేకపోతే ఆ పెట్టుబడుల వల్ల ఒనగూరిన ఫలితాలేమిటో మనం ఎన్నటికీ అంచనా వేయలేమని ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఎఫ్‌డీఐ గణంకాల మెరుగుదిశగా చేపట్టిన అధ్యయనంలో భాగంగా భారత ఎఫ్‌డీఐ నిపుణులతోపాటు కేంద్ర, రాష్ట్రాల సీనియర్ ప్రభుత్వాధికారులను ఎన్‌సీఏఈఆర్ గడచిన కొన్ని నెలలుగా సంప్రదించింది. వారిలో దాదాపు 50 మంది

ముక్తకంఠంతో లేవనెత్తిన ప్రధాన సమస్య ఇదే. జిల్లాస్థాయి రాశి విభజన తెలిస్తే తప్ప మొత్తం ప్రవాహ గణాంకాలను దానితో సరిపోల్చి క్షేత్రస్థాయిన స్థానికంగా ఆర్థిక, మానవ, ఆదాయాభివృద్ధి తదితరాలలో ఎఫ్‌డీఐ ఫలితాల విశ్లేషణ సాధ్యంకాదని వారు స్పష్టం చేశారు. భారత్‌లో ఎఫ్‌డీఐకి సంబంధించి ఉపాధి, ఆర్థికాభివృద్ధి, పేదరికంపై ఎదురయ్యే మూడు ప్రధాన రాజకీయ, ఉమ్మడి ప్రశ్నలకు జిల్లాస్థాయి వివరాలుంటేనే ఎఫ్‌డీఐవల్ల లభించిన ఫలితాన్ని పూర్తిస్థాయిలో అర్థం చేసుకోగలం. అసలు మన గణాంక సమాచారం ఎఫ్‌డీఐల రాక గురించి చెప్పగల స్థితి లేదు. భారత్‌లోకి పెట్టుబడులను ప్రవహింపజేసిన దేశం జాడను తెలుసుకునే వనరులను మనమిప్పటికీ అభివృద్ధి చేసుకోలేదు. మన దేశంలో కనిపించే విదేశీ కంపెనీలలో చాలావరకు అమెరికా, జపాన్‌తోపాటు ఐరోపా దేశాలకు చెందినవే. కానీ, 2000 ఏప్రిల్ నుంచి నమోదైన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో 51 శాతం ఆ దేశాల నుంచి కాకుండా మారిషస్, సింగపూర్, సైప్రస్ వంటి పన్ను స్వర్గాలనదగిన దేశాలనుంచి వచ్చినట్లు మన ఎఫ్‌డీఐ గణాంకాలు పేర్కొంటుండటం గమనార్హం.

**పెట్టుబడుల నాణ్యతపైనా స్పష్టత శూన్యం**

దేశంలోకి వచ్చే ఎఫ్‌డీఐల అభివృద్ధిపరమైన నాణ్యతను సవ్యంగా అంచనా వేయడం కూడా కష్టమే. భారత్‌లో ఎఫ్‌డీఐలను రంగాలవారీగా విభజించి నివేదించే విధానమే ఇందుకు కారణం. ఎఫ్‌డీఐ ప్రవాహంపై గణంకాలను నివేదించాల్సిన డీఐపీపీ భారత పరిశ్రమల చట్టం–1951 నుంచి ఈ విధానాన్ని స్వీకరించింది. భారత జాతీయ పారిశ్రామిక వర్గీకరణ వ్యవస్థ, ఐక్యరాజ్యసమితి ప్రామాణిక పారిశ్రామిక వర్గీకరణ వ్యవస్థల ప్రాతిపదికలకు అనుగుణంగా ఓ రెండంకెల వర్గీకరణలలో సగాన్ని మాత్రమే ఈ విధానంలో ఉపయోగించుకుంటుంది. భారత వాణిజ్య గణాంకాల్లో ఎనిమిదంకెల సమగ్ర వివరణాత్మక విధానం ఉండగా, డీఐపీపీ మూడంకెల వర్గీకరణను మాత్రమే అందిస్తోంది. ఫలితంగా ఎఫ్‌డీఐ కార్యకలాపాల స్వభావం, ఉత్పాదకత గురించి మనం కచ్చితంగా చెప్పలేని పరిస్థితిలో ఉన్నాం. ఎందుకంటే – ఎఫ్‌డీఐలలో అంతర్జాతీయంగా పరిశీలించే రంగాలవారీ సునిశిత వర్గీకరణను అనుసరించడం లేదు. అంతేగాక భారత వాణిజ్య గణంకాల దృష్టికోణాన్నీ స్వీకరించడంలేదు. ఉదాహరణకు... డీఐపీపీ వర్గీకరణ విధానం "కంప్యూటర్ హార్డ్‌వేర్–సాఫ్ట్‌వేర్"లను ఒకే వర్గంగా పరిగణిస్తుంది. అయితే, వీటిలో మొదటిది ఉత్పాదక వర్గంలోకి వస్తే రెండోది సేవల వర్గంలోకి చేరుతుంది. అదేవిధంగా "టెలి కమ్యూనికేషన్స్"లో పరికరాల ఉత్పాదన, సమాచార–ఆర్థిక సేవలు వేర్వేరు కార్యకలాపాలైనప్పటికీ వాటన్నిటికీ డీఐపీపీ ఒకే వర్గంగా పరిగణిస్తుంది.

అంతేకాకుండా డీఐపీపీ రంగాలవారీ వర్గీకరణ విధానం ఇప్పుడు పేర్కొన్న మూడు విధానాలలో దేనితోనూ ఏకీభవించదు. దీనివల్ల లోతైన విశ్లేషణకు, అంతర్జాతీయంగా సరిపోల్చటానికి వీలుగా సదరు గణాంక సమాచారాన్ని వర్గీకరించడం కోసం ప్రభుత్వాధికారులు, ఎఫ్‌డీఐ పరిశోధకులు నెలలపాటు... కొన్ని సందర్భాల్లో ఏళ్ల తరబడి శ్రమించాల్సి వస్తోంది. ఫలితంగా భారత్‌లో ఎఫ్‌డీఐల పరిమాణం, శ్రేణి, నాణ్యత, ప్రభావ అధ్యయనాలను ఇది పరిమిత స్థాయికి కుదించేస్తున్నదని ఎన్‌సీఏఈఆర్ తన అధ్యయనంలో భాగంగా ప్రశ్నించిన ఎఫ్‌డీఐ నిపుణులు, విధాన రూపకర్తలు స్పష్టం చేశారు.

**విదేశీ పెట్టుబడిదారుల కార్యకలాపాల సమాచారం లేదు**

ఇంతకుముందు పేర్కొన్నట్లు అటు కేంద్రం, ఇటు రాష్ట్రాల ఎఫ్‌డీఐ గణాంక వ్యవస్థలు ఎఫ్‌డీఐ ఫలితాలపై నివేదించలేని పరిస్థితిలో ఉన్నాయి. దీనివల్ల ఎఫ్‌డీఐపై క్షేత్రస్థాయి వాస్తవాలను కనుగొనడం అసాధ్యమవుతోంది. అంటే... ఆతిథ్య ఆర్థిక వ్యవస్థ ప్రగతికి, ప్రపంచంతో పోటీపడగల సామర్థ్యం మెరుగుదలకు ఎఫ్‌డీఐ ఏ మేరకు తోడ్పడుతున్నదో కచ్చితంగా నిర్ధారించడం వీలుకావడం లేదు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిదారుల కార్యకలాపాలపై సమగ్ర సమాచారాన్ని సేకరించకపోవడమే ఇందుకు కారణం. ఈ దిశగా విదేశీ ఆస్తులు–అప్పుల వార్షిక లెక్కలపై అధ్యయనం కింద రిజర్వు బ్యాంకు 2011లో ఓ కీలక అడుగేసింది. దేశంలో ఎన్ని ఎఫ్‌డీఐ సంస్థలున్నాయి, వాటి విక్రయాలు, ఉపాధి కల్పన, ఎగుమతి–దిగుమతులు తదితరాలపై వార్షిక అంచనాలు తీసేందుకు ప్రయత్నించింది. అయితే, ప్రపంచంలో ఇప్పటికే భారీస్థాయిలో ఎఫ్‌డీఐలకు ఆతిథ్యమిస్తున్న ఆర్థిక వ్యవస్థలు ఓ దినచర్యలా రూపొందించే "విదేశీ అనుబంధ గణాంకాల"లో రిజర్వు బ్యాంకు అంచనాలు ఒక ఉపాంగంలాంటివి మాత్రమే. కాగా, ఐరోపా సమాఖ్య–విదేశీ అనుబంధ గణాంకాల ఓఈసీడీ బీడీ4 ప్రమాణాలను ఐరోపా సమాఖ్య, ఆర్థిక సహకార, అభివృద్ధి సంస్థలో సభ్యత్వంగల దేశాలు అనుసరిస్తున్నాయి. అయితే, సేవారంగంలో అంతర్జాతీయ వాణిజ్య గణాంకాల కరదీపిక ప్రమాణాలను అందుకోవడానికి రిజర్వు బ్యాంకు ప్రయత్నిస్తోంది. తద్వారా వాణిజ్యంపై అంతర్జాతీయ లావాదేవీలలో భారత్ స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు అవసరమైన గణాంక సామర్థ్యం సముపార్జించుకోగలమని భావిస్తోంది.

ప్రపంచంలోని ప్రధాన ఎఫ్‌డీఐల ఆతిథ్య ఆర్థిక వ్యవస్థలు ఇప్పుడు ఎఫ్‌డీఐ కార్యకలాపాలను బాహాటంగానే అంచనా వేస్తున్నాయి. ఈ రకమైన విదేశీ భాగస్వామ్యంతో తాము ఏ మేరకు లబ్ధిపొందిందీ అర్థం చేసుకునేందుకు ఈ పద్ధతి తోడ్పడుతోంది. ఇంతకుముందు పేర్కొన్నట్లు... విదేశీ నియంత్రణలోని కంపెనీలు తమ పరిధిలో కొనసాగిస్తున్న కార్యకలాపాలపై వివరాలను బహిరంగ పరచటం ఐరోపా

సమాఖ్య, ఆర్థిక సహకార–అభివృద్ధి సంస్థ సభ్యదేశాలకు ఇప్పుడు తప్పనిసరి. అమెరికా కూడా తమ దేశం లోపల, వెలుపల విదేశీ పెట్టుబడిదారుల కార్యకలాపాలపై త్రైమాసిక, వార్షిక, పంచవార్షిక నివేదికలను ప్రచురిస్తోంది. ఈ రెండు ఉదాహరణలలోనూ అనుసరిస్తున్న అభీష్ట ప్రమాణాల్లో విదేశీ పెట్టుబడిదారుల అంతర్గత–బహిర్గత ఉపాధి, ఉత్పాదకత, విక్రయాలు, జోడిరచిన విలువ, పరిశోధన–అభివృద్ధిపై వ్యయం, ఎగుమతులు–దిగుమతులు వంటివన్నీ అంతర్భాగంగా ఉంటాయి. అమెరికాలో "ది యునైటెడ్ స్టేట్స్ బ్యూరో ఆఫ్ ఎకనమిక్ ఎనాలిసిస్" సంస్థ ఎఫ్‌డీఐ గణాంకాల సేకరణలో ఈ అభీష్ట ప్రమాణాలనే అనుసరిస్తుంది. అంతేకాకుండా ఈ సమాచారాన్ని అగ్రశ్రేణి ఎఫ్‌డీఐ పరిశోధకులు వినియోగించుకునేలా ప్రోత్సహిస్తోంది. ఆ మేరకు సూక్ష్మస్థాయిలో ఎఫ్‌డీఐ ప్రభావాన్ని అధ్యయనం చేసి, తన వెబ్‌సైట్‌లో ఫలితాలను ప్రకటించుకునేందుకూ అనుమతిస్తోంది. ఇక బ్రిటన్ ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి, ఎఫ్‌డీఐలద్వారా దేశ ఆర్థిక వ్యవస్థకు చేకూరుతున్న ప్రయోజనాన్ని అధ్యయనం చేసి, ఏటా పార్లమెంటుకు నివేదించే బాధ్యతను పరిశ్రమల మంత్రిత్వ శాఖకు అప్పగించింది.

**పరిణామాల నుంచి ఫలితాలవైపు పయనం**

ఇప్పుడు అంతా స్పష్టమైంది కాబట్టి, మనం అత్యవసరంగా చేయాల్సిన పని– మన ఎఫ్‌డీఐ గణాంక వ్యవస్థ స్థాయిని మెరుగుపరచుకోవడం. ఇందుకోసం ఎఫ్‌డీఐ గణాంకాలు సేకరించి, నివేదించే తీరులో తక్షణం అతి సాధారణ మార్పుచేర్పులు చేసుకుంటే సరిపోతుంది. ముమ్ముందుగా ఎఫ్‌డీఐల రాకను లెక్కగట్టడం కోసం ఒక్క రిజర్వు బ్యాంకు ప్రాంతీయ కార్యాలయం మీదనే ఆధారపడకుండా జిల్లాలు, రాష్ట్రాల నుంచి సమాచారం రాబట్టుకోవడం ప్రారంభించాలి. ఇదేమీ పెద్ద కష్టసాధ్యమైన కార్యం కాదు. సంబంధిత సమాచారం చాలావరకూ రిజర్వు బ్యాంకువద్ద లభిస్తుంది. ఎలాగంటే విదేశీ సంస్థలు భారత్‌లోని ఏ రాష్ట్రంలో, ఏ జిల్లాలో, ఎంతమేరకు పెట్టుబడులు పెడుతున్నదీ "విదేశీ సహకారం–సాధారణ అనుమతి మార్గం" (ఫారిన్ కొలాబరేషన్–జనరల్ పర్మిషన్ రూట్) పత్రం ద్వారా తెలియజేయాల్సి ఉంటుంది. కాబట్టి ఆ వివరాలు రిజర్వు బ్యాంకువద్ద ఉంటాయి. కాకపోతే ఇప్పుడు చేయాల్సిందల్లా ఈ పత్రాలను ఇకపై ఆన్‌లైన్‌లో సమర్పించేలా విధానాన్ని మారిస్తే, ఎఫ్‌డీఐ గణాంక సేకరణ వ్యవస్థను మరింత సరళీకృతం చేసుకోవచ్చు.

ఎఫ్‌డీఐ కార్యకలాపాల సమాచారాన్ని "విదేశీ అనుబంధ గణంకాలు"గానూ వ్యవహరిస్తారు. ఈ గణాంకాలను క్రమానుగతంగా సేకరించడం, నివేదించడాన్ని తక్షణం ప్రారంభించడం కూడా మనకు కీలకమే. రిజర్వు బ్యాంకు ప్రకటించే "విదేశీ ఆస్తులు–అప్పుల గణన వార్షిక అధ్యయనం" ఆధారంగా దీన్ని రూపొందించుకోవడం ఒక మార్గం. ఇందుకోసం అంతర్జాతీయ అభీష్ట ప్రమాణాలకు అనుగుణంగా ఆయా సంస్థలు సాగిస్తున్న కార్యకలాపాల గణాంకాలను మనతో పంచుకోవాల్సిందిగా కోరాలి. దేశంలోని ప్రతి స్వదేశీ, విదేశీ సంస్థకూ ఎలక్ట్రానిక్ విధానంలో ఒక విశిష్ట గుర్తింపు సంఖ్యను సృష్టించుకోవడం మరో మార్గం. ఇలా చేయడంవల్ల కేంద్ర గణాంక సంస్థవద్దగల విస్తృత "వార్షిక పారిశ్రామిక అధ్యయన" సమాచారంతోపాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల సమాచార నిధి నుంచి పరిశ్రమల కార్యకలాపాల వివరాలన్నీ అందుబాటులోకి వస్తాయి. తద్వారా ఆయా పరిశ్రమలకు సంబంధించి ఉపాధి, విక్రయాలు, ఉత్పాదకత, పన్నులు, వాణిజ్యం వంటి అన్ని అంశాల సమాహారమైన సమాచారం లభిస్తుంది. ఎఫ్‌సీ–జీపీఆర్ పత్రంలోని సమాచారం ఆధారంగానూ ఈ వివరాలు తీసుకోవడం సాధ్యమే. కాకపోతే సంబంధిత సంస్థల సమాచార గోప్యతకు భద్రత కల్పించడం తప్పనిసరి. అదే సమయంలో ఎఫ్‌డీఐల రంగాలవారీ వర్గీకరణను నడుస్తున్న పరిశ్రమతో మాత్రమే కాకుండా వాణిజ్యం – నియమాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడం కూడా ముఖ్యమే. ఎఫ్‌డీఐ, వాణిజ్యం ఒకదానికొకటి అనుసంధానమవుతున్న పరిస్థితులలో మన దేశంలో ఆ రెండింటిపైనా ఉమ్మడి అధ్యయనం తప్పనిసరి. అలాగే విదేశాల్లో భారత పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) వృద్ధిపైనా సమాచార సేకరణను సమూలంగా మెరుగుపరచుకోవడం అత్యవసరం.

**ఉపసంహారం**

చివరగా పేర్కొంటున్నా అత్యంత ప్రాముఖ్యం ఉన్న అంశం... మన గణాంక వ్యవస్థను అర్థవంతంగా విస్తరించుకోవడం, వనరులు కల్పించుకోవడం. మనకిప్పుడు ఉన్నదల్లా ఎఫ్‌డీఐ సమాచారాన్ని సేకరించి, విశ్లేషించే బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఓ పిడికెడు మంది రిజర్వు బ్యాంకు, డీఐపీపీ అధికారుల బలగం మాత్రమే. దీనితో పోల్చుకుంటే అమెరికా గణాంక సేకరణ విభాగంలో పూర్తికాలపు నిపుణులు 66 మంది ఉన్నారు. వీరిలో ఓ పదిమంది అమెరికాలోకి వచ్చిన ఎఫ్‌డీఐలు తిరిగి వాటి మూల దేశాలకే వెళ్తున్నాయా అన్నది నిశితంగా పరిశీలించడం కోసం మాత్రమే నియమితులైనవారు కావడం విశేషం. ఎఫ్‌డీఐల రాకపోకలు, విదేశీ అనుబంధ గణాంకాలకు సంబంధించి తనదైన ఒక నైపుణ్య గణాంక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవడం భారత్‌కు చాలా ముఖ్యం. ఇది వాణిజ్య గణాంకాల సేకరణ కోసం 400 మందికిపైగా పనిచేస్తున్న "వాణిజ్య నిఘా–గణాంక సంచాలక జనరల్" వ్యవస్థ తరహాలో ఉండాలి. ప్రపంచంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అగ్రశ్రేణి ఆతిథ్య ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉన్న మన దేశం అగ్రశ్రేణి సమాచార సేకరణ–పరిశోధన సంస్థను కలిగి ఉండటమన్నదీ ఒక ఆవశ్యకత. అలాంటి వ్యవస్థ ఒకటి ఉన్నప్పుడు మాత్రమే దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి ఎఫ్‌డీఐలు ఏ విధంగా దోహదపడుతున్నాయో పార్లమెంటులో ఎంపీలకు వివరించడం సాధ్యం. ■

# బకింగ్ హాం కాలువకు మహర్దశ




బకింగ్ హాం కాలువ...

బ్రిటీష్‌పాలనలో ఒకవెలుగు వెలిగి స్వతంత్ర భారతావనిలో కూడా 30 సంవత్సరాలపాటు తిరుగులేని జలరవాణా వ్యవస్థకు ఆధారమైంది. సుమారు ఏడు దశాబ్దాలపాటు అంటే 1839 నుండి 1975 వరకు కాకినాడ నుండి చెన్నై (నాటి మద్రాసు) వరకు విస్తరించి ఉన్న బకింగ్‌హాంకాలువ జల రవాణాకు పెట్టింది పేరు కాలక్రమేణా తన ప్రాభవాన్ని కోల్పోయింది. రైలు, రోడ్డు మార్గాల పురోగతి కారణ:గా జలరవాణా మందగించడంతో బకింగ్ హాం కాల్వను దాదాపుగా మర్చిపోయారు. అప్పుడప్పుడు ఎన్నికల సమయంలో మాత్రం ఈ కాల్వ పునరుద్దరణ విషయం చర్చకు వచ్చేది. సుమారు 5వేల కోట్ల రూపాయల వ్యయంతో ఈ కాల్వను వినియోగంలోకి తెస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ఇటీవల విజయవాడలో జరిగిన ఉన్నతాధికారుల సమావేశంలో విషయాన్ని ప్రస్తావించారు. అటు కేంద్రం ఇటురాష్ట్రాలలో ప్రభుత్వాల మార్పిడి నేపథ్యంలో కాకినాడ ఓడరేవును బాగా విస్తరించనున్నారు. ఈ కారణంగా బకింగ్‌హాం కాల్వను అభివృద్ధిపరచ్చటం అనివార్యం. కేంద్రంలోను, రాష్ట్రంలోను పాలనలో ఉన్న కాంగ్రెస్ ఏనాడు ఈ కాల్వ అభివృద్ధి విషయంలో శ్రద్ధచూపలేదు. అయితే 2013లో కేంద్ర జలవనరుల శాఖ ఒక నివేదికను రూపొందించింది. ఈ నివేదిక ప్రకారం బంకింగ్‌హాం కాల్వ సమగ్రాభివృద్ధికి 2523కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనావేశారు.

**నాటి నుంచి నేటి దాకా...**

బ్రిటీష్ పరిపాలనలో డ్యూక్ ఆధిపత్యం కొనసాగుతున్న తరుణంలో తమిళనాడులో కరువు ఏర్పడింది. కాకినాడ ఓడరేవు ప్రాంతం నుంచి చెన్నైకి సరుకులను తక్కువ వ్యయంతో తరలించే నిమిత్తం బకింగ్‌హాం కాలువను అభివృద్ధి పరిచారు. గోదావరి, కృష్ణా నదులతోపాటు గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల తీరప్రాంతాల వెంబడి ఈ కాలువను ఏర్పాటు చేశారు. కొంతభాగం సాగునీటితోను, మరికొంత సముద్రం పోటు ద్వారా లభించే నీటితోను కాలువలో నిరంతరం నీరుపారేలా లాకులను నిర్మించి కాలువను ఏర్పాటు చేశారు. 1950 ప్రాంతంలో జల రవాణా తగ్గినప్పటికీ 1975 వరకూ బకింగ్‌హాం కెనాల్‌లో పడవల, స్టీమర్ల రాకపోకలు కొనసాగాయి.

అయితే ఆ తర్వాత నుంచి కాలువల నిర్వహణకు ప్రభుత్వం ఎటువంటి నిధులు విడుదల చేయకపోవడంతో కాలువలు పూడికతో నిండి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలుప్రాంతాల్లో ఈ

**పుట్టా సోమన్న చౌదరి,** ఫ్రీలాన్సర్. సెల్ : 9440339682. e-mail : somaraju_putta@yahoo.co.in

కాలువ ఆక్రమణలకు గురికాగా, మరికొన్ని ప్రాంతాల్లో కాలువను పూడ్చి సముద్రం తీరానికి రోడ్లను నిర్మించారు. దీనితో బకింగ్‌హాం కెనాల్ ఉనికిని కోల్పోయింది. ఇలాంటి దశలో కేంద్ర ప్రభుత్వం ఈ మార్గాన్ని 4వ జలరవాణాగా గుర్తించి పునరుద్ధరించేందుకు నిర్ణయించింది. దీనితో ప్రస్తుతం రాష్ట్రంలో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఈ ప్రాజెక్టును కేంద్ర ఓడరేవులు, రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వశాఖకు బదలాయించాలని తీర్మానించారు. అదేవిధంగా ఈ కెనాల్ నిర్వహణ బాధ్యతను భారత అంతర్గత జలమార్గాల సంస్థ ఐడబ్ల్యుఎఐకి అప్పగించేందుకు రంగం సిద్ధం చేశారు. దీనివలన కాలువ ఆక్రమణలను త్వరితగతిని తొలగించవచ్చు.

**కాలువ అభివృద్ధి సర్వే**

ఇప్పటికే కాలువ అభివృద్ధికి పూర్తిస్థాయి సర్వేను నిర్వహించారు. రెండు దశల్లో సుమారు 2523 కోట్ల రూపాయలను ఖర్చు చేయవలసి ఉంటుందని నిర్ణయించారు. ఈ జలరవాణా కాకినాడ నుంచి రాజమండ్రి వరకూ కాకినాడ కెనాల్‌ద్వారా రాజమండ్రి నుండి విజయవాడ వరకూ ఏలూరు కెనాల్‌ద్వారా, విజయవాడ నుంచి పెదగంజాం వరకూ కమ్మమూరు కెనాల్ ద్వారా పెదగంజాల నుంచి చెన్నూ సెంట్రల్ స్టేషన్ వరకూ నార్త్ బకింగ్‌హాం కెనాల్ ద్వారా చెన్నై నుంచి యార్కాణం వరకూ సౌత్ బకింగ్‌హాం కెనాల్ ద్వారా, యార్కాణం నుంచి పాండిచ్చేరి వరకూ కలువెల్లి చెరువు ద్వారా కొనసాగుతుంది. మధ్యలో భద్రాచలం నుంచి రాజమండ్రికి గోదావరి నది, వజీరాబాద్ నుంచి విజయవాడ వరకూ కృష్ణానది నుంచి మరో రెండు మార్గాలు ఈ వ్యవస్థకు అనుసంధానం అవుతాయి. వీటివల్ల కాకినాడ నుంచే కాకుండా భద్రాచలం, వజీరాబాద్‌ల నుంచి కూడా పాండిచ్చేరి జల రవాణా సౌకర్యం ఏర్పడుతుంది. దీనితో మొత్తం 1095 కిలోమీటర్ల మేర జలరవాణాకు అవకాశం కలుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో 888 కిలోమీటర్లు, తమిళనాడులో 188 కిమీ, పాండిచ్చేరిలో 2 కిలోమీటర్లమేర ఈ మార్గం పనయనిస్తుంది. కృష్ణా గోదావరి నదుల్లో 365 రోజులూ నీరు నిల్వ ఉంటున్న కారణంగా జల రవాణాకు ఎటువంటి ఆటంకం ఉండదు.

అయితే, కాకినాడ నుంచి రాజమండ్రి వరకూ సుమారు 50 కిలోమీటర్ల మేర కనీసం రెండు మీటర్ల లోతు నీరు ఉండేలా కాలువలను నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ప్రాంతంలో 310 రోజులు మాత్రమే నీరు అందుబాటులో ఉంటుంది. ఇక విజయవాడ -సీతానగరం లాకుల వరకూ గల 113 కిలోమీటర్ల వరకూ గల కాలువకు ప్రకాశం బ్యారేజ్ నుంచి నీటిని అందిస్తారు. ఈ కాలువకు నాగార్జున సాగర్ ద్వారా నీటిని అందిస్తే జల రవాణాకు అడ్డంకులు ఉండవు. పెదగంజాం నుంచి చెన్నై సెంట్రల్ వరకూ గల 316 కిలోమీటర్ల నార్త్ బకింగ్‌హాంకాలువ చెన్నై నుంచి యార్కాణం వరకూ గల 110 కిలోమీటర్ల సౌత్ బకింగ్‌హాంకెనాల్ పూర్తిగా సముద్ర అలల నీటిపై ఆధారపడిఉంటుంది. పోటు ద్వారా సముద్రంలో నీరు గట్టుపైకి వస్తుంది. ఈ సమయంలో లాకుల విధానాన్ని వినియోగించుకోవడం ద్వారా ఆనీటిని సేకరిస్తారు. ఈ జల రవాణా ద్వారా బొగ్గు, బియ్యం, ఆహారధాన్యాలు, సిమెంట్, ఎరువులు, అటవీ ఉత్పత్తులు, ఉప్పు తదితర సరుకులు రవాణా చేసే అవకాశం ఉంది.

కాకినాడ కాలువ, ఏలూరు కాలువ, కమ్మమూరు కాలువలను 1.6 మీటర్ల లోతు 14మీటర్ల వెడల్పు ఉండేవిధంగా అభివృద్ధి పరచడం ద్వారా 100 టన్నుల సామర్థ్యంగల భారీజలాలు, పడవలు రాకపోకలు సాగించే అవకాశం ఉంటుంది. గోదావరి నది, కృష్ణానది, బకింగ్‌హాం నార్త్, సౌత్ కాలువలు, కలువెల్లి చెరువుల 1.8మీటర్ల లోతు, 32 మీటర్ల వెడల్పు ఉండటంతో 300 టన్నుల బార్జ్‌లు, పడవలు రాకపోకలు సాగించే అవకాశం ఉంది.

**భూసేకరణ చేయాల్సిన ప్రాంతాలు**

| | | |
|---|---|---|
| కాకినాడ కెనాల్ | : | 227 హెక్టార్లు |
| ఏలూరు కెనాల్ | : | 524 హెక్టార్లు |
| కమ్మమూరు కెనాల్ | : | 497 హెక్టార్లు |
| నార్త్ బకింగ్‌హాం కెనాల్ | : | 129 హెక్టార్లు |
| సౌత్ బకింగ్‌హాం కెనాల్ | : | 298 హెక్టార్లు |
| పాండిచ్చేరి కెనాల్ | : | 27 హెక్టార్లు |

**కాలువ ప్రయాణించే మార్గం**

| | |
|---|---|
| కాకినాడ కెనాల్ (కాకినాడ – రాజమండ్రి) | : 50 కిమీ |
| ఏలూరు కెనాల్ (రాజమండ్రి – విజయవాడ) | : 139 కిమీ |
| కృష్ణానది (వజీరాబాద్ – విజయవాడ) | : 157కిమీ |
| గోదావరి నది (భద్రాచలం – రాజమండ్రి) | : 171 కిమీ |
| కమ్మమూరు కెనాల్ (విజయవాడ – పెదగంజాం) | : 316 కిమీ |
| నార్త్ బకింగ్‌హాం కాలువ (పెదగంజాం – చెన్నై సెంట్రల్) | : 316కిమీ |
| సౌత్ బకింగ్‌హాం కెనాల్ చెన్నై – యార్కాణం) | : 110 కిమీ |
| కలువెల్లి ట్యాంక్ (యార్కాణం – పాండిచ్చేరి) | : 22 కిమీ |

నవ్యాంధ్రప్రదేశ్ భవిష్యత్తు దృష్ట్యా బకింగ్‌హాం కాలువ జల రవాణా అతి త్వరలో పూర్తి అవుతుందని ఆశిద్దాం.

# యక్షగానం - సాంకేతికత

యక్షగానం అంటే యక్షులచే ప్రదర్శింపబడే కళారూపం. వీటిని ఎక్కువగా జక్కు జాతివారే ప్రదర్శిస్తారు. ఈ యక్షశబ్దం జక్కగా మారిందని పరిశోధకుల అభిప్రాయం. కథను కమ్మగా, గమ్మత్తుగా నడపడం వారి ప్రత్యేకత. యక్షులు ఒక ప్రాచీన గంధర్వ తెగలకు చెందినట్లు, యక్షరాజోకరు భట్టిప్రోలు ప్రాంతమును పాలించినట్లు బౌద్ధుల నాటి ఆంధ్రచరిత్ర తెలుపుతుంది. ఈ యక్షులు బౌద్ధుల నాటికే ఒక ప్రసిద్ధజాతిగా రూపొందారని చెప్పవచ్చును. నృత్య సంగీతములు వారి ముఖ్యవృత్తి.

యక్షగానం ఒక కథాగానం. భారత భాగవతాది, పురాణ గాథల్లోని ఇతివృత్తాలను ఒక కథగా దేశీ చందస్సులో రచన చేయబడును, ఆ కథలోని అంశాలను గానం చేస్తే నర్తకి అన్ని పాత్రలను తానే అభినయిస్తూ నృత్యం చేస్తుంది. ఇది అతి ప్రాచీన రూపం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని హరికథా రూపం వంటిది. ఇదే కాలక్రమేణా నాటకరూపంలో అనేక పాత్రలు ప్రవేశపెట్టబడి ప్రదర్శన జరుపబడుతున్నది. ప్రతిపాత్రలో తనకు సంబంధించిన భాగం గానం చేస్తూ నృత్యచేస్తున్నది. కర్ణాటక రాష్ట్రంలో యక్షగానరూపం వేరుగా ఉంది. కథాగానాన్ని ప్రాచీన రూపంలో సూత్రదారుడు చేస్తారు. అతన్ని "భాగవత" అంటారు. అతడు గానం చేసినప్పుడు వివిధ పాత్రలు నృత్యమాడతాయి. ఆ నృత్యం భావమును తమ స్వంత వ్యాఖ్యానముతో ప్రేక్షకులకు ప్రబోధం చేస్తారు. ఈ కార్యక్రమం మరొక చోటలేదు. ఈ యక్షగానము ఆంధ్ర నుండి కర్ణాటక ప్రాంతానికి వెళ్ళినదా? లేక ఆ ప్రాంతాలలో గూడా యక్షజాతి వారు ఈ పద్ధతిని వృద్ధిలోనికి తెచ్చారా? చెప్పటం కష్టం. యక్షగాన చరిత్ర పరిశోధించిన వారికి ఒక విషయం బోధపడుతుంది. కన్నడ ప్రాంతంలో ఆ ప్రాచీన రూపం ఇంకా పూర్తిగా నిలిచి ఉంది. ఆంధ్రలో నృత్య నాటక రూపంగా అభివృద్ధి చెందింది. కర్ణాటక దేశంలో యక్షగానములోని పాటలను "ప్రసంగములని" పిలుస్తారు సుమురు నూరు ప్రసంగంల వరకు కన్నడ దేశంలో ప్రచారంలో ఉన్నవి.

నాగచంద్ర (12వ శతాబ్దం, రత్నాకరవర్ణ (16వ శతాబ్దం ) తమ రచనల్లో "యెక్కలగాన" అను నృత్యకేళిక గూర్చి వర్ణించియున్నారు. ఆ వర్ణనలు యక్షగాన రీతిని గూర్చినవిగా తెలియగలవు. ఈ యక్షగానము చేయువారినే కర్ణాటక దేశంలో "ఎక్కడగరు" అనియు తెలుగువారు "జక్కుల" వారనీ పిలుస్తారు. వీరు చేయు కథలోని గానఫణితికి యక్షగానమని పేరు పెట్టారు. అష్టకవి తన గ్రంథంలో యక్షగానము రగడ ఛందస్సులో రచన చేయబడుతుందనీ తెల్పినారు. కథాగమనం ముఖ్యంగా రగడ ఛందో రీతిలో జరుగుతుంది. అది వీరక రసప్రాధాన్యత కల్గి నట్టి కావ్యరతి, అదియే కన్నడ రీతిలోని "రగలె" ఈ రగలె" లేక "రగడ" ముఖ్యంగా వీర రసప్రదర్శనకు ఉపయోగించును గనుక ఇతర సన్నివేశాలల్లో రసభావ పోషణకు మరికొన్ని రీతులు ఉపయోగించబడినవి. అవియే ద్విపద, నృత్త, ఖండ' త్రిపుడ, వర్ధక్య, భామిని, అర్ధ చంద్ర, దవళ, ఏల, ఇటువంటివి. వీటిలో కొన్ని ఆంధ్రప్రదేశ్ రచనలందు, కొన్ని కర్ణాటక రచనలందు కలవు. యక్షగానం సామాన్యప్రజల కళలా ప్రారంభమై, పండితుల కళగా రూపొంది.నట్టి సంప్రదాయ విద్య. ప్రాచీన కాలంలో " ఉడిపి" నుండి "గోకర్ణము" మధ్య ప్రాంతాన్ని "నాగరఖండ" మని పిలిచేవారు. దానకే "మలేనుడు" అని మారుపేదు. ఆ ప్రాంతీయ ప్రజల సంస్కృత

**డా. వేముల త్రినాథరావు,** ఫ్రీలాన్సర్, సెల్ : 9391040081

వికాసముగా యక్షగానాన్ని పేర్కొన వచును. యక్షగాన కథలు భారత, భాగవతాదుల నుండి వివిధ ఘట్టాలు తీసుకొని రచన చేయబడి నట్టివి. వీరము, భయానకము వీరు ముఖ్యంగా పోషించునట్టి రసాలు, ఆ రసాభినయానికి అనువైన కథా భాగాలనే వీరు ఎక్కువగా తీసుకొని నర్తన మాడుదురు. వీర, భయానక రసోత్పత్తి ప్రాధాన్యత గల్గిన నర్తనములుగాని ఇవి ముఖ్యంగా శుద్ధ తాండవ నర్తనములు. లాస్యాంగానికి ఇందు అవకాశం అంతగాలేదు. ఉద్ధత. గంభీరత కల్గిన అంగ విన్యాసముల కల్గిన నర్తనను ఇందు ముఖ్యంగా గమనించవచ్చు. ఆరభటి. సాత్వితీ వృత్తులు ఈ కళారూపంలో చూడగలం.

యక్షగాన సంగీతంలో రాగాలు కర్ణాటక సంగీత బాణిలే అయినా వాటిని గానం చేయు రీతి, కంఠంలో ఆయా భావములను పలికించుటకు రాగమును, సంచారము చేయుపద్ధతి, పూర్తిగా దేశీయంగాను ఉండును కర్ణాటక యందు రాగములో స్వర ప్రస్తావమునకు ఎక్కువ విలువనివ్వగా, యక్షగానములందు ఆ రాగములో భావ వికాసమునకు ప్రాధాన్యత నిస్తూ, భావము వికసించుటకు అభినయించే సంచారులు ప్రదర్శించుటకు అనూకూలించు రీతిని గాన మాధుర్యమును వికసింపచేయుదురు. నాట్య సంగీత శాస్త్రజ్ఞులు అటు కచ్చేరి సంగీత బాణి వేరు, పాటకచ్చేరి సంగీత బాణీ వేరుగా చెప్పియున్నారు. కర్ణాటక గాత్ర సంగీతములో ఉపయోగించినన్ని రాగములు నాట్యంలో ఉపయోగించారు. కర్ణాటక దేశ యక్షగానములో రసపోషణకుగాను కొన్ని ప్రత్యేక వాద్యాలు"చండ" వంటివి ఉపయోగింతురు. ఈ యక్షగానం ప్రాచీన కాలంనుండిదక్షిణ కెనరా జిల్లాలో విశేష ప్రచుర్యంలో ఉంది. ఈ సంగీత బాణి ఆలయపూజా విధానములందు సంగీతంలో కనబడును. వివాహాది వేడుకల్లో పాడేపాటలు, మంగళహారతులు, శోభనములు, ఏలలు, దవళ గీతాలు, సువ్వాలు జోలలు, ఇవన్నియు ప్రాచీన దేణశీ సంప్రదాయ రచనలు.

యక్షగానంలో ఆహార్య విషయంలో ముఖమునకు శోభ, కాంతి, దోప్తిచ, మాధుర్యం, కలుగు నట్లు రంగులతో వేషం వేసుకొందురు. కథాకళి నర్తనము. యక్షగానము ప్రదర్శన క్రమంలో కొన్ని పోలికలు కన్పించిననూ, ఆహార్యము, ముఖానికి వేసుకొనే రంగులు, అలంకరణ, దేవతా రూపములకు, దుష్టపాత్రలకు, రాక్షసులకు, ఈ రెంటిలో చాలా రమణీయంగా ఆ పాత్రల సాత్విక స్వరూపమును నిరూపించు నట్టివిగా ఉండును. యక్షగానంలో స్త్రీ పాత్రలన్నీ పురుషులే పోషిస్తారు. వేషధారణ నిమిత్తం ఈ కథాకారులు స్త్రీ పాత్రలు ధరించేవారు జుట్టు పొడవుగా పెంచుతారు. అభినయంలోనూ, నృత్యంలోనూ, పూర్తి అదుపు సాధిస్తారు. పురుష పాత్రలు పురుషులే ధరిస్తారు. వేషధారణ విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకుంటారు. వృత్తిపరంగా వస్తున్న కళాకారులంతా వారి ఆహార్యాన్ని వారే తయారు చేసుకుంటారు. ముఖానికి పూర్తిగా సింధూరం, సుద్ద, నల్లమసి, సుద్ద పౌడర్, పసుపు, గంధం మిశ్రమాన్ని మేకప్‌గా వాడుతున్నారు.

యక్షగానం, వీధినాటకం (కంగుందికప్పం) వీరు పూర్తిగా షాపుల్లో దొరికే మేకప్ సామాగ్రితో కాలం గడుపుతున్నారు. వేషదారణలో ఎవరికి వారే వేషం వేసుకోగలిగిన సామర్థ్యం కలిగి ఉంటారు. అందురూ అన్నివేషాలు వేసుకోగలిగిన వారుగా ఉంటారు. ఈ విషయంలో స్వయం శక్తియుక్తుల్ని కలిగి ఉంటారు. అందుకనే వారి ఆహార్యం చాలా వైవిధ్యంగా ఉంటుందని చెప్పొచ్చు. పూర్వం అయితే అర్దళం. మణిశీల, సింధూరం, నలుపురంగు, విభూతి, కుంకుమ లత్తిక, పారణి రంగులను ఎక్కువగా వాడేవారని తెలుస్తుంది. గంధాన్ని అరగదీసి ఆముదపు దీపం సెగపై నల్లని మసిచేసి, ఆ మసిలో ఆవు నెయ్యి కలిపి కాటుకగా వాడేవారు, బొట్టు, పెదవులు రంగులపై కుంకుమ లత్తికను ఉపయోగించేవారు. పసుపు, సున్నం కలపగా వచ్చిన పారణి రంగును చేతివేళ్ళు మరియు కాళ్ళకు ఉపయోగించేవారు. ఇక విభూదిని తెలుపు రంగు కోసం ఆయా పాత్రలకు తగ్గ శరీర ఛాయను బట్టి ముఖానికి, ఇతర శరీర భాగాలను తీర్చిదిద్దుకొనే వారు, ఈ క్రమంలో రాజులు, రాణులు, దేవతలు, హిరణ్యకస్యప, ప్రహ్లాద, లీలావతి, సీత, లక్ష్మణ, రుక్మాంగద, ఉష, శశిరేఖ, హరిశ్చంద్ర మొదలగు ఉన్నతమైన పాత్రలకు సింధూర మిశ్రమ తెలుపు రంగును ఉపయోగించేవారు. అలాగే భస్మాసురుడు, కటికంవాడు, రాక్షసుడు తదితర పాత్రలకు నలుపురంగును ఉపయోగించేవారు. శ్రీరాముడు, కృష్ణుడు, భరతుడు వంటి పాత్రలకు నీలం రంగున్న తెలుపు, నులుపు, కాటుక కలిపితే వచ్చే నీలం రంగును ఉపయోగించేవారు. ఇక మునులు, చెలికత్తెలు, జానపద పాత్రలకు గౌరవర్ణం అంటే ఛామన ఛాయ కనిపించేటట్లు అర్దళం విభూది కలిపిన మిశ్రమం ఉపయోగించేవారు, వీరు చేసుకొనే అంగరచనను పరిశీలిస్తే శాస్త్ర బద్దంగా కనిపిస్తుంది. నాట్యశాస్త్రంలో ఆహార్యాభినయంలో చెప్పబడిన అంగరచనలోని వర్ణములు, వర్తనములు, ప్రాణులు, శశ్రుకర్మ, వేషము, ప్రతిశిరములు, కేశరచన మొదలగు అంశాలన్నీ వీరి అంగరచనల్లో కనిపిస్తాయి.

కూచిపూడి యక్షగాన కళాకారులు పాత్రోచిత రంగులనే కాక, ఋషులు మునులు, వంటి పాత్రలకు తగ్గట్టు గడ్డాలు, మీసాలు, కూడా అమర్చేవారు. వ్యాధిగ్రస్తుడనో, త్రాగుబొతు, విధివంచితుడనో చూపంచడానికి లేత గడ్డం వచ్చినట్లు నలుపురంగుతో అంగరచన చేసుకొనేవారు. దీనినే నాట్య శాస్త్రంలో భరతముని శృశ్రుకర్మగా పేర్కొన్నాడు. కూచిపూడి యక్షగానాల్లో కూడా మగవారే ఆడ వేషాలు

*తరువాయి 59వ పేజీలో...*

# తెలంగాణరాష్ట్ర రాజముద్ర - అధికారచిహ్నాలు - ప్రాముఖ్యతలు

క్రీస్తు పూర్వం 240 నుండి అంటే శాతవాహనుల కాలం నుండి తెలంగాణ ప్రాంత అస్తిత్వం కనిపిస్తుంది. అది భౌగోళికంగా మాత్రమే,కాక సాంస్క ృతిక, సాహిత్య, మౌఖిక జానపద రూపంలో అనేక ఏళ్లుగా ఉన్నది. అయితే ఆధునిక యుగంలో 1947 తరువాత నైజాం రాజ్యాన్ని భారత ప్రభుత్వం భారతదేశంలో విలీనం చేసిన తరువాత భాషాయుక్త రాష్ట్రాల ఏర్పాటుతో నైజాం ప్రాంతము మూడు ముక్కలు చేసి ఒక భాగం కర్నాటక, మరో భాగం మహారాష్ట్ర, మిగత ప్రధానభాగాన్ని ఆంధ్రలో కలపడంజరిగింది. అటు తరువాత అనేక రకాలుగా ప్రత్యేక తెలంగాణ కొరకు ఉద్యమాలు జరిగినవి.దీని ఫలితముగా 2014 జూన్.2వ తేదీన హైదరాబాద్‌తో కూడిన 10జిల్లాల తెలంగాణ నూతన రాష్ట్రంగా పునరుద్ధరించ బడింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొరకు ప్రతేకంగా రాష్ట్ర రాజముద్ర,రాష్ట్ర పక్షి, రాష్ట్రపుష్పం, రాష్ట్ర జంతువు, రాష్ట్ర వృక్షాలను అధికారచిహ్నాలుగా ఏర్పర్చిన నేపధ్యంలో వాటి విశిష్టతలు వివరించే ప్రయత్నమే ఈ వ్యాసం.

**తెలంగాణరాష్ట్ర రాజముద్ర :** ఇది వృత్తాకారంలో ఉంటుంది. ఈ చిహ్నం బయటి వృత్తం గోధుమరంగు, అంతరవృత్తం చిలకపచ్చ రంగులో ఉంటుంది. వాటి మధ్యలో పైభాగంగా **GOVERNMENT OF TELANGANA** అని ఉంటుంది. దాని క్రింద తెలంగాణ ప్రభుత్వము అని తెలుగు, ఉర్దూలలో ఉంటుంది.మధ్య భాగంలో కాకతీయ కీర్తితోరణం పైన మధ్య భాగంలో మూడు సింహాల గుర్తు,దాని క్రింద సత్యమేవ జయతే అని దేవనాగరిలిపిలో ఉంటుంది. క్రింది భాగంలో చార్మినార్ గుర్తు ఉంటాయి. ఆ చిహ్నమును ఏలే లక్ష్మణ్ రూపొందించారు.




**తెలంగాణ రాజముద్ర :** తెలంగాణ ప్రభుత్వము రూపొందించిన ఈ తెలంగాణ అధికార చిహ్నంలో దేశభక్తి, సంస్కృతి సంప్రాదాయాలు, చరిత్రతోపాటు మానవ మనుగడ సమైక్యతలు ప్రతిబింబిస్తాయి. బంగారు తెలంగాణకు ప్రతీకలుగా బంగారువర్ణపు వలయాలు, నాలుగుసింహాల చిహ్నం,అశోకుడి ధర్మచక్రంతో క్రింద సత్యమేవ జయతే అని దేవనాగరిలిపిలో (सत्यमेव जयते) తెలంగాణ ప్రభుత్వముఅని తెలుగులో, ఉర్దూ, **GOVERNMENT OF TELANGANA** అని ఆంగ్లంలో ఉంటుంది. తెలంగాణ రాజసానికి ప్రతీకగా కాకతీయుల కీర్తితోరణం, దాని దిగువ ఖాళీ స్థలాలలో ప్లేగువ్యాధితో జనాలు మరణిస్తే వారి బ్రతుకు చిహ్నంగా మహ్మరిని అరికట్టుటకు మొక్కుగా నిర్మించిన చార్మినార్ గుర్తును లోగోలో కనిపిస్తాయి.

---

**కూరపాటి మోహన్,** తెలుగు ఉపన్యాసకులు, కాకతీయ విశ్వవిద్యాలయం, పిజి కళాశాల. మహబూబాబాద్, వరంగల్ జిల్లా.
సెల్ : 9849313890 e-mail : mohankurapati27@gmail.com

**నాలుగుసింహాల చిహ్నం:** ఈ నాలుగుసింహాల చిహ్నాలను సారనాథ్‌లో అశోకుని స్థూపం నుండి స్వీకరించారు. ఈ స్థూపంపై నాలుగుసింహాలు నాలుగువైపుల ఒకదానికిఒకటి వీపులను ఆనించి తలలు మాత్రమే కనిపించే విధంగా నిలబడివుంటాయి. ఈ చిహ్నంలో సింహాల క్రింద తూర్పువైపు ఏనుగు, చక్రం, పడమరవైపు గుర్రం,చక్రం, దక్షిణంవైపు వృషభం,చక్రం, ఉత్తరంవైపు సింహం,చక్రం, అంటే జంతువుకు జంతువుకు మధ్య చక్రం వుంటుంది. అయితే చిహ్నంలో గుర్రం,చక్రం,వృషభంలు కనిపిస్తాయి. వీటి క్రింద మండకోపనిషత్తు నుండి తీసుకున్న "సత్యమేవ జయతే" అను వాక్యం ఉంటుంది. ఈ నాలుగుసింహాల చిహ్నాలను భారతప్రభుత్వ చిహ్నంనుండి స్వీకరించారు.

**కాకతీయుల కీర్తితోరణం :** కాకతీయులకోట మధ్యలో ఖుషిమహల్ తూర్పు ప్రక్కన నాలుగు కీక్తితోరణాలు వుంటాయి. ఈ తోరణాలు తూర్పు-పడమర, ఉత్తర-దక్షిణాలుగా ఎదురెదురుగా వుంటాయి. ఈ కీర్తితోరణాలను గణపతిదేవమహారాజు క్రీ.శ.1200లో నిర్మించారు. అందులోని ఒక కీర్తితోరణంను రాజముద్రలో ఉపయోగించారు.

**చార్మినార్ :** ఈ చార్మినార్‌ను మహమ్మద్ కులీ కుతుబ్‌షా క్రీ.శ.1591లో హైదరాబాద్‌లోనిర్మించారు. హైదరాబాద్‌లో క్రీ.శ.1590లో వచ్చిన కలరావ్యాధితో అనేక మంది మరణించారు. కలరామహమ్మారికి శాంతి కలగడం కొరకు ఒక మొక్కుగా ఈ చార్‌మినార్ నిర్మించడం జరిగింది. దీనిఎత్తు48.7మీటర్లు (160అడుగులు), ఇది ఇస్లాం వాస్తు శాస్త్రం ప్రకారం నిర్మించబడింది.

**పాలపిట్ట - రాష్ట్ర పక్షి**

పాలపిట్టని IndianRoller లేదా BlueJoy అంటారు. దీని శాస్త్రీయనామము Coracias benghalaniss Animalia రాజ్యం,Chordata, విభాగము, Aves తరగతి,Coraciferenes క్రమము, Cornacidae లేదా Roller (రోలర్) కుటుంబము, Coracias జాతి,C. benghaleasis ప్రజాతి, ద్వినామీకరణలో Coracias Benghaleasis కు చెందినది. ఈ పాలపిట్ట తెలంగాణతో పాటు మొత్తం భారతదేశములో ఇరాక్, థాయిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్తాన్,శ్రీలంక,మయ్మార్ మొదలుగు దేశాలలో కనిపిస్తుంది.

ఇది 26-27 సెం.మీ. పొడవు వుంటుంది ఇది. దేహం కొంత పూర్తి నీలిరంగుతో మరికొంత బూడిద రంగుతో పేలిపోయిన తెలుపు రంగుల సమ్మిళితంగా ఉంటుంది. మెడ భాగం బూడిద పోలిన తెలుపు మచ్చలతో ఉంటుంది. ఇది చిత్రమైన మూడు రకాల శబ్దాలను చేస్తుంది.

మన పాలపిట్ట బీహార్, కర్నాటక, ఒడిశా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల రాష్ట్రపక్షిగా గౌరవాన్నిఅందుకుంటున్నది.

**రాష్ట్ర పువ్వు - తంగేడు పువ్వు**

తంగేడు మొక్క ప్లాంటే(Plantae)రాజ్యం, మెగ్నిలియోఫైటా (Megniliyopaitaa) విభాగం,మగ్నోలి యెస్సిడా(Mgnoliyessidaa) తరగతి, రొసిడివె(Rosidive) తరగతి, పబెల్స్(Pabels) క్రమం, ఫాబెసి(Phabel) కుటుంబం, సిసల్సినాయిడే (Cisalsinaayide) ఉపకుటుంబం, కాస్సెయా(Caasseyaa) జాతి, కస్టినయ (Castinaya) ఉపజాతి, పెన్నా(Penna)జాతి, పెన్నా అరిక్యులేటా(Penna Arikqulетaa) ప్రతిజాతికి చెందిన ద్వినామకరణంలో అర్యక్యులటా(Arikquletaa)కు చెందినది. ఈ చెట్టు ఔషధ మొక్క. ఇది ఎక్కువగా బంజరు భూముల్లో, చిట్టడవుల్లో పెరుగుతుంది. ఈ మొక్క బంగారు పసుపు పూలను గుత్తులు గుత్తులుగా పూస్తుంది. ఈ పూలను బతుకమ్మ పూలు అని కూడా పిలుస్తారు. ఈ మొక్క రెండు - మూడు మీటర్ల పొడగు పెరుగుతుంది. ఇది బహు వార్షిక మొక్క. దీని ఆకులు చింత ఆకుల వలె కణుపుకు ఒకటి చొప్పున సంయుక్తంగా ఏర్పడుతాయి. కాయలు పలుచగా నాలుగు అంగుళాల పొడవు ఉంటాయి. మధ్య మధ్య ఉబ్బెత్తుగా గింజలతో ఉంటాయి.

ఈ మొక్కను సంస్కృతంలో చరమరంగ, దూమాహరి, ఆవర్తిక, పీరకిలక, తిదురిహరి అనే పేర్లతో పిలుస్తారు. ఆంగ్లంలో టాక్సర్స్ కాషియో/ టానర్సపెన్నా అని పిలువబడుతుంది. ఈ మొక్క బెరడులో "టాన్నీల"ఎక్కువగా ఉంటుంది. అంతేకాక మొక్కలో బీటా పైటో స్టీరాల్, గ్లైకొసైడు ఉంటాయి.

**<u>వైద్యపర ఉపయోగాలు</u> :** మొక్క కాండమును, కడుపు నొప్పి నివారణకు స్త్రీల తెల్లబట్ట నివారణకు అతిమూత్ర వ్యాధి నివారణకు వాడుతారు. విత్తనాలు గుండె దడ నివారణకు, గుండె శక్తి పుంజుకొనుటకు వాడుదురు. లేత ఆకులను సంతానవృద్ధికి, ముదురు ఆకులను పార్శ్వ నొప్పి నివారణకు, రేచీకటి నివారణకు, ఎముకలు విరిగితే అతుకుటకు, నోటిలోని పుండ్ల నివారణకు, వాడుతారు. వీటి కాండముపొడిచేది. పండ్లుతోముటద్వారా పిప్పి(పుప్పి) పండ్ల నివారణకు వాడుతారు. పువ్వులను మధుమేహ నివారణకు వాడుతారు.

**జింక - రాష్ట్ర జంతువు**

దీనిని చుక్కల జింక అని కూడా అంటారు. దీనిని ఆంగ్లంలో Chital,Cheetal,Chitalgeer, Spottedder మరియు axisdree అని పిలుస్తారు. ఈ జింక Anmaliu రాజ్యం (అనిమేలియా) కార్డేటా విభాగం (క్షీరదాల తరగతి Artiodactyla క్రమం Cervidae కుటుంబం, Cervinae ఉప కుటుంబం, Axis జాతి, A.axis ప్రజాతి, Axix axis, ద్వినామకరణముకు చెందినది. ఈ జింక భారత్, నేపాల్, భూటాన్, శ్రీలంక, మదుకూర్‌లలోసంచరిస్తుంది. బెంగాళిలో

హరిణి, కన్నడంలో జింక, మళయాలంలో తమ తరణ పుల్లిమాన్, అస్సమీలో పుత్తుడి హరణి, మరాఠీలో హరణ్ / హరణ్, హింది ఉర్దులలో హిరణ్ సంస్కృతం హరిణి అని పిలువబడుతుంది.

వేదాలలో జింక వాయుదేవుని వాహనంగా చెప్పబడుతుంది. అంతేకాక తెలంగాణ ఆరాధ్య దైవమైన సమక్క సారలమ్మ వాహనంగా జింక కనిపిస్తుంది. ఋషులు,మనుష్యులు జింక చర్మంపై కూర్చుండి ధ్యానం చేయుట శ్రేష్ఠమని పేర్కొనుట కనిపిస్తుంది. ఈ విధంగా జింక ప్రత్యేకత కనిపిస్తుంది.

**రాష్ట్ర వృక్షం – శమీ వృక్షం**

జమ్మిచెట్టు శాస్త్రీయ నామము ప్రొసెపిక్ స్పిసిగెరా. దీనిని శమీ వృక్షం అని కూడా అంటారు. లాటిన్‌లో Prosopis అంటారు. ఫాబేసి కుటుంబానికి చెందినది. ఫ్లాంటే రాజ్యంలో మాగ్నోలియోప్సిడకు, మాగ్నోలియోఫైటా తరగతికి చెందిన Fabales, క్రమం చెందిన ఫాబేసి కుటుంబంలో ప్రోఫడిన్ జాతితో Peineraria, ప్రజాతికి చిందింది. ద్వినామకరణం Prosopsis Cineraria తిస్సెయస్‌కి చెందినది.

**వృక్ష స్వరూపం :** ఈ వృక్షం ఐదు మీటర్లకు పైగా ఎత్తుపెరగగలదు. దాని ఆకులు సన్నని దీర్ఘ వృత్తాకారంగా గురు అగ్రంతో పత్రాలున్నా ద్విపిచ్ఛకారసంయుక్త వత్రాలుగా ఉంటాయి. కొమ్మలు బలంగా పెరిగిన కొన్నిసన్నగా వేలాడుతూ గుబురుగా ఉంటాయి. పుష్పాలు బంగారు పసుపు వర్ణంతోను కొంత భాగం స్వల్ప గులాబి తెలుపు రంగులలో 4 ఇంచుల వరకుపొడుగునా ఉంటాయి. కాయలు లోతైన నొక్కులతో రెండుపాయల కాయ ఉంటుంది. గింజలు ముదురు పచ్చ పాలిపోయిన తెలుపులో ఉంటాయి.

**వైద్యపర ఉపయోగం:** ఆకులను రసం తీసి కుష్టు వ్యాధి వలన ఏర్పడిన పుండ్లపై వ్రాస్తే పుండ్లతో పాటు కుష్టువ్యాధి నయమవుతుంది. జమ్మి పువ్వులను చక్కెరతో కలిపి సేవించడం వలన గర్భస్రావం జరుగకుండా నివారించబడుతుంది. జమ్మి చెట్టు బెరడును నలగ్గొట్టి అందులో నుండి రసాన్ని తీసి నీటితో కలిపి త్రాగడం వలన దగ్గు, అస్తమాలు తగ్గుతాయి. ఆకుల రసాన్ని శరీరంపై రాస్తే అవాంచిత రోమాలు క్రమంగా రాలి పోతాయి. నేటికి తెలంగాణలో విజయదశమి నాడు జమ్మి చెట్టుకు పూజ చేసి దసరా ఉత్సవాన్ని జరుపుకొంటారు. జమ్మి ఆకులను బంగారంతోసమానంగా భావించి ఒకరికొకరు ఇచ్చుకుంటారు. తెలంగాణ రాజముద్ర, రాష్ట్ర పక్షి – పాలపిట్ట, రాష్ట్ర పువ్వు – తంగేడు పువ్వు, రాష్ట్ర జంతువు – జింక, రాష్ట్ర వృక్షం– జమ్మిచెట్టు(శమీవృక్షం)ల ప్రత్యేకతలు ఈ విధంగా ఉన్నాయి. ■

*56వ పేజీ తరువాయి...*

## యక్షగానం – సాంకేతికత

ధరించేరు. వీరి సంప్రదాయంలో కుటుంబ స్త్రీలకు ప్రవేశం లేదు, కేవలం పురుషులు మాత్రమే నాట్యం నేర్చుకొని ప్రదర్శించేవారు, దీనినే నాట్య శాస్త్రంలో భరతముని రూపానురూపంగా అభివర్ణించాడు.

జానపద నాటకాలలో సాంఘికాలు ఉండవు, కావున ఈ జానపద నాటకాలలో వేషానికి ప్రాధాన్యత ఎక్కువగా ఉంటుంది. అన్ని వేషాలు విగ్గులు ధరిస్తాయి. పురుషవేషాలు గిరజాలు జుత్తున్న విగ్గులు, స్త్రీ పాత్రలు పొడవాటి సవరం విగ్గుల్ని ధరిస్తాయి. మగవేషాలు ధగధగ మెరిసే కిరీటాలు, భుజ కీర్తులు, ముంజేతి కీర్తులు ,చెవి కుండలాలు, మెడలో రుద్రాక్ష దండలు పూసలు దండలు అలంకరించు కుంటారు. రంగురంగుల పాత్రలు గదలు ధరిస్తారు. స్త్రీ వేషధారులు సవరం విగ్గుతో జడవేసుకొని పూలు పెట్టుకుంటారు. పాపిటబొట్లు, చెవి ఆభరణాలు, ముక్కెరలు, జడబల్లలు, కంకణాలు, నడుముకు వడ్డానం, మెడలో నకిలీ నగలు ధరిస్తారు. వేషధారణతో ప్రేక్షకులు నాటకాన్ని చూస్తున్నంత సేపూ కొన్ని వందల సంవత్సరాల వెనక్కి వెళ్లినట్లు భావించుకుని నాటకంలో మమేకం చెందుతారు పౌరాణిక పాత్రదారులకు అలాంటి వేషధారణ లేనపుడు నాటకం రసహీనంగా ఉంటుంది. కాబట్టి జానపద నాటకంలో వేషానికి ప్రాముఖ్యత ఎక్కువగా ఉంటుంది.

యక్షగానమును బయలాట అని కూడా పిలుస్తారు. బయలు ఆట అనగా ఆరుబయట ఆడబడే ఆటక్రమం. "కోడంగి" నృత్యముతో యక్షగానం ప్రారంభమౌతుంది. గణపతిపూజ, అలంకరణ, "చౌకి"లో ముగించి రంగస్థలంపైకి ఆ విగ్రహమును విధూషకుడు పట్టుకొచ్చి ప్రతిష్టించి హారతిస్తారు. తర్వాత "నాంది" ప్రస్తావన జరుగును, తర్వాత ఇద్దరు చిన్నారులు బాలగోపాలక వేషములు ధరించి నర్తనమాడి లోనికి పోయిన వెంటనే ఇద్దరు స్త్రీ పాత్రలు రంగస్థలంపైకి ప్రవేశించి నాట్యమాడుదురు. ఆతర్వాత "బద్దోలగ" నర్తనం ప్రారంభమౌతుంది. ఇందులో కథలోని ముఖ్యపాత్రలు తెరవెనుక నిల్చి నర్తనమాడుదురు. తర్వాత విధూషకుడు సభలోకి ప్రవేశించి దేవతలకు ప్రణమిల్లి సూత్రధార భాగవతునికి నమస్కరించి, సభావందన మాచరించును. పిమ్మట కథాగానం నృత్యం ప్రారంభమగును. వారు ప్రదర్శించే కథల్లో ప్రహ్లాద చరిత్ర, ఉషాపరిణయం, మోహినీ విలాపం, మంజరీనాటకం, కృష్ణవిలాసం, రాజగోపాల విలాసం, రఘునాదభ్యుదయం, పూతన సంహారం, సముద్ర మంథన నాటకం, జానకీ కళ్యాణం, పుణ్యక వ్రత నాటకం మొదలగునవి ప్రదర్శిస్తారు. కర్ణాటకలో చెప్పుకోదగ్గ యక్షగాన మేళములు దేవాలయములచే పోషింపబడుచున్నాయి. అందులో ముఖ్యమైనవి మందర్తి, అమృతేశ్వరి, మరణకత్తె, కొల్లూరు, పెరుదూరు, కటిల్ ధర్మస్థల ప్రధానమైనవి. ఈ బృందాలన్ని ప్రాచీన సంప్రదాయాలలో యక్షగానములను ప్రదర్శించుచున్నారు. ■



# STEWARDSHIP IN ENERGY AND ENVIRONMENTAL SUSTAINABILITY

ONE FAMILY. ONE VISION. ONE MISSION
THE SINGARENI COLLIERIES COMPANY LIMITED
SCCL

### SCCL - An Engine of Economic Growth

Synonymous for coal in the Deccan, Singareni symbolizes the face of modern mining in the country. It all started when some pilgrims bound to the temple town of Bhadrachalam unexpectedly witnessed a burning stone at Singareni village in Khammam District in Andhra Pradesh. That was in 1870, and it led to the discovery of huge coal deposits in the Godavari valley by Dr. William King, the enterprising Geologist. The rest is history, the history of man's quest to exploit mineral wealth to enrich his life. Sequel to this discovery, Coal Mining operations began at Yellandu in 1889 by the Hyderabad Deccan Company and gradually began to acquire operational breadth & depth under the renamed Singareni Collieries Company Limited. Singareni Colliers Company Ltd., popularly known as SCCL, today accounts for nearly 9% country's total coal production with 7% of nation's coal reserves. SCCL supplies coal to more than 2500 medium and small industries including cement, paper, textiles, tobacco, ceramic, pharmaceutical and brick units, apart from major power plants in Andhra Pradesh, Karnataka and Maharashtra.

### Our Technology-OpenCast

Surface Miner | Dragline | Shovel&Dumper | Inpitcrusher-Conveyor-Spreader | Highwall

### Operation Profile

16 Mines | Coal: 39.92 million tonnes; OB: 170 million cubicmetres | Stripping Ratio: upto 1:6 | Gradients operated: upto 180 | Depths operated: 170m |

Depths Planned: 400m

### Our Technology-Underground

Conventional Mining | Side Discharge Loader | Load Haul Dumper |

Road Header | Longwall | Blasting Gallery | Continuous Miner

### Operation Profile

32 Mines | Coal: 10.55 million tones | Depths operated: 400m | Depths Planned: 650m

The Sole coal producer in South India and a key partner in the country's economic and industrial progress, Singareni Collieries Company Ltd. (SCCL) is more than committed to caring for the environment.

Company's mission statement aptly reflects the emphasis given to protection of environment and ecology. Company has established benchmark practices and internationally accepted soil conservation, Overburden bio-engineering measures in its Open Cast mines. Mine plans include development of Siltation ponds, timely back filling and regeneration of original species on the back filled areas etc. Company has raised plantations in 5600Ha.

- Monitoring of air/water/noise/ambient pollution at each mine on a regular basis. Establishment of 18 effluent treatment plants (Oil and Grease traps) at mines/stores/workshops
- Constructed 7 Sewerage Treatment Plants
- Introduced LPG to its staff for cooking in lieu of the supply of 20,000 tonnes of coal per month
- Rehabilitation of minesites/over dumps with a due emphasis on biological engineering. This has been done through protective and mechanical engineering works like gabions, cribs, rockfill dams, toe walls, garland canals, siltation ponds and contour stretches along with plantation of sapling of local suitable species



- Adoption of environment friendly technologies like Input Crusher, Conveyors for reducing consumption of diesel and oil. Replacement of timber supports in mines with steel supports resulting in a 20% reduction in usage of wood and protection of natural resources

**THE SINGARENI COLLIERIES COMPANY LIMITED**
(A Government Company)
Registered Office: Kothagudem Collieries - 507 101.

One Family. One Vision.. One Mission... - The Spirit of Singareni

# యువతకు స్ఫూర్తి వివేకానందుడు

**వివేకానందుని వేదాంతం :** స్వామీజీ వేదాంతభేరి ద్వారా నిద్రపోయిన భారతజాతిని మేల్కొలపడానికి ప్రయత్నించారు. అంతేకాక యువతకు స్ఫూర్తినింపిన ఆ మహనీయుతోనే అనుసరించడం మనకర్తవ్యం. ఇతని యొక్క అసలైన వేదాంతం చూసినట్లయితే ప్రపంచం అనేది నిరాసనం. ప్రపంచం నిరాసనం వల్ల ఈ లోకం ఈ జీవితం ద్వారానే మానవుడు తన ఆధ్యాత్మిక లక్ష్యాన్ని చేరుకోగలడని, ఆ లక్ష్యసాధనకు మార్గం చూపేది వేదాంతమని స్వామీజీ బోధించడము జరిగింది. కాని నిజమైన వేదాంతమనేది మానవునిలోని బలహీనతను, నిరాశావాదాన్ని పోగొడుతుంది. అంతేకాక ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తుంది. మరియు జీవితాన్ని సరైన దృక్పథంతో ఎదుర్కొనే మార్గాన్ని చూపించటం జరుగుతుందని స్వామీజీ బోధించాడు. ఈ నిజమైన వేదాంతం జాతి, మత, కుల తదితర విభేదాలకు అతీతంగా మానవులందరికి సహోదరులని బోధిస్తుంది. అంతేకాదు నీవు, నేను అనే బేధభావాన్ని రూపుమాపుతుంది. తోటి మనిషిని ప్రేమించడమంటే నిన్ను నీవు ప్రేమించుకోవడమే అనే ఏకత్వ భావాన్ని కలిగిస్తుంది. ఈ వేదాంతం మానవుడిలో దివ్యత్వాన్ని చూడడం కూడా నేర్పుతుంది. బుద్ధుడు ప్రపంచ దుఃఖాన్ని చూసి చలించిపోయి మానవుడిని దుఃఖం నుండి విముక్తి చేయడానికి కనుగొన్న నూతన మార్గాన్ని ఇతరులకు బోధిస్తే స్వామీజీ కూడా మానవాళిని బాధ సర్పపరిష్వగం నుండి విముక్తి చేయగలదని తాను భావించిన, మార్గాన్ని ప్రపంచానికి చాటడం జరిగింది.

**సర్వకుల-మత సమభావం :** స్వామీజీని తన మత భావం ప్రపంచంపట్ల, దాని అనుభవాల పట్ల గొప్ప వైరాగ్య భావం ఆవహించింది. ధనవ్యామోహం వదిలించుకోవడానికి గాను స్వామీజీ ప్రతిరోజు గంగా ఒడ్డుకు వెళ్ళి ఒక చేతిలో మట్టి, రెండవ చేతిలో నాణాలు పట్టుకొని ఈ రెండూ ఒకటే అని చెప్పుతూ వాటిని ఆ నీటిలో విసిరేసేవాడు. మానవులందరూ ఒక కులం అని కులభేదాలు లేవని భావించడం జరిగింది. అన్ని మతాలు ఒకటే దేవుడు ఒక్కడే, ఏ మతం వారు పూజించినా ఆ దేవుడినే. ఆ దేవుడినే ఒక్కొక్కరు ఒక్కొక్క పేరుతో పిలుస్తూ ఆరాధించడం జరుగుతుందని స్వామీజీ చెప్పారు. అంతేకాదు స్వామీజీ చెప్పిన మరిన్ని విషయాలను విన్నట్లైతే విగ్రహారాధనను నిరసించేవారు ప్రపంచానికి ఏ విధమైన సేవ చేయలేరు. దేనిని ధ్వంసం చేయవద్దు. కూలదోయవద్దు. నిర్మించు చేతనైతే ఇతరులకు చేయూతనివ్వు కానిచో చేతులు కట్టుకొని ప్రగతిని పరిశీలించు ఇతరులకు సహాయం అందించకపోయినా పర్వాలేదు కానీ ఎవ్వరిని బాధింపకు వ్యక్తి పరిస్థితిని తెలుసుకొని అతనిని ఉన్నతస్థితికి తీసుకువెళ్ళు అని ప్రబోదించడము స్వామీజీ యొక్క దృఢవిశ్వాసం.

స్వామీజీ యొక్క ఆశయం ఏమిటంటే ఆయా మతాచారాల ప్రకారం పూజచేసి ధ్యానం చేసి ఆరాధించి ఆయా రూపాలలోనే దేవుడిని ప్రత్యక్షం చేసుకోవాలి అని అంటాడు.

**శూద్రవర్గం :** స్వామీజీ భావనలో కాయకష్టం చేసి మొత్తం సమాజాన్ని పోషించే కార్మికవర్గం. చరిత్ర ప్రారంభకాలం నుంచి అన్ని నాగరికతలకు ఆధారభూతమైన వర్గం. ఆ వర్గపు శ్రమశక్తే లేకపోతే మనం తినే ఆహారం గానీ, వస్త్రాలు గానీ, గృహాలు గానీ, నడిచేరోడ్లు గానీ, నీరిచ్చే బావులు, చెరువులు, కాల్వలు గానీ, ప్రయాణించే వాహనాలుగానీ, దైనందిన జీవితంలో ఉపయోగించే పనిముట్లు గానీ, వీటితో తయారయిన వస్తువులు గానీ ఏమీ లేవు – అని అసలు మానవ నాగరికతే లేదని, మానవ సమాజమే లేదని, జీవితమే లేదని, శూద్రుల శ్రమశక్తిని దోచుకుని వారిని అట్టడుగున అణగద్రొక్కి వుంచాయని స్వామీజీ ప్రబోధించాడు. శూద్ర వర్గం అనేది ఇండియాలో జన్మతః సంక్రమించిందని, కాలక్రమేణ వర్ణవ్యవస్థ భ్రష్టుపట్టి పోయింది. వర్గం అనేది, కులం అనేదిజన్మను బట్టి సంక్రమించేదిగా మారిపోయిందని, ఈ వర్ణవ్యవస్థ మార్పునకు అవకాశం లేనిదిగా ఘనీభవించిందని చెప్పటం జరిగింది.

*తరువాయి 66వ పేజీలో...*

**రాములు చిన్నబాయి,** పరిశోధక విద్యార్థి, తత్వశాస్త్రం, ఉస్మానియా యూనివర్సిటీ, సెల్ : 9347296814

# అదృశ్యమవుతున్న అడవులు - ఉత్పన్నమవుతున్న సమస్యలు

సామాజిక మనుగడలో అడవులు అతి ముఖ్యమైన పాత్రను పోషిస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. భూమి మీద నివసించే సమస్త జీవులకు స్వచ్ఛమైన ప్రాణవాయువు (ఆక్సిజన్)ను అందించి, విషవాయులను అడవులు (చెట్లు) స్వీకరిస్తాయి. అలాగే భూగర్భ జలాశయాల్లో నీటి నిల్వలను పెంచి మానవుల నీటి అవసరాలను తీరుస్తాయి. ప్రపంచ వ్యాప్తంగా 300 కోట్ల మందికి పైగా ప్రజలకు ప్రత్యక్ష జీవనాధారం అడవులే అంటే వాటి ప్రాధాన్యత ఏ రీతిలో వుందో అవగాహన చేసుకోవచ్చు! నేడు జరుగుతున్న సామాజిక పరిణామంలో భాగంగా శాస్త్ర సంకేతిక విప్లవాల వల్ల, ప్రభుత్వాలు అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానాల వల్ల లక్షల ఎకరాల మేర పచ్చని అడవులు కనుమరుగైపోతున్నాయి. ఈ విధంగా ప్రభుత్వాలు చేపడుతున్న ప్రాజెక్టులు అడవుల పాలిట పెనుశాపంగా మారుతున్నాయి.

ప్రపంచ వ్యాప్తంగా గమనించినట్లైతే 130 కోట్ల హెక్టార్ల మేర అడవులు కనుమరుగెపోతున్నాయని ఐక్యరాజ్య సమితి ఇటీవల తీవ్ర ఆందోళనను వ్యక్తం చేసింది. భారతదేశంలో మొత్తం 6.3 కోట్ల హెక్టార్ల అడవులుంటే అందులో 37.3 లక్షల హెక్టార్లు తరచూ కార్చిచ్చు బారిన పడుతున్నాయి. అదే విధంగా భారత పర్యావరణ మంత్రిత్వశాఖ గణాంకాల ప్రకారం 1980-2011 మధ్యకాలంలో దేశవ్యాప్తంగా 23 వేల పరిశ్రమలు, ప్రాజెక్టుల కోసం సుమారు 30 లక్షల ఎకరాల విస్తీర్ణం మేర అడవులను బదలాయించడాన్ని చూస్తే అందులో 20 లక్షల ఎకరాల విస్తీర్ణంను కేవలం గనులు, పరిశ్రమల కోసం కేటాయించారంటే అడవుల దయనీయ పరిస్థితిని ఏ విధంగా వుందో అవగతమవుతుంది.

న్యూఢిల్లీకి చెందిన పర్యావరణం, శాస్త్ర విజ్ఞానకేంద్రం అధ్యయనం వారు వ్యక్తీకరించిన విషయాల 2012తో పోలిస్తే, 2013లో అటవీ అనుమతుల మంజూరు సంఖ్య 42 శాతానికి పెరిగింది. మార్చి 2011- ఏప్రిల్ 2013 మధ్యకాలంలో రెండు లక్షల ఎకరాలు అటవీ భూములను అటవీయేతర కార్యక్రమాల కోసం మళ్ళించడాన్నిబట్టి చూస్తే ప్రభుత్వాలు అరణ్యాభివృద్ధి పట్ల ఏ విధమైన శ్రద్ధ కనబరుస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు గతంలో ఆది వాసీలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అడవులను దేవుడిచ్చిన వరంగా భావించి, అడవులలో లభించే వివిధ రకాలైన పండ్లు, ఫలాలు, తేనె, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, ఎండు కలప మున్నగువాటిని తెచ్చి, మార్కెట్లో విక్రయించి తమ జీవనం కొనసాగించిన వారు నేడు అవన్నీ లభించకపోగా, క్రమంగా అడవులు కనుమరుగవుతూ, అటవీ ఉత్పత్తులపై ఆధారపడిన వారి ఆశలు అడియాశలైపోతూ, దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు.

క్రమేణా అడవులలో సంచరించే అడవి జంతువులు కనుమరుగైపోతున్నాయి. గత కొంత కాలంగా ప్రపంచీకరణ నేపథ్యంలో ఏర్పడిన వివిధ రకాల సెల్‌టవర్స్ రేడియేషన్ మూలంగా పలురకాల పక్షులు, క్రిమికీటకాలు అంతరించి జీవవైవిధ్యానికి విఘాతం కలిగిస్తున్నాయి. వివిధ రకాలుగా ప్రకృతిలో సంభవించే మార్పుల

---

**డా॥ కె. ఐలయ్య,** అసిస్టెంట్ ప్రొఫెసర్, సోషియాలజీ విభాగం, కాకతీయ యూనివర్సిటీ, వరంగల్
**సైదులు పోలం,** రిసెర్చ్ స్కాలర్, సోషియాలజీ విభాగం, కాకతీయ యూనివర్సిటీ, వరంగల్

మూలంగా సకాలంలో వర్షాలు కురవక అడవులకు సరైన భద్రత కరువై పలు రకాల వృక్షాలు సైతం కనుమరుగై పోయాయి.

సంభవిస్తున్న పరిణామ క్రమంలో భాగంగా పేద ప్రజల ఆలోచనా సరళిలో, జీవన విధానంలో పలు మార్పులోస్తున్నాయని చెప్పక తప్పదు. అరణ్యాల అదృశ్యంలో ప్రభుత్వాలు కీలక పాత్ర వహిస్తే, ప్రకృతి వైపరీత్యాలు, ప్రజలు కూడ కొంత మేర కారణమవుతున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో భాగంగా పలు శాస్త్రీయ సాంకేతిక రంగాలలో సాధిస్తున్న ప్రగతి పలు రకాల పరిశ్రమలు నెలకొల్పడానికి సహజ వనరులను వినియోగించుకొంటూ, అభివృద్ధి పేరిట అడవులన్నీ అదృశ్యమై వల్లకాడులా తయారై, రాబోయే తరాల వారికి పెనుశాపంగా మారబోతున్నాయా అనే అనుమానం కలుగక మానదు.

నేడు యంత్రాల వినియోగం అధికమై పర్యావరణ కాలుష్యంలో ప్రముఖపాత్ర వహిస్తున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. పర్యావరణ కాలుష్యాన్ని నియంత్రించకపోతే ఓజోన్ పొర ముప్పుకు గురై సమస్త ప్రాణుల పాలిట శాపంగా మారే ప్రమాదమున్నదికదా!

**అడవుల వలన కలిగే ప్రయోజనాలు**

1. సమస్త జీవకోటి మనుగడకు దోహదపడే స్వచ్ఛమైన ప్రాణవాయువు (ఆక్సిజన్) లభిస్తుంది.
2. పర్యావరణ కాలుష్య నియంత్రణకు ఇతోధికంగా తోడ్పడుతాయి.
3. ప్రధానంగా ఆదివాసులు, నిమ్న వర్గాలకు చెందిన ప్రజల జీవనాధారానికి తోడ్పడుతాయి.
4. సకాలంలో కురిసేటువంటి వర్షాలు వ్యవసాయాభివృద్ధికి తోడ్పడుతూ, భూగర్భజలం పుష్కలంగా ఉండటానికి ఉపకరిస్తాయి.
5. అడవులలో లభించే ఎండుకలప పేద బలహీన వర్గాల ప్రజలకు వంట చెఱుకుగా ఉపయోగపడుతుంది.
6. అడవులలో లభించే వివిధ రకాల పండ్లు (జామ, చింత, సీతాఫల్, రేగు, ఎలక్కాయ, ఉసిరి, జాన మొ॥) ద్వారా మరియు వాటిపై ఆధారపడి జీవించే వారికి ఉపాధి కల్గుతుంది.
7. వ్యవసాయాధార కుటుంబాల వారి సాధు జంతువులకు ఆహార నిమిత్తం పచ్చగడ్డి లభిస్తుంది.

**అరణ్యాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టాల్సిన పనులు**

1. ఖచ్చితంగా అడవుల అభివృద్ధికి తోడ్పడాలి. కాని వాటిని నిర్మూలించి లాభార్జనకు పాటుపడవద్దు. ప్రతి సంవత్సరం కోట్లలో మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలి.

**రచయితలకు సూచన**

యోజన పత్రికకు వ్యాసాలు పంపేవారికి ఒక సూచన. రచయితలు పంపిన వ్యాసాలు మాకు చేరాయో లేదో కనుక్కోవచ్చు కానీ, వాటి ప్రచురణకు సంబంధించి సంపాదకవర్గానిదే తుదినిర్ణయం. దీనిపై ఎటువంటి ఉత్తరప్రత్యుత్తరాలు, ఫోన్ విచారణలు అంగీకరించబడవని గమనించగలరు.

***– సీనియర్ ఎడిటర్***

2. మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా ఏపుగా పెరిగే వృక్షాలు, వివిధ రకాలైన పండ్ల మొక్కలు, వివిధ రకాల పూల మొక్కలు, ఖరీదైన కలపనిచ్చే మొక్కలు నాటడానికి ప్రాధాన్యమివ్వాలి.
3. అడవుల రక్షణకై పటిష్టంగా ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి, ఖచ్చితంగా నిర్వర్తించేటట్లు కృషి చేసి, అడవులను కాపాడాలి.
4. తాత్కాలిక అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వకుండా, భవిష్యత్ తరాలను దృష్టిలో వుంచుకొని, అడవులను కాపాడవల్సిన బాధ్యతను ప్రభుత్వమే చేపట్టాలి.
5. అడవుల వినాశనానికి పాల్పడే వారిని కఠినంగా శిక్షించే విధంగా పలు రకాల చట్టాలను అమలు పరచాలి.
6. వర్షపు నీరు వృధాపోకుండా అడవులలో సైతం కట్టలు వేసి, వర్షపు నీటిని భద్రపరిచి, చెట్ల పెంపకానికి అవిరళ కృషి చేయాలి.
7. ప్రతి అడవి దగ్గర ఒక నర్సరీని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.
8. ప్రపంచంలోని సమస్త దేశాలు అడవుల అభివృద్ధికి దోహదపడే విధంగా జాగ్రత్త వహించాలి.

**ముగింపు :**

ఏనాడైతే అరణ్యాలు ఆకుపచ్చగా వెలుస్తాయో అప్పుడు సకాలంలో ఋతువానుసారంగా వర్షాలు కురిసి, సన్నకారు రైతుల పాలిటి అదృష్టంగా మారి, నీటి కొరత లేకుండా వుంటుంది. అడవులు అంతమై, వృక్షాలు లేకపోయినట్లైతే ప్రజల బ్రతుకులు ఎడారి బ్రతుకులుగా మారక తప్పదు.

అరణ్యాభివృద్ధిని గూర్చిన ప్రయోజనాలను ప్రజలకు తెలియజేస్తూ వారిని చైతన్యపరుస్తూ, ప్రతి ఒక్కరు అడవుల అభివృద్ధికి పాటు పడే విధంగా శ్రద్ధ వహిస్తు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలతో పాటు అనుకున్న లక్ష్యం చేరుకునే దానికి అవసరమైన నిర్మాణాత్మక కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ■

# స్థానిక పాలన "ఈ-పంచాయత్"

ఈ శతాబ్దంలో పారిశ్రామిక రంగంలోనే కాక సైన్స్‌లో కొత్త ఆవిష్కరణలు శాస్త్ర, సాంకేతిక రంగాలలో అనేక మార్పులకు దారితీశాయి. 20, 21వ శతాబ్దాలలో సమాచార, సాంకేతికతలో వచ్చే మార్పులతో ప్రపంచ దేశాలు సమాచార, సేవల నిర్వహణ పథకాల అమలు, పౌరుల భాగస్వామ్యం పాలనలో స్మార్ట్ గవర్నెన్స్ లేదా ఈ-గవర్నెన్స్‌తో సుపరిపాలనను అందివ్వడానికి కంప్యూటరీకరణతో కూడిన "ఈ-పాలన" భాగస్వామ్య ప్రధానాంశాలు.

మన దేశంలో 1990 తరువాత నుండి ఈ-వ్యవస్థ కంప్యూటరీకరణ ద్వారా పాలనలో విరివిగా భాగస్వామ్యమైంది. దీనితో పరిపాలనలో పౌరులకు పూర్తి పారదర్శకతతో కూడిన సత్వర సేవలను అందుబాటులో తేవడానికీ, ప్రపంచ దేశాలకు, దేశంలో రాష్ట్ర, జిల్లా, స్థానిక సంస్థల మధ్య దూరాన్ని తగ్గించడానికి, కొత్తగా వచ్చే సమాచార సాంకేతిక పద్ధతులు తెలుసుకోవడానికి "కంప్యూటరీకరణ"తో బాటలు వేసింది.

1945లో రెండు అణుబాంబు దాడులకు గురైన జపాన్, కొద్దికాలంలోనే కోలుకొని అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటిగా నిలవడానికి పాలనలో వీరు సాంకేతిక పరిజ్ఞానానికి పెద్దపీట వేయడమే.

భారత పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ డిశంబర్ 2004లో రాష్ట్ర ముఖ్యమంత్రుల 7వ రౌండ్‌టేబుల్ సమావేశంలో సమాచార, సాంకేతికతకు స్థానిక ప్రభుత్వాల ద్వారా గ్రామీణాభివృద్ధిలో అన్వయించాలని తీర్మానించారు. 2005లో జాతీయ సలహా మండలి (ఎన్.ఎ.సి.) భారత ప్రభుత్వాన్ని పంచాయతీరాజ్‌లో సాంకేతికతతో కూడిన పాలన అవసరాన్ని గుర్తించి ఆమోదం తెలపాలని సూచించింది.

అలాగే నేషనల్ ఈ-గవర్నెన్స్ ప్లాన్ (ఎన్.ఇ.జి.పి) కూడా ఈ-పంచాయత్ వ్యవస్థ ప్రాధాన్యతను గుర్తించడంతో, నేషనల్ ఈ-పంచాయత్ 2006లో పంచాయత్‌రాజ్ వ్యవస్థలో ఒక భాగంగా ఏర్పాటైంది. జూన్ 2007న ఈ-పంచాయత్ ప్రాజెక్ట్ చైర్మన్‌గా ఎన్.ఐ.సి. డైరెక్టర్ జనరల్ డా. డి.కె. గౌరోలాని నియమించారు. మొదటగా ఈ-పంచాయత్ వ్యవస్థను గుజరాత్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్, గోవాలలో అమలు చేశారు. ఈ-పంచాయత్ ప్రాజెక్టుకు నాలుగు సంవత్సరాలకుగాను భారత ప్రభుత్వం రూ.6989 కోట్లు కేటాయించింది.

నేడు అన్ని శాఖలలో కంప్యూటర్లు నెట్‌వర్కింగ్ సాఫ్ట్‌వేర్‌లతో దృశ్య, శ్రవణ పద్ధతుల ద్వారా పాలన నిర్వహణ సులభతరం అయ్యింది. ఈ-పంచాయితీ అనగా 'ఎలక్ట్రానిక్ -పంచాయతీ'. ఈ పదం సాంకేతికతతో కూడిన పాలనను సూచిస్తుంది. మరీముఖ్యంగా, ఈ-పంచాయతీ వలన ప్రభుత్వ సేవలను, సమాచార, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సేవలు, రాయితీలు,సమర్థవంతంగా పారదర్శకంగా పైస్థాయి నుండి క్రింది స్థాయివరకు క్రమానుగతంగా, గ్రామీణాభివృద్ధిలో సమగ్ర మార్పులతో పౌరులకు సౌలభ్యంగా పాలన అందించడానికి మార్గం సుగమమైంది. ఈ-పంచాయత్ ద్వారా 30 నమూనా అంశాలు మరియు 150 ఉప అంశాలు, 30 అసంఘటిత నమూనా అంశాలతో పౌర సేవలు అందించడానికి ఈ-కంప్యూటరీకరణ వ్యవస్థ ఉపయోగపడుతుంది. ఉదా : గ్రామ పాలన, వ్యవసాయం, నీటి పారుదల యాజమాన్యం, ఎన్నికలు, కుటీర పరిశ్రమల నిర్వహణ, త్రాగునీరు, ఇంధనం నిర్వహణ,

**కొర్ర ఈశ్వర్‌లాల్,** పరిశోధన విద్యార్థి, రాజనీతి శాస్త్ర విభాగం, ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్.
సెల్ : 9493006091. e-mail : korraeshwarlal@gmail.com

మత్స్య, సామాజిక అడవులు, డెయిరీ-పశుసంవర్ధనం లాంటి అంశాలున్నాయి.

**ఈ-పంచాయతీ (కంప్యూటరీకరణ)తో ప్రయోజనాలు**

1. పౌరులకు నాణ్యమైన సేవలు అందించవచ్చు.
2. సులభంగా సమాచారాన్ని పొందవచ్చు.
3. ప్రభుత్వం సరళత, సమర్థత, జవాబుదారితనంతో పారదర్శకత తో కూడిన సేవలు అందిచవచ్చు.
4. పాలనను పైస్థాయి నుండి క్రింది స్థాయివరకు విస్తరించవచ్చు.
5. పాలనలో వ్యయాన్ని తగ్గించవచ్చు.
6. పాలనలో అవినీతిని అరికట్టవచ్చు.
7. లబ్దిదారుల ఎంపికలో అర్హులైనవారిని సరిగా గుర్తించవచ్చు.
8. పాలనలో వేగం పెంచడంతో సమయం ఆదా అయి ప్రజలకు ప్రభుత్వంపట్ల సానుకూల భావన ఏర్పడుతుంది.
9. ఈ-కంప్యూటరీకరణతో ప్రజలకు అవసరమైన సమాచారం పొందడానికి, వినతులు ఇవ్వడానికి, పథకాల అమలు, ఖర్చు వివరాలు తెలుసుకోవడానికి మరింత సులభసాధ్యమవుతుంది.

దేశంలో 6,38,387 గ్రామాలు 2,38,054 గ్రామ పంచాయితీలు, 6312 బ్లాక్ / మండలాలు 584 జిల్లా పరిషత్‌లు, 625 రెవెన్యూ జిల్లాలున్నాయి. నేటికి 68 ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. ఈ-పంచాయత్ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్‌లో 2005-06లో ఎంపిక చేసిన 475 గ్రామపంచాయతుల్లో ప్రారంభించారు. సీమాంధ్రలో ప్రస్తుతం 13104 గ్రామ పంచాయతీలు 664 మండలాలు 13 జిల్లా పరిషత్‌లు ఉన్నాయి. తెలంగాణలో 8,845 గ్రామ పంచాయతీలు, 459 మండలాలు, 9 జిల్లా పరిషత్‌లు, 10 జిల్లాలున్నాయి.

ఈ కార్యక్రమం ద్వారా మొదటగా జనన, మరణ నమోదు సర్టిఫికెట్ల జారీ, ఇంటిపన్ను, లైసెన్స్ ఫీజుల వసూలు చేపట్టారు. 2008-09 సం.లో ఈ కార్యక్రమాన్ని జాతీయ సమాచార సంస్థ (ఎన్.ఐ.సి.) హైద్రాబాద్ సహాయంతో అభివృద్ధిపరచి మూడు అంచెల్లో స్థానిక అంశాలు వినియోగించే విధంగా తయారు చేశారు. పనుల పర్యవేక్షణ, సమావేశము, ఎన్నికైన ప్రజా ప్రతినిధుల సమాచారం, ఉద్యోగుల వ్యక్తిగత వివరాలు, వేలం పాటలు, కోర్టు కేసులు, తనిఖీలు, సమాచార హక్కు చట్టం దుర్వినియోగం కేసులు ఆడిట్ మరియు ఫిర్యాదుల పర్యవేక్షణకు సంబంధించిన (ఎం.ఐ.ఎస్) రిపోర్టులు, పంచాయతీరాజ్ సంస్థల ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రిపోర్టులు, ప్రావిడెంట్ ఫండ్ లాంటి అంశాలన్నీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణ క్రింద అమలవుతాయి.

భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఈ-పంచాయతీ మిషన్ మోడ్ ప్రాజెక్ట్ (ఈ-పంచాయత్ ఎం.ఎం.పి.)ను పరిచయం చేసి, ఈ ప్రాజెక్టు ద్వారా ముఖ్యమైన 11 అప్లికేషన్‌లతో కూడిన పంచాయత్ ఎంటర్‌ప్రైజ్ సూట్ (పి.ఇ.ఎస్.)ను అభివృద్ధి చేసి అమలుపరుస్తున్నది. అవి :

**1. లోకల్ గవర్నమెంట్ డైరెక్టరీ (ఎల్.జి.డి.) :** ఈ అప్లికేషన్‌ను నూతన రాష్ట్రాల ఏర్పాటుకు, కేంద్ర ప్రాంతాల ఏర్పాటుకు, కొత్త జిల్లా, డివిజన్, గ్రామ పంచాయతీలు గృహాలు లాంటివి ఏర్పాటు చేయుటకు పేర్లు పెట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపయోగిస్తున్నాయి. అలాగే స్థానిక సంస్థల అవసరాలను తీర్చడానికి, వాటికి అప్‌టుడేట్ సమాచారాన్ని అందించడానికి ఈ డైరెక్టరీ అప్లికేషన్ ఉపయోగపడుతుంది.

**2. ఏరియా ప్రొఫైల్లర్ :** స్థానిక సంస్థలకు సంబంధించిన సాంఘిక, ఆర్థిక సమాచారం, భౌగోళిక సమభాగం, ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలు, రోడ్లు, భవనాలు, ఎన్నికలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు సంబంధించిన మొత్తం వివరాలతో అవసరమైన రికార్డులను రూపొందించడానికి ఈ అప్లికేషన్ తోడ్పాటునందిస్తుంది. ముఖ్యాంశాలు : స్థానిక సంస్థల పరిధిలోని ఆర్థిక, సామాజిక అంశాలు, అవస్థాపనా సౌకర్యాలు, పర్యాటక ప్రదేశాలు, పొరుగు స్థానిక సంస్థల వివరాలను అందించటంలో సహాయపడుతుంది. గ్రామ పంచాయతీ పరిధిలోని కుటుంబ రికార్డును నిర్వహించుటకు, ముఖ్యమైన అంశాల ఆధారంగా భౌగోళిక పరిస్థితులను పరిశీలించడానికి ఉపయోగపడుతుంది. రాష్ట్ర స్థాయి సాధారణ ఎన్నికలు, ఉప ఎన్నికల విధానాన్ని నిర్వహించటంలో సహాయ పడుతుంది. ఈ అప్లికేషన్ ఉపయోగంలో మహారాష్ట్ర, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బీహార్, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ముందున్నాయి.

**3. నేషనల్ పంచాయత్ పోర్టల్ (ఎన్.పి.పి.)** : దేశంలోని ప్రతి పంచాయతీరాజ్ సంస్థకు విలక్షణమైన వెబ్ గుర్తింపును ఇస్తుంది. ఈ అప్లికేషన్ దేశంలోని జిల్లా పంచాయతీలు, మధ్యస్థాయి పంచాయతీలు, గ్రామ పంచాయతీలు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మరియు కేంద్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖలకు సంబంధించిన పోర్టల్స్‌ను రూపొందిస్తుంది. అంతేకాకుండా విషయ నిర్వహణను సులభతరం చేస్తూ ఎన్.పి.పి. సైట్లు మధ్య మార్పిడికి తోడ్పాటునందిస్తుంది. ప్రతి పంచాయతీరాజ్ సంస్థ యొక్క పోర్టల్ సమాచారం మరియు సేవలనందించటానికి, వివిధ (పిఇఎస్) అప్లికేషన్‌ల ద్వారా రూపొందించబడిన నివేదికలను ప్రచురించటానికి అనువైన ఒక గవాక్షంలా ఈ అప్లికేషన్ ఉపయోగపడుతుంది.

**4. ప్రియాసాఫ్ :** పంచాయతీరాజ్ సంస్థలలో ఆర్థిక వ్యవహారాల నిర్వహణను సక్రమంగా నిర్వహించుటకు నిర్దేశించబడిన వెబ్ ఆధారిత సాఫ్ట్‌వేర్ ఈ–అప్లికేషన్. పంచాయతీ రాజ్ సంస్థలను బలోపేతం చేయుటకు, ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో పారదర్శక, జవాబుదారీతనాన్ని పెంపొందించుటకు తద్వారా పంచాయతీరాజ్ సంస్థలపై విశ్వసనీయతను పెంపొందించుటం కూడా ఈ అప్లికేషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ అప్లికేషన్ ఉపయోగంలో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, పశ్చిమబెంగాల్, ఒడిషా, ఎ.పి., బీహార్, అసోం, రాజస్థాన్, ఉత్తరాఖండ్, తెలంగాణ రాష్ట్రాలు ముందున్నాయి.

**5. ప్లాన్‌ప్లస్ :** పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ మార్గ నిర్దేశంలో (ఎన్.ఐ.సి.) వికేంద్రీకృత ప్రణాళిక రచనను సక్రమంగా సమర్థవంతంగా అమలు చేయుటకు ఈ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగిస్తారు. జిల్లా ప్రణాళికా కమిటి నుండి తుది ఆమోదం పొందే వరకు గల మొత్తం కార్యక్రమం అంత ఈ సాఫ్ట్‌వేర్ గ్రహించి రిపోర్ట్‌లను అందిస్తుంది. ఈ అప్లికేషన్ ఉపయోగంలో తమిళనాడు, ఉత్తరప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఒడిషా, మహారాష్ట్ర, అసోం రాష్ట్రాలు ముందున్నాయి.

**ముఖ్యాంశాలు :** వికేంద్రీకృత (క్రిందిస్థాయినుండి పైస్థాయివరకు) ప్రణాళిక రూపకల్పనను సులభతరం చేస్తుంది. వివిధ మూలాల నుండి అందుబాటులో నున్న నిధుల వివరాలు గ్రహించి ఒకచోట చేరుస్తుంది. జిల్లా సమీకృత ప్రణాళిక తయారీకి కావలసిన గ్రామీణ, పట్టణ ప్రణాళికలను ఒకచోట చేరుస్తుంది. ప్రణాళికా ప్రక్రియ ప్రతి దశలోనూ పారదర్శకతను కల్గించి, వివరాలను ప్రజలకు అందుబాటులోకి తెస్తుంది. ప్లాన్ ప్లస్ సాఫ్ట్‌వేర్ వినియోగదారుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లాస్థాయి అమలు విభాగాలు, ఆర్థిక సంస్థలు, జిల్లా ప్రణాళిక కమిటితో సహా పౌరులు కూడా ఉన్నారు.

**6. యాక్షన్ సాఫ్ట్ :** ఈ అప్లికేషన్‌తో జిల్లా ప్రణాళికా కమిటీ తుది ఆమోదం పొంది ప్లాన్‌ప్లస్ నందు పొందుపరచబడిన గ్రామీణ, పట్టణ ప్రణాళికలలో తెలుపబడిన పనుల తాలూకు ప్రగతిని పర్యవేక్షించుటకు, రికార్డు నిర్వహించటం ఈ వెబ్ ఆధారిత సాఫ్ట్‌వేర్ చేస్తుంది. **ముఖ్యాంశాలు :** ప్లాన్ ప్లస్‌తో కలిసి పనుల అమలు విధానాన్ని గ్రహిస్తుంది. పనుల అమలు కాలంలో వివిధ మార్గాల నుండి లభించిన నిధుల వివరాలను, ఖర్చును పరిశీలించటంతో పాటు, నిధులను సమీకరిస్తుంది. వికేంద్రీకృత విధానాలలో ఆర్థిక, భౌతిక ప్రగతిని రిపోర్టు చేయుటకు గ్రామీణ, పట్టణ ప్రణాళికా యూనిట్లను ఒకచోట చేరుస్తుంది.

**7. నేషనల్ అసెట్ డైరెక్టరీ :** గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలు, వివిధ శాఖలు ఏర్పాటు చేసుకున్న వారి అధికార నియంత్రణ క్రిందనున్న ఆస్తుల వివరాల సక్రమ నిర్వహణకు, సమర్థవంతంగా ఉపయోగించు కోవడానికి వీలుగా ఒక్కొక్క ఆస్తికి వాటి ప్రత్యేకతను తెలయజేసే విధంగా ఒక్కో కోడ్‌ను కేటాయిస్తారు.

**ముఖ్యాంశాలు :** వివిధ పథకాల క్రింద లభ్యమౌతున్న నిధులను ఒకచోట చేర్చి సక్రమమైన ప్రణాళిక తయారు చేసుకొనుటకు, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలు, వివిధ శాఖలకు చెందిన ఆస్తులకు సంబంధించిన రికార్డును నిర్వహించుటకు ఉపయోగపడుతుంది. ఒక ఆస్తి యొక్క జీవిత కాలంలో జరిగిన మార్పులు, చేర్పులను సంగ్రహించి నిర్వహిస్తుంది. ఆస్తి గుర్తింపు సంఖ్య, పేర్లు, వివరాలు, మరియు వచ్చిన వనరులు, ఆస్తి దేనికోసం ఏర్పాటు చేసింది, దాని విలువ, నిర్మించి నదా? కొన్నదా? విరాళంగా వచ్చిందా? తదితర వివరాలు పొందు పర్చబడతాయి. ఆస్తి మార్పిడి, అప్‌గ్రెడేషన్, ఆస్తి నిర్వహణ, సంపాదన, డిపాజిట్, ఆస్తి అప్‌డేట్ వివరాలు మొదలైనవి ఇందులో ఉంటాయి.

**8. భౌగోళిక, భౌతిక సమాచార పద్ధతి (జి.పి.ఎస్) :** దీని ద్వారా గ్రామ వనరులు, గ్రామ శివారులు, హద్దులు, భూముల వివరాలు, చెరువులు, కుంటలు, బావులు, నదులు, కాలువలు ప్రాజెక్టు లాంటి అన్ని వివరాలు లభిస్తాయి.

**9.సర్వీస్ ప్లస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు స్థానిక ప్రభుత్వాలు తమ తమ స్థాయిలో ప్రజలకు లబ్ది చేకూర్చటానికి అందిస్తున్న జి 2 సి(ప్రభుత్వం నుండి ప్రజలకు) మరియు జి 2 బి (ప్రభుత్వం నుండి వ్యాపారానికి) సేవలను మరింత సమర్థవంతంగా ఈ అప్లికేషన్ ద్వారా నిర్వహించవచ్చు. శాసన పరమైన సర్వీస్ ప్లస్ క్రింద ప్రభుత్వాలందించే సేవలు శాసనపరమైనవి. వినియోగదారులకు అవసరమైన సేవలను స్థానిక అవసరాలకు తగినట్టుగా అందించే వీలును ఈ అప్లికేషన్ అడ్మినిస్ట్రేటర్లకు కల్పిస్తుంది.

**10. సోషల్ ఆడిట్ :** ఈ అప్లికేషన్ క్రింద వివిధ పథకాలపై సామాజిక తనిఖీ నిర్వహించడంతోపాటు, ఆడిట్ నివేదికలను సమర్పించటం వరకు గల పనిని చేస్తుంది. ఈ అప్లికేషన్ పంచాయతీలు వివిధ పథకాల క్రింద చేపట్టిన పనులను లెక్కించడం, తనిఖీ చేయటం, అర్థం చేసుకోవ డానికి ఉపయోగపడడమే కాక సంబంధిత పంచాయతీల సామాజిక పనితీరునుమెరుగుపరచడానికి కూడా ఉపయోగ పడుతుంది.

**11. ట్రైనింగ్ మాడ్యూల్ :** పంచాయతిరాజ్ శాఖవారు స్థానిక సంస్థల ఉద్యోగులకు కాలానుగుణంగా సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రకృతిపరమైన విపత్తులు, మానవ విపత్తులను ఎదుర్కొన డానికి తగిన శిక్షణ, సామాగ్రిని అందిస్తున్నాయి. ప్రజల భాగస్వామ్యంతో మరియు ప్రజల స్పందనతో సమాచారం, శిక్షణ అందిస్తారు.

ఈ–పంచాయత్ అప్లికేషన్ ఉపయోగించే రాష్ట్రాలలో మొదటి స్థానంలో మహారాష్ట్ర 2. ఉత్తరప్రదేశ్, 3. తమిళనాడు, 4. ఛత్తీస్‌ఘడ్, 5. రాజస్థాన్, 6. ఆంధ్రప్రదేశ్, 7. హిమాచల్ ప్రదేశ్, 8. పశ్చిమ బెంగాల్, 9. ఒడిషా, 10. బీహార్ ఉన్నాయి. మిగతా రాష్ట్రాలు ప్రాథమిక

దశలోనే ఉపయోగించుకుంటున్నాయి. ప్రతి సంవత్సరం భారత ప్రభుత్వం ఈ-పంచాయత్ వినియోగంలో ఉత్తమ ప్రతిభ చూపిన రాష్ట్రాలకు ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంరోజు జ్ఞాపికను అందిస్తారు.

**ముగింపు :** భారత్‌లాంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో స్థానిక సంస్థలకు విశిష్ఠ ప్రాధాన్యత ఉంది. ప్రజాస్వామ్య ప్రయోజనాలను ప్రజలందరికీ అందుబాటులో తేవడానికి ఈ-పంచాయత్‌రాజ్ వ్యవస్థ క్రియాశీలకంగా అట్టడుగు స్థాయి నుండి ప్రజల భాగస్వామ్యం సాంకేతికతతో సమస్యల పరిష్కారానికి మార్గదర్శిగా నిలిచి స్వయం పోషకత్వం, స్వావలంబన దిశగా సురాజ్యంగా విరాజిల్లేందుకుదోహదం చేస్తుంది. గ్రామీణాభివృద్ధి పథకాలు ప్రజలకు చేరువ కావడానికి సమగ్రతతో కూడిన అమలుకు దీనిలో అవకాశం ఉంటుంది. దేశంలోని రాష్ట్రాలు ఈ-పంచాయత్‌తో సుపరిపాలన అందివ్వడానికి కృతనిశ్చయంతో పనిచేస్తున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఈ-పరిపాలన పై పూర్తి అవగాహనతో ఉండి, కొత్త కొత్త పథకాలతో ప్రజలకు చేరువ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రాగల ఆరు నెలల్లో 2600 గ్రామ పంచాయతీలను ఈ-పంచాయతి విధానంలోకి మార్చి ప్రజలకు పారదర్శక పాలన అందివ్వడానికి పూనుకొన్నది. ఇప్పటికే కంప్యూటరీకరణతో ప్రజలకు మీసేవా ద్వారా 225-300 వరకు రోజువారి సేవలతో పాటు పౌరుల ప్రభుత్వ, ప్రయివేటు కార్యక్రమాలన్నీ కంప్యూటరీకరణ ద్వారా పొందుతున్నారు.

ఈ-ఎలక్ట్రానిక్, ఈ-సిటిజన్, ఈ-టాక్స్, ఈ-ట్రాన్స్‌పోర్ట్, ఈ-రిజిస్ట్రేషన్, ఈ-మెడిసిన్, ఈ-ఎడ్యుకేషన్, ఈ-కోర్టు, ఈ-పోలీస్‌లాంటివి, ఈ-గవర్నెన్స్‌లో భాగం. అలాగే ఈ-పంచాయత్‌లను కూడా బలపర్చేవిధంగా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలకు నిధులతో సహకారం, సలహాలు, సాంకేతికత అందిస్తుంది. 2013లో కేంద్ర ప్రభుత్వం రాజీవ్ గాంధి స్వశక్తీకరణ అభియాన్ (ఆర్.జి.పి.ఎస్.ఎ.)

**ముఖ్య ఉద్దేశం :** 2.5 లక్షల పంచాయతీల, 6 లక్షల ప్రజా ప్రతినిధుల సామర్థ్యం పనితీరును మెరుగుపర్చడం, ప్రజాస్వామ్యయుతమైన నిర్ణయాలు తీసుకోవడం, బాధ్యతలతో వ్యవహరించడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, సమాచార సేకరణ వ్యవస్థ ఏర్పాటు సామర్థ్యం పెంపుకు కృషి, సాంకేతిక సామర్థ్యాలు పెంచేందుకు 12వ పంచవర్ష ప్రణాళికలో పొందుపర్చారు. ఈ-పంచాయత్ ద్వారా సామాజిక, ఆర్థిక న్యాయంలో భాగంగా గ్రామాల, పంచాయితీల అభివృద్ధికి, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో మౌలిక వసతులకు, బడ్జెట్ కెటాయింపు, మన ఊరు - మండల - జిల్లా - మన ప్రణాళిక లాంటి పథకల అమలుకు బలం చేకూరుతుంది. ■

*60వ పేజీ తరువాయి...*

## యువతకు స్ఫూర్తి వివేకానందుడు

**మాయావాదం :** స్వామీజీ మాయావాదాన్ని తలలేని తలనొప్పితో పోల్చాడు ఎందుకంటే ఇది మన దేశంలో కొన్ని వేల సంవత్సరాలుగా ఒక పెద్ద తాత్విక సమస్యగా కొనసాగుతున్నది. ఈ మాయ అనేది ఎలా వచ్చిందనే ప్రశ్న అడగరానిది, అర్థం లేనిదనీ, ఈ ప్రశ్న ఉదయించడానికి కారణం కూడా మాయే అని, మాయలో ఉన్నంతకాలం మనిషికి ఈ ప్రశ్న తప్పదని, దీని కారణంగానే మాయకు కారణం ఏమిటి అనే ప్రశ్నవస్తున్నదని, మాయతొలగినప్పుడే ఆ ప్రశ్న కూడా వుండదనీ, మాయ ఉన్నంత కాలం ఆ ప్రశ్నకు సమాధానం రాదని, మాయ తొలగిన తర్వాత సమాధానంతో పనేలేదని ఈ మాయవాదాన్ని గురించి స్వామీజీ బోధించడం జరిగింది.

**నూతన భాష్యం :** భారతదేశంలో వేదకాలం నుంచి నేటి వరకు వేల సంవత్సరాలుగా, అవిచ్ఛిన్నంగా ప్రవహిస్తున్న మత, తత్త్వచింతనల స్రవంతిని కొత్త మార్గం పట్టించడానికి ప్రయత్నించారు స్వామీజీ. సనాతన మతానికి, తత్వానికి నూతన భాష్యం చెప్పడానికి కృషి చేశారు. ప్రతి మనిషికి ఒక వ్యక్తిత్వం ఉంటుంది. అలాగే ప్రతి దేశానికి ప్రతి జాతికి ఒక వ్యక్తిత్వం ఉంటుందని అలాంటి వ్యక్తిత్వం లేని నాడు, దాన్ని పోషించుకోలేని నాడు ఆ జాతి నశించి పోతుందని, మరొక జాతిగా మారుతుందని భావించారు. భారత జాతి తన సహస్రాబ్దాల చరిత్రలో ఎన్ని వైపుల నుండి, ఎన్ని తాకిడులకులోనైనా ఈ నాటికీ తన వ్యక్తిత్వాన్ని నిలుపుకొని ఒక ప్రత్యేక జాతిగా సజీవంగా నిలబడడానికి కారణం ఒకటే అదే భారత జాతి వ్యక్తిత్వం అని స్వామీజీ భాష్యంలో చెప్పారు.

**స్వామీజీ భావనలో స్త్రీ :** "ఎక్కడైతే స్త్రీలు పూజించబడతారో ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు" అని వేదాలు బోధించిన మాటను స్వామీజీ తు.చ. తప్పకుండా పాటించారు. స్త్రీ జాతిపట్ల నిర్లక్ష్యం మన పతనానికి గల ప్రధానకారణంగా స్వామీజీ పేర్కొన్నారు. స్త్రీని బాధించే ఏ సమాజ వ్యవస్థ ప్రగతిని సాధించలేదని బోధించారు.

స్వామీజీ జీవిత సంఘటనలను లోకంలో ఎంతోమంది తమదైనందిన కార్యక్రమంలో అన్వయించుకుని స్ఫూర్తి పొందడం జరుగుతున్నది. అందువల్ల ఆ మహనీయుని జయంతిని ప్రపంచ నలుమూలలా జరుపుకుంటున్నారు. ఆయన బోధనల స్ఫూర్తికి అనుగుణంగా వర్తించడానికి ప్రయత్నిద్దాం. ■

**యోజన ప్రధాన కార్యాలయం నూతన చిరునామా**

**Chief Editor (YOJANA),**
**Room No. 658, Soochna Bhavan,**
**C.G.O. Complex, Lodi Road,**
**New Delhi - 110 003.**

# జాతీయ విధానానికి అతీతంగా బాహ్య ప్రపంచంతో భారత ఆర్థిక సంబంధాలు

**పరిచయం**

విదేశాలతో భారత సంబంధాలలో దేశంలోని వివిధ రాష్ట్రాల పాత్రకు సంబంధించి నిర్దేశిత మార్గదర్శకాలేవీ లేవు. అయినప్పటికీ పెట్టుబడిదారుల గమ్యస్థానాలుగా తమను తాము ప్రచారం చేసుకోవడంలో రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. దీంతో బాహ్య ప్రపంచంతో ఆర్థిక సంబంధాలలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర పెరుగుతుండటం గమనార్హం. ఈ మింగుడుపడని పరిణామాన్ని అయిష్టంగానైనా ఆమోదించక తప్పని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ఆర్థికాంశాలుసహా మన విదేశీ విధానంలో రాష్ట్రాల పాత్ర ఏ మేరకు ఉండాలన్నదానిపై సహజంగానే చర్చ సాగుతోంది. అయితే, దీనికి సంబంధించి రాజ్యాంగంలో ఎలాంటి ఉటంకింపులు లేకపోయినా కేంద్ర జాబితా (ఏడో అనుసూచి–షెడ్యూల్, అనుచ్ఛేదం–ఆర్టికల్ 246)ను ఒకసారి పరిశీలిస్తే, విదేశీ విధాన సంబంధ విషయాలపై కొన్ని ప్రస్తావనలున్నాయి:

1. **విదేశీ వ్యవహారాలు:** ఏ దేశంతోనైనా కేంద్ర సంబంధాలకు వర్తించే మొత్తం అంశాలు
2. దౌత్య, అధికారిక – వాణిజ్య ప్రాతినిధ్యం
3. ఐక్యరాజ్యసమితి
4. అంతర్జాతీయ సదస్సులు, సంఘాలు, ఇతర సంస్థల సమావేశాలు, కార్యక్రమాలలో పాల్గొనడం–వాటిలో ఆమోదించిన తీర్మానాలు, నిర్ణయాలను అమలు చేయడం
5. విదేశాలతో సంధి, ఒప్పందాలు కుదుర్చుకోవడం– వీటితోపాటు అంతర్జాతీయ సదస్సుల నిర్ణయాల అమలు (http: www.constitution.org/cons/india/shed07.htm).

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా చూస్తే ఒకప్పుడు దేశంలోని రాజకీయ, ఆర్థిక స్థితిగతులు విభిన్నంగా ఉండేవి. అయితే, బాహ్య ప్రపంచంతో భారత్‌కు పెరుగుతున్న సంబంధానుబంధాలు లోతైనవిగా ఉన్నందున అవి ఇక ఢిల్లీకి... అంటే కేంద్రానికి మాత్రమే పరిమితం కాదనటానికి అనేక అంశాలు కారణమవుతున్నాయి.

**ఔచిత్యాంశం**

దేశ ఆర్థిక ప్రగతిలో రాష్ట్రాలు కీలక పాత్ర పోషిస్తున్న పరిస్థితులలో భారత్ అనేక మార్పులను చవిచూస్తోంది. కాబట్టే బాహ్య ప్రపంచంతో ఆర్థిక సంబంధాలలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర ముఖ్యమైన ఔచిత్యాంశం అవుతోంది. బాహ్య ప్రపంచంతో ఆర్థిక లావాదేవీలలో రాష్ట్రాలకు ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మరింత స్వేచ్ఛ ఇస్తుండటం ఒక ప్రస్తావనాంశం. అలాగే విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో రాష్ట్రాల మధ్య పోటీతత్వాన్ని కూడా ప్రోత్సహిస్తోంది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నగరంలో 2014 అక్టోబర్‌లో నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ– "దేశంలోకి 10వేల కోట్ల డాలర్ల (రూ. 6.18లక్షల కోట్లు)కుపైగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వస్తాయని అంచనాలున్నాయి. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునే బాధ్యత రాష్ట్రాలదే" అని పోటీకి తెరతీశారు. అంతకుముందు 2014 సెప్టెంబర్‌లో "మేక్ ఇన్ ఇండియా" కార్యక్రమాన్ని న్యూఢిల్లీలో ప్రారంభిస్తూ కేంద్ర, రాష్ట్రాలు సంయుక్తంగా దేశాభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని... "రాష్ట్రాలు అభివృద్ధి సాధించడం చాలా ముఖ్యం. పెట్టుబడులను ఆకర్షించటానికి కేంద్ర, రాష్ట్రాలు సంయుక్తంగా కృషి చేయాలి. రాష్ట్రాల అభివృద్ధే భారత అభివృద్ధి" అన్నారు.

విదేశాలతో వ్యాపార–వాణిజ్య సంబంధాలలో రాష్ట్ర ప్రభుత్వాలు కీలక భాగస్వాములన్న ప్రతిపాదనను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఆయన బలంగా ముందుకు తెచ్చారు. "వైబ్రెంట్ గుజరాత్" పేరిట 2003లో భారీ సదస్సు నిర్వహించడం ఇందుకు తిరుగులేని

**త్రిదేవ్‌సింగ్ మైనీ,** సీనియర్ రిసెర్చ్ ఫెలో, ఒ.పి. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ, సోనెపత్

నిదర్శనం. ఈ సదస్సుకు పారిశ్రామికవేత్తలే కాకుండా చివరకు ఆసియా, ఆఫ్రికా, ఐరోపా దేశాల దౌత్యవేత్తలు కూడా హాజరయ్యారు. అంతేగాక నాటి గుజరాత్ ముఖ్యమంత్రిగా సింగపూర్, చైనా, జపాన్‌సహా అనేక దేశాలకు ప్రతినిధి బృందాలను మోదీ తనవెంట తీసుకెళ్లారు. ఇటీవలి సంవత్సరాల్లో అనేక దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకోవడంలో గుజరాత్ ముందువరుసలో ఉంది. **వాస్తవానికి ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల "ప్రతిష్ఠ రాయబారులు"గా పరిణామం చెందుతున్న తొలి ఛాయలు 1990లలోనే ప్రస్ఫుటమయ్యాయి.** ఆర్థిక సంస్కరణలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో ముందంజద్వారా ప్రపంచం దృష్టిలో భారత ముఖచిత్రంలో మార్పు, భారత ఆర్థిక సామర్థ్యాన్ని చాటడంలో ప్రవాస భారతీయుల చురుకైన పాత్ర ఇందుకు ఎంతగానో దోహదపడ్డాయి. ఈ కీలక పరిణామాలకు వాస్తవంగా తోడ్పడిరది అత్యంత గతిశీలమైన సమాఖ్య తత్వం, ప్రపంచీకరణ ప్రభావమేననవచ్చు.

ఈ అంశంపై బ్రిటన్‌కు చెందిన రాజకీయ శాస్త్ర ఆచార్యుడు రాబ్ జెంకిన్స్ అమెరికాకు చెందిన ఆన్‌లైన్ పత్రిక "ది ఏషియన్ సర్వే"లో ఒక వ్యాసం రాశారు. "ప్రపంచ వాణిజ్య సంస్థ ఒడంబడికకు సంబంధించి భారత జాతీయ రాజకీయాలను సమాఖ్య తత్వం ఎలా ప్రభావితం చేసింది" (ఈ ప్రక్రియలో తనకుతాను కూడా ఎలా ప్రభావితమైంది) శీర్షికన రాసిన ఆ వ్యాసంలో ఆయనేమన్నారంటే...

"భారత్ విషయంలోనే కాకుండా సిద్ధాంతపరంగానూ ప్రపంచీకరణ, సమాఖ్య ప్రజాస్వామ్య వ్యవస్థలు అనేక అంశాల్లో ఏకీభవిస్తాయి. ప్రపంచీకరణ, సమాఖ్య తత్వం నిరంతర పరిణామ ప్రక్రియకు ప్రతీకలుగా ఎందుకు నిలుస్తున్నాయంటే– ప్రపంచీకరణ అనే పదంలోనే దాని అర్థం మరింత స్పష్టంగా ఇమిడి ఉంది. ఇక సమాఖ్య తత్వం కూడా అలాంటిదే అయినా ఇందులో రెండు భావాలున్నాయి' ఒకటి:– సమాఖ్య సంస్థలు నిరంతర సంస్కరణ పథంలో సాగుతాయి. రెండోది:– కేంద్ర, రాష్ట్రాల మధ్య చర్చల (తరచూ ఏకపక్షమే)కు ఆధారమైన రాజకీయ సంబంధాలు అంతర ప్రభుత్వ సంస్థలలో జడత్వం కన్నా మార్పు దిశగా ఓ పక్షపాత క్రమాన్ని ప్రోత్సహిస్తాయి".

రాష్ట్రాన్ని విశ్వస్థాయికి తీసుకెళ్లేందుకు ఒక ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నాలకు తొట్టతొలి, అత్యున్నత ఉదాహరణ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు. మైక్రోసాఫ్ట్ సంస్థ చైర్మన్ బిల్ గేట్స్‌ను 1997లో మొదటిసారి కలుసుకున్న చంద్రబాబు, తన దార్శనికతతో ఆయనను ఆకట్టుకున్నారు. ఫలితంగానే భారత దేశంలో మైక్రోసాఫ్ట్ మొట్టమొదటి అభివృద్ధి కేంద్రాన్ని ఆయన అప్పటి ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ (ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రాజధాని)లో ఏర్పాటు చేశారు. తద్వారా ఈ నగరానికి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కూడలిగా గుర్తింపు లభించడంతోపాటు "సైబరాబాద్"గా ప్రాచుర్యంలోకి వచ్చింది. ఈ పరిణామం గురించి రుడాల్ఫ్ అండ్ రుడాల్ఫ్ "ది ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ" పత్రికకు 2001లో "ది ఐకనైజేషన్ ఆఫ్ చంద్రబాబు: షేరింగ్ సావరినిటీ ఇన్ ఇండియాస్ ఫెడరల్ మార్కెట్ ఎకానమీ" (అనుసరణీయ నేతగా చంద్రబాబు ఆవిర్భావం: భారత సమాఖ్య విపణి ఆర్థిక వ్యవస్థ సర్వసత్తాకతలో భాగస్వామ్యం) శీర్షికన ఒక వ్యాసం రాశారు. అందులో నాయుడుతో పాటు ఆనాటి కర్ణాటక రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్.ఎం.కృష్ణ తమ రాజధాని నగరాలకు ఉత్పాదక సామర్థ్య కేంద్రాలుగా ప్రాచుర్యం తేవడంలో చేసిన కృషిని ఉదాహరించారు. తత్ఫలితంగా గడచిన రెండు దశాబ్దాల్లో వచ్చిన మార్పులు అనేక ఇతర రాష్ట్రాలు కూడా పరస్పరం పోటీపడాల్సిన తప్పనిసరి పరిస్థితి ఏర్పడటాన్ని నొక్కిచెప్పారు. ఈ ఇద్దరు నాయకుల దూకుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం వడివడిగా ముందడుగు వేయటానికే కాకుండా ఇతర దేశాల నాయకత్వాలు కూడా దాని బలాన్ని గుర్తించేలా చేసింది. అమెరికా అధ్యక్షులు బిల్ క్లింటన్ 2000లో, జార్జి డబ్ల్యూ.బుష్ 2006లో హైదరాబాద్‌ను సందర్శించగా, 2001లో చైనా ప్రధాని లీ పెంగ్ బెంగళూరు నగరానికి వచ్చి వెళ్లిన ఉదంతాలు ఇందుకు నిదర్శనం.

**రాష్ట్రాల్లో పెట్టుబడిదారుల సదస్సులు**

రాష్ట్రాల స్థాయిలో పెట్టుబడిదారుల సదస్సుల నిర్వహణ క్రమాన్ని పరిశీలిస్తే, 2003లో "వైబ్రాంట్ గుజరాత్ సమ్మిట్"తో ఇతర రాష్ట్రాలూ ఆ బాటపట్టడం కనిపిస్తుంది. బీహార్, మధ్యప్రదేశ్, పంజాబ్‌లతోపాటు ఈశాన్య భారతంలోని అతి చిన్న రాష్ట్రం త్రిపుర కూడా ఈ జాబితాలో చేరడం ఈ సందర్భంగా గమనార్హం. అయితే, ఆయా రాష్ట్రాలు నిర్వహించిన ఈ సదస్సుల దృష్టి, స్వభావాలు దేనికవే భిన్నం. వీటిలో 2012లో బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ నిర్వహించిన సదస్సు ఆసక్తికరం. ఎందుకంటే నాటి నేపాల్ ప్రధానమంత్రి బాబూరామ్ భట్టారాయ్‌ని ఆయన ఈ సదస్సుకు ఆహ్వానించారు (http://businesstoday.intoday.in/story/bihar-global-summit-nitish-kumar/1/22544.html).. **ఈ సందర్భంగా సమ్మిళిత అభివృద్ధికి అర్థం దేశంలోని అన్ని ప్రాంతాలూ ప్రగతి పథంలో సాగడమేనని బీహార్ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అంతేతప్ప భౌగోళిక సానుకూలతగల ప్రాంతాలు మాత్రమే అభివృద్ధి చెందడం కాదని ఆయన వివరించారు** (http://businesstoday.intoday.in/story/global-bihar-summit-2012-nitish-kumar-on-bihar-development/1/22561.html). ఇక పంజాబ్ రాష్ట్రం నిర్వహించిన "ప్రగతిశీల పంజాబ్ పెట్టుబడిదారుల సదస్సు–2013" దేశీయ ప్రైవేటు రంగం నుంచి పెట్టుబడులు రాబట్టడానికి ఉద్దేశించింది కావడం గమనార్హం. ఆ తర్వాత "పంజాబ్ ప్రవాసుల సమ్మేళనం" నిర్వహించగా విదేశాల్లోని పంజాబీ వ్యాపారవేత్తలే కాకుండా కెనడాలో రాజకీయ నాయకులుగా వెలుగొందుతున్న పంజాబీలు కూడా అందులో పాల్గొన్నారు. ఈ సదస్సుల మాట అటుంచి, చాలామంది ముఖ్యమంత్రులు ఆగ్నేయాసియా దేశాలతోపాటు ఇతర దేశాలకు ఇటీవల ప్రతినిధి

బృందాలను వెంటబెట్టుకెళ్లారు. వీరిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమబెంగాల్, రాజస్థాన్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఎన్.చంద్రబాబు నాయుడు, కె.చంద్రశేఖర రావు, మమతా బెనర్జీ, వసుంధర రాజె సింధియా సింగపూర్‌ను సందర్శించి వచ్చారు. ఇక కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 2013లో చైనా పర్యటనకు వెళ్లివచ్చారు. విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా ప్రపంచ బ్యాంకుసహా బహుళపక్ష సంస్థలతో రుణ సదుపాయం కోసం కూడా రాష్ట్రాల నాయకులు చర్చలు నిర్వహిస్తున్నారు. వీటన్నిటినీ కేంద్ర ప్రభుత్వం కూడా పరిగణనలోకి తీసుకుంటోంది. ప్రపంచ వాణిజ్య సంస్థతో చర్చల సందర్భంలో ప్రత్యేకించి వ్యవసాయ సంబంధ అంశాలపై వీటి గురించి ప్రస్తావిస్తోంది. బాహ్య ప్రపంచంతో భారత ఆర్థిక సంబంధాలలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో ఇది మరింతగా విస్తరించాల్సిన అవసరం ఉంది.

**మరింత ప్రభావవంతంగా ఆర్థిక దౌత్యం**

దేశాన్ని విశ్వ ఉత్పాదక కేంద్రంగా రూపొందించాలన్న ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం లక్ష్యం నెరవేరాలంటే రాష్ట్రాలతో స(హ)కారాత్మక సంబంధాలు నెరపడం అభిలషణీయం. దీనికి సంబంధించి విధాన రూపకల్పనలో పరిష్కరించాల్సిన అనేక చిక్కులతోపాటు ఆలోచనాధోరణులను కూడా సానుకూలం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ దిశగా సహజంగానే ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు పొందడం, ఎగుమతి ప్రోత్సాహక మండళ్ల పాత్ర మొదటి చిక్కు. దీన్నంతా క్రమబద్ధీకరించుకోవడం, ఎగుమతి ప్రోత్సాహక మండళ్ల ఏర్పాటుతోపాటు వాటికి మరిన్ని అధికారాలివ్వడం గురించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇప్పటికే రాష్ట్రాలకు సూచించారు. ఇందుకోసం విప్లవాత్మక విధానాలు మాత్రమే రూపొందిస్తే సరిపోదు... ఆలోచనా ధోరణల్లోనూ మార్పు అవశ్యం. ఇక రెండోది అసమానతలు... కొన్ని రాష్ట్రాలకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారీగా దక్కుతుండగా మరికొన్నిటికి అసలు పైసా కూడా రాని దుస్థితి. మహారాష్ట్ర, న్యూఢిల్లీ, గుజరాత్, తమిళనాడు వంటి రాష్ట్రాలకే విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో సింహభాగం దక్కుతోంది. ఇతర కారణాలతోపాటు వాటి భౌగోళిక స్థానం కూడా మరో సానుకూలాంశం. భారత రిజర్వు బ్యాంకులోని ఆర్థిక-విధాన పరిశోధన విభాగం సహాయ సలహాదారు అత్రి ముఖర్జీ "విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహంలో అసమానతలు: సమస్యలు-భవిష్యత్తు" శీర్షికన సమర్పించిన పరిశీలన పత్రం ఈ అంశాన్ని విశదీకరిస్తోంది. దీని ప్రకారం.. 2000 ఏప్రిల్-2012 జూన్ మధ్య భారత్‌కు వచ్చిన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో 70 శాతానికిపైగా ఆరు అగ్ర రాష్ట్రాలు- మహారాష్ట్ర, ఢిల్లీ, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, ఆంధ్రప్రదేశ్‌లకే దక్కాయి. రాష్ట్రాల స్థాయిలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కేంద్రీకృతం అయ్యాయనడానికి ఇదే నిదర్శనం.

ఈ అసమానతల నివారణకు దగ్గరి దారులేవీ లేవు. వెనుకబడిన రాష్ట్రాలకు కేంద్రం నుంచి తగిన సహాయ సహకారాలు అవసరం. వెనుకబడిన రాష్ట్రాలను కీలక ఆర్థిక గమ్యస్థానాలుగా రూపొందించడంలో చైనా గణనీయ ప్రగతి సాధించగా, ఈ విషయంలో భారత్ చాలా వెనుకబడి ఉంది. మధ్యప్రదేశ్, బీహార్ బ్రహ్మాండమైన స్థాయిలో అభివృద్ధి సాధించాయన్నది ఎంత వాస్తవమో, అవి పెట్టుబడిదారుల గమ్యస్థానాలుగా మారడంలో ఎన్నో అడ్డంకులను అధిగమించాల్సి వచ్చిందన్నదీ అంతే వాస్తవం. ఈ రెండు రాష్ట్రాల అనుభవం దృష్టితో చూస్తే తూర్పు, ఈశాన్య భారత రాష్ట్రాలపై మరింత శ్రద్ధ చూపాల్సిన అవసరం ఎంతయినా ఉంది. వారణాసిలో ఇటీవల వాణిజ్య సౌలభ్య కేంద్రానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ అక్కడి చేనేత కార్మికులనుద్దేశించి ప్రసంగించారు. తూర్పు, ఈశాన్య భారత ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం గురించి ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. దేశ సమగ్ర ప్రగతికి పశ్చిమ భారతంలో అభివృద్ధి ఒక్కటే చాలదని, ఇతర ప్రాంతాలు కూడా సమానంగా పురోగమించాలని స్పష్టం చేశారు. విదేశీ పెట్టుబడుల రాకను నిర్ణయించే అంశాలపై ఎస్.చటర్జీ, పి.మిశ్రా, బి.చటర్జీలు ఒక అధ్యయనం నిర్వహించారు. దీని ఆధారంగా "భారత్‌లో విదేశీ పెట్టుబడుల ప్రవాహంలో అంతర్రాష్ట్ర వ్యత్యాసాల నిర్ణాయకాలు" శీర్షికన నివేదిక విడుదల చేశారు. దేశీయ పెట్టుబడులను రప్పించడం, రవాణా-సమాచార రంగాల్లో మౌలిక సదుపాయాలు వంటి వాటికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను రాబట్టడంపై విజయం సాధించడంలో కీలకాంశాలని అందులో పేర్కొన్నారు.


ఈశాన్య భారతంలో భారీ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల కల్పన కార్యకలాపాలకు కేంద్ర ప్రభుత్వం తనవంతుగా ప్రాధాన్యం ఇస్తానన్న హామీ ఇవ్వాల్సి ఉంది. మియన్మార్‌తో సంబంధాల బలోపేతం నేపథ్యంలో దీనికి వ్యూహాత్మక ఔచిత్యం కూడా ఉంది. అలాంటి చర్యలద్వారా దేశీయ పెట్టుబడులు పెరిగితే, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులలో కూడా తదనుగుణంగా పెరుగుదల కనిపిస్తుంది. "పెద్దగా అభివృద్ధి చెందని రాష్ట్రంలో దేశీయ పెట్టుబడులు మౌలిక సదుపాయాలను, విపణి అవకాశాలను సృష్టించగలిగినప్పుడు విదేశీ పెట్టుబడిదారులు అక్కడ పెట్టుబడులు పెట్టేందుకు ప్రోత్సహించినట్లవుతుంది. దేశీయ పెట్టుబడులు ఎంతగా పెరిగితే అంతగా వ్యాపార వాతావరణం విస్తరించి, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల ప్రవాహానికి దోహదపడుతుంది. ఈశాన్య భారతంలో అభివృద్ధి కేవలం ఆ ప్రాంతంలోని ఏడు సోదర (సెవెన్ సిస్టర్స్) రాష్ట్రాల ప్రగతికే కాకుండా ప్రత్యేకించి పశ్చిమబెంగాల్ వంటి ఇతర రాష్ట్రాలకూ సహాయకారి కాగలదని చెప్పడం సముచితం. ముఖ్యంగా తూర్పు భారతంలో వ్యూహాత్మక స్థానంలో ఉన్న కలకత్తా నగరం ఓ ప్రధాన కేంద్రంగా వెలుగొందే అవకాశం ఉంటుంది. ఇటీవలి కాలంలో ఆ రాష్ట్రం పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే చైనాలోని యునాన్ రాష్ట్ర రాజధాని కున్మింగ్‌తో సంయుక్త కార్యకలాపాలు నిర్వహిస్తోంది. కున్మింగ్ ఏటా చైనా, దక్షిణచైనా వస్తు

ప్రదర్శనలు నిర్వహిస్తూ విపణి విస్తరణలో దూకుడు ప్రదర్శిస్తోంది. తద్వారా చైనా-మియన్మార్‌ల మధ్య ముఖ్యమైన సంధానపాత్ర పోషిస్తోంది. అలాగే బంగ్లాదేశ్ మీదుగా మియన్మార్‌కు అనుసంధానాన్ని బలోపేతం చేస్తోంది.

విదేశీ పెట్టుబడులను ఆకర్షించే ప్రయత్నాల్లో ఉన్న రాష్ట్రాలు విదేశాల్లో తమ వాణిజ్య కార్యాలయాలు ఏర్పాటు చేసుకునేందుకు అనుమతించాల్సిన తరుణం ఆసన్నమైంది. అమెరికా, చైనా, జపాన్ ప్రభుత్వాలు తమ దేశంలోని రాష్ట్రాలకు ఈ స్వేచ్ఛనిచ్చాయి. ప్రధానమంత్రి మోదీ ఈ అంశాన్ని అనేక సందర్భాల్లో ప్రస్తావించిన నేపథ్యంలో ఈ పద్ధతి ప్రభావవంతమైనదేనా, నిర్దేశిత లక్ష్యాలు, ఆశించిన ఫలితాలను ఇవ్వడంలో దోహదపడుతుందా? అనే అంశాలపై లోతుగా ఆలోచించాల్సి ఉంది. అయితే, ప్రతి రాష్ట్రం విదేశాల్లో తన వాణిజ్య కార్యాలయాన్ని తెరవాల్సిన అవసరం లేదని ఈ అంశంపై పరిశోధన అనంతరం "ది లొకేషన్ ఆఫ్ యూఎస్ స్టేట్స్ (అమెరికా రాష్ట్రాల స్థానం) పేరిట ఆండ్రూ జె.క్యాసీ తన నివేదికలో స్పష్టం చేశారు. అమెరికాలోని "ది కౌన్సిల్ ఆఫ్ గ్రేట్ లేక్స్ స్టేట్స్" (భారీ సరస్సులున్న రాష్ట్రాల మండలి) ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చిలీ, చైనా, దక్షిణాఫ్రికా దేశాల్లో కార్యాలయాలను నిర్వహిస్తోంది. ఈ మండలిలో ఇల్లినాయిస్, ఇండియానా, మిషిగన్, మిన్నెసోటా, న్యూయార్క్, ఓహియో, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్ రాష్ట్రాలకు సభ్యత్వముంది. అందువల్ల ఏ దేశంలోని కార్యాలయంద్వారానైనా ఇవి తమ కార్యకలాపాలను సాగించే వీలుంది. నిర్దేశిత పరిస్థితుల దృష్ట్యా భారత్ ఇలాంటి ఉమ్మడి కార్యాలయాల ఏర్పాటుపై ఆలోచించవచ్చు. ప్రత్యేకించి బలమైన వాణిజ్య, వ్యాపార సంబంధాలున్న, ప్రవాసులు ఎక్కువగా ఉన్న దేశాలలో కార్యాలయాలు నెలకొల్పడంపై యోచించవచ్చు. ఉదాహరణకు గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలు సింగపూర్‌లో సంయుక్త వాణిజ్య కార్యాలయాలు తెరవొచ్చు. ఆ దేశంతో గుజరాత్‌కు బలమైన వాణిజ్య సంబంధాలుండగా, తమిళనాడుకు చారిత్రక బంధం ఉండటమే ఇందుకు కారణం. అదేవిధంగా అనేక రాష్ట్రాలు అమెరికాలోని కొన్ని రాష్ట్రాలలో ఉమ్మడి కార్యాలయాలు ఏర్పాటు చేసుకునే వీలుంది. ఎందుకంటే- కాలిఫోర్నియా, న్యూయార్క్, న్యూజెర్సీ, టెక్సాస్ వంటి రాష్ట్రాల్లో భారతీయులు అధికసంఖ్యలో ఉన్నారు కాబట్టి... ఇక ఈశాన్య భారత రాష్ట్రాలు మియన్మార్, బంగ్లాదేశ్‌ల విషయంలో ఈ అంశంపై ఆలోచించవచ్చు. చివరగా పెట్టుబడి గమ్యాలుగా గుర్తింపు లేని రాష్ట్రాలు నిర్వహించే పెట్టుబడిదారుల సదస్సులకు జాతీయ స్థాయి నాయకులు హాజరు కావచ్చు. తద్వారా తమ వ్యక్తిగత ప్రతిష్ఠతో పెట్టుబడిదారులు ఆ రాష్ట్రాలపై కనీసం దృష్టి సారించేలా చేయవచ్చు. ప్రత్యేకించి ఈశాన్య రాష్ట్రాల్లో నిర్వహించే ఇలాంటి సదస్సులకు ప్రధాన మంత్రి కాకపోయినా, కనీసం వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి హాజరైతే కొంత మేలు కలుగుతుందనడంలో సందేహం లేదు.

**ఉపసంహారం**

మొత్తంమీద ఆర్థిక దౌత్యంలో రాష్ట్రాల భాగస్వామ్యానికి సంబంధించి కొన్ని అడుగులు ముందుకుపడినా దీన్ని వ్యవస్థీకృతం చేయాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఈ ప్రక్రియను మరింత ప్రభావవంతం చేయడంలో ఎదురయ్యే క్లిష్టమైన అడ్డంకులను అధిగమించేందుకు కృషి చేయాల్సి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కాకుండా "చాంబర్ ఆఫ్ కామర్స్, ప్రవాస భారతీయుల మేధో నిలయాల"ను కూడా భాగస్వాములను చేయడంద్వారా ఈ ప్రక్రియను ఫలవంతం చేయవచ్చు. ఏతావాతా దేశంలోని వివిధ రాష్ట్రాలు తమను తాము విశ్వవిపణిలో ప్రదర్శించుకోగలిగే వినూత్న మార్గాలలో గట్టి ప్రయత్నాలు చేయాలన్నదే ఈ వ్యాస సారాంశం!




హైదరాబాద్‌లో జరిగిన 28వ పుస్తక ప్రదర్శనలో భారత ప్రభుత్వ ప్రచురణల విభాగం ఏర్పాటు చేసిన స్టాల్

# అభివృద్ధి చెందిన దేశంకోసం

డిసెంబర్,25 మాజీ ప్రధాని అటల్ బీహారి వాజపేయి జన్మదినం పురస్కరించుకొని జాతీయ సుపరిపాలన దినోత్సవరం (గుడ్ గవర్నెన్స్ డే) జరుపుకుంటున్నాం. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని అటల్ బీహారివాజపేయి వివిధ సందర్భాలలో చేసిన ప్రసంగాల్లోని సారాంశం ఇక్కడ ఇస్తున్నాం.

## సుపరిపాలన' పారదర్శకత, జవాబుదారీతనం మరియు విశ్వసనీయత

సుపరిపాలన యొక్క ముఖ్యమైన అంశాలు :

- నిష్పాక్షికమైన న్యాయవ్యవస్థ ద్వారా అమలయ్యే, నియంత్రితమయ్యే ఒక సమగ్ర న్యాయ చట్రం.
- జవాబుదారీ, పూర్తి పారదర్శకమైన, ప్రజాహితమైన, నిర్ణయాల్లో భాగస్వామ్యంతో కూడిన సమర్థ ఉద్యోగిస్వామ్యం.
- చివరిగా ఒక శక్తివంతమైన సామాజిక భాగస్వామ్యం....

......పారదర్శకత, జవాబుదారీలు సుపరిపాలనకు గీటురాళ్లు. ఇవి ప్రభుత్వ పనితనంలో సామర్థ్యాన్ని పెంచడంతోపాటు ప్రభుత్వాన్ని ఎన్నుకున్న వారికి విశ్వసనీయతను ఇస్తాయి. ప్రభుత్వానికి చట్టబద్ధత కల్పించడానికి, మెజారిటీగా రాజకీయ మద్దతు పొందడానికి విశ్వసనీయత చాలా ముఖ్యం. భారతీయ ప్రజాస్వామ్య పారదర్శకత జవాబుదారీతనంతో కూడిన పటిష్టమైన సంస్థాగత వ్యవస్థను ఏర్పాటు చేసుకుంది. పన్నులు చెల్లిస్తున్న వారి ధనం ప్రభుత్వం ఏవిధంగా ఖర్చు చేస్తోందో పర్యవేక్షించడం శాసనసభ్యుల ముఖ్యవిధి.

## దేశం కోసం వేగంగా శ్రేష్ఠమైన పని

ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాల్లో ఉత్పాదకత పెంపొందిచడం ముఖ్య ఉద్దేశ్యం కావాలి. ప్రతి సంస్థ, ప్రతి వ్యక్తి "వేగంగా పని చేయాలి, నాణ్యమైన పని చేయాలి, దేశం కోసం పని చేయాలి" అని విజ్ఞప్తి చేస్తున్నాను...

## న్యాయం, ధర్మం మరియు సుస్థిరత

న్యాయం, ధర్మం మరియు సుస్థిరత అనే అంశాల పరిధిలో నేటి ప్రపంచ వాణిజ్యం, వ్యాపారం మరియు ఆర్థిక వ్యవస్థలో పరిపాలన, వ్యాపారం, అధికార వ్యవస్థను నడపడం మనందరి ముందున్న పెద్ద సవాళ్లు. ప్రపంచీకరణలో రానున్న శతాబ్దిలో మన లక్ష్యాలను సాధించాలంటే ఈ క్రింది అంశాలను గుర్తించుకోవాలి :

- అందరికీ మంచి జరగాలి, ఏ కొందరి లాభాపేక్షకు పరిమితం కాకుడదు.
- దీర్ఘకాల వృద్ధి మరియు స్వల్పకాల ప్రయోజనాలు ప్రధానం కాదు.

## భారతదేశ స్థిరమైన గౌరవం

అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాల ప్రజలు సరళీకరణ మరియు ప్రపంచీకరణకు తమ మద్దతునివ్వడానికి సన్నద్ధంగా ఉన్నారు. వీరికి విశ్వసనీయత నివ్వాలంటే...

- ఈ సంస్కరణలు అందరికి ప్రయోజనం చేకూర్చాలి, ముఖ్యంగా పేదవారికి, అణగారిన వర్గాలకు ఇవి అందాలి.
- పర్యావరణ పరిరక్షణ జరగాలి
- జాతీయత మరియు సంప్రదాయ విలువల పరిరక్షణ జరగాలి.

దేశంలోని భారతీయులు, ఇతర దేశాల్లో ఉన్న భారతీయులు మన దేశం మహోన్నత దేశమని నమ్మాలి, బాహ్య ప్రపంచం మనల్ని ఎందుకు గుర్తించడంలేదో నిజాన్ని తెలుసుకోవాలి. మనం సామర్థ్యంతో గుర్తించబడాలనుకుంటే, ప్రపంచం మాత్రం మన పనితనం బట్టే మనల్ని గుర్తిస్తుంది. ఏదిఏమైనా మన పనితనం, సామర్థ్యం మధ్య ఉన్న అగాధం పూడ్చబడింది. భారతదేశం శీఘ్రగతిన మార్పులకు లోనవుతోంది. ఈ మార్పు యొక్క రోజురోజుకు మరింత ప్రస్ఫుటమవడంతోపాటు మరింత ఆకర్షణను పొందుతోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మన ఐటి మరియు ఇతర రంగాల్లోని జ్ఞానాన్ని గుర్తించింది. వృద్ధి చెందుతున్న మన మార్కెట్, విస్తరిస్తున్న ఆర్థిక వ్యవస్థ ప్రపంచ గుర్తింపుపొందాయి. భారతీయ వ్యాపారం ప్రపంచీకరణ, సాంకేతిక విప్లవం నుంచి పాఠాలు నేర్చుకుని ప్రపంచస్థాయిలో ధీటుగా నిలిచింది. నేడు "మేడ్ ఇన్ ఇండియా" అనే సూచిక ఒక జాతీయ గర్వకారణంగా మారింది.

## మనం చేయగలం... చేయాలి...

దేశంలోని ప్రతి ఆర్థిక వ్యవస్థ ఒక శిక్షణాలయంగా మారాలి. దేశం మొత్తం కూడా ఒక శిక్షణాలయంగా రూపొందాలి. జాతి గర్వించే పని సంప్రదాయం మనం నెలకొల్పాలంటే మనం పూర్వం నుంచి వస్తున్న'సేవ' అనే ధర్మం తప్పకుండా పాటించాలి. పనిని ఒక విధిగా మాత్రమే కాకుండా దైవంగా భావించాలి. ఇది సమాజసేవ, రాష్ట్రీయ సేవ అనే కోణాల్లో సాగాలి. భారతదేశం ముందు పెద్ద సవాలు ఉంది. మనం ఎల్లప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఉండాలి. ఇదే దేశానికి గర్వకారణం, పుష్టి కూడా..ఇక్కడ సవాలు ఏమిటంటే...

- మన ప్రజాస్వామ్యం కలగంటున్న అభివృద్ధి మరియు పంపిణీల మధ్య జాతీయ అనుసంధానాన్ని సృష్టించగలదా?
- మనం పట్టణ-గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న తారతమ్యాలను తొలగించి, ప్రాదేశిక, సామాజిక అసమానతలు రూపుమాపగలమా?
- యువత ఎక్కువగా ఉన్న దేశంలో వారి అభిరుచుల మేరకు మనం అవకాశాలను వృద్ధి చేసుకోగలమా?
- 2020నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చగలమా?
- ఒక జీవితకాలంలో ఇది సాధ్యమా? అవును ఇది సాధ్యమే...మనం తప్పకుండా సాధిస్తాం...

( మూలం- ప్రధానమంత్రి అటల్ బీహారి వాజపేయి ప్రసంగాల్లోని సారాంశం - ప్రచురణల విభాగం, సమాచార, ప్రసారాల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం)

Publishing date 6th January 2015, posted on 11-12 January 2015

Yojana (Telugu) January 2015 RNI Regd. No. 37729/80 Regd. No. H/HD-663/2012-14

# విజ్ఞాన ప్రదాయిని యోజన మాస పత్రికకు చందాదారునిగా చేరండి.




వివరాలకు
**యోజన** (తెలుగు)
10-2-1, ఎఫ్.డి.సి. కాంప్లెక్స్
మహావీర్ హాస్పిటల్ ఎదురుగా
ఎ.సి. గార్డ్స్, హైదరాబాద్ - 500 028.
ఫోన్ : 23310162, 23315288
e-mail : yojana_telugu@yahoo.co.in

**చందా వివరాలు**

1 సంవత్సరానికి - రూ. 100
2 సంవత్సరాలకు - రూ. 180
3 సంవత్సరాలకు - రూ. 250

Printed and Published by Mrs. Sadhana Rout, Additional Director General & Head on behalf of Publications Division, Ministry of I & B, Government of India and Printed at Micro Offset Printers, 11-6-868, Red Hills, Lak di ka pool, Hyderabad - 500 004. Ph. 040 - 66750291 and Published at Yojana (Telugu) 10-2-1, F.D.C. Complex, A.C. Guards, Hyderabad - 500 028. Senior Editor : **Vijayakumar Vedagiri,** Tel : 23315288